సమావేశము – VIII
ఐదవ విడత సమాగమం
వాల్యూం – 1
నెం. 4

వెల : రూ. 130.00
6 ఆగష్టు, 2023
ఆదివారము.

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	సభా సమక్షంలో ఉంచే పత్రాలు	...	01
2.	వాయిదా ప్రతిపాదనలు	...	15
3.	లఘు చర్చ	...	15
4.	ప్రభుత్వ బిల్లులు	...	91

* * *

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి
ఉప సభాపతి	:	శ్రీ టి. పద్మారావు
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్ శ్రీ సి.కె. వినోద్ కుమార్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(2వ శాసన సభ)

(ఎనిమిదవ సమావేశపు ఐదవ విడత సమాగమం: నాలుగవ రోజు)

ఆదివారం, ఆగష్టు 06, 2023

(సభ ఉ.గం.10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానం వహించారు)

మిస్టర్ స్పీకర్: అందరికీ నమస్కారాలు. ఇవ్వాళ క్వశ్చన్ అవర్ లేదు. జీరో అవర్ ఉంటుంది. దాని తరువాత లఘు చర్చ ఉంటుంది. సభ్యులు దయచేసి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. All Papers included in the Agenda are laid on the Table of the House.

PAPERS LAID:

"A copy in each of the Reports of the Comptroller and Auditor General of India on Finance Accounts (Volumes- I and II) and Appropriation Accounts, for the year ended March, 2022, as required under Article 151 (2) of the Constitution of India."

" A copy in each of the Gazette Notification No.99, published in Extraordinary Gazette dated 07.05.2022 issued in G.O.Ms.No.22, Transport, Roads & Buildings (TR.I) Department, dated 07.05.2022 and Gazette Notification No.100, published in Extraordinary Gazette dated 07.05.2022 issued in G.O.Ms.No.23, Transport, Roads & Buildings (TR.I) Department, dated 07.05.2022, as required under Section 3 and 3-B of the Motor Vehicles Taxation Act, 1963 (Act No.5 of 1963)".

జీరో అవర్

శ్రీ సుంకె రవిశంకర్: అధ్యక్షా, మా చొప్పదండి నియోజకవర్గంలో ముప్పై పడకల ఆసుపత్రి ఉన్నది. గౌరవ ముఖ్యమంత్రి గారు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకొక మెడికల్ కళాశాలను మంజూరు చేయడంలో భాగంగా మా కరీంనగర్ జిల్లాకు కూడా మెడికల్ కళాశాలను మంజూరు చేసినందుకు ముందుగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రతి రోజు ఓ.పి రెండు వందల నుంచి మూడు వందల వరకు చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలో పేషంట్లు వస్తుంటారు. కాబట్టి మా నియోజకవర్గంలో ఉన్న ముప్పై పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చవలసిందిగా తమరి ద్వారా ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా గంగాధర మండలం అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రం కంటే పెద్దగా ఉంటుంది. అక్కడ కూడా యాభై పడకల ఆసుపత్రిని మంజూరు చేయాల్సిందిగా తమరి ద్వారా ఆరోగ్య శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. గతంలో కొండగట్టు అంజన్న ఆలయానికి గౌరవ మంత్రివర్యులు హరీష్‌రావు గారు అక్కడికి విచ్చేసినప్పుడు కొడిమెల, గంగాధర మండలాలకు 108 అంబులెన్సు సౌకర్యాన్ని కల్పించడంతోబాటు డయాలసిస్ సెంటర్‌ను కూడా మంజూరు చేస్తామని చెప్పారు కాబట్టి తక్షణమే మంజూరు చేసి మా నియోజకవర్గంలోని రోగులకు సౌకర్యం కల్పించాల్సిందిగా కోరుతున్నాను.

మా నియోజకవర్గం గతంలో ఎడారిగా ఉండేది కానీ గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి దయవల్ల కాళేశ్వరం

జలాశయాలతో నిండి ఉన్న కారణంగా మా దగ్గర సబ్ స్టేషన్‌లు అవసరమున్నాయి. చొప్పదండి, కొదురుపాక, కొడిమల మండలాలకు అవసరమున్నందున వెంటనే సబ్ స్టేషన్‌లను మంజూరుచేసి రైతులనందరినీ ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. మా నియోజకవర్గానికి ఒక ఐటిఐ కళాశాలను కూడా మంజూరు చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు చేయడం జరిగింది. దానిని కూడా వెంటనే మంజూరు చేయాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ సుంకె రవిశంకర్ గారు ప్రస్తావించిన అంశాలన్నింటిని సంబంధిత మంత్రులకు అందజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాము.

శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి:- అధ్యక్షా, చాలా మంది నిరుద్యోగులు ప్రైవేటు ఉద్యోగులుగా వివిధ పోస్టులలో మన రాష్ట్రంలో పనిచేస్తున్నారు. ఇలాంటి వారిని ప్రభుత్వోద్యోగులుగా తీసుకోవడానికి అవకాశం ఉన్నదా అనేది తెలియజేయాలని కోరుతున్నాను. మరీ ముఖ్యంగా మా జిల్లాకు మెడికల్ కళాశాలను మంజూరు చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి, హరీష్‌రావు గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

డా. మెతుకు ఆనంద్:- అధ్యక్షా, నా ప్రశ్న ఆర్ అండ్ బి శాఖకు సంబంధించినది. మా వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండలం చాలా పెద్దది. అక్కడి మెయిన్ రోడ్డు చాలా దెబ్బతిన్నది. దానికి సంబంధించిన ఎస్టిమేషన్‌లు కూడా చేయడం జరిగింది. ఈ విషయం గురించి నేను గతంలోనే గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ మంత్రి గారిని కూడా కలవడం జరిగింది. ఆ ఫైల్ కూడా సిద్ధంగా ఉన్నది. కాబట్టి కొత్త రోడ్డు మంజూరు చేయడంతోబాటు అక్కడ మీడియన్, సెంట్రల్ లైటింగ్, సైడ్ యుజిడి వీలైనంత తొందరగా అందుబాటులోకి తేయాలని కోరుతున్నాను.

ఇంకొకటి.. మా సొంత మండలం వికారాబాద్ నియోజకవర్గంలోని ధారూర్‌లో కూడా మెయిన్ రోడ్డు మంజూరైనప్పటికీ నిధుల కొరత వల్ల అక్కడ మీడియన్, సెంట్రల్ లైటింగ్ కాలేదు కాబట్టి ధారూర్ మండలంలో మీడియన్, సెంట్రల్ లైటింగ్, మర్పల్లి మండలంలో కొత్త రోడ్డు, మీడియన్, సెంట్రల్ లైటింగ్, యుజిడి చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

శ్రీ చెన్నమనేని రమేష్:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత వికేంద్రీకరణ చాలా గొప్పగా జరిగింది. నా నియోజకవర్గమైన వేములవాడలో రెండు మండలాలను ఏర్పాటు చేయడంతోబాటు రెవెన్యూ డివిజన్‌ను కూడా చేయడం జరిగింది. ప్రజలకు ఇంకా కొన్ని కోరికలు ఉండటానికి కారణం జనాభా పెరుగుతున్నందున మన్నెగూడెం, కథలాపూర్ మండలం, కోనరావుపేట మండలాలలో జనాభా 52వేలు 53వేలకు పెరిగినందున భవిష్యత్తులో ప్రజలకు మరింత సేవలు అందించే విధంగా గౌరవ ముఖ్యమంత్రిగారు చర్యలు తీసుకుంటున్నందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను చేసే విధంగా ప్రజా ప్రతినిధులందరం సమావేశమై మరింత వికేంద్రీకరణకు తోడ్పాటు అందించే విధంగా ప్రతిపాదనలు పెట్టాలనుకున్నాం కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ కేటీఆర్ గారు, గౌరవ కొప్పుల ఈశ్వర్ గారు సానుకూలంగా స్పందించి చేస్తారని ఆశిస్తూ మీద్వారా వారికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు ప్రస్తావించిన అంశాన్ని సంబంధిత మంత్రులకు అందజేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాము.

10.10 ఉ.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہ رہا ہوں کہ پچھلے کئی سالوں سے حلقہ کاروان اور شہر حیدر آباد کے پانچ مقامات پر نظام ملٹری کوارٹرس ہیں۔ 2009ء میں جی او نمبر 166 اور 264 جاری کئے گئے تھے۔ میری جماعت کے صدر محترم جناب اسدالدین اویسی صاحب نے کئی مرتبہ نمائندگی کی اور 2019ء میں متعلقہ منسٹر صاحب اور چیف سکریٹری صاحب سے نمائندگی کی جس کے بعد جی او نمبر 118 جاری کیا گیا۔ تلنگانہ میں جہاں پر بھی ڈیفنس کی جوز مینات ہیں وہاں پر ان کوارٹرس میں رہنے والوں کو regularize کرنے کی بات کی گئی تھی۔ آج حیدر آباد میں وہ لوگ پانچ مقامات پر رہتے ہیں۔ ان کا مسئلہ آج بھی زیر التواء ہے۔ میں نے ماضی میں تمام تفصیلات پرنسپل سکریٹری ریونیو کو اور میری جماعت کی جانب سے کلکٹر حیدر آباد سے بھی ملاقات کرتے ہوئے تمام تفصیلات بتائی گئی تھیں۔ جی او نمبر 118 کے تحت ان کوارٹرس میں رہنے والوں کو regularize کرنے کی ضرورت ہے۔ یہ میں آپ نے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు శ్రీ కౌసర్ మోహినొద్దీన్ గారు లేవనెత్తిన జి.ఓ.118 అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి విషయం తెలియజేస్తాం.

శ్రీ ఆరూరి రమేష్ :- అధ్యక్షా, మా వర్ధన్నపేట నియోజకవర్గానికి గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో అనేక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. గౌరవ మంత్రివర్యులందరు కూడా సహకరించి ఒక ప్రత్యేక దృష్టితో మా నియోజకవర్గాన్ని అభివృద్ధి కార్యక్రమంలో ముందుకు తీసుకుపోవడం జరిగింది.

గౌరవ మున్సిపల్ శాఖా మాత్యులు వర్ధన్నపేట నియోజకవర్గాన్ని మున్సిపాలిటీ చేసి దాదాపు రూ.100కోట్ల నిధులు కేటాయించారు. మా నియోజకవర్గంలో ఉన్న జూనియర్ కళాశాలకు రూ.14.5కోట్లు మంజూరు చేయడం జరిగింది. ఈ నియోజకవర్గ హెడ్‌క్వార్టర్‌లో ఇప్పటికే 30పడకల ఆసుపత్రి ఉంది, దానిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని గౌరవ వైద్య శాఖా మాత్యులను మరియు గౌరవ ముఖ్యమంత్రి గారికి ఇప్పటికే మనవి చేశాం. కాబట్టి, వెంటనే దానిని 100 పడకల ఆసుపత్రిగా చేయాలని, మరియు వర్ధన్నపేట నియోజకవర్గంలోని హసన్‌పర్తి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రికి మంజూరు ఇవ్వాలని తమరి ద్వారా వైద్య శాఖా మంత్రివర్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా నా నియోజకవర్గంలోని రోడ్ల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని రోడ్లు, భవనాల శాఖా మాత్యులకు మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించి నిధులు మెండుగా ఇచ్చిన ముఖ్యమంత్రి గారికి, గౌరవ మంత్రివర్యులకు ఈ సందర్భంగా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు వర్ధన్నపేటలో 100పడకల ఆసుపత్రి, హసన్‌పర్తిలో 50పడకల ఆసుపత్రి కావాలని మరియు రోడ్ల మరమ్మత్తుల విషయాన్ని ప్రస్తావించారు నోట్ చేసుకున్నాను.

جناب ٹی۔ راجا سنگھ (JANAB T.RAJA SINGH): شکریہ اسپیکر صاحب! 2014ء سے لے کر آج تک آپ کے آشیرواد سے مجھے بولنے کا موقع ملا، میں نے میرے حلقہ کے بارے میں جس جاتی سے میں ہوں یعنی دھول پیٹ لودھی سماج، اس بارے میں میں نے کئی بار مسئلہ کو اٹھایا ہے اور حکومت سے گزارش کی ہے۔ اسی ایوان اسمبلی میں سی ایم صاحب نے وعدہ کیا تھا کہ میں دھول پیٹ آؤں گا اور مجھ سے جو بھی ہو سکتا ہے، میں دھول پیٹ کی عوام کی فلاح و بہبود کے لئے کروں گا۔ لیکن اسپیکر صاحب! سی ایم صاحب کے پاس شائد وقت نہیں ہے، یہاں سے صرف دو، تین کلومیٹر پر دھول پیٹ واقع ہے، لیکن سی ایم صاحب وہاں نہیں آسکے۔ آج اس ایوان میں آپ کے آشیرواد سے جتنے لوگوں کو بولنے کا موقع مل رہا ہے، میں سمجھتا ہوں کہ آنے والے الیکشن میں کون اس ایوان میں رہے گا اور کون نہیں رہے گا پتہ نہیں ہے۔ مجھے یقین ہے کہ میں نہیں رہوں گا، کیونکہ گھر والے اور باہر والے چاہتے ہیں کہ میں یہاں نہ رہوں۔ لیکن میں آپ کے ذریعہ سی ایم صاحب سے یہ گزارش کرنا چاہوں گا کہ میں یہاں رہوں یا نہ رہوں، میری دھول پیٹ کی عوام پر آپ کا آشیرواد رہنا چاہئے کیونکہ اس وقت سے لے کر آج تک دھول پیٹ کی عوام انتظار کر رہی ہے کہ کب حکومت کی جانب سے ہمیں آشیرواد ملے گا۔ جو لوگ گڑمبہ کا کاروبار کرتے تھے، وہ بند ہو گیا۔ آج بھی کئی لوگ بے روزگار ہیں۔ آج بھی وہ لوگ آپ کے اور سی ایم صاحب کے تعاون کا انتظار کر رہے ہیں۔ میں درخواست کرنا چاہوں گا کہ دھول پیٹ کی عوام کے لئے اور وہاں کے سماج کے لئے آپ کوئی اچھا سا پروگرام بنائیے اور ان کا بھلا کیجئے۔ شکریہ۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు లేవనెత్తిన ధూల్‌పేట అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది, తప్పకుండా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ దానం నాగేందర్:- అధ్యక్షా, నేను లేవనెత్తుతున్న అంశం గౌరవ మున్సిపల్ శాఖా మాత్యుల గారికి సంబంధించినది. మా నియోజకవర్గంలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్స్‌కి చాలాచోట్ల మంజూరు ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఐమాక్స్ థియేటర్‌కు స్టాండింగ్ కమిటీ ద్వారా సుమారు రూ.16కోట్లు ఇవ్వడం జరిగింది. అది హెచ్ఎండిఏ వారు జిహెచ్ఎంసికి అప్పగించాల్సిన అవసరం ఉంది. మంత్రిగారు త్వరలోనే

దానిని ప్రారంభించబోతున్నారు కాబట్టి, ఈలోపే ఆ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా నా నియోజకవర్గంలో రెండు బస్తీ దవాఖానాలకు రూ.50లక్షల చొప్పున గౌరవ వైద్య శాఖామాత్యులు నిధులు మంజూరు చేయడం జరిగింది. సోమాజిగూడలోని గ్రేవ్‌యార్డు అంశం గెజిట్‌లో కూడా ఉంది. మనం ఎన్నో వైకుంఠధామాలు నిర్మిస్తున్నప్పటికీ, ముస్లీం మైనారిటీ గ్రేవ్‌యార్డ్ గురించి పట్టించుకోవడం లేదని అక్కడి ముస్లీం మైనారిటీ సోదరుల్లో ఉంది. ఈ అంశం రెవెన్యూ డిపార్ట్‌మెంట్ పరిధిలో ఉంది, ఆ కార్యక్రమానికి కూడా త్వరలోనే మంత్రి గారు శ్రీకారం చుట్టాలని కోరుతున్నాను.

జూబ్లీహిల్స్‌లోని పిజెఆర్ నగర్ మరియు ప్రతాప్ నగర్‌లోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్స్ ఉన్నాయి. దానికి సంబంధించిన భూమిని హెచ్‌ఎండిఏ నుండి జిహెచ్‌ఎంసికి బదలాయించే విధంగా సంబంధిత అధికారులకి ఆదేశాలిచ్చి వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మున్సిపల్ శాఖా మాత్యులకి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవనీయులు దానం నాగేందర్ గారు లేవనెత్తిన అంశాల్ని నోట్ చేసుకోవడం జరిగింది, పరిశీలిస్తాం.

శ్రీ సండ్ర వెంకట వీరయ్య:- అధ్యక్షా, గత ఎన్నో సంవత్సరాల నుండి తాత్కాలికంగా కొంత సిబ్బంది మిషన్ భగీరథలో పనిచేస్తున్నారు. వారికి సక్రమంగా వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ ల్యాబ్‌ల్లో కూడా చాలామంది పని చేస్తున్నారు. వారికి సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరుతున్నాను. అదేవిధంగా 334 మంది కంప్యూటర్ ఆపరేటర్స్ వివిధ శాఖల్లో పనిచేస్తున్నారు. అదేవిధంగా ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్‌లో పనిచేస్తున్న కొంత మందికి సెర్ప్‌లో ఉద్యోగాలిచ్చి మిగతా వారికి ఇవ్వలేదని అడుగుతున్నారు. ఎందుకంటే మన ప్రభుత్వం అన్ని వర్గాల ఉద్యోగిల్ని క్రమబద్ధీకరిస్తున్న సమయంలో వీరికి కూడా న్యాయం చేయాలని అడుగుతున్నారు. కాబట్టి ఆయా సమస్యలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు ప్రస్తావించిన అంశాలన్ని నోట్ చేసుకోవడం జరిగింది.

శ్రీ దాస్యం వినయ్ భాస్కర్:- అధ్యక్షా, గత వారం, పది రోజుల క్రితం భారీ వర్షాలు కురిశాయి. అదేమాదిరిగా మా నియోజకవర్గంలో సంవత్సరంలో కురవాల్సిన వర్షం ఒకటేరోజు కురిసింది. ఆరోజు అందరం కూడా ఆందోళన చెందడం జరిగింది, ఆస్తి నష్టం కూడా బాగా జరిగింది. భారీ వర్షాలపై గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.టి. రామారావు గారు సమీక్షించి వాకు, అధికారులకు వెనువెంటనే ఆదేశాలివ్వడంతోపాటు మా కార్పొరేషన్‌కి భారీగా నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది. అందుకు మా కార్పొరేషన్ ప్రజల పక్షాన మంత్రివర్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ భారీ వర్షాల వల్ల ఆర్ అండ్ బి రోడ్లకి కూడా భారీగా నష్టం వాటిల్లింది. రోడ్లు, భవనాల శాఖా మాత్యులు బిజీగా ఉండడం వల్ల రోడ్ల మరమ్మత్తులపై సమీక్షించలేకపోయారు. కాబట్టి, దయచేసి రోడ్లు, భవనాల శాఖామాత్యులు వీలు చేసుకొని రెండు, మూడు రోజుల్లో కార్పొరేషన్‌కి వచ్చి క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టాన్ని సమీక్షించి వెంటనే నిధుల మంజూరుకు చర్యలు తీసుకోవాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేవిధంగా అక్కడ భద్రకాళి ట్యాంక్ బండ్ తెగిందని ప్రతిపక్షాల నాయకులు కొందరు దుష్ప్రచారం చేశారు. వాస్తవంగా అక్కడ జరిగింది ఏమిటంటే మత్తడి ప్రక్కన డ్రెయిన్‌లో 60, 70 ఏళ్ల క్రితం నిర్మాణం చేపట్టినటువంటి గోడ కొంత బ్రీచ్ అయింది. దానిని తప్పుదోవ పట్టిస్తూ ప్రతిపక్ష నాయకులు హడావుడి చేస్తే ప్రజలందరు కూడా ఆందోళన చెందారు. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో బురద రాజకీయాలు చేయవద్దని మీద్వారా ప్రతిపక్షనాయకులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో 2016, 2017 సంవత్సరాలలో భారీగా వర్షాలు కురిశాయి. అప్పుడు గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.టి. రామారావు గారు వచ్చి storm drain project కింద సుమారు రూ.100కోట్లు కేటాయించడం జరిగింది. వాటికి సంబంధించిన పనులన్నీ కూడా పూర్తయ్యాయి. ఆ పనులు పూర్తి చేసిన ప్రాంతాల్లో ఎక్కడ కూడా నష్టం జరగలేదు. అందుకు మరొక్కసారి మున్సిపల్ మంత్రివర్యులకు మా కార్పొరేషన్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, శాసనసభ సమావేశాలు ముగియగానే రెండు, మూడు రోజుల్లో మా నగరానికి వచ్చి సమీక్షించాలని రోడ్లు, భవనాల శాఖా మాత్యులకు మరోసారి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, వరంగల్ కార్పొరేషన్ పరిధిలో అధిక వర్షాల వల్ల వచ్చిన నష్టాన్ని నేను సమీక్ష చేయడం జరిగింది. రోడ్లు, భవనాల శాఖా మాత్యులు కూడా వారి బృందాన్ని పంపించారు. ఆ అధికారుల బృందంతో నేను సమీక్షించడం జరిగింది. ఆ రహదారుల మరమ్మత్తులతో సహా ఇంకా ఇతర అంశాలపై కూడా నేను, ప్రశాంత్ రెడ్డిగారు మాట్లాడుకున్నాం. ఇప్పటికే రూ.250కోట్లు మంజూరు చేశాం. ఇంకా ఏదైనా సర్దుబాటు చేయాల్సి వస్తే కూడా తప్పకుండా చేస్తూ, రోడ్ల మరమ్మత్తులన్నీ నిర్విఘ్నంగా పూర్తి చేస్తాం.

10.20 ఉ. **శ్రీ మంచిరెడ్డి కిషన్ రెడ్డి:** ధన్యవాదాలు అధ్యక్షా. నా నియోజకవర్గం ఇబ్రహీంపట్నంలో గతంలో ఉన్న నక్షత్రశాల/రంగాపూర్ అబ్జర్వేటర్‌కు సంబంధించి 200 ఎకరాల భూమి ఉస్మానియా యూనివర్సిటీ ఆధీనంలో ఉన్నది. ఆ 200 ఎకరాలు ఉస్మానియా యూనివర్సిటీ ఆధీనంలో ఉన్నది కాబట్టి దానిని ఎడ్యుకేషన్ పర్పస్‌కి వాడుకోవాలని, దాన్ని ఒక పి.జి కాలేజీగా ఏర్పాటు చేయాలని నేను మొదటినుంచి అడుగుతున్నాను. మా ప్రాంతంలో నిరుద్యోగులు చాలా మంది ఉన్నారు కాబట్టి టెక్నికల్‌కోర్సులకు సంబంధించిన ఇంజనీరింగ్ కాలేజీతోపాటూ ఒక ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ట్రైనింగ్ సెంటరుని, ఒక పాలిటెక్నిక్ ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేస్తే బాగుంటుంది. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు దీనిపై స్పందించాలని మనవిచేస్తున్నాను. హైద్రాబాదుకు అతి సమీపంలో ఓ.ఆర్.ఆర్‌కు 10 కిలోమీటర్ల లోపే 200 ఎకరాలు భూమి ఉన్నది కాబట్టి అక్కడ కాలేజీలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని మరొక్కసారి మనవి చేస్తుకుంటున్నాను. అదేవిధంగా నిన్న నాకు మాట్లాడటానికి అవకాశం రాలేదు. గ్రామ పంచాయితీకి సంబంధించిన ఉద్యోగస్తులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని నేను కోరుకుంటున్నాను అధ్యక్షా.

శ్రీ జి.జగదీష్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు కిషన్‌రెడ్డిగారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం అధ్యక్షా.

శ్రీ గువ్వల బాలరాజు:- అధ్యక్షా ఈ మధ్య కాలంలో మన రాష్ట్రప్రభుత్వం విడుదల చేసినటువంటి పోలీస్ కానిస్టేబుల్ నోటిఫికేషన్ సెలక్షన్లలో అన్ని జిల్లాల నుండి పెద్ద మొత్తంలో అభ్యర్థులు పాల్గొనడం జరిగింది. అయితే కేడర్ 1,2 క్రింద విభజిస్తూ నోటిఫికేషన్‌ను ఇవ్వడం జరిగింది. దానివల్ల రూరల్ ఏరియా నుంచి వస్తున్నటువంటి యువతకు చాలా నష్టం జరుగుతుంది. హైద్రాబాదు కేడర్-1, మిగతా జిల్లాలను కేడర్-2 క్రింద తీసుకోవడం వల్ల సగం అవకాశాలు హైద్రాబాదు అభ్యర్థులకే వస్తున్నాయి. మిగతా సగం ఉమ్మడి 10 జిల్లాలలో ఉన్న అభ్యర్థులకు వస్తున్నాయి. దానివల్ల రూరల్ ఏరియాల నుండి కానిస్టేబుల్ కావాలి, ప్రజలకు సేవలు అందించాలనే యువత కోరికకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలించి రూరల్ ఏరియాలలో ఉన్న అభ్యర్థులకు న్యాయం చేసే విధంగా దృష్టి సారించాలని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు గువ్వల బాలరాజుగారు కానిస్టేబుల్స్ నియామక విషయంలో లేవనెత్తిన అంశాన్ని నోటు చేసుకున్నాను అధ్యక్షా. సంబంధిత మంత్రిగారి దృష్టికి ఆ విషయాన్ని తీసుకెళ్తాము.

శ్రీ ఎమ్. రఘునందన్ రావు:- అధ్యక్షా, మా దుబ్బాక నియోజకవర్గంలో పూర్తిగా గ్రామీణ ప్రాంతాలు ఉన్నాయి. నేను శాసన సభ్యునిగా గెలిచిననాటి నుంచి మిరిదొడ్డి, చేగుంట

మండల కేంద్రాలలో రెండు డిగ్రీ కాలేజీల మంజూరు కోసం పదే పదే విద్యాశాఖ మంత్రిగారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అక్కడ భవనాలను ఏర్పాటు చేయడానికి కావలసిన స్థలం ఇవ్వడానికి కొంతమంది దాతలు ముందుకు వచ్చారు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం దయవుంచి రెండు డిగ్రీ కాలేజీలను మిరిదొడ్డి, చేగుంటకు మంజూరు చేయాలని తమద్వారా గౌరవ విద్యాశాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇంకొక విషయం అధ్యక్షా, దుబ్బాక మునిసిపాలిటీ పరిధిలో ఒక కోర్టు మంజూరు అయింది. రెండు రోజుల నుంచి ఎవరో ఒక ప్రైవేటు వ్యక్తి తన అవసరాల కోసం తిమ్మాపూరులో స్థలం ఇస్తానని ఆ కోర్టుని తిమ్మాపూర్‌కి తరలించమని ప్రయత్నం చేస్తున్నారు. మా మునిసిపాలిటీ పరిధిలో ప్రభుత్వ స్థలాలు చాలా ఉన్నాయి. గౌరవ మునిసిపల్ మంత్రిగారు ఆదేశించి దుబ్బాకకు మంజూరు అయిన కోర్టును మా దుబ్బాక మునిసిపాలిటీ పరిధిలోనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రఘునందన్‌రావుగారు లేవనెత్తిన అంశాన్ని నోటు చేసుకున్నాను పరిశీలిస్తాము.

శ్రీ కోరుకంటి చందర్:- ధన్యవాదాలు అధ్యక్షా. రామగుండం నియోజక వర్గం అంతా కూడా గోదావరి పరివాహక ప్రాంతమే. గత రెండు సంవత్సరాల నుంచి అతి భారీ వర్షాలు తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్రలో కూడా కురుస్తున్నటువంటి సందర్భంగా గోదావరి వరద అంతా కూడా చాలా పెద్దమొత్తంలో ఎస్.ఆర్.ఎస్.పి, కడెం ప్రాజెక్టు, నాందేడ్ నుంచి వచ్చే ఎల్లంపల్లి నీరు అంతా ప్రవాహం ఎక్కువ పోతున్నది. రామగుండం కార్పోరేషన్‌లో వర్షం నుంచి వచ్చిన నీరు గోదావరి ప్రవాహం ఎక్కువ ఉండడం మూలాన రివర్సు వస్తున్నాయి. దీనివల్ల మా దగ్గర ఉన్న మల్కాపురం ఐదో డివిజన్, అదేవిధంగా ఆరో డివిజన్‌లో ఉన్న సప్తగిరి కాలనీ, జనగామ తొమ్మిదో డివిజన్‌లు ఈ రివర్సు వాటర్‌తో మునిగిపోతున్నాయి. ఈ సమస్య తీరాలంటే సుందిళ్ళ నుండి ఒక కరకట్ట నిర్మాణం చేస్తే ఈ నీరంతా నేరుగా సుందిళ్ళలోకి చేరే అవకాశం ఉంటుంది. కాబట్టి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు ఈ కరకట్ట నిర్మాణం చేయడానికి ఆదేశాలివ్వాలని కోరుతున్నాను. ఎందుకంటే మా దగ్గర ఒ.సి.పి-5 ఉండి మట్టి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి చందూరులో ఏవిధంగానైతే తరలించారో, అదే విధంగా ఒ.సి.పి-5 మట్టిని కూడా తరలించి కరకట్ట నిర్మాణం చేస్తే బాగుంటుందని నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి మీద్వారా తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఈ మధ్య కాలంలో సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన త్రాగునీరు రావడంలేదనే మాట వినిపిస్తుంది. అక్కడ 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన పంప్ హౌస్‌లో సమస్యలు వస్తున్నాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు మిషన్ భగీరథ ద్వారా ఏవిధంగా అయితే ఇంటింటికీ స్వచ్ఛమైన త్రాగునీరు అందిస్తున్నారో అదేవిధంగా సింగరేణి కాలనీలలో అలాంటి పంప్ హౌస్ నిర్మాణం చేయాలని నేను ప్రత్యేకంగా మీ ద్వారా సింగరేణి యాజమాన్యాన్ని కూడా కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి:- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు కోరుకంటి చందర్ గారు లేవనెత్తిన అంశాన్ని నోటు చేసుకున్నాను పరిశీలిస్తాము.

جناب محمد معظم خاں(JANAB MOHD.MOAZAM KHAN): صاحب! میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ 2019ء میں وظیفوں کے لئے حکومت کی ویب سائٹ کھولی گئی تھی جس میں old age, widow pension and handicap pension تھے۔ آج تقریباً دو سال سے یہ ویب سائٹ بند ہے، جس کی وجہ سے کئی لوگوں کو تکلیف ہو رہی ہے۔ میں آپ کے ذریعہ حکومت سے کہنا چاہ رہا ہوں کہ ضرورت مند لوگ نئی درخواست دینے کے لئے انتظار میں ہیں۔ اگر آپ اس ویب سائٹ کو کھلوائیں گے تو ان غریب اور مستحق لوگوں کو فائدہ ہوگا۔ ایسے ہی شادی مبارک کے لئے بھی لوگوں نے درخواست دی ہے۔ شادیاں ہو جا رہی ہیں اور ایک سال تک لوگوں کو چیکس کے لئے انتظار کرنا پڑ رہا ہے۔ آپ یہ چیکس بھی clear کروائیے۔ شکریہ۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు లేవనెత్తిన అంశాని నోటు చేసుకున్నాను. పరిశీలిస్తాను.

10.30 ఉ. **శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్:** అధ్యక్షా, మా కోదాడ నియోజకవర్గంలో 30 పడకల ఆసుపత్రి గురించి ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే దానిని వంద పడకల ఆసుపత్రిగా మార్చారు. అందుకు

నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదే రకంగా కోదాడ పట్టణంలోనే అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ని మంజూరు చేయడానికి అవకాశముంది. చుట్టుపక్కల గ్రామాలకి, పట్టణ ప్రజలకి ఉపయోగపడే విధంగా UPHC సెంటర్‌ని మంజూరు చేయవలసిందిగా గౌరవ వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు గారిని కోరుతున్నాను.

అదే విధంగా కోదాడ పట్టణం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, తెలంగాణ ముఖద్వారమైన కోదాడ పట్టణంలో అనేక రకమైన వనరులు ఉన్నాయి కాబట్టి కోదాడ, కోరబండ రెండు చెరువులని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంది కాబట్టి, కోదాడ మున్సిపాలిటీని మున్సిపల్ శాఖామాత్యులు శ్రీ కేటీఆర్‌గారు దత్తత తీసుకుని, కోదాడ పట్టణాన్ని మరియు పైన చెప్పిన రెండు చెరువులని అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే రకంగా మినీ స్టేడియం అంశం గతం నుండి పెండింగ్‌లో ఉంది. తప్పకుండా ఈ మినీ స్టేడియంని ఏర్పాటు చేసినట్లయితే, క్రీడాకారులు కబడ్డీగాని, వాలీబాల్‌గాని కోదాడ పట్టణానికి సంబంధించిన ప్లేయర్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనడం జరిగింది. అక్కడ శిక్షణ పొందుతున్న క్రీడాకారులకి ఉపయోగపడే విధంగా మినీ స్టేడియంని ఏర్పాటుచేయవలసిందిగా క్రీడా శాఖామాత్యులని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్‌గారు లేవనెత్తిన అంశాలు ఒకటి మినీ స్టేడియం, రెండు చెరువుల సుందరీకరణ గురించి చెబుతూ, తెలంగాణ ముఖద్వారమైన కోదాడ పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ శానంపూడి సైదిరెడ్డి:- అధ్యక్షా, ఎవరూ చేయని విధంగా పోడు భూములని మన ముఖ్యమంత్రిగారు లక్షల ఎకరాలను గిరిజనులకు పంపిణీ చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. అయితే సూర్యాపేట జిల్లాలో పోడు భూములున్న సమస్య ఒక్క హుజూర్‌నగర్ నియోజకవర్గమే. అక్కడ చాలా ఎక్కువగా గిరిజన జనాభా ఉంది. అక్కడ 7373 మంది దరఖాస్తులు పెట్టుకుంటే, సాంకేతిక కారణాల వలన కేవలం 84 దరఖాస్తులను మాత్రమే ఆమోదించారు. మిగతావి ఇంకా పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయం మంత్రిగారి దృష్టికి కూడా తీసుకుపోయాము. అందులో 1485 దరఖాస్తులను మాన్యువల్‌గా అప్లై చేయమని ఎంఆర్‌వో ఆఫీసులకి ఇచ్చారు. వాళ్లు సకాలంలో అప్లై చేయనందున ల్యాప్స్ అయినాయి. ఈ విషయం కూడా కమీషనర్ మరియు మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. కాబట్టి మా హుజూరునగర్ నియోజకవర్గంలోని ఈ పోడు భూముల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఐటీ శాఖామాత్యులు శ్రీ కేటీఆర్‌గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మా హుజూర్‌నగర్‌లో ఎప్పుడూ కూడా జూన్‌లోనే వరి నాట్లు అయిపోతాయి. ఈసారి వర్షాభావ పరిస్థితుల వలన నాట్లు ఇంకా పడలేదు. శ్రీశైలం నుండి సాగర్‌కి నీళ్లు ఇప్పుడే వస్తున్నాయి. వెంటనే మా ప్రాంతానికి నీళ్లు వదిలిపెట్టాలని తమరి ద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను.

మరొక అంశం– హుజూర్‌నగర్ నుండి దాచేపల్లి వరకు రోడ్డు విజయవాడ జాతీయ రహదారి అంత రద్దీగా ఉంటుంది. మా ప్రాంతానికి ఆర్ అండ్ బి శాఖామాత్యులు బ్రిడ్జి కూడా మంజూరు చేశారు. పనులు కూడా పూర్తయి, ఈ మధ్యనే ప్రారంభోత్సవం కూడా చేసుకున్నాము. దానివలన ట్రాఫిక్ ఇంకా పెరిగింది. దానిని నాలుగు లేన్లుగా మార్చాలని తమరి ద్వారా కోరుకుంటున్నాను. ధన్యవాదాలు అధ్యక్షా.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు ప్రస్తావించిన అంశాలు తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ వై. అంజయ్య యాదవ్:- అధ్యక్షా, మా ప్రాంతంలో కురుమ సోదరులను ఎస్సీ జాబితాలో చేర్చారు. అయితే కొంతమందికి ఎస్సీ సర్టిఫికెట్ ఇస్తున్నారు, కొంతమందికి ఇవ్వడం లేదు. వాళ్లని చాలా ఇబ్బంది పెడుతున్నారు. వాళ్ల కోరికను పరిశీలించి, ప్రభుత్వం తగు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగారు రైతు పక్షపాతి కాబట్టి రైతుల సమస్యలను అర్థం చేసుకుని, రెవెన్యూ చట్టం తీసుకువచ్చి, ధరణి ప్రోగ్రాం పెట్టారు. అయితే కొన్ని చిన్నచిన్న సమస్యలు ఇంకా మిగిలిఉన్నాయి. ఐటీ శాఖామాత్యులు కూడా ఆ సమస్యలని పరిష్కరిస్తామని చెప్పారు. ఒకరు పది గుంటల భూమిని కలిగి ఉంటే, ధరణిలో తప్పుగా నమోదు చేస్తే, దానిని సరిచేయడం కొరకు మీ సేవలో ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్నా, కలెక్టర్‌గారు రిజెక్ట్ చేస్తున్నారు. డి.ఎం. 33 క్రింద దరఖాస్తు పెట్టుకున్నా, కలెక్టర్‌గారు దానిని సిసిఎల్ఏకి పంపిస్తున్నారు. చిన్న రైతులు, మామూలు రైతులు సిసిఎల్ఏ దాకా పోలేరు కాబట్టి ధరణిని సరళీకృతం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే రంగారెడ్డి, హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా చిన్నచిన్న సమస్యలున్నాయి. ధరణిలో నమోదు చేసేటప్పుడు పట్టా భూములను ఎండోమెంట్ అని నమోదు చేశారు. రెవెన్యూ వాళ్లు ఇది ఎండోమెంట్ భూమి కాబట్టి మేము చేయం అంటున్నారు. ఎండోమెంట్ శాఖ వాళ్లని అడిగితే మీ దగ్గర రిజిస్టర్ ఉంటుంది, దాని ప్రకారం అది మీ భూమి అని చెప్పండి, లేకపోతే లేదు అని రాసివ్వమంటే వాళ్లు ఒప్పుకోవడం లేదు. అట్లా చాలా ఇబ్బందులు పడుతున్నారు. అలాగే విరాసత్ విషయంలో కూడా దానికి ఎంక్వైరీ చేసి, నిజమైన వారసులు ఎవరో నిర్ధారించాలని కోరుతున్నాను.

నేను పైన చెప్పిన చిన్నచిన్న సమస్యల పరిష్కారం గురించి కలెక్టర్లకు తగు ఆదేశాలిస్తే, ప్రజలు ముఖ్యమంత్రిగారికి జీవితాంతం కృతజ్ఞులై ఉంటారని, ఎల్లకాలం గుర్తు పెట్టుకుంటారని మనవి చేస్తున్నాను. ఇది చాలా మంచి కార్యక్రమం.

అలాగే ఆర్ అండ్ బి మంత్రిగారు కూడా ఇక్కడనే ఉన్నారు కాబట్టి మరొక చిన్న విషయం. మా పరిగి రోడ్డు మీద చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. బాంబే నుండి, కర్నాటక నుండి వాహనాలు ఎక్కువగా వస్తుంటాయి కాబట్టి దయచేసి ఆ రోడ్డుని నాలుగు వరుసలుగా విస్తరించాలని కోరుతున్నాను.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు శ్రీ అంజయ్య యాదవ్‌గారు చెప్పిన అంశాలు. ఒకటి ధరణిలో కొన్నికొన్ని చిన్నచిన్న సమస్యల వల్ల కొంతమంది ఇబ్బంది పడుతున్నారు, మా ప్రాంతంలో అని అన్నారు. వారు మొన్న నన్ను కలిసినప్పుడు చెప్పాను. ప్రత్యేకంగా కలెక్టర్‌గారు మరియు సిసిఎల్ఏగారితో ఒక సమావేశం ఏర్పాటు చేసి, రంగారెడ్డి, మేడ్చల్ ప్రాంతాల శాసన సభ్యులు కూడా దీని గురించి చెప్పారు. 99 శాతం సాఫీగా ఉంది, వన్ పర్సెంట్ ఎక్కడున్నా సమస్య ఉంటే, అధికారులతో సమావేశం ఏర్పాటుచేసి, పరిష్కరిస్తాం. ఆర్ అండ్ బి విషయం గురించి కూడా చెప్పారు. దాన్ని గౌరవ మంత్రిగారు నోట్ చేసుకున్నారు.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم اسپیکر صاحب! میں نے اس سے پہلے بھی اس مسئلہ کو اٹھایا ہے اور آج پھر سے اٹھا رہا ہوں۔ یہ مسئلہ ہے ہماری نوجوان نسل کو بچانے کا کیونکہ ہماری نوجوان نسل ہمارے ملک کا مستقبل ہے۔ تو میں اس بات پر آپ کی توجہ دلانا چاہتا ہوں کہ ہمارے شہر اور ہماری ریاست کے جو دوسرے چھوٹے چھوٹے ٹاؤنس ہیں ،وہاں پر ڈرگس کو بہت زیادہ پھیلایا جارہا ہے۔ جیسا کہ اس میں گانجہ ہے اور ڈرگس کے کچھ ٹیبلٹس ہیں جن کو مختلف اسکولس کے پاس تقسیم کیا جارہا ہے۔ اس میں کھانسی کی سرپ ہے اور وائٹنر ہے۔ جب میں نے اس سے پہلے اس مسئلہ کو اٹھایا تھا تو پولیس نے کارروائی کی تھی۔ میں یہ نہیں کہہ رہا ہوں کہ وہ کارروائی نہیں کررہے ہیں، لیکن ان کے کارروائی کرنے کے باوجود ایک جال بچھا کر ہماری نوجوان نسل کو تباہ کرنے کے لئے ایک منصوبہ بند انداز میں یہ کام کیا جارہا ہے۔ بالخصوص اسکولس کے پاس جتنے بھی پان کے ڈبے ہیں، ان کو monitor کرنا چاہئے اور ان کو وہاں سے ہٹانا چاہئے۔ کئی اسکولس ہیں جن کے قریب شراب کی دکانیں ہیں، ان دکانوں کو بھی ہمیں وہاں سے ہٹانا چاہئے اور مستقبل میں کسی بھی شراب کی دکان کو وہاں آنے سے روکنا چاہئے۔ میں پھر سے آپ کی توجہ اس بات پر دلانا چاہتا ہوں کہ گانجہ بہت پھیل چکا ہے۔ چھوٹے چھوٹے ٹیبلٹس دیئے جارہے ہیں۔ جس میں بھی ہمیں monitor کرنا پڑے گا کیونکہ وہاں پر بھی کئی لوگ ہیں جو ہماری نوجوان نسل کو نشہ کا عادی بنانا چاہتے ہیں تاکہ ہماری نوجوان نسل کو خراب کرکے ہمارے ملک کے مستقبل کو خراب کیا جائے۔ تو میں آپ سے ادباً درخواست کروں گا کہ حکومت اس پر توجہ دے اور یہ ڈرگس جو پھیل رہے ہیں، ان کو روکے۔ آپ میڈیکل شاپس کو بھی monitor کیجئے۔ یہ بھی ضروری ہے کیونکہ وہاں کھانسی کی سرپ اور مارفن وغیرہ جو فری چلے جاتے ہیں اس پر کوئی watch نہیں رہتا ،ان کو بھی ڈرگ انسپکٹرس کے ذریعہ monitor کروائیں اور اس کو روکنے کے لئے جو بھی اقدامات ہوں کریں۔ شکریہ۔

శ్రీ కె.తారక రామారావు : అధ్యక్షా, గౌరవనీయులు అక్బరుద్దీన్ ఓవైసీగారు లేవనెత్తిన అంశం సున్నితమైనది తప్పకుండా చాలా ప్రాముఖ్యం కలిగినది. ఇది చాలా ముఖ్యమైన అంశం. గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా శాసనసభలో ఇచ్చిన మాట ప్రకారం

Highest level میں ڈی جی پی صاحب کے ساتھ اور سارے اضلاع کے پولیس آفیسرس کے ساتھ سی ایم صاحب نے خود میٹنگ لی۔ ایک Anti Narcotics Department بھی خاص طور پر بنایا اور سی وی آنند صاحب کو اس کا ان چارج بنایا۔ کافی کام ہوا ہے جیسا کہ آپ نے کہا، میں آپ سے بالکل متفق ہوں۔ آگے آنے والی پیڑیوں اور نسلوں کے لئے ہماری طرف سے جو بھی کرنا چاہئے، کریں گے۔ اسکولس کے پاس پان کے ڈبوں کے پاس جو گھناؤنی حرکت ہو رہی ہے جیسا کہ ابھی آپ نے بتایا، کہ گانجہ وغیرہ کی تجارت جو بھی ہو ،اگر ایسا کچھ ہو رہا ہے، اس پر پابندی لگانا اور اس کو روکنا ہم سب کی ذمہ داری ہے۔ پوری طرح سے۔۔۔

100% with full force, we will act accordingly. But the issue is not only confined to our State. It is a pan India problem. అన్ని సిటీలలో ఉన్నది. It is truly a sad reflection. As affluence grows, unfortunately, this is one of the by-products. We will act very sternly and very toughly and the Government is committed to ensure that society becomes drug free. We are fully committed and I completely agree with my friend.

10.40 ఉ. **శ్రీ ఎస్. దివాకర్ రావు :** అధ్యక్షా, నా నియోజకవర్గంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టడం జరిగింది. దాదాపు ఏడు వేల ఎకరాలు భూసేకరణ చేయగా అందులో దాదాపు 9 ముంపు గ్రామాలు ఉన్నాయి. రావిపల్లి గ్రామాన్ని దాదాపు 80శాతం తీసుకున్నప్పటికీ ఒక ఎస్సీ కాలనీ మాత్రమే మిగిలి ఉన్నది, ఆ ఎస్సీ కాలనీని కూడా తీసుకోవాలని కోరుతున్నాను. అదే విధంగా పడతపల్లి గ్రామంలో మిగిలిన పదిశాతం ఇళ్లను కూడా తీసుకోవాలి. పోతపల్లి గ్రామం చుట్టూ మొత్తం నీళ్లు రావడం వల్ల ఆ గ్రామంలో ఉన్న భూమి మొత్తం తీసుకోవడం జరిగింది. అక్కడి ప్రజలంతా ఇబ్బంది పడుతున్నారు. ఒక రకంగా వ్యవసాయ భూమి మొత్తం తీసుకున్న సందర్భంలో వాళ్లకు ఎటువంటి ఆధారం లేకపోవడం వల్ల త్రీమెన్ కమిటీ కూడా ఈ గ్రామాలకు న్యాయం చేయాలని రిపోర్టు ఇవ్వడం జరిగింది. దయచేసి మీ ద్వారా త్రీమెన్ కమిటీ ఇచ్చిన రిపోర్టును అమలు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, దివాకర్‌రావుగారు త్రీమెన్ కమిటీ రిపోర్టుని వెంటనే పరిశీలించమన్నారు తప్పకుండా చూస్తాము.

శ్రీ లావుడ్యా రాములు:- అధ్యక్షా, గత ప్రజా ప్రతినిధులు వైరా నియోజకవర్గంలో విద్యా విధానం గురించి ఎటువంటి ఆలోచన చేయలేదు. వైరాలో డిగ్రీ కళాశాల లేకపోవడం వల్ల విద్యార్థులంతా దూర ప్రాంతాలకు వెళ్లలేక డ్రాపవుట్ అవుతున్నారు. దయచేసి ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖమంత్రిగారు దయతో ఆలోచన చేసి వెంటనే డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలని కోరుతున్నాను.

వైరా చుట్టుప్రక్కన ప్రాంతాలకు సెంటర్ పాయింట్‌గా ఉన్నందున అక్కడ వంద పడకల ఆసుపత్రి కావాలని గతంలో కూడా చెప్పినప్పటికీ సంబంధిత ప్రాసెస్ ఆలస్యం అవుతున్నది. వెంటనే వంద పడకల ఆసుపత్రి కావాలని కోరుతున్నాను. ఇటీవల కురిసిన వర్షాల వల్ల కొన్ని మండలాలకు కనెక్టివిటీ కట్ అయిపోయింది. అందులో ముఖ్యంగా రెండు లో-లెవల్ బ్రిడ్జీలు ఉన్నప్పటికీ రాకపోకలు బంద్ అయిపోయాయి. ఆ లో-లెవల్ బ్రిడ్జీలను హై లెవల్ బ్రిడ్జీలుగా ప్రమోట్ చేస్తే రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా ప్రజలకు మేలు జరుగుతుందని తమరి ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు రాములు నాయక్ గారు వారి వైరా నియోజకవర్గానికి సంబంధించి వందపడకల ఆసుపత్రి, అలాగే లో-లెవల్ బ్రిడ్జీల విషయాలను ప్రస్తావించారు నోట్ చేసుకున్నాను.

డా. వి.ఎమ్. అబ్రహాం:- అధ్యక్షా, అలంపూర్ నియోజకవర్గంలో ఉన్న అయిజ మండలం చాలా పెద్దమండలం. అందులో 28 గ్రామపంచాయతీలు, 16ఎమ్‌పిటిసిలు ఉన్నారు. ఒక బార్డర్‌లో కర్ణాటక రాష్ట్రం, మరో బార్డర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నది. అది చాలా వైడ్ ఏరియా. అక్కడ కొత్త మండలం ఏర్పడితే బాగుంటుందని ఎప్పటినుంచో ప్రజలు ఆలోచిస్తున్నారు. అయిజ మండలంలో ఉన్న ఈ గ్రామాలన్నింటిని మరియు ఎమ్‌పిటిసిలను దృష్టిలో ఉంచుకొని మేడికొండ మండలం ఏర్పరచాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు పరిపాలనా సౌలభ్యం కొరకు పది జిల్లాల నుంచి ముప్పై మూడు జిల్లాలు అదే విధంగా కొత్తమండలాలను కూడా ఏర్పాటు చేశారు. మా నియోజకవర్గంలో ఒక కొత్త మండలాన్ని ఏర్పాటు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు అబ్రహాంగారు కొత్త మండలం ఏర్పాటు గురించి ప్రస్తావించారు. నోట్ చేసుకున్నాము.

శ్రీ బానోత్ శంకర్ నాయక్:- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని గూడూరు మండలం ఏజెన్సీ ఏరియా. అక్కడ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముప్పై పడకల ఆసుపత్రి ఉన్న దానిని యాభై పడకల ఆసుపత్రి చేయాలని కోరుతున్నాను. గతంలో మన ప్రభుత్వం ఆ ఆసుపత్రిని అద్భుతంగా నిర్మించడం జరిగింది. గూడూరు మండలంలోని దొరవారి తిమ్మాపురం, నేలవంచ గ్రామాలు ఉన్నాయి. స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై సంవత్సరాలైనా ఏ పాలకులు, ఏ ప్రభుత్వాలు ఆ గ్రామాలను బాగుపరచిన దాఖలాలు లేవు. ఇటీవల భారీ వర్షాలకు కాజ్‌వేలు, చెక్‌డ్యాప్‌లు కొట్టుకుపోవడం జరిగింది. అడవులల్లో, కొండలల్లో, కోనలల్లో 200 సంవత్సరాల క్రితం ఆ గ్రామాలను నిర్మించుకోవడం జరిగింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రేషన్, తిండి తిప్పలు లేకపోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతుంటే ట్రాక్టర్లల్లో వెళ్లి వాళ్లకు నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది. దొరవారి తిమ్మాపురం గ్రామానికి దయచేసి మన ప్రియతమ నాయకుడు కేసీఆర్‌గారు అక్కడ మిషన్ భగీరథ ట్యాంకు నిర్మించడం వల్ల వాళ్లకు మంచి నీళ్లు మాత్రమే అందుతున్నాయి. రెండు కాజ్‌వేలు, ఒక చెక్‌డ్యామ్ కొట్టుకొనిపోవడం జరిగింది. దొరవారి తిమ్మాపురం వెంటనే ప్రియతమ నాయకుడు కేటీఆర్‌గారు డేరింగ్ అండ్ డైనమిక్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కాబట్టి వీటి నిర్మాణానికి కోటీయాభై లక్షల రూపాయలు మాత్రమే ఖర్చవుతుంది కాబట్టి వెంటనే మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. భారీ వర్షాల వల్ల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన వర్షానికి మత్స్య కార్మికులు ఆర్థికంగా నష్టపోవడం జరిగింది. 1076 చెరువులల్లో వేసిన చేపపిల్లలు కొట్టుకొనిపోవడం వల్ల 15కోట్ల రూపాయలు నష్టపోయారు. 1.8 లక్షల గంగపుత్రులు, ముదిరాజ్‌లు, గిరిజనులకు ఆర్థికంగా భరోసా ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దొరవారి తిమ్మాపురం విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్‌రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు శంకర్‌నాయక్‌గారు లేవనెత్తిన అంశాలన్నీ నోట్ చేసుకున్నాము. సంబంధిత శాఖ మంత్రులకు పంపిస్తాము.

శ్రీ కె. ఉపేందర్ రెడ్డి:- అధ్యక్షా, పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మరియు తిరుమలాయిపాలెం మండలాల్లో మెజారిటీ ఎస్సీ, ఎస్టీకుటుంబాలు ఉంటాయి. తిరుమలాయి పాలెంలో ఇదివరకే 30పడకల ఆసుపత్రి ఉన్నది. ఈ మధ్యనే నూతన భవనాన్ని నిర్మించుకోవడం జరిగింది. దానిని వంద పడకల ఆసుపత్రి చేయాలని తగిన డాక్టర్లను నిర్మించాలని కోరుతున్నాను. సూర్యాపేట, ఖమ్మం మధ్యలో వెంటనే అందుబాటులో కూసుమంచి మండలం ఉంటున్నందున కూసుమంచి మండల హెడ్‌క్వార్టర్‌లో ఒక 50 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఆరోగ్యశాఖ మంత్రిగారిని కోరుతున్నాను. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూసుమంచి మండలంలోని నర్సింహులుగూడెం నుంచి సూర్యాపేట జిల్లా మోతె మండలంలోని నేరెడువాయి వరకు ఉన్న పంచాయతీరాజ్ అలాగే దుబ్బతండా, ఎర్రగడ్డతండా, కొత్తూరుకు ఉన్న లింక్ రోడ్డు మొత్తం వాష్ అవుట్ అయింది. ఈ రెండు రోడ్లు సుమారు ఎనిమిదిన్నర కిలోమీటర్లు పంచాయతీ రాజ్ రోడ్లు అయినందున వెంటనే వాటిని పునర్నిర్మించాలని మీ ద్వారా పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి.జగదీష్‌రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు ఉపేందర్‌రెడ్డిగారు లేవనెత్తిన అంశాలను నోట్ చేసుకున్నాము. రోడ్లకు సంబంధించి వెంటనే వేయమని ఇటీవల కేబినేట్‌లో ముఖ్యమంత్రిగారు కూడా చెప్పారు. సంబంధిత శాఖ మంత్రిగారికి వెంటనే తెలియజేస్తాము.

10.50 ఉ. **శ్రీ డి. శ్రీధర్‌బాబు:-** ధన్యవాదాలు అధ్యక్షా. మీ అనుమతితో రెండు, మూడు అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తాను. పోలీస్ కానిస్టేబుల్

నియామకాల విషయంలో TSSP కి సంబంధించి మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలని ప్రధానంగా జి.ఓ.ఎం.ఎస్ నెం.46 నుండి TSSP కానిస్టేబుల్ పోస్టుల భర్తీని మినహాయింపు చేయాలని అనేక మంది గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువకులు కోరుతున్నారు. దీన్ని ప్రత్యేక దృష్టితో ప్రభుత్వం చూడాలి. ఎందుకంటే జి.ఓ.ఎం.ఎస్ నెం.46 ప్రకారం చేస్తే చాలా మంది గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగులకు అన్యాయం జరిగే ప్రమాదముంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని జి.ఓ.ఎం.ఎస్ నెం.46 నుండి TSSP కానిస్టేబుల్ పోస్టుల భర్తీని మినహాయించాలని గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అదేవిధంగా పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి మండల జిల్లా మహిళా సమాఖ్యలో పని చేస్తున్న అకౌంటెంట్‌లు, ఆపరేటర్‌లకు ఉద్యోగ భద్రతా కల్పించాలని కోరుతున్నాను. అందులో దాదాపు 1542 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. దాంట్లో ప్రధానంగా మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి. వారు అనేక సందర్భాలలో ప్రతి ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. కాబట్టి వారి గురించి, వారి సంక్షేమం గురించి తప్పకుండా ఆలోచన చేయాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. VRA ల కుటుంబాలకు సంబంధించి కారుణ్య నియామకాలు పెండింగులో ఉన్నాయి. అందులో 178 మంది ఉన్నారు. వీటి గురించి కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరుతున్నాను.

దళితులకు సంబంధించి ఉపాధి కోసం ఆనాడు 2011-12 సంవత్సరంలో గాని, 2012-13 సంవత్సరంలో గాని రూ.2.00 లక్షల వరకు సబ్సిడీ రుణాలిచ్చారు. దాని తదుపరి అనేక పరిస్థితుల వల్ల వారు కట్టలేకపోయారు. వారు నిజంగానే ఆర్థిక పరమైన ఇబ్బందుల్లో ఉన్నారు. నిత్యావసర ధరలు పెరగడం వల్ల సబ్సిడీ అమౌంట్ కట్టలేకపోయారు. కాబట్టి రుణ మాఫీ చేయాలని వారు కోరుతున్నారు. వారి గురించి కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. జగదీష్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు శ్రీధర్‌బాబు గారు లేవనెత్తిన అంశాలలో జి.ఓ.నెం.46కి సంబంధించి కూడా మా దృష్టికి వచ్చింది. మా గౌరవ మంత్రివర్యులందరూ విజ్ఞప్తి చేశారు. దానిపైన తప్పకుండా పరిశీలిస్తాం. అదేవిధంగా VRA లకు సంబంధించి, బహుశ వారు కూడా ఊహించనటువంటి గొప్ప వరాన్ని ముఖ్యమంత్రి గారు ఇప్పటికే ప్రకటించి ఉన్నారు. తప్పకుండా ఏమైనా చిన్న ఇష్యూస్ ఉన్నా కూడా తప్పకుండా వాటిని కూడా పరిశీలిస్తాం. అలాగే దళితుల లోన్‌లకు సంబంధించి వారు ఏదైతే విషయం లేవనెత్తారో అది కూడా మా దృష్టిలో ఉంది. తప్పకుండా పరిశీలిస్తాం అధ్యక్షా.

శ్రీ ఒడితెల సతీష్‌కుమార్:- ధన్యవాదాలు అధ్యక్షా. మొన్న కురిసిన వర్షాల వల్ల ప్రత్యేకంగా కరీంనగర్ జిల్లాకు సంబంధించి వెంకెపల్లి సైదాపూర్ మండలంలోని ఆర్ అండ్ బికి సంబంధించిన రోడ్లు చాలా వరకు పాడైపోయాయి. వాటిని మరమ్మతులు చేయాలని ఇది వరకే చెప్పడం జరిగింది. గౌరవ మంత్రి గంగుల కమలాకర్ గారు కూడా ప్రత్యేకంగా మీటింగు పెట్టి దాని గురించి మాట్లాడారు. మా దగ్గర సమస్య ఏమిటంటే, ఎప్పుడు వర్షాలు పడినా గాని ఆరోడ్లు కొట్టుకుపోవడం జరుగుతోంది. కాబట్టి దయచేసి ఎక్కడైతే అవసరాలున్నాయో వాటికి సంబంధించి ఆర్ అండ్ బి బ్రిడ్జీల నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు పంపించడం జరిగింది. మా దగ్గర రెండు, మూడు బ్రిడ్జీలు మాత్రమే ఉన్నాయి కాబట్టి ఆ బ్రిడ్జీలకు అనుమతి ఇచ్చినట్లయితే ఆ మండలం లోపల వరద ప్రవాహమనేది ఉండదని నేను భావిస్తున్నాను.

అదేవిధంగా గౌరవ మున్సిపల్ శాఖ మంత్రి గారికి ఒక రిక్వెస్ట్. వరంగల్ జిల్లాలోని Kakatiya Urban Development Authority (KUDA)లో మాకు సంబంధించిన ఎలకదుర్తి, భీమ్‌దేవరపల్లి అనే రెండు మండలాలున్నాయి. ఇప్పటి వరకు KUDA నుంచి రోడ్లు ఏర్పాటు చేసి, అభివృద్ధి చేస్తామని చెప్పడమే జరుగుతుంది. ప్రతిసారి మీటింగ్‌కి వెళ్లినప్పుడు చేస్తామని అంటున్నారు గాని

ఇంతవరకు మా నియోజకవర్గంలో KUDA నుంచి ఏ పనులు జరగలేదు. గౌరవ మంత్రి గారిని కోరేది ఏమిటంటే, భీమ్‌దేవరపల్లి మండలం నుంచి ఎలకదుర్తి మండలానికి వచ్చే రోడ్డు KUDA ద్వారా చేపడితే మాకు చాలా అనుకూలంగా ఉంటుంది.

శ్రీ కె. తారక రామారావు :- అధ్యక్షా, గౌరవనీయులు హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్‌కుమార్ గారు లేవనెత్తిన అంశం, కాకతీయ అర్బన్ డెవలప్ అథారిటీ నుండి తన నియోజకవర్గంలోని రహదారుల విషయంలో రెండు మండలాలకు సంబంధించి కొంత నిధులు ఇవ్వమని కోరారు. తప్పకుండా పరిశీలిస్తాం.

శ్రీ చిట్టెం రామ్మోహన్‌రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా మక్తల్ నియోజకవర్గంలో దాదాపు ఐదారు మండలాలు మొత్తం సస్యశ్యామలంగా ఉన్నాయి. కొత్త సమస్య ఏమిటంటే, మా దగ్గర జింకలు ఎక్కువైనాయి. ఆ జింకలను ఎట్లా నిలువరించాలో అర్థం కావడం లేదు. ఆ జింకలను ముట్టుకున్నా, ఏమైనా చేసినా కేసులు వేస్తారని మీకందరికీ తెలిసిన విషయమే. వాటి వల్ల మేము చాలా పంటలు నష్టపోతున్నాం. దానికంటూ ప్రభుత్వం ఏదైనా ఒక నిర్ణయం తీసుకున్నట్లయితే రైతులకు లాభం జరుగుతుంది. ఇంకొకటి సార్, మా మక్తల్ నుండి నారాయణ్‌పేట్ పోయే రోడ్డుని మా ఆర్ అండ్ బి మినిస్టర్ ఇంతకముందు చూశారు. దాన్ని అతి తొందరలో పూర్తి చేయిస్తే బాగుంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం చాలా ఉంది. ఆ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన మీ అందరికీ ధన్యవాదాలు.

శ్రీ ఎ. ఇంద్రకరణ్ రెడ్డి:- గౌరవ శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాం. తప్పకుండా ఆ జింకల సమస్యను పరిష్కరించే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ రసమయి బాలకిషన్:- ధన్యవాదాలు అధ్యక్షా. మా మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలానికి మొన్ననే గౌరవ మంత్రి వర్యులు కేటీఆర్ అన్న గారి సహాయ సహకారాలతో గౌరవ మంత్రి హరీషన్న గారు ఒక 30 పడకల ఆసుపత్రిని ఇవ్వడం జరిగింది. అయితే అది మారుమూల ప్రాంతం కావడంతో మళ్లీ మళ్లీ కట్టలేము కాబట్టి ఇల్లంతకుంటలోని 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతున్నాను.

అలాగే మానకొండూరు మండలం కరీంనగర్ సమీపంలో ఉంటుంది. ఇది చాలా పెద్ద మండలం అధ్యక్షా. దీన్ని కూడా 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరుతున్నాను. గన్నేరువరానికి మొన్న పిహెచ్‌సి శాంక్షన్ చేయడం జరిగింది. దాని నిర్మాణానికి అతి తొందరగా నిధులివ్వాలని కోరుతున్నాను. మరొక ముఖ్య విషయం అధ్యక్షా, మానకొండూరు నియోజకవర్గంలోని నేదునూరులో గతంలో జెన్‌కో వాళ్లు ఒక గ్యాస్ ఆధారిత పరిశ్రమ వేస్తామని, వాళ్లు సుమారు 400 ఎకరాలు ఆరోజు రూ.5 లక్షలు, రూ.6 లక్షలకు ఎకరం చొప్పున తీసుకున్నారు. ఇప్పుడది ఎకరం రూ.50 లక్షలు, రూ.60 లక్షలకు మారడంతోపాటు, వాళ్లు ఎలాంటి పరిశ్రమ అక్కడ నెలకొల్పలేదు. పైగా అక్కడ అంతా దళిత కుటుంబాలు ఉంటాయి. ఏదైనా పరిశ్రమ పడితే మాకు ఉపాధి దొరుకుతుందని ఆరోజు వాళ్లందరూ కూడా ఆ స్థలాలు ఇవ్వడం జరిగింది. కాని అక్కడ జెన్‌కో వాళ్లు ఎలాంటి పరిశ్రమ నెలకొల్పకపోవడం వల్ల నిరుపయోగంగా ఉన్నది కాబట్టి దాన్ని ప్రభుత్వం తప్పకుండా ప్రభుత్వ పరిధిలోకి మార్చుకోవాలి. ఈ రోజు గౌరవ ముఖ్యమంత్రి గారు, అలాగే గౌరవ మంత్రివర్యులు మొన్ననే తెలంగాణ రాష్ట్రంలో గొప్ప ఫుడ్ కార్పోరేషన్‌ని తీసుకువచ్చి ఒక పరిశ్రమను నెలకొల్పాలనే ఆలోచన చేశారు కాబట్టి మా నేదునూరు జెన్‌కో నుంచి స్థలాన్ని సేకరించి, ప్రభుత్వం తీసుకొని ఫుడ్ కార్పోరేషన్ అక్కడ మొదలుపెడితే మా వాళ్లకి చాలా ఉపయోగంగా ఉంటుంది. దానితోపాటు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లవలసిందిగా ఒక చిన్న విషయం అధ్యక్షా. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచన విధానం ఆకాశమంత ఎత్తు వర్ధిల్లుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అందులో

మొన్ననే అంబేద్కర్ గారి 125 అడుగుల ఎత్తు విగ్రహాన్ని నెలకొల్పి ఇవ్వాళ ప్రపంచంలోనే గొప్ప నాయకుడి యొక్క ఆశయాలు ఇక్కడ ఉన్నాయని చాటి చెప్పినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చాలా ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసుకున్నాం. భారతదేశంలో ఎక్కడా కూడా లేవు. ఇంత గొప్పగా విద్య వర్ధిల్లుతున్న తెలంగాణ రాష్ట్రంలో ఒక దళిత యూనివర్శిటీని కూడా ఏర్పాటు చేసినట్లయితే చాలా మంది దళితులకు విద్య అందుబాటులోకి వస్తుందనే విషయాన్ని మీద్వారా తెలియజేస్తున్నాను.

ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలిచ్చిన సందర్భం ప్రపంచంలో ఎక్కడా కూడా లేదు. ఉద్యమంలో భాగస్వాములైన కళాకారులందరికీ కూడా జీవితాన్ని ఇవ్వాలని గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు సాంస్కృతిక సారథిని ఏర్పాటు చేసి నన్నే ఛైర్మన్‌గా కూడా చేయడం జరిగింది. ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళుతున్న సందర్భంలో వాళ్లకు ఒక వాహన సౌకర్యం గాని, మైక్ సౌకర్యం గాని లేదు. అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ విషయంలో కూడా వాళ్లకు కొంత ఇబ్బందికరంగా ఉన్నది. ప్రభుత్వమిచ్చే కొన్ని రాయితీలలో కూడా వాళ్లకు కూడా తప్పకుండా వర్తింపజేయాలని, పిఆర్‌సిలో కూడా వాళ్లను భాగస్వాములను చేయాలని కళాకారులందరూ కూడా నా దగ్గరకి వచ్చి రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి వాళ్ల అవసరాలను కూడా తప్పకుండా ఆలోచన చేసి, ప్రభుత్వంలో అందరి ఉద్యోగులకు ఇస్తున్న ఫెసిలిటీస్ వాళ్లకు కూడా కల్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను, ధన్యవాదాలు.

శ్రీ జి. జగదీష్ రెడ్డి:– గౌరవ శాసన సభ్యులు రసమయి బాలకిషన్ గారు లేవనెత్తిన అన్ని విషయాలను కూడా నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖ మంత్రి గారికి పంపిస్తాం.

11.00 ఉ. **శ్రీ ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి:**– అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, ఆర్ అండ్ బి శాఖ మంత్రిగారికి రిక్వెస్ట్ చేస్తున్నాను. మా నియోజకవర్గంలో కౌకుంట్ల మండల హెడ్‌క్వార్టర్ నుండి అడ్డాకుల మండల హెడ్‌క్వార్టర్‌కు డబుల్ రోడ్డు మరియు ఒక వాగు ఉంటుంది, దానిపైన బ్రిడ్జి కట్టడానికి త్వరగా నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా బూత్‌పూర్ నుంచి పందొమ్మిది వేల టిఎమ్‌సీలతో కడుతున్న కర్వెన రిజర్వాయర్‌కు డబుల్ రోడ్డు మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా నా నియోజకవర్గంలో ఆరు గురుకులాలు ఉంటే అందులో రెండు మైనారిటీ, రెండు బీసి, రెండు ఎస్‌సి, గురుకులాలు ఉన్నాయి, ఇవన్నీ ప్రైవేట్/అద్దె భవనాలలో ఉన్నాయి, వీలైతే ఈసారి లేకపోతే మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమే కాబట్టి ఏ విధంగానైతే మన ఊరు మన బడి కార్యక్రమాన్ని దాదాపు ఏడువేల కోట్ల రూపాయలు వెచ్చించి తీసుకున్నామో, అదే విధంగా గురుకులాలన్నింటికి శాశ్వత భవనాలను ఏర్పాటు చేసే విధంగా ఆలోచన చేయాలని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

NREGS క్రింద గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికలు ఏ విధంగానైతే తీసుకున్నామో అదే విధంగా గ్రామాలలో మహిళా సంఘాలకు సంబంధించిన భవనాలు, అంగన్‌వాడి భవనాలన్నింటిని కూడా యూనిఫామ్‌గా టేకప్ చేస్తే బాగుంటుందనే ఆలోచనను గౌరవ మంత్రి గారు స్వీకరించాలని కోరుతూ, ప్రత్యేకంగా ఆర్ అండ్ బి మంత్రిగారికి నేను చెప్పిన రెండు రోడ్లకు సంబంధించి తొందరగా ఈ టర్మ్‌లోనే మంజూరు ఇవ్వాల్సిందిగా కోరుతూ, మిగతా అంశాలకు సంబంధించి ఎన్నికల తరువాత మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది కాబట్టి అప్పుడు వాటిని మంజూరు చేయాలని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్‌రెడ్డి :– గౌరవ శాసన సభ్యులు ఆళ్ల వెంకటేశ్వర్ రెడ్డి గారు ప్రస్తావించిన ఆర్ అండ్ బి రోడ్ల విషయం, గురుకుల పాఠశాల భవన నిర్మాణాల విషయం, బ్రిడ్జీల విషయం నోట్ చేసుకున్నాము.

శ్రీ ఈటెల రాజేందర్:- అధ్యక్షా, మా నియోజక వర్గంలో నాలుగు నదులు ఉంటాయి అవి ఒకటి మానేరు, రెండవది వీనవంక, మూడవది కాణపర్తి, నాలుగువది వాగోటి రావున్నపల్లి వాగులు.. ఇవన్నీ కూడా పొంగిపొర్లి అక్కడున్నటువంటి పంట పొలాలన్నీ నీటిలో మునిగిపోయి వందల ఎకరాల పంటపొలాల్లో తాటిచెట్టు లోతు గోతులు ఏర్పడ్డాయి. పెద్ద ఎత్తున ఇసుక మేటలు ఏర్పడ్డాయి. రోడ్లు, చెక్ డ్యామ్‌లు కొట్టుకుపోయాయి. అంతేకాకుండా జమ్మికుంట ప్రాంతంలో హౌసింగ్ బోర్డు కాలనీ ఉంటుంది అక్కడ కెపాసిటీ పెంచినా కూడా మొన్న కురిసిన వర్షాల కారణంగా వందల ఇండ్లు నీటిలో మునిగి ప్రజలు కట్టుబట్టలతో బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెగిపోయిన చెక్‌డ్యామ్‌లు, కల్వల ప్రాజెక్టుకుగానీ, తాటిచెట్టు లోతు గోతులు పడిన పంట పొలాలకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. వెంటనే మళ్లీ తిరిగి వ్యవసాయం చేసుకునే వసతులు, పరిస్థితులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ శాసనసభ్యులు ఈటెల రాజేందర్ గారు వారి నియోజకవర్గంలో వర్షాల కారణంగా జరిగిన నష్టాలను ప్రస్తావించారు, మేము నోట్ చేసుకున్నాము. ఈ అంశాలను తప్పకుండా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:- అధ్యక్షా, నేను చెప్పబోయే విషయం దివ్యాంగులకు సంబంధించినది. ప్రతి నియోజకవర్గంలో నాలుగు నుంచి ఐదు వేల మంది ఉంటారు. గౌరవ ముఖ్యమంత్రిగారు దివ్యాంగుల పెన్షన్ 3,116 రూపాయల నుండి నాలుగువేల నూట పదహారు వేల రూపాయలకు పెంచినందుకు వారు చాలా సంతోషపడ్డారు. అందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. దివ్యాంగులకు ప్రధానంగా ఒక సమస్య ఏంమంటే దివ్యాంగులు స్వయంగా పోస్టాఫీస్‌కు వెళ్లి పెన్షన్ తీసుకోవడం కోసం వారు చాలా ఇబ్బంది పడుతున్నారు. నేను స్వయంగా చూసి బాధపడడం జరిగింది. కాబట్టి వారికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి పెన్షన్ ఇస్తే వారి దీవెనలు మనకు ఉంటాయని అందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకొక విషయం వారు నడవడానికి కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు వారికి బ్యాటరీ ట్రైసైకిల్ కూడా ఇస్తే బాగుంటుందని నా ఉద్దేశం.

రెండవ విషయం.. చాలా మంది కుష్టు వ్యాధిగ్రస్తులకు, వికలాంగులకు పెన్షన్ తీసుకునే సమయంలో వేలిముద్రలు పడడం లేదు. రెండు మూడు సార్లు పడకపోయేసరికి పెన్షన్ రద్దు అవుతున్నందున వేలి ముద్రలు లేని వారికి ఆల్టర్‌నేటివ్‌గా ఏదైన చూస్తే బాగుంటుందని నా రిక్వెస్ట్. అంతేకాకుండా చాలా మంది వృద్ధులున్నారు. భర్త చనిపోయినపుడు భార్యకు వెంటనే పెన్షన్ రాకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి భర్త చనిపోగానే ఆటోమెటిక్‌గా భార్యకు పెన్షన్ వచ్చే విధంగా చూడాలని కోరుకుంటున్నాను. ధన్యవాదాలు.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గారు పెన్షన్ విషయంలో ప్రస్తావించిన అంశాలను నోట్ చేసుకున్నాము తప్పకుండా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళతాము.

శ్రీ బీరం హర్షవర్ధన్ రెడ్డి:- అధ్యక్షా, మా కొల్లాపూర్ నియోజకవర్గంలో కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్ కింద డి-8 అనే పసుపుల బ్రాంచ్ కెనాల్ అంటారు, దాని కింద 23వేల ఎకరాల ఆయకట్టుకు గతంలో డిజైన్ చేస్తే ఇప్పుడు సుమారు 40వేల ఎకరాల పైచిలుకు ఆయకట్టు సాగు అవుతోంది. దాంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందక రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి పసుపుల బ్రాంచ్ కెనాల్‌ను వైడెనింగ్ చేసి, లైనింగ్ చేసి మా ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాల్సిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారి యొక్క ఆశీర్వాదంతో, మునిసిపల్ శాఖామాత్యుల యొక్క సహాయ సహకారాలతో మా దగ్గర నేషనల్ హైవే వచ్చింది. ఆసియాలోనే ఎక్కడా లేని విధంగా సస్పెన్షన్ బ్రిడ్జీ కూడా మా సోమశిల ప్రాంతంలో వచ్చింది. సోమశిల ప్రాంతానికి హైదరాబాదు నుంచి కేవలం రెండు గంటల వ్యవధిలో పోగల్గుతాం. మాది పూర్తిగా కృష్ణా తీర ప్రాంతమే కాకుండా అడవులతో నిండి ఉన్న ప్రాంతం కాబట్టి అక్కడ ఎకో టూరిజాన్ని ప్రమోట్ చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలోని గిరిజనుకు పోడు భూముల పట్టాలు ఇచ్చినందుకు మా ప్రాంత గిరిజనులు ముఖ్యమంత్రి గారిని దేవునిగా పూజిస్తున్నారు. ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ పోడు భూములలో బోర్లు వేసుకోవడానికి అనుమతులివ్వాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- గౌరవ సభ్యులు హర్షవర్ధన్ రెడ్డి గారు ప్రస్తావించిన అంశాలన్నింటినీ కూడా నోట్ చేసుకున్నాము.

MR SPEAKER:- Zero Hour is over.

వాయిదా ప్రతిపాదన

1. రాష్ట్రంలోని ఇళ్లు లేని నిరుపేద ప్రజలకు ఇండ్లను మంజూరు చేయాలని విషయం గురించి చర్చించాలని కోరుతూ శ్రీ మల్లు భట్టివిక్రమార్కగారు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

2. రాష్ట్రంలో మల్లన్నసాగర్ మరియు ఇతర ప్రాజెక్ట్‌ల భూనిర్వాసితుల సమస్యల గురించి చర్చించాలని కోరుతూ శ్రీ ఎమ్.రఘునందన్‌రావుగారు ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమయింది.

MR SPEAKER:- Now tea break.

(The House then adjourned at 11.07A.M)

11.40 ఉ.

(After Tea-Break, the House re-assembled at 11.46 AM)

(Hon'ble Speaker in the Chair)

లఘు చర్చ

MR. SPEAKER:- Please take your seats. Now Short Discussion on "Telangana State Formation – Progress achieved in the own State." Janab Akbaruddin Owaisi garu...

SRI AKBARUDDIN OWAISI (CHANDRAYANGUTTA) :- Hon'ble Speaker Sir, I take the opportunity to participate in the Short Discussion on the Progress-Achievement of Telangana State in nine years since its formation. Sir, at the outset, I would like to congratulate and compliment the Hon'ble Chief Minister, Janab K. Chandrasekhar Rao Saheb for his twin achievements. When I say twin achievements, first he had singularly fought and achieved the Statehood for the backward region of Telangana and as its Chief Minister he has been driving force behind its transformation into a progressive State in a short span of 9 years. Sir, before going ahead and talking about the achievements made during these 9 years or almost 10 years...

Reinstatement of artisans – Request for reinstatement of 117 artisans on humanitarian grounds who were terminated under fake certificates case. As per the Hon'ble High Court Orders they are working in TS Genco and TS Transco. They belong to very poor families.

ان کا مسئلہ بھی pending ہے۔ ایسے ہی میں بار بار کہہ رہا ہوں کہ ہماری ریاست تلنگانہ کے 126 ملازمین ہیں جو آندھرا پردیش میں کام کر رہے ہیں۔ کوئی یہاں سے نہیں جا رہا ہے، اس لئے وہ یہاں نہیں آسک رہے ہیں۔ وہ ملازمین بہت پریشان ہیں۔ انہوں نے تلنگانہ کے حصول کے لئے کاندھے سے کاندھا ملا کر جدوجہد کی تھی۔ اگر آپ ان 126 ملازمین کو بھی بلا لیتے ہیں تو ایک بہت اچھا پیغام جائے گا۔

Lastly, my request and humble submission is about the postponement of Group-II Exams. Sir, the reason why I am saying for the postponement is that, the Telangana Gurukula Teachers Exam is scheduled to be held from 1.08.2023 to 23.08.2023.

پھر اس کے بعد اسٹاف نرسس کا امتحان 02.08.2023 سے ہے۔ پھر اس کے بعد Administrative Officer, Urban Development کا امتحان 08.08.2023 سے ہے۔ پھر Polytechnic and Junior Lecturers کا امتحان 02.09.2023 سے ہے جو 20.09.2023 تک ہے۔ پھر TSPSC Group-II کا امتحان 29.08.2023 کو۔ تو آپ دیکھئے کہ 8,10 اور 15 دن میں تین تین، چار چار امتحانات ہیں۔ پھر اس کے بعد SSC, CHSL Tier-1 کا امتحان 02.08.2023 سے 22.08.2023 تک ہے۔ IBPS, RRB, PT امتحان 17.08.2023 سے۔ اسی طرح ایک اور امتحان IBPS, RRB Preliminary Exam ہے جو 12.08.2023 سے ہے۔

12.50 మ. The most important thing is that the material and other resources required for the preparation of these examinations have also come very late in the market.

اس کی وجہ سے امیدوار امتحانات کی تیاری نہیں کر سک رہے ہیں۔ تو میری آپ سے ایک درخواست ہے کہ جب ہم اتنے امیدواروں کو موقع دے رہے ہیں تو ہم ایسا موقع دیں جس سے وہ خوش ہوں۔ اس سے ایک ناراضگی محسوس ہو رہی ہے۔ تو آپ یا تو گروپ ون کے امتحان کو ملتوی کیجئے یا دوسرے امتحانات کو ملتوی کیجئے۔ جو بھی ممکن ہو، آپ کیجئے تا کہ ہمارے امیدوار امتحانات اچھے طریقہ سے لکھ سکیں اور زیادہ سے زیادہ امیدوار امتحانات میں کامیاب ہو کر آگے بڑھ سکیں۔ آپ نے جو موقع دیا ہے، اس کے لئے میں شکریہ ادا کرتا ہوں، اور آخر میں یہ بھی ضرور کہوں گا کہ ہماری معظم جاہی مارکٹ کو جو International Green Apple Award ملا ہے، میں اس کے لئے بھی کے ٹی آر صاحب کو مبارکباد دیتا ہوں۔ اسی طرح امبیڈکر کا اتنا بڑا مجسمہ یہاں نصب کیا گیا ہے، ہم بتا رہے ہیں کہ دستور بنانے والے کو آج ہم کس طریقہ سے خراج دیتے ہیں اور کتنی ہماری محبت ہے ان سے۔ اس کے لئے بھی میں آپ کو مبارکباد دیتا ہوں۔ اسی طریقہ سے آپ نے جو عالی شان سکریٹریٹ بنایا ہے، اس کے لئے بھی میں آپ کو مبارکباد دیتا ہوں کہ آج لوگ وہاں پر آتے ہیں اور سیلفیز اور پکچرس لیتے ہیں۔ یہ بتا رہا ہے کہ ریاست کتنی خوشحال ہے، کتنی آگے جا رہی ہے اور کتنی خوبصورت ہے۔

اس کے ساتھ ہی ساتھ میں آپ کا شکریہ ادا کروں گا کہ CAA اور NRC کے تعلق سے جب سارا ہندوستان آگ کی لپیٹ میں تھا اور جل رہا تھا، ملک کی مختلف ریاستوں میں مسلمان CAA اور NRC کے خلاف سڑکوں پر احتجاج کر رہے تھے تو ریاست تلنگانہ واحد ریاست تھی جس نے اسمبلی میں Resolution پاس کر کے نہ یہاں کے مسلمانوں کو سڑکوں پر آنے دیا، نہ شہر کو جلنے دیا اور نہ law and order کو خراب ہونے دیا۔ میں آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے UCC پر بھی ایک اسٹانڈ لیا کہ ہم UCC کی بھی مخالفت کریں گے۔ میں امید کرتا ہوں کہ جب آپ reply دیں گے تو یو سی سی کے تعلق سے بھی بولیں گے۔ میں امید کرتا ہوں کہ اسی طریقہ سے آپ اور ہم مل کر تلنگانہ کو ترقی کے راستہ پر اور آگے لے جائیں گے، اور خوشحالی کی طرف لے جائیں گے اور ان طاقتوں کو شکست دیں گے اور منہ توڑ جواب دیں گے جنہوں نے 70 برس سے ناانصافی کی، اور ان کو بھی جواب دیں گے جو دس برس سے ناانصافی اور نفرت کی فضاء برپا کر رہے ہیں۔ ہم ان کو بھی بتائیں گے کہ ریاست تلنگانہ اُن کو بھی مسترد کرتی ہے اور اِن کو بھی مسترد کرتی ہے۔ ریاست تلنگانہ بنگارو تلنگانہ بننے کی طرف تیزی سے آگے بڑھ رہی ہے۔ ہماری ریاست آگے بڑھے گی اور کامیاب ہوگی۔ میں ہمارے سارے ساتھیوں کا شکریہ ادا کرتا ہوں کہ یہ ہماری آخری ملاقات ہے۔ ہم ان شاء اللہ پھر ضرور ملیں گے، کامیاب ہو کر ملیں گے، ہم عوام کے مسائل کے لئے پھر لڑیں گے اور ہم پھر سے کے سی آر صاحب کو چیف منسٹر کا حلف لیتے ہوئے دیکھیں گے۔ شکریہ صاحب۔

శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి (నర్సంపేట):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం, సమగ్రాభివృద్ధిపై ఈరోజు మాట్లాడే అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి, తమరికి ప్రత్యేక కృతజ్ఞతలు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనకున్న చరిత్ర, తొమ్మిదేండ్ల కాలంలో ప్రజలందరూ చూసిన చరిత్ర నిజంగా గొప్ప అధ్యాయం. 23 సంవత్సరాలుగా కేసీఆర్ గారి నాయకత్వంలో పనిచేసిన అదృష్టం కలిగినందుకు నేను గర్వపడుతున్నాను. పిడికెడు మందితో తెలంగాణ నినాదం మొదలుపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు, ఆనాటి నుంచి నేటి వరకు పడ్డ అవమానాలు, మనోధైర్యం, మనో నిబ్బరం, వారి యొక్క చిత్తశుద్ధి, ప్రణాళిక అమలు చేసే పద్ధతి, వారు చేసిన త్యాగాలు

వారికి ఉండే మనోధైర్యం చాలా గొప్పది. ఎందుకంటే రాజకీయ పార్టీలుగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పార్టీలన్నీ ఈ రాష్ట్ర ఏర్పాటు సందర్భంలో, ఏర్పడిన తరువాత చేసిన కుట్రలను ప్రజలు ఇంకా మరిచిపోలేదు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు ఉన్న హైదరాబాద్ మన స్వతంత్ర రాష్ట్రాన్ని ఆంధ్రాతో కలిపిన కాంగ్రెస్ పార్టీని ఒకసారి సభలో గుర్తుచేయాలి. ఉన్న రాష్ట్రాన్ని మళ్లీ ఆంధ్రాతో కలిపిన పాపం కాంగ్రెస్ పార్టీది, అలాంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పుడు అక్కడక్కడ స్టేట్‌మెంట్‌లు ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం మేమే ఇచ్చామని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆనాడు అస్థిత్వం ఉన్న హైదరాబాద్‌ను ఆంధ్రాతో కలిపి తెలంగాణ ప్రజల గొంతు కోసింది కాంగ్రెస్ పార్టీ. 1969లో వచ్చిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని TPS రూపంలో ప్రజలు వారి ఆకాంక్షను వెలువరిస్తే వారి ఆంకాంక్షలకు ప్రతినిధులైన ప్రజా ప్రతినిధులను ఆనాడే ఏదో ఒక పద్ధతిలో లొంగదీసుకొని తెలంగాణ వాదాన్ని రెండవసారి కాంగ్రెస్ పార్టీ మింగింది. 1969లో వందలాది మందిని కాల్చి చంపిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పటికి కూడా మనకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వకుండా మొన్నటివరకు కేసీఆర్‌గారు ఉద్యమానికి బయల్దేరిన సమయం వరకు జరిగిన అనేక అన్యాయాలను ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా సాగు నీటి రంగంలో, ఉద్యోగ రంగంలో, ఉపాధి రంగంలో అస్థిత్వం లేనటువంటి ప్రాంతంగా తెలంగాణను తయారు చేసిన ఘనత ఆనాటి కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పార్టీ ప్రథమ దోషి, అలాంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఇవ్వాళ పరాయి పాలన ప్రతినిధిగా వారి పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పెట్టుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. కేసీఆర్‌గారు లేనిదే తెలంగాణ లేదు. కేసీఆర్‌గారి పేరు తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నడు కూడా వేరు కాదు. కేసీఆర్‌గారు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించే ముఖ్యమంత్రి కాదు... తెలంగాణ రాష్ట్రాన్ని సృష్టించి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అది కూడా పిడికెడు మందితో ప్రారంభమై ఇవ్వాళ యావత్ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను ఒప్పించి, మెప్పించి, మెడలు విరిచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సాధకుడు.

కేసీఆర్‌గారి నాయకత్వంలో ఆనాడు ఉద్యమం జరుగుతున్న సమయంలో... ఈ సందర్భంగా నేను రెండు, మూడు విషయాలను మీ దృష్టికి తీసుకువస్తాను. వందల మంది ప్రాణాలు మింగింది కాంగ్రెస్ పార్టీ, వేలాది మందిని జైళ్లల్లో పెట్టింది కాంగ్రెస్ పార్టీ, లక్షల మంది జీవితాలను ఎటుకాకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ. ఇన్ని త్యాగాలు అయితేనే ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రాన్ని కళ్లారా చూడగలుగుతున్నాము. మనం చూస్తున్న తెలంగాణ రాష్ట్రంలో ఇవ్వాళ అమలవుతున్న పథకాలు అధికార పార్టీ ఆనాటి టిఆర్ఎస్ ఈనాటి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పరిమితం కాకుండా కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలలో కొనసాగే కార్యకర్తలను వేరుగా చూడకుండా అన్ని పథకాలు తెలంగాణ ప్రజలందరికీ రావాలి, తెలంగాణ తెచ్చింది తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసమనేది తలిచే మహా నాయకుడే మన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు. ఆయన ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నారు కాబట్టి.... ఏ ఒక్క పథకం కూడా అధికార పార్టీకి వేరు, ప్రతిపక్ష పార్టీలకు వేరు అనే ఆస్కారం లేకుండా పాలన దశాబ్ధ కాలంగా తెలంగాణ ప్రజలు మొట్టమొదటిసారి చూస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను.

ఆనాడు ఎన్నో కుట్రలు చేశారు, తెలంగాణ రాష్ట్రసాధన సందర్భంగా అనేక విధ్వంసాలు సృష్టించి, దాన్ని ఉద్యమానికి అంటకట్టి ఉద్యమాన్ని అణచివేసే కుట్ర చేసింది కూడా కాంగ్రెస్ పార్టీయే. అలాంటి కుట్రల నుంచి శాంతియుత ఉద్యమంవైపు అనేక ఆలోచనలు చేసి, మేథోమథనం చేసి ఇవ్వాళ తెలంగాణ రాష్ట్రాన్ని శాంతియుతమైన, సమగ్రాభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దినటువంటి పార్టీ ఆనాటి టిఆర్ఎస్ పార్టీ, ఈనాటి బిఆర్ఎస్‌పార్టీ, అది కేసీఆర్‌గారు మాత్రమే. ఆనాడు జరిగిన అనేక ప్రయత్నాలలో ఉద్యమకారులపై పి.డి యాక్టు కేసులు పెట్టడం, తప్పుడు కేసులు పెట్టడం, తెలంగాణ

ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేస్తున్న విద్యార్థులపైన, యువకులపైన, నాయకత్వంపైన దేశద్రోహం కేసులు కూడా పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమనేది అందరికీ తెలుసు, కానీ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదు. ఇప్పటికి కూడా తెలంగాణ అస్థిత్వాన్ని ఇంకా దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. టిఆర్ఎస్ ఆవిర్భావం నుంచి మొదలుకొని.... ఒక విషయం మీ ద్వారా ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉంది.

1.00 మ. 2004లో అప్పటికే కేసిఆర్‌గారు బలపడుతున్నారు, తెలంగాణ వాదం బలపడుతున్నది. కచ్చితంగా దగ్గరకు తీసుకోవాలి, రాష్ట్రం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకొని మోసం చేసే ప్రయత్నం చేసింది. ఈ మోసం మామూలు మోసం కాదు. గెలిచి, గద్దెనెక్కిన తర్వాత ఆనాడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ గొంతునొక్కే ప్రయత్నం చేసింది. నమ్మి పొత్తులో ఉన్న పార్టీనే తినే ప్రయత్నం చేసింది. మా శాసన సభ్యులను, పార్లమెంటు సభ్యులను చీల్చే ప్రయత్నం చేసి ఆనాడు కుట్రకు తెరలేపింది కాంగ్రెస్ పార్టీ. 2004లో కాంగ్రెస్ పార్టీ కుట్ర నుంచి కేసిఆర్‌గారు ఉద్యమాన్ని కాపాడారు. 2009లో చంద్రబాబు నాయుడు గారు మా వైఖరి మార్చుకున్నాము, తెలంగాణ రాష్ట్రసాధనకు మేము కట్టుబడి ఉన్నాము. తప్పకుండా తెలంగాణ రాష్ట్రానికి సహకరిస్తామని టిడిపి పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకొని గద్దెనెక్కి గొంతు కోసే ప్రయత్నం చేశారు, 2009లో ఎన్నికలకు ముందే పోటీలో ఉన్న టిఆర్ఎస్‌ను, కేసిఆర్‌గారి నాయకత్వాన్ని ఓడించే ప్రయత్నం చేసింది ఆనాటి టిడిపి పార్టీ. అందుకే కెసిఆర్‌గారు తన ప్రాణాలను అడ్డుపెట్టి కేసిఆర్ చచ్చుడో, తెలంగాణ వచ్చుడో అన్న నినాదాన్ని తెలంగాణ ప్రజలకు అందించిన గొప్ప నినాదం, స్ఫూర్తి నిచ్చిన నినాదం. తెలంగాణ ప్రజలను తెలంగాణలోని అన్ని కులాలను, మతాలను, సబ్బండ వర్గాలను ఏకంచేసిన ఏకోన్ముఖ నినాదం ఆనాడు కేసిఆర్‌గారు ఇవ్వడం జరిగింది. వారు చేసిన దీక్ష ఫలితం ఆనాడు రాష్ట్రప్రజలందరూ రోడ్లపైకి వచ్చి ఒకే జెండా, ఒకే నినాదం, తెలంగాణ రాష్ట్రం కావాలి, కెసిఆర్‌గారి సంకల్పం నెరవేరాలని అందరూ ఏకోన్ముఖులైన విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సందర్భంగా అసువులు బాసిన ఎంతో మంది ఉద్యమ నాయకుల త్యాగాలను మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

2009 డిసెంబర్ 9న యుపిఏ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించి మళ్లీ వెనక్కి తగ్గిన నీచ చరిత్ర కాంగ్రెస్ పార్టీది. తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించి ఉద్యమాన్ని నీరుగార్చి, ఉద్యమాన్ని చీల్చే ప్రయత్నం చేసి మళ్లీ మోసం చేసినందుకే విద్యార్థుల, ఉద్యమకారుల బలిదానాలు జరిగాయి, వేలాది మంది జైళ్లపాలయ్యారు. లక్షలమంది ప్రజలు తమ సొంత పనులు వదిలిపెట్టి రోడ్లపైకి వచ్చారు, దానికి కాంగ్రెస్ పార్టీనే పూర్తి నైతిక బాధ్యత వహించాలి. అది సరిపోదని కాంగ్రెస్ పార్టీ మళ్లీ కుట్రలకు తెరలేపుతుంది, ముఖ్యంగా ఉద్యమ సమయంలో ఆంధ్ర తాబేదారుగా ఉన్న వ్యక్తిని, తుపాకి పట్టుకొని ప్రజలపైకి దండెత్తిన విధంగా వచ్చిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షునిగా పెట్టుకోవడం నిజంగా దురదృష్టకరం. ప్రజలందరూ త్యాగాలు చేస్తున్నారు, ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు శాసనసభ సభ్యత్వానికి రాజీనామా పెట్టమంటే తప్పించుకొని విదేశీ పర్యటనకు వెళ్లిన నాయకుడిని భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షునిగా పెట్టుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఇలాంటి నాయకులు రెండు రాజకీయ పార్టీలు, జాతీయ పార్టీలకు అధ్యక్షులుగా ఉండడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. కెసిఆర్‌గారి నాయకత్వంలో అమలవుతున్న పథకాలలో ఎక్కడా కోటా, వాటా, అవినీతి, మధ్యవర్తి లేకుండా గ్రామీణ ప్రాంతాలు బలపడే విధంగా ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రతి కుటుంబానికి, ప్రతి ఇంటింటికి తెలంగాణ ఫలాలు, ఫలితాలు అనతి కాలంలోనే చేర్చగలిగిన మహా నాయకుడు, పరిపాలన దక్షత ఉన్న నాయకుడు కెసిఆర్‌గారు.

మీరందరూ చూస్తున్నారు, గతంలో ఉద్యమం జరుగుతున్న సమయంలో... ఒక విషయం సభ దృష్టికి తీసుకొనిరావాలి, ఎంత శాంతియుత ఉద్యమం అంటే ఎన్ని

కుట్రలు జరిగినా, కుట్రల నుంచి ఉద్యమాన్ని కాపాడి లక్ష్యాన్ని చేదించి, గమ్యాన్ని ముద్దాడిన కేసీఆర్‌గారి కార్యదక్షత గురించి ఒక మాట చెప్పాలి. గతంలో జరిగిన ప్రపంచ వ్యాప్తంగా జరిగిన మహాసభలు శాంతియుతమైన సభలు ఒకే ఎజెండాతో ప్రజలందరూ కూడా గొప్పగా ఒక సమూహంగా ఏర్పడి ఐదు సభలలో తెలంగాణ ప్రత్యేకరాష్ట్రడిమాండ్‌తో ఓరుగల్లు వేదికగా నిర్వహించబడిన మహాగర్జన సభలో డిసెంబర్ 16, 2010. ఆనాడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి డిసెంబర్ 9న ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కేసీఆర్‌గారిని దీక్ష విరమించమని చెప్పి ఇచ్చిన ప్రకటనను నిజం చేయకుండా మోసం చేసినందుకు గాను ఏడాది లేట్ చేసినందుకు అదే డిసెంబర్ 9, 2010లో సభ నిర్వహణకు కేసీఆర్‌గారు శ్రీకారం చుడితే తుఫాన్ ఎఫెక్ట్ వల్ల అది డిసెంబర్ 16కి వాయిదా పడింది. ఆ సభకు నేను కేసీఆర్‌గారి ఆదేశాలతో ఇన్‌ఛార్జ్‌గా పని చేశాను. దేశానికి స్వాతంత్ర్యం రావడానికి గాంధీజీ నాయకత్వంలో నిర్వహించబడిన ఉప్పు సత్యాగ్రహం చరిత్రెక్కితే, ఆ తర్వాత దేశంలో ఈ మహా గర్జనే ప్రపంచాన్ని ఆకర్షించింది. ఈ రకమైన స్థాయిలో శాంతియుత ఉద్యమానికి కంకణబద్ధుడై తెలంగాణను ఇక్కడిదాకా నడిపించిన మహానాయకుడు కేసీఆర్‌గారు.

కాంగ్రెస్, బిజెపి పార్టీలు తండ్రి సమానులు ఈ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా సాధించిన సాధకుడు రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడిన కేసీఆర్‌గారి పట్ల ప్రతిపక్షాలు మాట్లాడే భాష, మాట్లాడే తీరు నిజంగా ఖండించాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారి వయసుకు, స్థానానికి, వారు చేసిన త్యాగాలను గౌరవించకుండా కేవలం రాజకీయాల కోసమే కాంగ్రెస్, బిజెపి పార్టీలు మాట్లాడుతున్నాయి. ఆ రెండు పార్టీలకు అధికారం కావాలి. నేడు ఆ రెండు పార్టీల పరిస్థితి ఎట్లా ఉందంటే, ఎంత ఈర్ష్య ఉందంటే... కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులేమో బాంబులు పెట్టి ప్రగతి భవన్‌ను పేలుస్తామని ఓపెన్‌గా మాట్లాడుతున్నారు, భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా మొన్నటివరకు ఒకాయన ఉండేవారు, వారైతే సెక్రటేరియట్‌ను కూల్చేస్తామని మాట్లాడతారు. ఇదా ప్రజాస్వామ్యం, అధికారంలో ఎవరైనా ఉండొచ్చు, ప్రజలకు కావాల్సిన అంశాలను ఏ అంశాలు ఉన్నాయి, కేసీఆర్‌గారి నాయకత్వంలో ఏ వర్గానికి సంబంధించి ఈ ప్రభుత్వం చేపట్టలేకపోయిందనే చెప్పే మొహం లేదు. కానీ ఈ విధ్వంసకరమైన మాటలు, కేసీఆర్‌గారు లేకుంటే రాష్ట్రం పూర్తిగా అదోగతిపాలు జరిగే కుట్ర జరుగుతోంది. తెలంగాణ రాష్ట్రఅస్థిత్వం ఉండాలన్నా, నిలబడాలన్నా, శాంతియుతమైన పాలన కొనసాగాలన్నా కేసీఆర్‌గారి నాయకత్వంలో రాష్ట్రం ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. అనతి కాలంలోనే అనేక సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నాము, సర్‌ప్లెస్ పవర్‌ను సృష్టించగలిగాము. అనేక గ్రామాలు, పట్టణాలలో అద్దంలాంటి అభివృద్ధి ఇవ్వాళ ప్రజల కళ్లముందు మనం పెట్టగలిగాము. చరిత్ర నిలిచిపోయే, మానవీయం కోణంలో ఉండే అనేక సంక్షేమ పథకాలను కేసీఆర్‌గారి నాయకత్వంలో సబ్బండ వర్గాలకు అందించగలిగాము. నేడు అడ్మినిస్ట్రేషన్, లా అండ్ ఆర్డర్ చెప్పుకుంటే పోతే ఐ.టీ. రంగం, ఇండస్ట్రీస్ రంగంలో కూడా కేటిఆర్‌గారి నాయకత్వంలో మన ప్రభుత్వం బ్రహ్మాండంగా దేశం గర్వించదగ్గ రీతిలో హైదరాబాద్‌లో అభివృద్ధిని చేసి చూపెట్టింది.

1.10 మ. అదే కాకుండా ఇవ్వాళ ఎవరూ ఊహించని విధంగా కొత్త జిల్లాల ఏర్పాటు, అధికార వికేంద్రీకరణ జరిగి అతి తక్కువ సమయంలోనే గ్రామాలలో అభివృద్ధి పరుగులు పెట్టగలిగిందంటే అది కేసీఆర్ గారి నాయకత్వంలోనే జరిగింది. కాబట్టే ఇవ్వాళ జరుగుతున్న అభివృద్ధిని దీవించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. జరిగిన అభివృద్ధిని కళ్లారా చూశారు, ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని పొందిన లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు పెద్ద మనసుతో అన్ని వర్గాలకు అన్ని పథకాలు చేరాలనే ఒక గొప్ప సంకల్పంతో వారు ఏ రకంగా పాలనను అందించారో అదే పద్ధతిలో తిరిగి మరలా కేసీఆర్ గారినే మూడవసారి ముచ్చటగా ముఖ్యమంత్రిని చేయాలని, బీఆర్ఎస్ పార్టీని దీవించాలని రాష్ట్ర ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తూ, కాంగ్రెస్, బిజెపి పార్టీలు చేసే కుట్రలకు ప్రజలే

సరైన బుద్ధి చెప్పాలి. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ గారు తప్ప ఈ రాష్ట్రానికి సంబంధించిన తెలంగాణ కాంటెక్స్ట్‌లో పరిపాలించే సత్తా ఉన్న నాయకుడు, పరిపాలించే అవగాహన ఉన్న నాయకుడు ఇప్పుడు కాంగ్రెస్, బిజెపి పార్టీలలో ఒక్క నాయకుడు కూడా లేడు. ఈ రాష్ట్రాన్ని వారికి అప్పచెబితే వారికి ఏ ఒక్క అంశం పట్ల అవగాహన లేక ఏ అంశాన్ని పది నిమిషాల పాటు కూడా అభివృద్ధిపై మాట్లాడే అవగాహన లేని నాయకులు ఇవ్వాళ కాంగ్రెస్, బిజెపి పార్టీలలో ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేస్తూ, మూడవసారి ముచ్చటగా కేసీఆర్ గారే మళ్లీ గెలిచి ముఖ్యమంత్రి అవుతారు, ప్రజలు కూడా కేసీఆర్ గారిని ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తూ నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ ఈటల రాజేందర్ (హుజూరాబాద్):- అధ్యక్షా, 14 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రఏర్పాటు కోసం కొట్లాడి, రాష్ట్రాన్ని సాధించుకొని తొమ్మిది వసంతాలు పూర్తి చేసుకొని 10వ వసంతంలో అడుగు పెడుతున్న ఈ సందర్భంలో సాధించిన విజయాల మీద ప్రజలకు జరిగిన మేలు మీద, ఇంకా జరగాల్సిన పనుల మీద మనం ఇవ్వాళ చర్చించుకుంటున్నాము. మొన్ననే మనం కొన్ని విషయాల మీద కూలంకషంగా మాట్లాడుకున్నాం, ఈరోజు ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పే ఆస్కారముంటుంది కాబట్టి మరొకసారి వారి దృష్టిని ప్రజల మీద, రైతాంగం మీద మరల్చడానికి ప్రయత్నం చేస్తున్నాను.

మొన్నటి వరదల సందర్భంగా జరిగిన నష్టానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఒకటి – ఏ ఇండ్లైతే వరదల్లో మునిగిపోయాయో వాళ్లకు మేం ఏదైతే ఆర్థిక సహాయం చేయాలని కోరామో తప్పకుండా ముఖ్యమంత్రిగారు వారిని ఆ రకంగా ఆదుకోవాలని కోరుతున్నాను. రెండు.. వరదల వలన అనేక రకాల షాపులు అంటే అవి బట్టల షాపులు కావచ్చు, కిరాణ షాపులు కావచ్చు మరొకటి కావచ్చు అవన్నీ నీళ్లల్లో కొట్టుకుపోయి నష్టం జరిగినందున వాళ్లకు కూడా ఉదారంగా వాళ్ల, వాళ్ల నష్టాన్ని అంచనావేసి కొంత ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నాను. మూడు... ఉత్తర తెలంగాణ జిల్లాలలోని అన్ని వాగులు, వంకలు పొంగిపోయి అంటే మునిగిపోవడం వేరు, పంటలు కరాబవ్వడం వేరు కానీ కొన్ని వేల ఎకరాల పంట పొలాలు తాటిచెట్లంత లోతు గొయ్యిలు పడి మొత్తం ఇసుకమేటలు వేసి ఎకరమో, రెండెకరాలో భూమి కూడా రైతాంగానికి వ్యవసాయం చేసుకునే అవకాశం లేకుండా శాశ్వతంగా మళ్లీ ఆ భూములలో పంటలు వేసుకునే పరిస్థితి కనిపించడం లేదు. ఈ రకమైన పరిస్థితి మొట్టమొదటిసారి వచ్చినందున దయచేసి ఆ రైతాంగానికి మళ్లీ వాళ్ల పంట పొలాలు సాగు చేసుకోవడానికి ఏ పద్ధతిలో ఆర్థిక సహాయం చేయాలో ఆ రకంగా చేసి వారిని ఆదుకోవాలని తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎందుకో గాని ప్రకృతి పగబట్టినట్లుగా గడచిన మూడు సంవత్సరాల కాలంలో నాలుగుసార్లు పంట నష్టపోయారు. 2020లో ఒకసారి నష్టపోయాం, 2021లో ఒకసారి నష్టపోయాం, 2022లో ఒకసారి నష్టపోయాం, 2023లో అయితే మార్చి నెలలో నష్టపోయాం, ఏప్రిల్ నెలలో నష్టపోయాం, మరలా ఇప్పుడు నష్టపోయాం కాబట్టి తప్పనిసరిగా ఆదుకోవాలి. గౌరవ ముఖ్యమంత్రిగారే స్వయంగా ఆనాడు హెలికాప్టర్‌లో వచ్చి ఎకరాకు 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఇస్తామని చెప్పారు. అంతకు ముందు గౌరవ మంత్రులను పరకాల, నర్సంపేట లాంటి ప్రాంతాలకు హెలికాప్టర్‌నిచ్చి పంపించి ఆనాడు కూడా ఎకరాకు 10వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. రైతుల పంటలు లక్షల రూపాయల్లో నష్టపోయింది. ఒక్కొక్క ఎకరం మిర్చి పంట...... ఆ ప్రాంతంలోని పరిస్థితి ముఖ్యమంత్రి గారికి తెలుసు. భూపాలపల్లి ప్రాంతంలో, ములుగు ప్రాంతంలో, నర్సంపేట ప్రాంతంలో మంచి మిర్చి పంట మొత్తం నేలపాలైనందున ఆనాడు కూడా మాట ఇచ్చారు. కానీ ఆనాడు కూడా రైతులకు ప్రకటించిన నష్టపరిహారం మాత్రం పెద్దగా రాలేదు. అందువల్ల 2021, 2022, 2023 ఈ మూడు సంవత్సరాలు వరుసబెట్టి పంటలు నష్టపోయినందున ఆ రైతాంగానికి ప్రభుత్వం ఆనాడు చెప్పిన ప్రకారంగా వారికి నష్టపరిహారం చెల్లించాలని నేను మనవిచేస్తున్నాను.

చెక్ డ్యాముల నిర్మాణాలను ఒక మంచి ఆలోచనతో కట్టుకోవడం జరిగింది. చెక్ డ్యాముల స్కీమును డిజైన్ చేసిననాడు ఆ చెక్ డ్యాములకు ప్లాన్ చేసిననాడు సంతోషం వ్యక్తం చేసినప్పుడు అందులో నేను కూడా ఉన్నాను. చెక్ డ్యాములను ఆరు ఫీట్లు, ఎనిమిది ఫీట్లు కట్టుకోవడం వల్ల ఆ నీళ్లు దాని మీద నుంచి పోవాలంటే వరదలొచ్చినప్పుడు గేట్లు లేకపోవడం వలన వాటి మీద నుంచే నీళ్లు పోవాలన్నప్పుడు అటు పక్క ఇటు పక్క ఉన్న భూములు మొత్తం కోతకు గురయ్యే ఆస్కారమున్నందున దీని మీద మరొక్కసారి ఇంజనీర్లతో మాట్లాడి చెక్ డ్యాములు ఉన్న ప్రాంతాలలో నష్టం జరగకుండా ఉండే మెజర్స్ ఏమైనా ఉంటే తప్పకుండా ఆ రకమైన మెజర్స్ తీసుకోవాలని తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక సందర్భంలో పెద్దఎత్తున అధికారులతో సమావేశాన్ని ఏర్పాటుచేసి వరి పంట మాత్రమే కాదు కూరగాయలను కూడా సరిపడా పండించాలి, పప్పు దినుసులను కూడా సరిపడా పండించాలి, అదే విధంగా ఇతర పంటల మీద కూడా దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రిగారు ఒకసారి వర్క్‌షాపు పెట్టారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా వరి పంట తప్ప ఇంకొక పంట కనిపించడం లేదు. మక్క పంట, సన్ ఫ్లవర్ పంట, కూరగాయల పంట కూడా తగ్గిపోతున్నది. కాబట్టి ముఖ్యమంత్రి గారు వరి పంట మాత్రమే కాకుండా ఇతర ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి ఏ గ్రీన్ హౌస్ కల్టివేషన్ కోసమైతే మనం అనుకున్నామో, ఏ స్ప్రింక్లర్లు లేదంటే ఇతర పద్ధతుల్లో మనం వ్యవసాయం చేయాలని అనుకున్నామో అది కొంచెం నెగ్లిజెన్స్‌కు గురువుతున్నది. గడచిన మూడు, నాలుగు సంవత్సరాల నుంచి వాటికెక్కడా మనం ఒక్క రూపాయి కూడా ఇచ్చిన దాఖలాలు లేనందున దయచేసి వరి పంటకు తోడుగా ఇతర పంటలను కూడా ప్రోత్సహించడానికి మరలా పాత విధానంలో పంటలకు సబ్సిడీలనిచ్చి ప్రోత్సహిస్తే తప్ప అన్ని పంటలను పండించడానికి ఆస్కారముండదని విజ్ఞప్తి చేస్తున్నాను.

రైతు రుణమాఫీని చేస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్ననే ప్రకటించారు. నాకు తెలిసి ఇంకొక పది వేల కోట్ల రూపాయలు వడ్డీ కూడా అయింది. ముఖ్యమంత్రిగారు ఎప్పటిలోగా ఈ రైతు రుణమాఫీని సంపూర్ణంగా మాఫీ చేస్తారో ఈ సందర్భంగా వారిని ప్రకటించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రైతుబంధు, రైతు బీమా పథకాలు అమలులోకి వచ్చిన తరువాత రైతన్నలకు కొంత మేలు జరుగుతున్న మాట వాస్తవం. కానీ రైతుల దగ్గర ఎవరైతే జీతం ఉంటున్నారో అంటే కూలీ పనులు చేసుకునే వారు గాని జీతగాళ్లు గాని మోటర్లు పెట్టబోయి కరెంటు షాక్ కొట్టి చనిపోయిన వారు గాని లేదంటే పాము కరిచి చనిపోయిన వారిని..... వారు చనిపోయినప్పుడు ఆ రైతుల ఇండ్ల దగ్గర ఆ శవాలను వేసి ధర్నా చేసే పరిస్థితి వస్తున్నది కాబట్టి రైతులకు ఏ విధంగానైతే రైతు బీమాను అమలు చేస్తున్నామో..... ఇప్పటికే యాభై మూడు లక్షల మందికి ఈ రైతు బీమా పథకం అమలవుతున్నందున వారికి కూడా రైతు బీమా అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గొల్ల, కురుమలు పిడుగు పడి చనిపోతే ఇస్తున్నాము, మత్స్యకారులకు ఇస్తున్నాము, తాటిచెట్ల మీద నుంచి పడి చనిపోతే ఇస్తున్నాము, కన్‌స్ట్రక్షన్ రంగంలో ఉన్నవారికి కూడా ఏదో ఒక రకమైన ఇన్సూరెన్స్ ఇస్తున్నాము. ఈ రకంగా ఇన్సూరెన్సు లేకుండా మిగిలిపోయిన వారు కొద్ది మంది మాత్రమే ఉన్నందున వీరి కుటుంబ పెద్దలు చనిపోయినప్పుడు కూడా ఇన్సూరెన్స్ ఇవ్వడానికి ఇంకొక 500 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుండొచ్చు గాని ఆ కుటుంబాల వారు కూడా చనిపోయినప్పుడు వారి భార్యా, పిల్లలు రోడ్ల మీద పడకుండా ఉండటమే కాకుండాఆ కుటుంబాలు కన్నీళ్లు పెట్టడానికి ఆస్కారముండదు కాబట్టి దాని గురించి కూడా ముఖ్యమంత్రి గారు ఆలోచన చేయాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

విద్య విషయంలో వారు అనేకసార్లు మాకు క్లాసులు చెప్పినట్లుగా చెప్పేవారు. ఏ ఢిల్లీకి వెళ్లో, ఏ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లో చూడాల్సిన అవసరం లేదు. మొట్టమొదటి అయిదు సంవత్సరాలు ఇరిగేషన్ మీద దృష్టి సారించినందున ఈ అయిదు సంవత్సరాల కాలంలో విద్య మీద దృష్టిపెడతానని చెప్పారు. ముఖ్యమంత్రి గారికి తెలియని విషయం కాదు కాని వారిని నేను కోరేదేమంటే మనకు తెలంగాణ రాష్ట్రం

ఏర్పడిననాడు రెసిడెన్షియల్ పాఠశాలలు కావచ్చు, హాస్టళ్లు కావచ్చు మొత్తం కలిపి 5లక్షలా 30వేల మంది విద్యార్థులు చదువుకున్నవారు. ఎలాగైతే రెసిడెన్షియల్ పాఠశాలల సంఖ్య పెరిగిందో హాస్టళ్ల సంఖ్య మొత్తం తగ్గిపోతున్నదనేది వారికి కూడా తెలుసు. గతంలో మండలాల్లో లేదంటే ఒక పెద్ద గ్రామంలో ఒక మండల హెడ్ క్వార్టర్‌లో పెద్ద, పెద్ద హైస్కూల్స్ ఉండేవి.

1.20 మ. అధ్యక్షా, నేను ఒక ప్రతిపాదన చేస్తున్నాను, గతంలో ఒక్కో పెద్ద, పెద్ద మండల కేంద్రాల్లో పెద్ద, పెద్ద ఉన్నత పాఠశాలలు ఉండేవి. అవి దాదాపు ఐదారెకరాల భూములు కలిగి ఉన్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు చదివినటువంటి దుబ్బాక లాంటి పాఠశాలల్లో అప్పుడు ఎలాగైతే ఎ, బి, సి, డి లాంటి సెక్షన్లలలో విద్యను నేర్పారో, ఒక్కొక్క పాఠశాలల్లో పెద్దఎత్తున విద్యార్థులు చదువుకున్నారో, అలాంటి పాఠశాలలకు ప్రభుత్వం గనుక attached hostels గనుక ఇస్తే అటువంటివి కూడా mini residential schoolsగా ఉండేటువంటి ఆస్కారం ఉంటుంది. కాబట్టి, దయచేసి ఈవిషయంలో ప్రభుత్వం దృష్టిసారించి ఆలోచించాలని కోరుతున్నాను. దానిద్వారా ఇంకొకనాలుగు లక్షల మందికో, ఐదు లక్షల మంది విద్యార్థులకు అదనంగా గురుకుల పాఠశాలల్లో విద్యనందించినట్లు అవుతుంది. ఇప్పటికే పాఠశాల భవనాలున్నాయి, మనకు ఉపాధ్యాయులకు కొదవలేదు. కేవలం మనం వాటికి అనుబంధంగా హాస్టల్స్ గనుక పెడితే బ్రహ్మాండంగా సక్సెస్ అయ్యేటువంటి ఆస్కారం ఉంటుంది. కాబట్టి, ప్రభుత్వం దానిపై దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

ఎంత చేసినప్పటికీ ఎందుకో ఈ ప్రాథమిక విద్య, ప్రాథమికోన్నత విద్య అనాదరణకు నోచుకున్నట్లు మనకు కనబడుతోంది. మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం పాఠశాలల్లో మూడు విడతల్లో మౌలిక వసతుల కల్పనలో చర్యలు తీసుకుంటున్నారో దానికి సంతోషం. కానీ, ఇవాళ్ల ఆ పాఠశాలలపై రోజు, రోజుకు ఎందుకో విశ్వాసం సడలిపోతుంది. పాఠశాలలు మూతపడకుండా ఉండాలని విద్యార్థుల సంఖ్య పెంచుకుంటున్నాం. కానీ, సంఖ్య పెరిగినా కొద్ది ముప్పది మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు అనే నిబంధన ఉండడంతో సబ్జెక్ట్ టీచర్స్ లేకుండా పోయే ఆస్కారం ఉంటుంది. హిందీ టీచర్ సైన్స్ బోధిస్తున్నాడు, తెలుగు టీచర్ లెక్కలు బోధించే ఆస్కారం ఉంది. కాబట్టి, ఇలా టీచర్స్ లేకుండా చేసుకొంటూ పోతే, సరైన టీచర్స్ లేకపోవడం వల్ల విద్యార్థుల్లో క్వాలిటీ రావడం లేదని కొన్ని పాఠశాలలు మూతపడే అవకాశం ఉంది. కాబట్టి, కొంత ఇబ్బంది అయినా కూడా సబ్జెక్ట్‌ల వారీగా టీచర్లను నియమించి ఆ పాఠశాల విద్యని కాపాడవలసిన కర్తవ్యం ప్రభుత్వం మీద ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే ప్రైవేట్ పాఠశాలల్లో ఉన్న ఫీజుల సంగతి మనకు తెలుసు. కనీసం రూ.50,000/- నుండి రూ.5,00,000/-, రూ.10,00,000/- వరకు కూడా ఉన్నాయి. కాబట్టి, రూ.12,000/- జీతమున్నోళ్లు, రూ.15,000/- జీతమున్నోళ్లు పట్టణాలల్లో ఇల్లు కిరాయిలే కట్టలేక ఇబ్బంది పడుతున్నప్పుడు ఆ స్కూళ్లల్లో ఫీజులు కట్టి చదువుకోవాలంటే ఇబ్బందిపడే ఆస్కారం ఉంది. కాబట్టి, పేదపిల్లలకి ఉచితంగా నాణ్యమైన విద్యనందిస్తామని ఏదైతే చెప్పామో, దానిమీద సంపూర్ణంగా దృష్టిపెట్టి అదనంగా రూ.2,000కోట్లు గానీ, రూ.3,000కోట్లు గానీ ఖర్చయినా ప్రభుత్వం దీనిపై దృష్టిసారించాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఒకనాడు ఎంత గొప్పగా ఉండెనో ఒకసారి చూసుకుంటే దొరల కొడుకులైనా అందులోనే చదువుకునే వారు, కూలీల పిల్లలైనా అందులోనే చదువుకునే వారు. కానీ, ఎందుకో గానీ ఇవాళ ఆ విశ్వవిద్యాలయాల్లో కేవలం పేద పిల్లలు మాత్రమే చదువుకొంటున్నారు. నేను అనుకుంటున్నాను, ఎప్పుడైతే capitation fees వచ్చిందో, అప్పుడే merit అంతా పోయింది. విద్య క్వాలిటీగా ఉండాలని మనం కూడా అంతర్జాతీయ విద్యార్థులతో పోటీ పడాలని చెప్పి ప్రభుత్వం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలను తీసుకుచ్చింది. ఆ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో రిజర్వేషన్ ఉండడం వల్ల merit ఏమీ పోదు. ఒక్కొక్క విశ్వ విద్యాలయాల్లో ఎంతెంత మంది

విద్యార్థులను తీసుకుంటున్నారో, ఎంతెంత ఫీజులు వసూలు చేస్తున్నారో మనం చెప్పనలవి కాదు.

మనం ఈమధ్య కాలంలోనే చూశాం. ఒక ఇంజనీరింగ్ సీటు కావాలంటే నాలుగు లక్షల నుండి పన్నెండు లక్షల వరకు డొనేషన్ కట్టాల్సిన పరిస్థితి ఉన్నది. చదువుకున్న పిల్లలు ఉద్యోగాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి, దయచేసి ఆ విశ్వవిద్యాలయాల్లో పేద పిల్లలకు కూడా అవకాశం ఉండాలి, ఎస్సీ/ఎస్టీ, బిసి వాళ్లకు కూడా తప్పకుండా కొంత రిజర్వేషన్ పెట్టాలని కోరుతున్నాను. ఎందుకంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు లోకల్ పిల్లలకు రిజర్వేషన్ పెట్టారు. కానీ, సామాజిక పరమైన రిజర్వేషన్స్ లేవు. కాబట్టి, తప్పకుండా పెట్టాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈమధ్య ఎందుకో గానీ, డబ్బులు లేకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల వాళ్లు ఒక నిర్ణయం తీసుకున్నారు. గతంలో రూ.2,000/- ఫీజు ఉంటే, ఇప్పుడు దానిని రూ.20,000/-లుగా, రూ.3,000/- ఫీజు ఉంటే దానిని ఇప్పుడు రూ.30,000/-లకు పెంచారు. ఇంత అసాధారణంగా ఫీజులు పెంచడం వల్ల పేద పిల్లలు చదువుకునేందుకు ఇబ్బంది అవుతుంది. కాబట్టి, దయచేసి ప్రభుత్వం ఆలోచన చేసి ఆ పెంచినటువంటి ఫీజలను తగ్గించాలని కోరుతున్నాను. అలాగే ఆ విశ్వవిద్యాలయాలకు రూ.50కోట్లు గానీ, రూ.100కోట్లు గానీ ప్రభుత్వం కేటాయిస్తే అలాంటి బాధనుండి బయటపడేటువంటి ఆస్కారం ఉంది. కాబట్టి, దయచేసి ఆ పని చేయాలని కోరుతున్నాను.

ఈ విద్యా రంగంలో అనేకమంది విద్యా వాలంటీర్లు పని చేస్తున్నారు. కొందమంది పదేళ్లు, కొంతమంది పదిహేనేళ్లుగా పని చేస్తుంటారు. దీనినే నమ్ముకొని వారు ముందుకుపోతుంటారు. వారిని రెన్యువల్ చేయకుండా అకస్మాత్తుగా తీసివేస్తున్నారు. అధ్యక్షా, మీకు తెలుసు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగానికి కూడా ఏజెన్సీ వారు అక్కడక్కడ లక్షా, రెండు లక్షల రూపాయలు తీసుకుంటున్నారు. వారికి వచ్చే జీతం మాత్రం కేవలం రూ.12,000/- మాత్రమే. కానీ అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ వారు ఎవరైతే ఉన్నారో వారు మన కంట్రోల్లో లేకపోవడం వల్ల అవుట్ సోర్సింగ్ వారికి పర్మినెంట్ అవుతుందనే ఆశ చూపించి లక్ష రూపాయలు, రెండు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. విద్యా వాలంటీర్లను గత మూడు సంవత్సరాలుగా రెన్యువల్ చేయడం లేదు. వాళ్లంతా పి.జి.లు చదువుకొని మంచి క్వాలిటీ ఉన్న వాళ్లు. కాబట్టి, వారిని మళ్లీ రెన్యువల్ చేసి, ఎక్కడెక్కడైతే టీచర్లకు కొరత ఉన్నదని చెబుతున్నారో అక్కడక్కడ వారిని తీసుకోవాలని కోరుతున్నాను.

Guest Lecturers గురించి ఆనాడు స్వయంగా మంత్రి గారికి ఆదేశాలిచ్చారు ముఖ్యమంత్రి గారు. అధ్యక్షా, వారికి నెల, నెలకు ఇవ్వాల్సిన జీతాలు ఆరు నెలలకు, ఏడు నెలలకు ఒకసారి వస్తున్నాయి. వారి పిల్లల ఫీజులేంది, వారి ఇల్లుల కిరాయిలేంది, వారి పాల బిల్లులు ఎట్లా. ఆరు నెలల జీతాలతో పన్నెండు నెలలు ఎవరైనా బ్రతుకుతారా అధ్యక్షా? నాకు తెలిసి గౌరవ ముఖ్యమంత్రి గారికి ఎవరైనా చెప్పారో, లేదో గానీ, ఈ Guest Lecturersకి నాలుగైదు వేల రూపాయల జీతం కూడా రావడం లేదు. Maximum 72 periods. 142 పీరియడ్స్ చెప్పినా 72 పీరియడ్స్ జీతమే ఇస్తారు. కానీ, 72 కంటే తక్కువ పీరియడ్స్ చెబితే మాత్రం తక్కువ పీరియడ్స్‌కే లెక్క కడతారు. సెలవులు వస్తే అందరేమో కొద్దిగా సంతోషపడితే, సెలవులు వస్తే మాత్రం గుండెల్లో రైళ్లు పరుగెత్తే వాళ్లు ఎవరైనా ఉన్నారంటే, ఈ Guest Lecturers మాత్రమే. దయచేసి ఈ విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదారంగా ఆలోచన చేసి 12 నెలల జీతం ఇవ్వాలని కోరుతున్నాను. అందులో కొంతమందివి యాభై ఏళ్లు కూడా దాటాయి. ఈ యాభై ఏళ్లు దాటిన వారు మరో ఉద్యోగానికి పోలేరు. తెలంగాణ ఉద్యమం వల్ల నష్టపోయిన నిరుద్యోగులను ఉద్యోగాలకు దూరం చేయవద్దని చెప్పి 45 సంవత్సరాల వరకు కూడా మనం పెడుతున్నాం. అలా నలభై ఐదు సంవత్సరాలు దాటిన వాళ్లు మరో ఉద్యోగం చూసుకునే ఆస్కారం కూడా లేదు. అలాంటి Guest Lecturers కొద్దిమందే ఉన్నారు. కాబట్టి, మానవతా కోణంలో ఆలోచించి వారిని రెన్యువల్ చేస్తూ వారికి 12 నెలల జీతాలివ్వాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా పాఠశాలల్లో కొంతమంది contingent employeesగా ఉన్నారు. వారు గత **25, 30** ఏళ్లుగా పని చేస్తున్నారు. వాళ్ల జీతం నెలకు కేవలం రూ.**1,625/-** మాత్రమే. తెలంగాణ వచ్చిన తరువాత మనమే కొద్దిమందికి cut off పెట్టి వారికి రూ.**4,000/-**లుగా జీతాలు పెంచాం. కానీ, ఇంకా కొద్దిమందికి అదే రూ.**1,625/-** మాత్రమే ఉంది. ఈ రూ.**1,625/-** మరియు రూ.**4,000/-** తీసుకుంటున్న వారికి కనీసం రూ.**8,000/-** వరకైనా జీతాలు పెంచాలని కోరుతున్నాను. వాళ్లు మల్టీపర్పస్ వర్కర్స్‌లాగా పని చేసేటువంటి ఆస్కారం ఉంది. ప్రభుత్వం పాఠశాలల్లోని స్కావెంజర్స్‌ని తీసివేసింది. కాబట్టి, వీరిని గనుక మల్టీపర్పస్ వర్కర్స్‌గా పెట్టుకొంటే రెండు ప్రయోజనాలు నెరవేరేలాంటి ఆస్కారం ఉంటుంది. అదేవిధంగా కొంతమంది స్కావెంజర్స్ కూడా ఉన్నారు వారిని కూడా తీసుకుంటే మంచిదని విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, బ్రహ్మాండంగా **33** జిల్లాలకు **33** వైద్య కళాశాలలు ఏర్పాటు చేసుకుంటున్నాం సంతోషం. కానీ, ఏ ఆసుపత్రినైతే మనం అప్‌గ్రేడ్ చేసుకున్నామో ఆ ఆసుపత్రుల్లో ఇప్పటికి కూడా కనీసం ఎక్విప్‌మెంట్ లేదు. కనీసం ఎక్విప్‌మెంట్ అయినా ఇవ్వాలని కోరుతున్నాను. ఎక్కడైనా డాక్టర్లు అదనంగా ఉంటే, వారిని ఏ ఆసుపత్రులనైతే **50** పడకల ఆసుపత్రిగా, **100** పడకల ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేసుకున్నామో అక్కడ ఎవరు లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి, వారిని అప్‌గ్రేడ్ చేసుకున్న ఆసుపత్రులకు డిప్యూటేషన్ మీద పంపించాలని కోరుతున్నాను.

అలాగే 1st ANM, 2nd ANM అని ఉన్నారు కొంతమంది. 1st ANM, 2nd ANMకి విద్యార్హతలో ఏమీ తేడా లేదు, డ్యూటీలో తేడా లేదు. ఎందుకో గానీ, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఆనాటి స్కీంలవల్ల అందులో రిక్రూట్‌మెంట్ అయ్యారని చెప్పి వేతనాల్లో తేడా చూపిస్తున్నారు. 2nd ANMలుగా వారు **20, 25** సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి, దానిమీద ప్రభుత్వం కొంత ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా వైద్య ఆరోగ్య శాఖలో కొంతమంది కాంట్రాక్ట్‌లో పని చేస్తున్నప్పటికీ, కొంతమంది శాశ్వతంగా పని చేస్తున్నప్పటికీ కొన్ని వేల మంది ఏజెన్సీల ద్వారా అవుట్‌సోర్సింగ్‌లో పని చేస్తుంటారు. కానీ, ఆర్థిక శాఖ ఏజెన్సీలకు నిధులు విడుదల చేస్తే తప్ప వారికి జీతం వచ్చే ఆస్కారం లేదు. ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు ఏ డిపార్ట్‌మెంట్‌లో ఉన్నప్పటికీ కూడా వారు చిన్న ఉద్యోగులు కాబట్టి, ప్రతి మాసం మొదటి వారంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాగైతే జీతాలిస్తున్నారో ఆ పన్నెండు వేలో, ఆ పదిహేను వేల రూపాయలో ప్రతి నెల వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

1.30 మ. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏ శాఖలలో పనిచేస్తున్నప్పటికీ కూడా వాళ్లు చిన్న ఉద్యోగులు కాబట్టి ప్రతినెలా మొదటివారంలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన మాదిరి వారికి వేతనాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఇందులో ఇంకొక బాధాకరమైన విషయం ఏంటంటే ఆ ఏజెన్సీ వాళ్ళు ఎవరైతే ఉంటారో కోపం రాగానే ఉద్యోగంలో నుంచి వీళ్లను తీసేస్తారు. అలా తీసేయడం వల్ల వాళ్ళు రోడ్ల మీద పడే అవకాశం ఉంటుంది. కాబట్టి అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ మారినప్పటికీ కూడా ఆసుపత్రులలో, స్కూళ్లలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉద్యోగాలలో కొనసాగే విధంగా ఏజెన్సీ పై నియంత్రణ పెట్టాలని, అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఎక్కడెక్కడైతే డబ్బులను వసూలు చేస్తున్నాయో అలా వసూలు చేయకుండా నియంత్రణ పెట్టాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజేందర్‌గారూ, **20** నిమిషాలపైన అయింది. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, సింగరేణి కార్మికులు వారికున్న అనుభవం గురించి చెప్పారు. వాళ్ళు ఆస్ట్రేలియా, మొజాంబిక్‌లకు వెళ్ళి మైనింగ్ చేస్తామని చెప్పారు. నేనొక్కటే అంటున్నా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికి **63,000** మంది

సింగరేణి కార్మికులు ఉండేవారు. ఈరోజు అది 43,000 మందికి తగ్గిపోయింది. సింగరేణి అనుభవం, దాని ఎక్విప్‌మెంట్, సింగరేణిలో ఉండేటువంటి మ్యాన్‌పవర్ ఎంత శక్తివంతమైందో వారు చెప్పారు. ఈరోజు అనేక మంది పిల్లలు చదువుకుని నిరుద్యోగ బిడ్డలుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగంలో ఉన్న వారికి ఎంత గ్యారంటీ ఉంటుందో, ఎంత జీతం వస్తుందో అవుట్ సోర్సింగ్‌లో ఉండేవారికి ఏ భద్రత ఉంటుందో, ఎంత జీతం ఉంటుందో మీకు తెలుసు అధ్యక్షా.

సింగరేణిలో ఒకప్పుడు 10,000 మంది ఉండేటువంటి అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఇప్పుడు 30,000 మందికి పెరిగారు. ఏ క్షణంలో ఉద్యోగం పోతుందో, ఎంత జీతం వస్తుందో తెలవని పరిస్థితి. 1,20,000 మందితో కళకళలాడిన నా సింగరేణి అని గతంలో చెప్పిన ముఖ్యమంత్రిగారు దీనిపై దృష్టిపెట్టి ఆలోచిస్తే మళ్ళీ పూర్వ వైభవం వచ్చే ఆస్కారం ఉంటుంది. అవుట్ సోర్సింగ్‌లో ఉద్యోగులు పెరగడం కాదు, ప్రయివేటు కాంట్రాక్టర్లకు ఇవ్వడం కాదు, సింగరేణే తన కాళ్ళ మీద నిలబడేటువంటి శక్తి ఉన్న సంస్థ కాబట్టి మళ్ళీ పూర్వ వైభవం తెచ్చుకునేట్లుగా దానికి ప్లాన్ చేయాలని తమ ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– రాజేందర్‌గారూ, కంక్లూడ్ చేయమని మీకు మూడు నాలుగు సార్లు చెప్పాను. ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఈటల రాజేందర్:– ఆర్.టి.సి అధ్యక్షా. ముఖ్యమంత్రిగారు ఒక మంచి నిర్ణయం తీసుకున్నారు. సంతోషం. కానీ వారికొక రెండు పిఆర్‌సిలు రావలసి ఉంది. వారికి కోఆపరేటివ్ సొసైటీ క్రింద 1075 కోట్ల రూపాయల బాకీ, 1250 కోట్ల రూపాయల పి.ఎఫ్ వారికి బాకీ ఉన్నది. ఆ ఆర్.టి.సిలో కూడా టెంపరరీ బేస్‌లో పనిచేసే వాళ్ళు ఉన్నారు. వాళ్ళ గురించి కూడా తప్పకుండా కొంత ఆలోచన చేయలని కోరుతున్నాను.

అధ్యక్షా, భూముల విషయంలో– మూడెకరాల భూమి పక్కకు పెట్టండి. కానీ హైద్రాబాదు చుట్టుప్రక్కల ఉన్న ఆ భూములన్నీ కూడా ఎప్పుడో 60,70 ఏళ్ళ క్రితం అస్సైన్డ్ చేయబడ్డాయి. ఆ భూములను రకరకాల కారణాల వల్ల తీసుకున్నారు. ఇప్పటికే ఐదారువేల ఎకరాల భూములు తీసుకున్నారు. ముఖ్యమంత్రిగారు ఈ సభలో ఇచ్చిన హామీ ఏంటంటే, దళితులకు ఇచ్చిన అస్సైన్డ్ భూములు 20 ఏళ్ళకో, 30 ఏళ్ళకో అమ్ముకునే వెసులుబాటు కావాలి, వారు కూడా గొప్పగా బ్రతకాలని చెప్పారు. మీరు ఆ మాట ఈ సభలో చెప్తున్నారు కాబట్టి, దళితులకు ఇచ్చిన భూములను ఏ అవసరాలు వచ్చినా వారి దగ్గర నుంచి ఆ భూములను గుంజుకుంటున్నారు. అది మంచిది కాదు. దళిత జాతి బాధల్లో ఉన్న జాతి. మనం ఇప్పుడు ఇంకా అస్సైన్‌మెంట్ భూములను ఇచ్చే స్థాయిలో లేము, భూమిని కొనిచ్చే ఆస్కారం కూడా లేదు. కాబట్టి వారికి గతంలో ఉన్న భూములనైనా కాపాడటానికి, వారికి పూర్తి హక్కులు కల్పించడానికి తమరు ఒక మనవతా కోణంలో నిర్ణయం తీసుకోవాలని నేను కోరుతున్నాను.

అదే విధంగా ఈ భూముల అమ్మకం విషయంలో కూడా – సరే రకరకాల బాధలు ఉంటాయి. భూముల అమ్మకం మీద గతంలో మీరే ఒక నిర్ణయం తీసుకున్నారు. భూములు అమ్మకోకూడదు, భవిష్యత్ తరాలకు ఏమి అవసరాలుంటాయో అని అన్నారు. నేను, కేటిఆర్ గారు ఆనాడు ఉద్యమం చేశాము అధ్యక్షా. భూములు అమ్మకూడదని ఉద్యమాలు చేశాము. దయచేసి ఈ ప్రభుత్వ భూములు అమ్మడంలో మరొక్కసారి ఆలోచన చేయాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే పేదవారికి ఈరోజుకి కూడా – తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత డబుల్ బెడ్ రూంల పేరిట పేదవారికి ఎక్కడా కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వలేదు. కనీసం ఇళ్ళ స్థలాలు అయినా ఇచ్చే ప్రయత్నం చేయండి.

బడంగ్‌పేట్ అనే ఊరు ఉంది అధ్యక్షా. సబితా ఇంద్రా రెడ్డి గారి నియోజకవర్గం అది. అక్కడ వాళ్ళు 70 సంవత్సరాలుగా ఆ భూముల మీద నివశిస్తున్నారు. ఆ భూములకు పట్టాపాసు పుస్తకాలు లేవని ...

మిస్టర్‌స్పీకర్:– 25 నిమిషాలు అయిందండీ, కంక్లూడ్ చేయండి.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, అధికారంలో ఉన్నపుడు కొన్ని విషయాలు దగ్గరకు రావు. మాలాంటి వాళ్ళు మాట్లాడితేనే దాన్ని రెక్టిఫై చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది. ముఖ్యమంత్రిగారు స్వయంగా చెపుతున్న మాటేంటంటే Telangana is nothing but a State of Weaker Sections. తెలంగాణ 85% వీకర్ సెక్షన్లు ఉన్న రాష్ట్రం అంటారు. మనం దళితబంధు ఇచ్చాము. ఒకసారి మనం ఒక నిర్ణయం తీసుకుంటే, దానిమీద నెగిటివ్ రిజల్ట్స్ వస్తే సవరించుకోవాల్సిన అవసరం ఉన్నది. దళితబంధు పేదవారికి ఇచ్చేటువంటి పద్ధతి ఉండాలి. ఐ.ఏ.ఎస్ ఆఫీసర్లకు కూడా మేము ఇస్తాం. ఉద్యోగులకు ఇస్తాము. ఇది మంచిది కాదు. ఆన్ రికార్డు నేను చెప్పదలచుకున్నాను. దళితజాతిలో ఎవరైతే పేదవాళ్ళు ఉన్నారో వాళ్ళకు మాత్రమే దళితబంధు ఇవ్వాలి. ఎందుకంటే ఒక కుటుంబానికి 10 వేల రూపాయల చొప్పున 17 లక్షల కుటుంబాలకు ఇవ్వాలంటే రెండు లక్షల కోట్ల రూపాయలు అవుతాయని ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. ఇది సాధ్యం కాని అంశం. కాబట్టి, దయచేసి ఇందులో మార్పులు, చేర్పులు చేయాలని నేను కోరుతున్నాను.

రెండవది, గిరిజన బంధు కూడా ఇస్తావమని మునుగోడు ఎన్నికలలో హామీ ఇచ్చారు. పేదవాళ్లకు ఈ గిరిజన బంధుని ఏ గైడ్లైన్స్ ప్రకారం ఇస్తారో చెప్పాలని కోరుతున్నాను. మూడవది, బిసిలకు కూడా లక్షరూపాయలు ఇస్తున్నామన్నారు. బిసిలలో కొద్దిమందికి మాత్రమే సంచార జాతులకు ఇస్తున్నట్లు తెలుస్తుంది. 132 కులాలు ఉన్న రాష్ట్రం కాబట్టి ఈకులం, ఆకులం అనే తేడా లేకుండా నిజమైన పేదవాళ్ళకు. ... గతంలో 51,000 రూపాయలు ఇచ్చాము, 50 వేలు ఇచ్చాము, ఇప్పుడు లక్ష రూపాయలు ఇస్తామని చెపుతున్నారు. కాబట్టి అర్హులైన పేదవారికి లక్ష రూపాయల చొప్పున ఇవ్వాలని నేను కోరుతున్నాను. ఈ రాష్ట్రంలో దళితుల జనాభా 15 శాతం ఉన్నది...

మిస్టర్ స్పీకర్:- బాల్క సుమన్ గారు..

శ్రీ ఈటల రాజేందర్:- సార్,

శ్రీ బాల్క సుమన్:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, సొంత రాష్ట్రంలో సాధించిన పురోగతిపై స్వల్పకాలిక చర్చలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు. ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే సమున్నతమైనది తెలంగాణ ఉద్యమం. ప్రతీ పోరాటం వినూత్నం, ప్రతి కార్యక్రమ స్వరూపం సంచలనాలకు కేంద్రం. ఆనాడు తెలంగాణ ప్రాంతంలో సమైఖ్య రాష్ట్రం . . .

శ్రీ ఈటల రాజేందర్:- సార్, సార్... .

మిస్టర్ స్పీకర్:- ఒక్క నిమిషంలో ముగించాలి రాజేందర్ గారు..

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, ఈరోజు 15 శాతం ఉన్న దళిత జాతిలో ఒక్కరికి కూడా మంత్రి పదవి లేదు. మాల, మాదిగ అని కాదు. ముఖ్యమంత్రిగారు ఎవరికి ఆకలి ఉందో, ఎవరికి అవసరం ఉందో వాళ్ళచేతిలో రాజ్యాధికారం ఉండాలని చెప్పిన వ్యక్తి. ఈరోజు ఉప ముఖ్యమంత్రి లేరు. కానీ కనీసం దళితులకి మాల, మాదిగ అని కాకుండా మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కోరుతున్నాను.

పి.ఆర్.సి విషయంలో, ఆగస్టు వస్తే పి.ఆర్.సి ఇవ్వాలి. ఇంత వరకు దానికి కమిటీ వేయలేదు. ఉద్యోగులందరూ కూడా పి.ఆర్.సి కోసం ఎదురు చూస్తున్నారు. కాబట్టి ఆ పి.ఆర్.సి కమిటీని వెంటనే వేసి పి.ఆర్.సి అమలు చేయాలని, పాత పి.ఆర్.సి బకాయిలను క్లియరు చేయాలని తమరి ద్వారా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- రాజేందర్ గారు, ఎన్ని సార్లు చెప్పాలి. ఇప్పటికే 10 సార్లు చెప్పాను.

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, డి.ఎస్.సి 2008 బ్యాచ్ టీచర్లను ఆంధ్రప్రదేశ్‌లో తీసుకున్నారు, మన దగ్గర మాత్రం తీసుకోలేదు. ఇచ్చినటువంటి కోర్టు ఆర్డరు ప్రకారంగా వారిని ఉద్యోగంలోకి తీసుకోవాలని తమరి ద్వారా కోరుతున్నాను. రేషన్ కార్డులు – తెలంగాణ వచ్చిన తరువాత

రేషన్‌కార్డులను ఇవ్వలేదు. రేషన్‌కార్డు లేదని హుజూరాబాద్‌లో దళితబంధు రావడం లేదు. రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను.

చివరిగా డబుల్ బెడ్‌రూం ఇళ్ళు - దాదాపు 2,91,000 డబుల్ బెడ్‌రూం ఇళ్ళు శాంక్షను చేసి, ఈరోజు కట్టినవి ఎన్నో ఇచ్చినవి ఎన్నో లెక్కలు ఉన్నాయి. పేదవారికి అవసరమైనది గూడే. ఎవరి జాగలల్లో వారు ఇళ్ళు కట్టుకోవడానికి గతంలో ఐదు లక్షలు ఇస్తామని, తరువాత 3 లక్షలు ఇస్తామని చెప్పారు., ధరలు పెరుగుతున్నాయా, తగ్గుతున్నాయా ప్రభుత్వం ఆలోచించాలి. వారికి నిజంగా డబుల్ బెడ్‌రూం ఇళ్ళు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి. గతంలో ఇస్తామన్న ఐదు లక్షల రూపాయలు తప్పకుండా ఇవ్వాలని తమ ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను..

మిస్టర్ స్పీకర్:- రాజేందర్ గారూ, ఏమిటండీ ఇది. ఇప్పటికే నేను అనేకసార్లు చెప్పాను. కంక్లూడ్ చేయండి., మళ్ళీ మైకు కట్ చేసే పరిస్థితి తెచ్చుకోకండి. ఎట్లండీ ఇది? I am very sorry. నేను ఇప్పటికే అనేకసార్లు కంక్లూడ్ చెయ్యమని చెప్పాను. మరొకసారి మైక్ కట్ చేసే పరిస్థితి కల్పించకండి.

1.40 మ. **శ్రీ ఈటల రాజేందర్**:- అధ్యక్షా, ఇవ్వాళ ప్రతిపక్ష పార్టీల ఎమ్మెల్యేలు ఉన్న కాడ అనేక రకాల ఇబ్బందులు పెడతా ఉన్నారు. గతంలో మేము ప్రతిపక్ష ఎమ్మెల్యేలుగా ఉన్నప్పుడు మాకెప్పుడూ ఇబ్బందులు లేవు. కాని ఫస్ట్ టైం చూస్తున్నాం ఏకపక్ష నిర్ణయాలు మంచిది కాదు. మమ్మల్ని అగౌరవపరచడమంటే ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరచినట్లు. మమ్మల్ని ఇన్‌సల్ట్ చేయడమంటే మా నియోజకవర్గ ప్రజలను ఇన్సల్ట్ చేసినట్లు కాబట్టి, దయచేసి అటువంటివి జరగకుండా చూడండి. తమరికి నేను అనేకసార్లు విజ్ఞప్తి చేశాను- మాకొక రూం కేటాయించమని. మీరు ఇవ్వలేదు. మూడు నెలలా, నాలుగు నెలలా అనేది పక్కన పెట్టండి. కనీసం రూం కూడా ఇవ్వకపోవడం ఎంత అన్యాయం అధ్యక్షా. మేము నిజాం క్లబ్బుకి పోయి ఉండాలా అధ్యక్షా? కనీసం రాబోయే కాలానికైనా ఒక రూం కేటాయించే ప్రయత్నం చేయండి. నాకు తెలిసి ముఖ్యమంత్రిగారు కూడా ఒకే శాసన సభ్యుడిగా ఎంటరైనారు. ఇది గుర్తుపెట్టుకోండి. మా సభ్యుల సంఖ్య తక్కువగా ఉందని ఇన్సల్ట్ చెయ్యకండి. ఎంతమంది ఎమ్మెల్యేలు అనేది ఇంపార్టెంటు కాదు. ఆ ఎమ్మెల్యేలకి గౌరవంగాని, వారికి కావలసిన వసతులు ఏర్పాటుచేయడం కాని చేస్తే బాధ్యతాయుతంగా ఉంటుందని తమకి విజ్ఞప్తి చేస్తూ, నేడు అనేక ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలు, నాయకుల మీద కేసులు పెడుతున్నారు, ఇది మంచిది కాదు. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదు అధ్యక్షా. ఇవ్వాళ ఉన్నోళ్లు రేపు పోతుంటారు. ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ అంటుంటారు- వెయ్యేళ్లకోసం ఎవరూ రాలే, వందేళ్లకోసమే వచ్చినం. వచ్చినప్పుడు పదిమంది మెచ్చే పద్ధతిలో ఉండాలి తప్ప, ఫలానా వారి కాలంలో ఇలా ఉందని చెప్పకునే పరిస్థితి రాకూడదు. మీరు మా రిస్కుకి రావాలని చెప్పి కోరుతున్నాను. నేను పర్సనల్‌గా బాధపడడం లేదు. వ్యవస్థ మంచిది కాదు కాబట్టి ఈ విషయంలో స్పీకర్‌గా మీరు దృష్టిపెట్టి మా హక్కులు కాపాడడంలో, మా ఆత్మగౌరవం కాపాడడంలో మీరు తప్పకుండా మాకు అండగా ఉంటారని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ బాల్క సుమన్(చెన్నూరు):- అధ్యక్షా, ఈరోజు తెలంగాణ రాష్ట్రఏర్పాటు - సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పురోగతి అనే అంశం పై జరుగుతున్నటువంటి స్వల్ప కాలిక చర్చలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు తమకు నా ధన్యవాదాలు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని సుమారు ఆరు దశాబ్దాల పాటుగా తెలంగాణ ప్రాంత ప్రజానీకం కోరుకున్నారు. 1956లో తెలంగాణ ప్రాంత ప్రజల నిర్ణయానికి, అభీష్టానికి వ్యతిరేకంగా ఆనాడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణాను ఆంధ్రలో కలిపి సంయుక్త ఆంధ్రప్రదేశ్‌ను ఏర్పాటు చేసింది. 1969లో

మా రాష్ట్రం మాకు కావాలని పోరాటం చేస్తే 369 మంది తెలంగాణ బిడ్డలని కాల్చి చంపింది కాంగ్రెస్ పార్టీ. అదే విధంగా 2004లో టిఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుని ఇక్కడ రాష్ట్రంలో, అక్కడ కేంద్రంలో అధికారంలోకి వచ్చి, ప్రజా నిర్ణయాన్ని కూడా

శిరసావహించకుండా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అడుగడుగునా వ్యతిరేకంగా కొనసాగుతూ వచ్చింది కాంగ్రెస్ పార్టీ. 58 సంవత్సరాల సమైక్య ఆంధ్ర పాలనలో, సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా ఈ ప్రాంతాన్ని పరిపాలించి తెలంగాణను అన్ని రకాలుగా, అన్ని రంగాలలో వంచించింది కాంగ్రెస్ పార్టీ. అదే విధంగా భారతీయ జనతా పార్టీ కూడా అధ్యక్షా. ఆనాడు 1998-99లో ఒక ఓటు- రెండు రాష్ట్రాలు అని కాకినాడలో తీర్మానం చేసి, దాని ప్రకారం ఛత్తీస్‌ఘడ్, ఉత్తరాఖండ్ , జార్కండ్ లాంటి మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటుచేసి, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా ఆనాడు తెలంగాణ ప్రజల్ని వంచించింది, మోసం చేసింది భారతీయ జనతా పార్టీ. ఈ రెండు జాతీయ పార్టీలతో పాటు, ఆంధ్రా ప్రాంతానికి చెందిన తెలుగు దేశం పార్టీ. ఈ మూడు పార్టీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుని అడుగడుగునా అడ్డుకున్నాయి. తెలంగాణ ప్రాంత ప్రజానీకాన్ని ఇబ్బందులు పెట్టినయి. ఆనాడు 2014కి ముందు తెలంగాణ ప్రాంత ప్రజానీకం యొక్క సమస్యలు మనందరికీ కూడా తెలుసు.

మా ఆదిలాబాద్ జిల్లా నుండి తీసుకుంటే, సమైక్య పాలనలో ఆదిలాబాద్ అంటే అది అంటురోగాల జిల్లా. మహబూబ్‌నగర్ అంటే అది వలసల జిల్లా. నల్లగొండ అంటే అది ఫ్లోరోసిస్ జిల్లా, మా మెదక్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాలంటే బొంబాయి, గల్ఫ్ దేశాలకు వలసపోయే జిల్లాలుగా, హైదరాబాద్ అంటే మతచిచ్చు మంటలతో కాలిపోయే ఒక నగరంగా సమైక్య ఆంధ్ర పాలనలో తెలంగాణ జిల్లాలన్నీ కూడా తల్లడిల్లిపోయినయి. అప్పటివి కొన్ని ఫొటోలు ఈ సందర్భంగా మీకు చూపిస్తాను అధ్యక్షా. ముఖ్యంగా సమైక్య రాష్ట్రంలో రైతులు దొంగలొచ్చే సమయంలో కరెంటు కోసం ఆనాడు టార్చ్‌లైట్లు పట్టుకొని, అర్ధరాత్రిపూట పొలాల గట్ల పంట చేన్ల పొంటి తిరిగిన సందర్భాలు... చాలామంది పాముకాటుకి, తేలుకాటుకి గురై చనిపోయినటువంటి సందర్భాలు. అదే విధంగా కరెంటు ఎప్పుడొస్తుందో తెలవనటువంటి సందర్భంలో కొంతమంది చిన్నపిల్లల్ని పట్టుకొని, వచ్చే కరెంటు కోసం రాత్రి 12,1,2,3 గంటల ప్రాంతాలలో అర్ధరాత్రి వేళల్లో అక్కడ పొలాల దగ్గరనే పడుకున్న సందర్భాలు ఆనాడు సమైక్య రాష్ట్రంలో మనం చూసినం అధ్యక్షా.

అటువంటి పరిస్థితుల్లో ఆనాడు, ఒక్క మనిషి సిద్దిపేట గడ్డమీద నుంచి, ఒక బక్కపలచని బిడ్డ, ఉక్కు సంకల్పంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తప్ప తెలంగాణ రైతాంగం సమస్యలు తీరవు, తెలంగాణ జిల్లాల సమస్యలు తీరవు, తెలంగాణ ప్రజల సమస్యలు పరిష్కారం కావు అనే ఆలోచనతోని ఆనాడు కేసీఆర్‌గారు తెలంగాణ రాష్ట్రసాధన పోరాటాన్ని 2001లో మలిదశ ఉద్యమాన్ని ప్రారంభించినారు. ఆ సందర్భంలో యావత్ తెలంగాణ సమాజం కేసీఆర్‌గారి నాయకత్వంలో, కేసీఆర్‌గారి వెంట ఏ రకంగా బయలుదేరిందో మనందరికీ కూడా తెలుసు అధ్యక్షా. కేసీఆర్‌గారు 2001లో ఆనాడు తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి, మలిదశ ఉద్యమాన్ని రాజకీయంగా, అహింసాయుతంగా, శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా కొనసాగించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ పోరాటానికి స్ఫూర్తి ఆనాటి జాతిపిత మన మహాత్మా గాంధీగారైతే, లక్ష్యాన్ని చేరుకునే దారిని చూపింది డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌గారు అధ్యక్షా. అందుకనే కేసీఆర్‌గారు ఎప్పుడూ చెబుతుంటారు. మా మార్గం డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌గారి ఆలోచనా విధానం ప్రకారం బోధించు, సమీకరించు, పోరాడు అనేటటువంటి అంబేద్కర్ బాటలో మేము పోతావున్నాం, ఆ క్రమంలోనే శాంతియుతంగా, రాజ్యాంగబద్ధంగా రాష్ట్రాన్ని సాధించుకుంటామని ఉద్యమ సందర్భంగా వారు ఎప్పుడూ చెప్పే మాట.

ఆ సందర్భంలోనే తెలంగాణ సమాజానికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతని బోధించి, తెలంగాణ జనాన్ని సమీకరించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటం చేసింది కేసీఆర్‌గారు. ఒక ఉద్యమాన్ని చేపట్టి, తన జీవిత కాలంలోనే ఆ లక్ష్యానికి చేర్చడం అనేది కేవలం కారణజన్ములకే సాధ్యం అధ్యక్షా. వేరే వాళ్లతో అది

కాదు. అందుకే మేమెప్పుడూ ఉద్యమ సందర్భంలో చెప్పేది– కాలం కడుపుతో ఉండి కవిని కంటుంది, తెలంగాణ తల్లి కడుపుతో ఉండి కేసీఆర్‌ని కన్నది. కేసీఆర్‌గారి నాయకత్వంలోనే మేము తెలంగాణ సాధిస్తాం, సాధించుకున్న తెలంగాణను బ్రహ్మాండగా అభివృద్ధి చేసుకుంటాం అని ఉద్యమ సందర్భంలోనే మేము చెప్పేది అధ్యక్షా. దాన్ని నిజం చేస్తూ, ఈరోజు మాకు చాలా గర్వంగా అనిపిస్తుంది. ఈ సందర్భంగా కొన్ని ఫొటోలు మీకు, మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి కూడా చూపిస్తాను.

(గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ఇది 2001లో జలదృశ్యం కేసీఆర్‌గారు టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటుచేసినటువంటి సందర్భంలోనిది. ఇది కాళేశ్వరం సుజల దృశ్యం. ఆనాటి జలదృశ్యం నుండి ఈనాటి కాళేశ్వరం సుజల దృశ్యం దాకా కేసీఆర్‌గారిది ఒకటే కమిట్‌మెంట్. 14 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ఏ రకమైన కార్యక్రమాలు తీసుకోవాలి, ఉద్యమాన్ని ఎట్లా కొత్త పుంతలు తొక్కించాలి, ఢిల్లీ ప్రభుత్వాన్ని మెప్పించడానికి, ఒప్పించడానికి ఏ రాజకీయ పార్టీలను ఎట్లా కలుపుకొని పోవాలనే ఆరాటం ఆనాటిదైతే, రాష్ట్రాన్ని సాధించుకున్న తరువాత సాధించుకున్నటువంటి రాష్ట్రంలో దళితులకు, అణగారిన వర్గాలకు, మైనారిటీలకు, రైతులకు ఏ రకమైన కార్యక్రమాలు పెట్టాలి, సంక్షేమాన్ని ఎట్లా తీసుకుపోవాలి, అభివృద్ధిని ఎట్లా ముందుకు తీసుకుపోవాలి అనేటువంటి ఆలోచన. ఆనాడు రాష్ట్రసాధన కొరకు ఏ రకమైన పోరాటం వారు చేశారో, ఇవ్వాళ తెచ్చుకున్న రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవడానికి, రాష్ట్రప్రజల సంక్షేమం కోసం అంతే ఆరాటాన్ని కేసీఆర్‌గారు చూపిస్తున్న సందర్భం అధ్యక్షా.

ఇక్కడ ఒక రెండు,మూడు విషయాలు చెప్పుకోవాలి. మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెలంగాణ మేమిచ్చినం, మేమిచ్చినం అని చెబుతుంటారు. తెలంగాణ వాళ్లు ఇవ్వలేదు అధ్యక్షా. ఆనాడు కొట్లాడి తెచ్చుకున్నాం. ఇదే కాంగ్రెస్ పార్టీ ఆనాడు హైదరాబాద్‌ని ఫ్రీ జోన్ చేసినప్పుడు కేసీఆర్‌గారు ఆనాడు పెద్ద ఎత్తున పోరాటానికి దిగిన సందర్భాన్ని నేను చూపిస్తున్నాను. ఆనాటి కాంగ్రెస్ పార్టీ కర్కశంగా, ఇందిరా పార్కు దగ్గర దర్నా చేస్తున్న కేసీఆర్‌గారిని బలవంతంగా అరెస్టు చేసిన విషయాన్ని మనం మరిచిపోలేము (ఫోటోని ప్రదర్శిస్తూ). కేసీఆర్‌గారిని కనీసం ఆయన వయసుకి కూడా గౌరవం ఇవ్వకుండా, ఆయన ఒక ఉద్యమ నాయకుడు అనే విషయాన్ని కూడా పక్కన పెట్టికాంగ్రెస్ పార్టీ పోలీసు బలగాలతో ఏ విధంగా ఎత్తుకుపోయారో ఈ ఫొటో చూస్తే మనకు అర్థం అవుతుంది అధ్యక్షా. అయితే ఆరోజు ఈ ప్రభుత్వం హైదరాబాద్‌ని ఫ్రీ జోన్ అన్నట్లే, భవిష్యత్తులో తెలంగాణని కూడా ఫ్రీ జోన్ అంటుంది, మన పిల్లలకు ఉద్యోగాలు రావు అనే ఒక ఆలోచనతో, కేసీఆర్ సచ్చుడో, తెలంగాణ వచ్చుడో అనే నినాదాన్నిచ్చి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తప్ప మనకు గత్యంతరం లేదని ఆనాడు కేసీఆర్‌గారు ఆమరణ నిరాహార దీక్ష చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నేను గుర్తుచేయదలచుకున్నాను.

1.50 మ. ఆనాడు పెద్దఎత్తున కేసీఆర్ గారు ఆమరణ నిరాహారదీక్షకు దిగితే రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలు ఉస్మానియా యూనివర్సిటితో సహ యుద్ధకేంద్రాలై తెలంగాణ పల్లెలన్నీ, పోరాట కేంద్రాలై మొత్తం తెలంగాణ సమాజం కదిలి వస్తే గత్యంతరం లేని పరిస్థితులల్లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను కేంద్రప్రభుత్వం ప్రారంభించింది. అయినప్పటికీ ఆంధ్రపాలకుల ఒత్తిళ్లకు తలొగ్గి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో వెనుకకు పోతే పెద్దఎత్తున మేము వంట వార్పులాంటి కార్యక్రమాలను చేశాము. ఎందరో శ్రీకాంతాచారి లాంటి సోదరులు ఆత్మ బలిదానాలు చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. సిరిపురం యాదయ్యలాంటి సోదరుడు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్‌సిసి గేటు దగ్గర ఆత్మార్పణం చేసుకున్న సందర్భం ఉన్నది. వేణుగోపాలరెడ్డి లాంటి సోదరుడు ఉస్మానియా యూనివర్సిటీలో ఆత్మ బలిదానం చేసుకుంటే కేసీఆర్‌గారు అక్కడకు వెళ్లి వారి కుటుంబాన్ని ఓదార్చి వారి అంతిమయాత్రలో కూడా ఆనాడు ఉస్మానియా యూనివర్సిటీలో పాల్గొన్న విషయాన్ని నేను గుర్తు చేస్తున్నాను. కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రావడానికి కేసీఆర్‌గారి

నాయకత్వంలో గతంలో ట్యాంక్‌బండ్‌పైన మిలియన్ మార్చ్ కార్యక్రమం చేశాము. హుస్సేన్‌సాగర తీరాన గతంలో సాగరహారం అనే కార్యక్రమాన్ని చేశాము. సడక్‌బంద్ అనే కార్యక్రమంరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రహదారులన్నింటిని దిగ్బంధించి కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి తెలంగాణ రాష్ట్రం రావడం కోసం కేసీఆర్ నాయకత్వంలో మేము అహర్నిశలు పోరాటం చేశాము.

మేము తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏమి చేశారు? ఆనాడు రోశయ్య గారి పక్కన, అంతకుముందు రాజశేఖరరెడ్డిగారి పక్కన రోశయ్యగారి తర్వాత కిరణ్‌కుమార్‌రెడ్డిగారి పక్కన పదవుల్లో ఉన్నారు తప్ప పదవుల కోసం పెదవులు మూసుకొని తెలంగాణ ప్రజల కోసం పని చేయకుండా బ్రతికారు తప్ప వారెన్నడూ తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో లేరు. ఒకేఒక ఫోటో చూపిస్తాను. (సంబంధిత ఫోటోను చూపిస్తూ) వాళ్ల పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డిగారు ఆయన ఆనాడు కరీంనగర్ ప్రజల మీదకి తుపాకి పట్టుకొని బయలుదేరిన ఫోటోను చూపిస్తున్నాను. తుపాకి పట్టుకొని తెలంగాణ ఉద్యమకారుల మీదకు తెలంగాణ ప్రజల మీదకు బయలుదేరిన వ్యక్తి గతంలో సమైక్యవాది చంద్రబాబునాయుడుగారి పక్కన ఉండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అడుగడుగున అడ్డుపడ్డారు. కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిగారు తుపాకీ పట్టుకొని తెలంగాణ ఉద్యమకారుల మీదకు బయలుదేరిన విషయాన్ని మీకు, మీ ద్వారా రాష్ట్రప్రజానీకానికి కూడా గుర్తు చేస్తున్నాను.

కాంగ్రెస్‌పార్టీ, బిజెపి లాంటి జాతీయ పార్టీలది తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో ఇసుమంతైన పాత్ర లేదు. గతంలో తెలంగాణ సమాజంలోని రాజీనామాలు చేసి ఎమ్మెల్యేలు కేంద్రం మీద ఒత్తిడి తీసుకొద్దామంటే ఒక్కరు కూడా రాజీనామ చేయకుండా కాంగ్రెస్‌పార్టీ, భారతీయ జనతా పార్టీల ఎమ్మెల్యేలు పారిపోయారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు గతంలో కిషన్‌రెడ్డిగారు అంబర్‌పేట నుంచి శాసనసభ్యుడిగా ఉన్నారు. పదిమంది ఎమ్మెల్యేలు రాజీనామాలు చేస్తే బ్రహ్మాండమైన వేలాది ఓట్ల మెజారిటీతో ఆనాటి తెలంగాణ సమాజం గెలిపిస్తే అంబర్‌పేట నుంచి ఎమ్మెల్యేగా ఉన్న కిషన్‌రెడ్డిగారు రాజీనామా చేయకుండా అమెరికాకు పారిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆ విధంగా కేసీఆర్‌గారి నాయకత్వంలో అహింసాయుత పద్ధతిలో శాంతియుత పద్ధతిలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పెద్దఎత్తున **14**సంవత్సరాల పాటు మన పార్టీ పోరాటం చేసింది. ఎవ్వరేమి మాట్లాడినా తెలంగాణ సమాజం నమ్మడానికి సిద్ధంగా లేదు. స్వయంగా సోనియాగాంధీగారు వచ్చి కరీంనగర్‌లో సభ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని నేను ఇచ్చినా అని చెప్పినా కూడా ఆనాటి కరీంనగర్ ప్రజలు అక్కడ ఎం.పి.గా మా వినోద్‌గారిని గెలిపించారు తప్ప కాంగ్రెస్‌పార్టీవాళ్లను గెలిపించలేదు. ఎమ్మెల్యేగా గంగుల కమలాకర్‌గారిని గెలిపించారు తప్ప కాంగ్రెస్‌పార్టీ వాళ్లను గెలిపించలేదు. అంటే **2014**వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం మీరు ఇవ్వలేదు, కొట్లాడి కేసీఆర్‌గారి నాయకత్వంలో మేము తెచ్చుకున్నామని తెలంగాణ ప్రజల నమ్మారు కాబట్టి **2014**వ సంవత్సరంలో మాకు **63** సీట్లతో అధికారం ఇచ్చారు. దాని తదనంతరం **2018**వ సంవత్సరంలో **88** సీట్లతోమీరు బ్రహ్మాండంగా పని చేస్తున్నారు ఇంకా మంచిగా పనిచేయండని మళ్లీ అద్భుతమైన తీర్పులు ప్రజలు మాకు ఇచ్చారు. **1956,1969,1971** సంవత్సరాలల్లో, **2001**వ సంవత్సరం నుంచి మొదలుకొని **2014**వ సంవత్సరం వరకు కాంగ్రెస్‌పార్టీ తెలంగాణకు అడుగడుగునా మోసం చేసింది, వంచించింది, తెలంగాణ ప్రాంతం మీద విషం కక్కింది తప్ప తెలంగాణ ప్రజలతో ఎన్నడూ కాంగ్రెస్ పార్టీ లేదు. ఇందాక నేను చెప్పినట్లుగా భారతీయ జనతా పార్టీ ఒక ఓటు రెండు రాష్ట్రాలని మోసం చేసి తెలంగాణ ప్రజల ఓట్లు వేయించుకుని పదవులు పొందారు తప్ప తెలంగాణ ప్రాంతానికి విముక్తి కలిగించే ప్రయత్నం చేయలేదు. నేడు మేమంతా గర్వంగా, సంతోషంగా చెబుతున్నాను. మా ఉద్యమ నాయకుడే నేడు ప్రభుత్వాధినేతగా ఉండి వారి నాయకత్వంలో బ్రహ్మాండంగా తొమ్మిదేళ్లపాటు అద్భుతమైన అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుంది.

ఏదైతే ఆనాడు ఉద్యమసమయంలో కేసీఆర్‌గారు చెప్పేవారో తెలంగాణ రాష్ట్రము వస్తే బ్రహ్మాండంగా ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతుందని అదేవిధంగా గొప్పగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాము.

తెలంగాణ గతంలో మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రం, దీన్ని బలవంతంగా మనకు ఇష్టం లేకుండా ఆంధ్రతో కలిపి మనల్ని ఇబ్బందిపెట్టారని ఆనాడు కేసీఆర్‌గారు ఏదైతే చెప్పారో నేడు రాష్ట్రం ఏర్పడిన తర్వాత బ్రహ్మాండంగా సంక్షేమం చేసుకుంటూ అభివృద్ధి చేసుకుంటూ అద్భుతంగా తెలంగాణ రాష్ట్రం ముందుకుసాగుతున్నది. ఈ సందర్భంగా నేను మీ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఒక్క విషయాన్ని గుర్తు చేయదలచుకున్నాను. మనమంతా 2014వ సంవత్సరం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న తర్వాత జరిగిన కుట్రలన్నింటిని గమనించాము. గతంలో సమైక్యవాదులుగా తెలంగాణ రాష్ట్రఏర్పాటును వ్యతిరేకించిన వాళ్లు తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడి బ్రహ్మాండంగా పని చేసుకుంటూ ముందుకుపోతున్న సందర్భంలో వారు మాట్లాడిన మాటలను తెలంగాణ సమాజం ఒకసారి గుర్తుపెట్టుకోవాలని నేను కోరుతున్నాను. బెర్లిన్‌గోడ కూలిపోయింది, తూర్పు జర్మనీ,పశ్చిమ జర్మనీ కలిసిపోయాయనే మాటలు మాట్లాడారు. మా ఎమ్మెల్యేలను కొంత మందికి డబ్బుల ఎరవేసి కొనుక్కొని ఇక్కడి ప్రభుత్వాన్ని కూల్చాలనే కుట్ర చేశారు. ఆ కుట్ర చేసింది ఎవరో కాదు ఇప్పటి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి. అప్పుడు మా ఎమ్మెల్యే ఇంట్లో నోట్ల కట్టలతో దొరికిన ఫోటోను చూపిస్తూ, రాష్ట్ర శాసనసభ ద్వారా నేను రాష్ట్రప్రజానికానికి గుర్తు చేస్తున్నాను. అంటే తెలంగాణ రాష్ట్రం బ్రతకొద్దు, తెలంగాణ రాష్ట్రం బాగుపడొద్దు, తెలంగాణ ఒక రాష్ట్రంగా ఉండొద్దు అని కుట్రలు చేసిన వాళ్లు నేడు కాంగ్రెస్‌పార్టీకి అధ్యక్షులుగా ఉన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ఆనాడు తెలంగాణ రాష్ట్రసాధన కోసం రాజీనామాలు చేయనటువంటి వాళ్లు నేడు భారతీయ జనతా పార్టీకి అధ్యక్షులుగా ఉన్నారు. వాళ్ల నాయకత్వాల్లో వాళ్ల పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ ఏ విధంగా అభివృద్ధి అవుతుందో ఒక్కసారి అందరిని ఆలోచించమని నేను కోరుతున్నాను.

మీ ద్వారా రాష్ట్ర ప్రజానికానికి రెండు, మూడు విషయాలను నేను చెబుతున్నాను. తెలంగాణలో ప్రతివర్గానికి సంక్షేమం, ప్రతిరంగంలో సంతోషం, ఇది తొమ్మిదేళ్లల్లో తెలంగాణ ప్రభుత్వం సాధించిన అపూర్వవిజయం. మన రాష్ట్ర ప్రజలే కాదు, పక్కనున్న మహారాష్ట్రతోపాటు దేశ ప్రజలు మన ముఖ్యమంత్రిగారివైపు చూస్తున్నారు. ఒకనాడు దళితులను ఓటు బ్యాంకుగా చూసిన పార్టీలు, ప్రభుత్వాలు ఉన్న ఈ ప్రాంతంలో కేసీఆర్‌గారి నాయకత్వంలో దళితులకు బ్రహ్మాండమైన అభివృద్ధి జరుగుతున్నది. నేను ఒక విషయం చెప్పాలి. మొన్న గడిచిన కొన్ని రోజుల క్రితం మా మిత్రుడు బీఎం ఆర్మీ చీఫ్ చంద్రశేఖర ఆజాద్‌గారు గౌరవ ముఖ్యమంత్రిగారిని కలవడానికి ప్రగతి భవన్‌కు వచ్చారు. ఆ సందర్భంలో నాతో కొద్దిసేపు మాట్లాడితే నేను వారికి రెండు మూడు విషయాలు చెప్పాను. నేను ఆయనతో ఏమన్నానంటే మీ దగ్గర నార్త్ ఇండియాలో you are fighting caste with caste but in our state under our Chief Minister Sri KCR Sir, we are fighting caste with capital అని చెప్పాను. మీ దగ్గర కులం మీద కులంతోనే పోరాటం చేస్తున్నారు మా దగ్గర కులం మీద ఆర్థిక స్వావలంభన కోసం రాజకీయ సాధికారతకోసం మంచిమంచి కార్యక్రమాలను తీసుకొని మా దగ్గర పోరాటం చేస్తున్నాము. కేసీఆర్‌గారు ఎప్పుడూ చెబుతుంటారు. ఇతర కులాలల్లో పేదరికం ఉంటుంది. దళిత కులాలల్లో పేదరికంతోపాటు అంటరానితనం అనే సామాజిక వివక్ష ఉంటుంది. దాని నుంచి దళిత సమాజాన్ని బయటకు తీసుకొని రావాలంటే వాళ్లకు ఫైనాన్షియల్ ఎంపవర్‌మెంట్ చేయాలి. కాబట్టి ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రకాల అవకాశాలు కల్పించాలనే ఆలోచన కేసీఆర్‌గారు చేస్తున్నారు. అందులోంచి పుట్టిందే దళితబంధు పథకము, అందులోనుంచి పుట్టిందే ఎస్సీ, ఎస్టీ, స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ చట్టం, దానిలో నుంచి పుట్టిందే 20లక్షలతో విదేశాల్లో చదువుకునే దళిత పిల్లలకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ , అందులో నుంచి పుట్టిందే అంబేద్కర్‌గారి 125అడుగుల విగ్రహం హైదరాబాద్ నడిబొడ్డున ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో నుంచి పుట్టిందే మన

అంబేద్కర్‌గారి పేరుతో మన రాష్ట్రసచివాలయానికి అంబేద్కర్ సచివాలయం అని, దానిలో నుంచి పుట్టిందే నేడు దళిత వర్గాలకు సంబంధించిన పిల్లల కోసం వందలాది రెసిడెన్షియల్ విద్యాలయాలను ఏర్పాటు చేయడం. అంటే దళితులను ఆర్థికంగా ఎదగనిస్తే, ఆర్థికంగా వాళ్లకు స్వావలంబన కల్పిస్తే దళితజాతి బ్రహ్మాండంగా ఎదుగుతుందని ఒక దార్శనికునిలాగ ఆలోచిస్తూ నేడు దేశానికి దిక్సూచిగా కేసీఆర్‌గారు మారారని ఈ సందర్భంగా దళితబిడ్డగ నేను గర్వంగా తెలియజేస్తున్నాను.

చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి. కానీ నేను ఆ లోతుల్లోకి వెళ్లను. నేడు మన రాష్ట్రం యొక్క పురోగతి చూసుకుంటే మన తలసరి ఆదాయం పెరిగింది. తలసరి విద్యుత్తు వినియోగం పెరిగింది. కరెంటు కష్టాలు తీరాయి. రైతులకు బ్రహ్మాండంగా రైతుబంధు, రైతుబీమా, పంటల కొనుగోళ్ల ద్వారా సంక్షేమం అందుతున్నది. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులు కట్టుకున్నాము. మిషన్ కాకతీయలో చెరువులు బాగుచేసుకున్నాము. బీసీకులాలకు సంబంధించి ముదిరాజ్‌లకు, గంగపుత్రులకు చేపపిల్లలు పంపిణీ చేస్తున్నాము. యాదవ సోదరులకు, గొల్లకుర్మలకు గొర్రెలను పంపిణీ చేస్తున్నాము. ఈ విధంగా అనేకరకాల కార్యక్రమాలు చేసుకుంటూ ఒక వైపు అభివృద్ధి కొనసాగిస్తూ మరోవైపు సంక్షేమాన్ని చేసుకుంటూ మనం గొప్పగా ముందుకు సాగుతున్నాము.

2.00 మ. ఈ సందర్భంలో రాష్ట్రప్రజానీకానికి మీ ద్వారా నేను రెండు విషయాలు చెబుతాను. ప్రభుత్వంలో మేము ఇటు వైపు ఉన్నాము, ప్రతిపక్షాలైన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు అటు వైపు ఉన్నాయి. మాకు, వాళ్లకు తేడా ఏందంటే, బాగు చేసే ఆలోచన బీఆర్ఎస్‌ది – బదనాం చేసే ఆలోచన ప్రతిపక్షాలది, కడుపు నింపేది మేము – కడుపు కొట్టేది వాళ్లు, ప్రజల మనుషులం మేము – పార్టీల మనుషులు వాళ్లు, దూరాలోచన మాది – దురాలోచన వాళ్లది, పార్టీకోసం వాళ్లుంటారు – ప్రజల కోసం మేముంటాం, కోతలు వాళ్లవి – చేతలు మావి, కడుపు మంట వాళ్లది – కంటి వెలుగు మనది, పతనం వాళ్లది – ప్రగతి మనది, కరెంటు చూస్తే కళ్లమంట, నీళ్లు చూస్తే వాళ్లకు కడుపు మంట, రైతుల ఉసురు తీసింది వాళ్లు – రైతులకు ఊపిరి పోసింది మా కేసీఆర్ సారు, అందుకే ఇవ్వాళ తెలంగాణలో కేసీఆర్‌కు సాటిలేదు, ప్రతిపక్షాలకు చోటు లేదని చెప్పి గర్వంగా ఇవ్వాళ బీఆర్ఎస్ పార్టీగా మేము చెప్పదలచుకున్నాం.

చివరిగా ముగించే ముందు ఒక విషయాన్ని చెప్పి ముగిస్తాను. కేసీఆర్ గారి నాయకత్వంలో జరుగుతున్న ఈ ప్రగతి, అభివృద్ధి ఇట్లనే కొనసాగాలంటే, ఖచ్చితంగా పుట్టిన బిడ్డ తల్లి దగ్గర ఉంటే ఎంత భద్రంగా ఉంటదో, తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ చేతిలో ఉంటేనే భద్రంగా ఉంటది కాబట్టి కేసీఆర్ గారి చేతుల్లోనే ఈ తెలంగాణ ఉండాలి, కేసీఆర్ గారి నాయకత్వంలోనే బ్రహ్మాండంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలి, దానికోసం మళ్లీ ప్రజల ఆశీర్వాదం మాకు ఉండాలని మీద్వారా రాష్ట్రప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తూ, ఇవ్వాళ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, తెలంగాణ రాష్ట్రం సాధించిన పురోగతి మీద చర్చలో పాల్గొనే అవకాశం నాకు కల్పించినందుకు మీకు, ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ నమస్కారం అధ్యక్షా. జై తెలంగాణ, జై కేసీఆర్.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క(మధిర):- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రం వచ్చి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర అభివృద్ధి పైన లఘు చర్చలో మాట్లాడటానికి అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. అనేక దశాబ్దాల చిరకాల వాంఛైన తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలమవుతున్న సందర్భంలో రాష్ట్ర ప్రజలందరికీ కూడా అభినందనలు తెలియజేస్తున్నాను. అట్లాగే దశాబ్దాల చిరకాల వాంఛను కూడా నిజం తెలిసి పార్లమెంటులో బిల్లు ద్వారా ఈ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియాగాంధీ గారికి కూడా నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రం తెచ్చుకున్నదే నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మ గౌరవం, స్వేచ్ఛ కోసం. ఇవి ప్రధాన అంశాలుగా కావాలని రాష్ట్రంలోని

ప్రజలందరూ పోరాటం చేశారు. సరే, ప్రత్యేక రాష్ట్రం కోసం టిఆర్ఎస్ పార్టీ పెట్టి మీరు పోరాటం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ నాయకత్వం, కాంగ్రెస్ అధిష్టానంతో ఆనాడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వంతో మాట్లాడి చట్ట బద్ధంగా ఏర్పాటు చేసుకునే ప్రక్రియలో అందరూ భాగస్వాములై ఈ రాష్ట్రాన్ని తెచ్చుకున్నాం. తెచ్చుకున్న ఈ రాష్ట్రంలో మనం అనుకున్న నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మ గౌరవం, స్వేచ్ఛ అనే అంశాలను ఎంత వరకు మనం సాధించుకోగలిగామని ఈరోజు పెద్ద మనసుతో ఇక్కడ ఉన్న సభ్యులందరూ కూడా అత్యంత ప్రజాస్వామ్యయుతంగా ఆత్మ పరిశీలన చేసుకుంటూ, చర్చించుకోవడానికి ఓ చక్కటి వాతావరణ ఉండేటట్లుగా సభాపతి స్థానంలో ఉన్న మీరు చూడవలసిందిగా మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, ఈరోజు మాట్లాడే ప్రతి అంశం కూడా... ఇప్పటి వరకు మనం అనుకున్నదేంటి, సాధించిందేంటి, భవిష్యత్తులో ఇంకేమి చేయాలి? ఏం చేస్తే ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుందనే అంశాలు లోతుగా ఈ సభ ద్వారా చర్చించడానికి పునాదులు వేసుకున్న కార్యక్రమానికి మనం నాంది పలకాలని చెప్పి, ఈ సందర్భంగా మీకు, సభలో ఉన్న పెద్దలందరికీ కూడా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇందాక ఒక పెద్ద మనిషి మాట్లాడుతూ, this State is nothing but weaker section's State అని చెప్పారు. బడుగు, బలహీన వర్గాలతో ఎక్కువ సంఖ్యలో ఉన్న రాష్ట్రంగా, వాళ్లందరి జీవితాల్లో వెలుగు నిండాలని, వారందరి జీవితాల్లో మార్పు రావాలని పెద్ద ఎత్తున మనందరం ఆలోచన చేశాం. దాంట్లో భాగంగా ప్రధానంగా పోడు భూములకు సంబంధించి గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న గిరిజన సోదరులకు గాని, లేకపోతే కృష్ణానది పరివాహక ప్రాంతంలో కొంత భాగమున్న గిరిజన సోదరులకు గాని పోడు భూములకు సంబంధించి ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. ఎదురు చూస్తున్న వారందరికీ కూడా మన రాష్ట్రం వస్తే మా అందరికి భూముల పైన హక్కులు వస్తాయని, తద్వారా మేమంతా ఆత్మ గౌరవంతో బతకొచ్చని చాలా మంది పెద్ద ఎత్తున ఆశపడి, ఆనాడు ఈ రాష్ట్రంలో జరిగిన అన్ని పోరాటాల్లో పాల్గొన్నారు. సకల జనుల సమ్మెలో కూడా పాల్గొన్నారు. కాని తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు అవుతున్నా, ఈ చట్ట సభలలో అనేక సందర్భాలలో ఈ పోడు భూముల గురించి ప్రతి శాసన సభ సమావేశాల్లో ప్రతిపక్షాలుగా మేము అడగడం, ముఖ్యమంత్రి గారు అక్కడ కూర్చొని, తప్పనిసరిగా చేస్తామని చెప్పడం తొమ్మిదిన్నర సంవత్సరాలుగా మనం వింటూనే వచ్చాం. వారి సమస్యలు పరిష్కారమై ఉంటే, ఇప్పటికే ఆ పోడు భూములకు సంబంధించిన గిరిజన కుటుంబాల్లోని సోదరులందరికీ పట్టాలు చేతికి వచ్చి, ఆత్మ గౌరవంతో సంతోషంగా ఉండి ఉంటే చాలా బాగుండేదని నేను భావిస్తున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

అధ్యక్షా, అత్యంత ప్రజాస్వామ్యయుతంగా మనం మాట్లాడుకుందామని నేను ఇప్పుడే చెప్పాను. నేను ఎవరినో విమర్శించడానికో లేకపోతే తప్పు పట్టడానికో నేను మాట్లాడటం లేదు. ఉన్న అంశాలు,

నా దృష్టికి వచ్చిన అంశాలు ఏమిటంటే, పది సంవత్సరాలలో మనం సాధించిన ప్రగతి గురించి మాట్లాడుకుందామని అనుకున్నాం కాబట్టి నేను మీద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, గౌరవ సభా నాయకులు ఈ రాష్ట్రముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొని వస్తే, వీటి పరిష్కారం దొరుకుతుందనే ఆశతో నేను మాట్లాడుతున్నాను. దొరకాలని కూడా కోరుకుంటున్నాను. నేను ఒట్టిగా గాలికేం మాట్లాడట్లేదు, ఉన్నటువంటి విషయాలను ఉదాహరణలతో చెప్పదలచుకున్నాను. Forest rights Actను తీసుకువచ్చి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే పెద్ద ఎత్తున పంపకాలు జరగాలని ప్రయత్నం జరిగినప్పటికీ కొన్ని లక్షల ఎకరాలకు ఇచ్చారు, ఆ తర్వాత జరుగుతున్న ఉద్యమాలు, రకరకాల రాజకీయ పరిస్థితుల వల్ల పూర్తి స్థాయిలో ఆరోజు న్యాయం చేయలేక పోయారు. మన రాష్ట్రం వచ్చిన తర్వాత అడ్మినిస్ట్రేషన్ పీస్‌ఫుల్‌గా ఉంది, ఎటువంటి ఇబ్బందులు లేవు, ఎక్కడా ఉద్యమాలు లేవు. చక్కగా చేసుకోవడానికి అవకాశమున్నప్పటికీ కూడా అది జరగలేదని నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

ఉదాహరణకి – ఆసిఫాబాద్ జిల్లా ఉట్నూరు మండలం ఉస్నాపూర్ గ్రామ పంచాయతీ దేవగూడ గ్రామంలో నేను ప్రత్యక్షంగా గోండ్ల గూడెంలో ఉన్న వాళ్లతో కూర్చొని, మాట్లాడి, వాళ్లదగ్గర ఉన్న పాత రికార్డుల పాస్ పుస్తకాలు చూసిన తర్వాతనే నేను మీతో మాట్లాడుతున్నాను. అక్కడ మరప గంగాబాయి, శ్రీరామ్‌లక్ష్మీబాయి, మిరపగోస్ పటేల్ మమ్మల్ని కూర్చోబెట్టి వారి దగ్గర ఉన్న పాత పాస్ పుస్తకాలు తీసుకువచ్చి, పోడు భూముల విషయంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా ధరణి వచ్చిన తర్వాత మాకు పట్టాలు ఇవ్వట్లేదు, మేము అనాదిగా ఇక్కడే సాగు చేసుకుంటున్నాం. మేము వేసుకున్న పంటను కూడా ట్రాక్టర్లతో తొక్కించి, మా భూములను లాక్కున్నారు, ధరణిలో మా భూములను ప్రభుత్వ భూములుగా చూపిస్తున్నారు, ఎప్పటి నుంచో చేసుకుంటున్న మా భూముల సంగతేంటి, దీనికి మాకు న్యాయం చేయండని స్పష్టంగా వారు అడిగిన మాటలనే మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

అలాగే కెరమెరి మండలం బుర్సుమెట్ట క్యాంపులో సుమన్‌బాయికి **4.32** గుంటలు, డాక్రే రుక్మిణిబాయికి **3.31** గుంటలు, బాలె లక్ష్మీబాయి, సుశీలబాయికి అటవీ చట్టం ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం భూములిచ్చింది. వాళ్ల పాత పాస్ పుస్తకాలను నన్ను కూర్చోబెట్టి చూపించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాళ్లకు కొత్త పాస్‌బుక్కులు ఇవ్వకపోగ ఆ భూములను ప్రభుత్వ భూములుగా చూపిస్తూ, మమ్మల్ని సాగు చేసుకోనివ్వడం లేదు, మేము గోండ్లుగూడెంలో ఉండే వాళ్లం ధరణిలో మా పేరు మీద రికార్డులు ఉంటేనే కదా మేము వ్యవసాయం చేసుకునేది లేకపోతే అటవీ అధికారులు వచ్చి భయపెడుతున్నారు, రికార్డుల్లో లేకపోతే మేమంతా చచ్చిపోయినట్లుగానే భావిస్తా ఉన్నాం, కాబట్టి దయచేసి ఇవి మీరు చూడండని చెప్పారు. అట్లాగే, ఆసిఫాబాద్ మండలం తుంగెడ లక్ష్మీపురం గ్రామ ప్రజలకి సంబంధించి **1956**లో వచ్చిన Tenancy Act ప్రకారం భూములు ఇస్తే, ఆ భూములు ఈరోజు ధరణిలో వారి పేరు మీద రావట్లేదని చెబుతున్నారు.

2.10 మ.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:– అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు పోడు భూవములకు సంబంధించి ప్రస్తావించారు. ఆ పోడు భూములు అంటే అటవీ భూములు, ఈ అటవీ భూములకు Separate entity, సపరేట్ పద్ధతి, సపరేట్ వ్యవహారం ఉంటుంది. దానికి సంబంధించి సుప్రీంకోర్టు కూడా చాలా జడ్జిమెంట్‌లు కూడా ఇచ్చింది. రెండవది కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇచ్చిన పట్టాలు కావొచ్చు, మా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పట్టాలు కావొచ్చు, బేసిక్ ప్రిన్సిపుల్ ఏంటంటే గతంలో ఈ చట్టం తెచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే, మన్మోహన్‌సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న క్యాబినెట్ ఈ చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం ప్రకారం ఎవరైతే గిరిజనులు అటవీ భూములను ఆక్రమించుకొని చాలా సంవత్సరాలైందని ఎస్టాబ్లిష్ అవుతుందో వారికి మాత్రమే పట్టాలు ఇస్తుంది. ఆ పట్టాలు కూడా ఫారెస్ట్‌లో పంట పండించుకోవాలి తప్ప ధరణిలోకి రావు. ఎందుకంటే ఆ భూములకు ఓనరు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మాత్రమే వంద సంవత్సరాలైనా, ఐదొందల సంవత్సరాలైనా. కాంగ్రెస్ పార్టీ హయాంలో తెచ్చిన చట్టం ప్రకారం ఫైనల్ హక్కు మాత్రం that land remains with Forest Department only. అది రెవిన్యూ రికార్డుల్లోకి రాదు. అడవి యొక్క entity separateగా ఉండాలని సుప్రీంకోర్టు అనేక దఫాలుగా ఇచ్చిన జడ్జిమెంట్ తరువాత కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకొని చెప్పింది. ఆర్ఓఎఫ్ఆర్ కావొచ్చు, ఇంకోటి కావొచ్చు, ఆ భూమి గిరిజనులు సాగు చేసుకోవడానికి, బ్రతకడానికి మాత్రమే ఉంటుందని. భట్టి గారు చెప్పినట్లుగా పాత పాస్ పుస్తకమని కొత్తగా మళ్లీ పాస్‌పుస్తకాలు ఇవ్వరు, ఎందుకు ఇస్తారు? ఆ సందర్భమే ఉత్పన్నం కాదు. ఆర్ఓఎఫ్ఆర్ కింద

సర్టిఫికెట్ ఉంటే సరిపోతుంది, దాన్ని రిపీట్ చేయరు. ఈ మధ్య కొత్తగా ఇంతకుముందు ఏమి లేనటువంటి గిరిజనులకు ఫ్రెష్‌గా పాస్‌పుస్తకాలను ఇచ్చినాము అది కూడా ధరణిలోకి రాదు వస్తదన్న భ్రమలో కూడా ఎవరూ ఉండకూడదని మనవి చేస్తున్నాను. దానికి కారణం ఏంటంటే .. అది అటవీ భూముల క్రిందనే ఉంటుంది, యాజమాన్య హక్కు అటవీశాఖకు మాత్రమే ఉంటుంది తప్ప యాజమాన్య హక్కులు రైతుల పేరు మీద రావు. కానీ ఆదిలాబాద్ జిల్లాలో మిత్రులు జోగురామన్న గారు మంత్రిగా ఉన్న సమయంలో, ఇప్పుడు సదరు శాఖకు మంత్రిగా ఉన్న ఇంద్రకరణ్‌రెడ్డి గారు గానీ చాలా మంది ఎమ్మెల్యేలు రిప్రజెంట్ చేసిన తరువాత మేము దయతలచి వారు కూడా బతకాలి, వారు గట్టిగా ఉండాలని మేము రెండు మూడు పనులు చేశాము. ఒకటి కరెంటు లైన్‌లు ఇప్పించాము, త్రీ ఫేజ్ కరెంటు కావాలంటే ఇచ్చాము. రెండవది.. ఇతర రైతులకు రైతుబంధు ఏవిధంగానైతే ఇస్తున్నామో అదే విధంగా ఇచ్చాము. గతంలో ఇంతవరకూ ఏ ప్రభుత్వం చేయలేదు గానీ మాప్రభుత్వం మాత్రం చేసింది. ఈ మధ్య కాలంలో పంపిణీ చేసిన పోడు భూములకు పట్టాలు పొందిన వాళ్లకు కూడా రైతుబంధు పడే తరుణంలో నేను ఆర్థిక శాఖ మంత్రి గారికి ప్రత్యేకంగా చెప్పి బడ్జెట్ ఏర్పాటు చేసి ఈ నాలుగు లక్షల ఎకరాలకు కూడా సర్టిఫికెట్‌లు ఇచ్చి వెంటనే రైతుబంధు కూడా ఇవ్వడం జరిగింది. అతిత్వరలో వారికి కరెంటు కనెక్షన్లు కూడా ఇవ్వబోతున్నామనే విషయాన్ని మిత్రుడు భట్టి విక్రమార్క గారు గమనించాల్సిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, ఉస్నాపూర్ గ్రామ పంచాయతీ, దేవగూడ గ్రామం ఉట్నూరు మండలానికి సంబంధించిన పాతపాస్ పుస్తకాలు అంటే గత ఉమ్మడి ప్రభుత్వంలో ఉన్న పాస్‌పుస్తకాలు, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొత్త పాస్‌పుస్తకాలు ఇస్తున్నాము. ఆ పాత పాస్‌పుస్తకాలు చూపిస్తే కొత్త పాస్‌పుస్తకాలు ఇవ్వాలి, కానీ అలా ఇవ్వకుండా అవన్నీ ఫారెస్ట్ భూములని ధరణిలోకి ఎంట్రీ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారని పాదయాత్రలో నేను వెళ్లినప్పుడు నన్ను కూర్చో బెట్టిపాస్ పుస్తకాలతో సహా ఇచ్చారు, దీనికి సంబంధించిన సమాచారం ఊరు పేరుతో సహా తమరి ద్వారా మంత్రిగారికి పంపిస్తున్నాను. అంతే కాకుండా అక్కడి ప్రజలు ఇంకొక విషయం చాలా లోతుగా చెప్పారు. పోడు భూములతోపాటు అడవులలో అనాదిగా బ్రతుకుతూ మాకు ఏ సమస్య వచ్చినా, ఎలాంటి ఇబ్బంది వచ్చినా స్థానికంగా ఉండే ఐటిడిఏ అధికారుల దగ్గరకు వెళుతూ ఉండేవారము, వారు పాఠశాలలు, భూములు, కరెంటు వంటి సౌకర్యాలతోబాటు బావులు కూడా తవ్వించారు. ఇలా అన్నీ చేశారు మాకు ఏ సమస్య వచ్చినా వెంటనే ఐటిడిఏ అధికారులే పరిష్కారం చేసేవారు. ఈ ప్రభుత్వంలో ఉన్నటువంటి ఐటిడిఏలన్నీ నిర్వీర్యం చేయడం వలన ఏదైనా సమస్య వచ్చి చెప్పాలన్నా అధికారులు లేరు ఉన్నా వారి నుండి స్పందన లేదు అని దయచేసి మీరు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మాకు మేలు జరిగేలా, మా సమస్య పరిష్కారం అయ్యేలా చూడాలని ఆ గ్రామ ప్రజలు స్పష్టంగా చెప్పారు, అదే విషయాన్ని నేను మీ దృష్టికి కూడా తీసుకువస్తున్నాను. అదే అడవి ప్రాంతంలో ఉన్న మరొక తెగ ఓజా తెగ వీరు స్థానికంగా ఉండి చిన్న చిన్న వస్తువులు తయారు చేసుకుంటూ మార్కెటింగ్ చేస్తూ బ్రతికేవాళ్లు, గతంలో ఐకేపి వ్యవస్థ ద్వారా మహిళలకు, సభ్యులందరికి వడ్డీ లేని ఋణాలు ఇచ్చి వారందరిని ప్రోత్సహించేవారు కానీ ఇప్పుడు ఇదంతా జరగడం లేదు దయచేసి మీరు వచ్చారు కాబట్టి ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని నన్ను కోరారు. కాబట్టి దయచేసి ఐటిడిఏలను, ఓజా తెగకు సంబంధించిన వారు ప్రత్యేకంగా బొమ్మలు తయారు చేసి పంపిస్తుంటారు కాబట్టి వీరికి సంబంధించిన ఋణ సౌకర్యాల గురించి చర్యలు తీసుకోవాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అదే విధంగా పోడు భూములు ఆదిలాబాద్ నుండి భద్రాచలం జిల్లా వరకు కృష్ణానదీ పరివాహక ప్రాంతంలో కూడా కొన్ని ప్రాంతాలలో ఉన్నాయి ఈ ప్రాంతంలో నివసించేవారు కూడా మనవాళ్లే. ఒక ప్రాంతంలో వారైతే మరీ బాధగా చెప్పిన విషయమేమంటే మేము పెళ్లిళ్లు చేసుకోవాలంటే చిన్నదో పెద్దదో

పందిర్లు వేసుకొని పెళ్లిళ్లు చేసుకుంటుంటాము, అలాంటిది వేంవము పందిరి వేసుకోవడానికి కర్రలు, ఆకులు తెచ్చుకోవడానికి వెళితే ఫారెస్టు అధికారులొచ్చి మాపైన కేసులు పెట్టి పందిర్లు కూడా గుంజుతున్నారు అని ఈ విషయం మీరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వారు కోరడం జరిగింది. నేను ఈ సమస్యకు సంబంధించి వివరాలు కూడా రాసిస్తాను. దయచేసి ఇలాంటి అన్యాయాలు జరగకుండా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ధరణి పోర్టల్‌తోబాటు అసైన్డ్ భూములకు సంబంధించి కూడ చెబుతాను.

ఆదిలాబాద్ జిల్లా నుంచి ఖమ్మం జిల్లా వరకు ప్రతి జిల్లాలో కూడా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, ఇతర ప్రభుత్వాలు కానీ భూమి లేని నిరుపేద ప్రజలకు పంపిణీ చేసిన భూముల్ని ఇప్పుడు అనేక అవసరాలని చెప్పి వెనక్కి లాక్కుంటున్నారు. ధరణిలో చేర్చకుండా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు, మేము ఎక్కడికి వెళ్లి చెప్పుకోవాలని తిరిగి తిరిగి అలిసిపోతున్నామని చెబుతున్నారు. ఒక కేసు వింటేనైతే నాకు చాలా బాధ అనిపించింది, ఇది మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో.. 1970లో మేము వెట్టిచాకిరీ చేసుకొని జీవించే వాళ్లం, ఆ వెట్టిచాకిరీ విముక్తి కోసం ఆనాటి ప్రభుత్వాలు మమ్మల్ని బయటకు తీసుకొచ్చి కాలనీ కట్టించి కొన్ని భూములు కూడా మాకు ఇచ్చారు. ఇవ్వాళ ధరణి పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిన తరువాత ఆ భూములు, ఇండ్లు మావి కాదని మమ్మల్ని బయటకు పంపించేస్తున్నారని చెప్పారు. ఆ ఊరి పేరు పోలంపల్లి గ్రామం ఆ సంఘానికి సంబంధించి వచ్చి వినతిపత్రం ఇచ్చిన వ్యక్తి పేరు జంబిసెట్టి రాఘవులు, ఆ కాలనీ పేరు కూడా బాండెడ్ లేబర్ కాలనీ అనే ఉన్నది. ఇటువంటి పరిస్థితులు ఇప్పటికి కూడా గ్రామాల్లో చాలా చోట్ల ఉన్నాయి. అలా అసైన్డ్ చేసిన భూములను సాధ్యమైనంత వరకు వాళ్లకే ఉండే విధంగా చూడటంతోబాటు ధరణి పోర్టల్‌లో వాళ్లందరి పేర్లు వచ్చేటట్లుగా మిమ్మల్ని చూడవలసిందిగా మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

గ్రామాలలో, జిల్లాలలో అలా ఉంటే అర్బనైజేషన్‌కు వచ్చేసరికి గ్రామాలలోని పరిస్థితి గురించి నిన్న కూడా నేను సభలో చెప్పాను. గ్రామాలలో హరితహారం పేరు మీద, రైతు సమన్వయ వేదికల పేరు మీద, గ్రామ పంచాయతీ బిల్డింగు నిర్మాణాల పేరు మీద, , స్మశాన వాటికలు కట్టాలంటే కూడా ఆయా గ్రామాల్లో గత ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్డ్ భూములను వెనక్కి తీసుకొని కడుతున్నారు. వాళ్లు అసలే తినడానికి తిండి లేనటువంటి వాళ్లు, వాళ్లకు దొరక్క, దొరక్క అరెకరమో, ఎకరమో దొరికింది. ఇవ్వాళ వాళ్ల భూములను వెనక్కి తీసుకుంటే వాళ్లు బ్రతకలేని పరిస్థితి ఉంటుంది కాబట్టి దయచేసి ఈ రాష్ట్రంలో ఎవ్వరికి అసైన్డ్ చేసిన భూములను కూడా ఈ ప్రభుత్వం ఎలాంటి అవసరం ఉన్నా గాని వెనక్కి తీసుకోకుండా అవసరమైతే ప్రభుత్వం డబ్బులు పెట్టి భూములు అమ్ముతామన్న వాళ్ల దగ్గర డబ్బులు పెట్టి భూములు అమ్ముతామన్న వాళ్ల దగ్గర కొనుగోలు చేసి కొత్త కార్యక్రమాలకు ఉపయోగించుకోవాలి తప్ప పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను వెనక్కి మాత్రం తీసుకోవద్దని నేను మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(ఈ దశలో సంబంధిత ప్రతిని గౌరవ సభాపతిగారికి అందజేశారు)

2.20 మ. చందనవల్లి గ్రామంలో 1800 ఎకరాల అసైండ్ భూములను వెనక్కి తీసుకొని బహుళజాతి సంస్థలు, అది కూడా ప్రపంచంలోనే అత్యంత సంపన్నమైన అమెజాన్ లాంటి కంపెనీలకు ఇస్తున్నారు. ఆ గ్రామంలోని ప్రజలు నెలల తరబడి మా భూములు మాకే ఉండనివ్వండని వేడుకుంటున్న పరిస్థితి చాలా హృదయ విదారకంగా ఉంది. నేను ముఖ్యమంత్రిగారికి ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నాను. మనం పది సంవత్సరాలు పండుగ చేసుకున్న సందర్భంగా రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు బలహీన వర్గాలకు, వాళ్లకు ఆనాటి ప్రభుత్వాలు పంపిణీ చేసిన భూములను కొన్ని లక్షల కోట్ల రూపాయల విలువైన భూములు, అవి వాళ్లకే ఉంటే కనీసం వాళ్లు ఆర్థికంగా సాధికారత సాధించి తలెత్తుకొని బ్రతకగలుగుతారు. దయచేసి

వాళ్లకు ఇచ్చిన భూములను ఒక్క ఎకరం కూడా వెనక్కి తీసుకోవద్దని చెప్పి మీ ద్వారా వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ గ్రామంలో సర్వే నెం.282, 292, 290 మరియు 296-బిలో 164 ఎకరాల 35 గుంటల అసైండ్ భూమిని హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, పర్యాటక శాఖలకు అంటూ బదిలీ చేశారు. ఆ తరువాత ఆ భూమిని వేరేరకంగా, వేలం ద్వారా అమ్మేయడానికి చూస్తున్నారు. ప్రభుత్వం హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో ఏదో అవసరాల కోసమో, ఆసుపత్రి పెట్టడానికో, తాగు నీటిని తీసుకురావడానికి, రోడ్డు వేయడానికి తీసుకున్నారంటే అర్థం ఉంది. ఆ భూములు వాళ్ల చేతుల్లోనే ఉంటే వాళ్లు కోటీశ్వర్లు అయ్యేవారు,

వాళ్ల చేతుల్లోనుంచి తీసుకుంటే బిక్షాధికారులు అవుతారు. నేను ముఖ్యమంత్రిగారికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను, ఆ భూములను కూడా అసైండ్ చేసిన పేదవారికే ఉండేటట్లు చూడాల్సిందిగా మరీ మరీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

అసైండ్ భూములలో కొన్ని చోట్ల, చిన్న అర్బన్ సెంటర్లలలో ప్లాటింగ్ చేసి అమ్ముకుంటున్నారు. పేదల భూములను వెనక్కి తీసుకొని ప్లాటింగ్ చేసి ఏ అర్థం ఉంటుంది, చాలా బాధగా ఉంటుంది. వాళ్ల భూములు వాళ్లకే ఉండేటట్లు చూడాలని చెబుతున్నాను. మరో చిన్న అంశాన్ని కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను, దళితులతోపాటుగా గిరిజనులు చెప్పిన విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మేము అడవిలో పుట్టాము, అడవిలోనే పెరిగాము, అడవిలో బ్రతుకుతాము, అడవిలోనే చస్తాము, అడవులలో దొరికే వనరులతోనే బ్రతుకుతుంటామన్నారు. ఈ మధ్య కాలంలో జిన్నారం అనే ఊరిలో ఆదివాసీలు అక్కడే ఉండే చెరువులో చేపలు పట్టుకోడానికి వెళ్లారంట, మేము అనాదిగా అక్కడ చెరువులో చేపలు పట్టుకొని బ్రతికుతున్నాము, చేపలు పట్టుకోవడానికి వెళ్లనందుకు మా మీద కేసులు పెట్టారు. వాగులో దిగొద్దని చెప్పారని మాదృష్టికి తెచ్చారు. మీరు కావాలంటే వెరిఫై కూడా చేసుకోవచ్చు, ఈ వార్త రాసినందుకు పత్రికా విలేఖరుల మీద కూడా కేసులు పెట్టారు. కేవలం వాగులోకి వెళ్లినందుకే ఎందుకు కేసులు పెట్టారని నేను వాళ్లను అడిగాను, అది టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ అని అక్కడ నుంచి అందరినీ ఖాళీ చేసి బయటకు వెళ్లాలని అన్నారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ కదా మాకు ఇబ్బంది ఉందంటే, బయట ఎక్కడైనా రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ క్రింద మాకు ఊరు కట్టించి, ఇళ్లు కట్టించి పంపిస్తే అర్థం ఉంది. ఉట్టిగనే మమ్మల్ని ఖాళీ చేసి వెళ్లమంటే మేము ఎక్కడి వెళ్లి బ్రతకగలం. మేము అడవి వదిలి బటయకుపోవాలంటే నీళ్ల నుంచి బయటపడ్డ చేపల్లాగా గిలగిలా కొట్టుకుంటున్నాము, ఏదైనా రిహాబిలిటేషన్ ఏర్పాటు చేయాలని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని చాలా స్పష్టంగా అడిగారు, దానిని మీ దృష్టికి వస్తున్నాను.

ఆ అడవి ప్రాంతంలోనే, నార్త్ తెలంగాణలో వృత్తుల మీద బ్రతికేవాళ్లకు కూడా ఉన్నారు. కుండలు చేసుకునే కుమ్మరి వాళ్లు, కుమ్మరి తండా అనే గ్రామంలో కుండలు చేసుకొని బ్రతికే వాళ్లను అడవిలోకి వెళ్లి మట్టి తీసుకోనివ్వడం లేదంట, ఊరి పేరే కుమ్మరి తండా. చేసిన కుండలను కాల్చడానికి కట్టెల కోసం అడవులకు వెళితే కట్టెలె తీసుకోవద్దంటారు, మాకు భూమి లేదు, వేరే వృత్తి లేదు. ఇది తప్ప మేమే ఎట్లా బ్రతికేదని అడుగుతున్నారు. పాత మంచిర్యాల దగ్గర వెదురు బుట్టలు చేసుకొని బ్రతికే వాళ్లు, మేము తరతరాలుగా బుట్టలు చేసుకునే బ్రతుకుతున్నాము. అడవుల నుంచి వెదురు బొంగులను తెచ్చుకోనివ్వడంలేదని, కేసులు పెడుతున్నారని అంటున్నారు. ఇటువంటి చిన్నచిన్నవి.... వాళ్లవి చిన్న జీవితాలు, అటువంటి వాళ్లను రక్షించాల్సిన బాధ్యత, వాళ్లను గుర్తించాల్సిన బాధ్యత మనదే. దయచేసి ఆ కార్యక్రమాన్ని కూడా చేపట్టాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నిధులను పెద్ద ఎత్తున దళితుల కోసం, గిరిజనుల కోసం ఉపయోగిస్తే ఇటువంటి అంశాలు ఎక్కడెక్కడైతే ఉత్పన్నమవుతున్నా, వారికి స్వయం ఉపాధి కల్పించడానికి ఉపయోగపడతాయి కాబట్టి

ఆ నిధులను వాటికే కేటాయించేటట్లుగా.... ఉద్యోగాలు లేదా స్వయం ఉపాధి వచ్చేటట్లుగా చేయాలని నేను మీ ద్వారా వారిని కోరుతున్నాను.

ఎందుకంటే మన రాష్ట్రం తెచ్చుకుందే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రవ్యాప్తంగా చాలాచోట్ల నిరుద్యోగ యువతీ, యువకులు కూడా నన్ను కలిశారు, రెండు మూడు సంఘటలను నేను మీ దృష్టికి తీసుకొస్తాను. వాటి గురించి ఆలోచిస్తే మీరే నిర్ణయిస్తారు. ఆలేరు మండలంలో బాలరాజు, సత్యనారాయణ అనే ఇద్దరు యువకులు నా చేతిని పట్టుకొని వాళ్ల ఇంట్లోకి తీసుకెళ్లి చూపించారు. మేము ఉస్మానియా యూనివర్సిటీలో M.Sc ఫిజిక్స్ చదివి, ఆ రోజుల్లో తెలంగాణ ఉద్యమంలో మామీద పది, ఇరవై కేసులు కూడా ఉన్నాయి. ఉద్యోగాలు రాక ఇంటికి తిరిగి వచ్చి ఇస్త్రీ పెట్టి పెట్టుకొని రజక వృత్తి చేసుకుంటున్నామని, వాళ్లు ఇస్త్రీ చేసే ఇస్త్రీ పెట్టె, టేబుల్‌ను నాకు చూపించారు. M.Sc ఫిజిక్స్ ఒకాయన, ఇంకొకాయన M.A. B.Ed. ఏదో చేశానని చెప్పారు. ఈ రకంగా ఆ నిరుద్యోగ యువతీ, యువకులు ఆందోళన చెందుతున్నారు, వాళ్ల గురించి మనం సీరియస్‌గా ఆలోచన చేయాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

జి. రేణుక అని ఒక క్రీడాకారిణి BA, B.Ed. చేసిన దళిత యువతి నల్గొండ ప్రాంతంలో ఎంపీడీవో కార్యాలయం ముందు... టేబుల్ టెన్నిస్ ఆటలో నేషనల్ ప్లేయర్‌గా నేను పార్టిసిపేట్ చేశాను, B.A., B.Ed. చేశాను, నాకు కావాల్సిన సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ చేసుకోవడానికి, నేను బ్రతకడానికి లేదు ఉద్యోగం కూడా రావడంలేదన్నా... నేను చాలా రోజుల నుంచి ప్రయత్నం చేస్తున్నాను, చివరికి ఏమీ దొరకక ఎంపీడీవో ఆఫీసు ముందు రోడ్డు కింద గోలీసోడా బండి పెట్టుకొని బ్రతుకుతున్నాను, మాకు ఉద్యోగాలు వచ్చేటట్లుగా చూడండి అని చెబుతున్నారు. పాత మంచిర్యాల జిల్లాలో B.Tech. చేస్తున్న శివ అనే విద్యార్థి జ్యూస్ దుకాణం పెట్టుకొని జీవనం వెళ్లదీస్తున్నానని చెప్పాడు. నేను చిన్న ఉదాహరణలు చెబుతున్నాను.

(అంతరాయం)

నేనేమీ తప్పు చెప్పడంలేదు కదా.... నేను చెప్పేది ముఖ్యమంత్రిగారికి అర్థమవుతుంది. మీరు దయచేసి వినండి, బాధతో వాళ్లు చెప్పిన మాటలను మీ దృష్టికి తీసుకువస్తే పదేళ్ల పండుగ చేసుకున్న దానికి అర్థముంటది, దానిని సరిచేసుకోవచ్చు. సరస్వతి అనే క్యాన్సర్ పేషెంట్.. గ్రూప్–1 పరీక్షలు జరుగుతుంటే నా బిడ్డను పరీక్షకు పంపించాను, ఉద్యోగం వస్తుందని చూసాను, గ్రూప్–1 పరీక్షలు క్యాన్సిల్ అయితే తిరిగి మళ్లీ మా ఊరు వచ్చాడు, నేను క్యాన్సర్‌తో బాధపడుతున్నాను. మిషన్ కుట్టుకొని నా బిడ్డను చదివించాను, నా బిడ్డకు ఉద్యోగం వస్తుందా ఈ రాష్ట్రంలో అని కన్నీళ్లు పెట్టుకొని బాధపడింది. వీటి గురించి మనం ఆలోచన చేయకపోతే ఎవరు ఆలోచన చేస్తారు. అందుకే నేనేమంటున్నానంటే నిరుద్యోగ యువతీ, యువకుల కోసం గ్రూప్–1, గ్రూప్–2 పరీక్షలు కానీ మిగతా పరీక్షలు కానీ...

2.30 మ. **మిస్టర్ స్పీకర్:**– భట్టి గారూ, మీరు చేసిన ఆరు మాసాల పాదయాత్ర గురించి ఇక్కడ చెప్పాలంటే సమయం సరిపోదు. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు జవాబివ్వాలి. ఈరోజు మనందరం సంతోషంగా ఉందాం, మనందరం కలిసి అయిదు సంవత్సరాలు సభను నిర్వహించుకున్నాం, కాబట్టి ఈరోజు కూడా సంతోషంగా సభను జరుపుకోవడానికి దయచేసి సహకరించండి. ఎవరి మనుసు నొప్పించాలనే ఉద్దేశం కాదు గాని టైం ముఖ్యమైనది కాబట్టి try to conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, నేను కూడా రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలనే చెబుతున్నాను తప్ప వేరే ఉద్దేశంతో చెప్పడం లేదు. రాష్ట్రం హ్యాపీగా ఉండాలి, రాష్ట్రంలో ఉండే స్టేక్ హోల్డర్స్ కూడా హ్యాపీగా ఉండాలని కోరుతున్నాను. దాని కోసమే రెండు, మూడు ఉదాహరణలు చెబితే అంటే కనీసం పేర్లతో సహా చెబితే రాష్ట్రంలోని పరిస్థితులను రెక్టిఫై చేస్తారని చెప్పాను. నేను నిరుద్యోగ యువతీ, యువకుల గురించి చెప్పాను. రాష్ట్రంలో ఉండే ఉద్యోగావకాశాలను వెంటనే చూడాలని, ఒకవేళ ఉద్యోగావకాశాలు ప్రభుత్వంలో రాకపోతే ప్రైవేటు రంగంలో

ఉన్న వ్యవస్థలలోనైనా నిరుద్యోగులకు సాఫ్ట్ స్కిల్స్ ట్రైనింగు ఇప్పించి ఆ రంగాలలో ఉద్యోగాలు వచ్చేటట్లుగా చూడటం కోసం కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి. వీటి కోసం ఫైనాన్స్ కార్పోరేషన్‌లాంటిది ఏర్పాటుచేసి సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటు ద్వారా.......గతంలో అంటే మా కాంగ్రెస్ హయాంలో APSFC ఉండేది. ఇప్పుడు కూడా అలాంటి ఒక ఫైనాన్షియల్ కార్పోరేషన్‌ను పెట్టి నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహించడం, సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంటును ప్రోత్సహించడం కోసం విరివిగా ప్రోత్సహించండి, తద్వారా రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు పోవడంతోబాటు మానవ వనరులకు ఉపయోగపడుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి అసలు ఈ రాష్ట్రం దృష్టిపెట్టింది, పెద్ద మొత్తంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు అట్లాగే మిషన్ భగీరథ కోసం ఖర్చు పెట్టింది. ఈ ఇరిగేషన్ ప్రాజెక్టులలో కూడా చాలాచోట్ల ప్రాజెక్టులున్నాయి, కాలువలు లేవు. పాత ప్రాజెక్టులున్నాయి, మెయింటెనెన్స్ లేదు. ఉదాహరణకు కడెం ప్రాజెక్టు గాని లేదంటే కొమరంభీమ్ ప్రాజెక్టు గాని లేదంటే ఇతర మీడియం ప్రాజెక్టు గాని గత ప్రభుత్వ హయాంలో కట్టిన ప్రాజెక్టు కాలువల యాన్యువల్ మెయింటెనెన్స్ లేనందున చాలాచోట్ల నీళ్లు ఉన్నప్పటికీ పంట పొలాలకు నీళ్లు పోలేని పరిస్థితి ఉన్నది.

నా నియోజకవర్గంలోనే జాలుమూడి ప్రాజెక్టు దగ్గర లెఫ్ట్ కెనాల్, రైట్ కెనాల్ రెండూ మట్టితో పూడుకుపోయి దానిని తొలగించడానికి డబ్బులు అడిగితే లేవనో లేదంటే EGSలో పెడతామనో చెప్పారు కానీ అవి కూడా పెట్టనందున ఇప్పుడు నీళ్లు రాక నారుమడులు ఎండిపోతున్నాయని ప్రతిరోజూ అక్కడి రైతులు ఫోన్‌లు చేసి అడుగుతున్నారు. కాబట్టి వీటన్నింటిని యాన్యువల్ మెయింటెనెన్స్ చేయిస్తే కొత్తగా కట్టే ప్రాజెక్టులతోబాటు పాత ప్రాజెక్టులను కూడా ఉపయోగంలోకి తీసుకొని రాగలిగితే పెద్దఎత్తున రైతులకు ఉపయోగపడుతాయని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను.

ఇక పెండింగు ప్రాజెక్టులకు సంబంధించి ప్రాణహితకు పైన ఈ ప్రభుత్వం ప్రాజెక్టును కడతామని చెప్పింది. ప్రాణహిత చేవెళ్లను రీ డిజైన్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టును కిందికి తీసుకొచ్చి కట్టారు. వాటి ద్వారా ముంపుకు గురయ్యే ప్రాంతాలైన చెన్నూరు, మంథని, మంచిర్యాల, భూపాలపల్లి వంటి నియోజకవర్గాలలోని గ్రామాలు ముంపుకు గురయ్యాయి. అలాగే మీ బాన్సువాడలోని గొల్లవాగు కాలువలను బాగు చేసుకుంటే ఇంకా ఎక్కువ ఉపయోగించుకోవచ్చు. ఈ ప్రాజెక్టులలో ప్రాణహితను.... ఈ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కట్టినా పైన ఉన్న ప్రాణహిత నీళ్లను కూడా ట్యాప్‌చేసి ఆదిలాబాద్ జిల్లాకు సాగునీరు ఇస్తామని చెప్పింది. దానిని కూడా త్వరగా పూర్తిచేసి ఉంటే ఆదిలాబాద్ జిల్లావాసులకు కూడా సాగునీరు అందేది కానీ అలా జరగనందున అక్కడి రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి ఆ ప్రాజెక్టును పూర్తి చేయాల్సిందిగా కోరుతున్నాను. అదే గోదావరిపైన మా కింద ఉన్న ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ రీ డిజైన్ చేశారు.

(బెల్)

Sir, just I am making suggestions. రాష్ట్రం బాగుండటానికి, ఆనందంగా ఉండటానికి మాత్రమే చెబుతున్నాను తప్ప నేను క్రిటిసైజ్ చేయాలనో లేదంటే బురద జల్లాలనో మాట్లాడటం లేదు.

మిస్టర్ స్పీకర్:- మీరు మీ ప్రసంగాన్ని మొదలు పెట్టి అరగంట అయింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, మీరు పదే పదే బెల్ కొడుతుంటే నాకు కూడా సబ్జెక్టు డీవియేట్ అవుతున్నది. ఇందిరాసాగర్, రాజీవ్‌సాగర్‌లను రీ డిజైన్ చేసి సీతారామ ప్రాజెక్టును మొదలు పెట్టారు. కానీ ఇంతవరకు దాని ద్వారా నీళ్లు రావడం లేదు. దాని కింద మరొకటి సీతమ్మ బ్యారేజీ కట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే టెండర్లు కూడా పిలిచినట్లున్నారు. నేను మొన్న ముంపుకు గురయ్యాయని ఆ ప్రాంతాలకు వెళితే దాని ఒడ్డునే ఉన్న

సున్నంబట్టి గ్రామం పూర్తిగా మునిగిపోయింది. నేను అక్కడి ప్రజలను పలకరించడానికి పడవలో వెళ్లాను. ఆ సీతారామ ప్రాజెక్టు కట్టేటప్పుడు సైంటిఫిక్‌గా కొంత రిటైనింగ్ వాల్స్ ముందువరకు తీసుకొని పోగలిగితే తప్ప దుమ్ముగూడెం పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి గూడాలన్నీ మునిగిపోతున్నాయి. ఈ ముంపుకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా మనదే. ఎందుకంటే వాళ్లంతా మనవాళ్లే. కొంచెం కిందికి వెళితే పోలవరం నుంచి వచ్చే బ్యాక్ వాటర్, ఇక్కడికొస్తేనేమో సీతమ్మసాగర్ ప్రాజెక్టు వాటర్, ఇంకొంచెం ముందుకు వెళితే తుపాకులగూడెం, సరే దాని ముంపు ఎంతుంటుందనేది తెలియదు. ఈ విధంగా ముంపుకు గురి కాకుండా ఉండేటట్లుగా చూడటానికి మొన్న మా సభ్యుడు శ్రీధర్‌బాబు గారు కూడా మాట్లాడుతూ మానేరు డ్యాంపైన కట్టిన కొన్ని చెక్ డ్యాంలు లెఫ్ట్, రైట్ సైడ్‌లు రిటైనింగ్ వాల్స్ లేకపోవడం వలన చాలాచోట్ల కోసుకొనిపోయి వరద ముంపుకు గురయ్యాయని చెబుతున్నారు.

నా నియోజకవర్గంలో కిన్నెరసాని నదిపైన కట్టిన నాగారం అనే గ్రామం అనుకుంటాను. దానిని 16కోట్ల రూపాయలు వెచ్చించి రెండు సంవత్సరాల క్రితం కట్టారు. అది పూర్తిగా కొట్టుకొని పోయింది. దాని పక్కనే ఉన్న గ్రామం ఒడ్డు కూడా కోసుకొని పోయింది. దానిని నేను ప్రత్యక్షంగా చూశాను. దయచేసి వీటన్నింటిని వెరిఫై చేపించి కావలసిన రెక్టిఫికేషన్ చేపించాలని కోరుతున్నాను. గోదావరి నదిలో ఉన్న నీళ్లను పూర్తిస్థాయిలో మనం వాడకంలోకి తీసుకొని రావడం కోసం చేయాల్సినకార్యక్రమాలు అనుకున్నంతస్థాయిలో జరగలేదన్నది నేను పూర్తిగా నమ్ముతున్నాను.

ఈ ప్రభుత్వం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్‌ను తీసుకొచ్చారు. పంపు చేసే నీళ్లకంటే వదిలే నీళ్లే ఎక్కువవుతున్నాయి. మీరు రిజర్వాయర్లు నింపినప్పుడు వాటికి కెనాల్స్ కూడా పెట్టి డిస్ట్రిబ్యూటింగ్ కెనాల్స్‌ను కూడా పెట్టి అదనపు ఆయకట్టును తీసుకొస్తే తప్ప వాటిని కట్టడం వలన ఉపయోగం లేదు. అదనపు ఆయకట్టును డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ద్వారా రావడానికి ఎప్పటివరకు పూర్తి చేస్తారు, ఎన్ని లక్షల అదనపు ఆయకట్టును తీసుకొస్తారనే వివరాలను రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని కోరుతున్నాను.

కృష్ణానదికి సంబంధించి నక్కలగండి దగ్గర ఉన్న SLBC టన్నెల్ గాని పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పేరుమీద తీసుకున్న రిజర్వార్లు గాని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయరు మీరు చాలా సందర్భాలలో అక్కడికెళ్లి అటు పరిగికి గాని, షాద్‌నగర్ ప్రాంతానికి గాని ఉపయోగపడతాయి కాబట్టి తప్పనిసరిగా నీళ్లు అందిస్తామని చెప్పారు. కానీ ఈ మధ్య నేను అక్కడికి వెళ్లి చూస్తే ఇప్పటివరకు అక్కడ భూసేకరణ గాని ఎలాంటి ఇతర పనులు గాని మొదలు కాలేదు. దయచేసి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్‌ను వెంటనే టేకప్ చేస్తే ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ తీరుతుందని మీద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను.

MR.SPEAKER:– Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అధ్యక్షా, నేను కంక్లూడే చేస్తున్నాను. రాష్ట్రం ఏర్పాటై ఆనందంగా పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో ప్రజలకు ఏం కావాలనేది చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– ఇతరులకైతే చెప్పగలుగుతాను గాని మీరు నా స్థానంలో డెప్యూటీ స్పీకర్‌గా కూర్చున్న వారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:– అలాగే వట్టెం రిజర్వాయర్, ఉద్దండాపూర్ రిజర్వాయర్‌ల గురించి నేను ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారు హ్యూమన్ టచ్ ఉన్నవారని విజ్ఞప్తి చేస్తున్నాను. వారు కూడా తప్పకుండా పరిగణనలోనికి తీసుకుంటారని ఆశిస్తున్నాను. ఈ రిజర్వాయర్లలో మునిగిపోయిన నాలుగు తండాల వాసులు గిరిజనులే. అందులో ఒక గ్రామం మొత్తం ఎస్సీలు. ఈ అయిదు గ్రామాలలో ఇతర వర్గాల వారికి చెందిన వారెవరూ లేరు. అలాంటి గ్రామస్థులకు మానవత్వంతో ఒక గ్రామాన్ని నిర్మించి వాళ్ల బిడ్డలకు ఉద్యోగాలు కల్పించి వాళ్లకు భవిష్యత్తు మీద ఆశ కల్పించే విధంగా కార్యక్రమాలు చేయాలి తప్ప మేం గిరిజనులం, దళితులం కాబట్టి మాకు అన్యాయమైపోయింది,

నోరు లేదు, మాట్లాడితే కూడా వమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదని వారు బాధ పడితే మనకు కూడా మంచిది కాదు. నేను ప్రత్యక్షంగా చూసిన తరువాతనే మీద్వారా వారి దృష్టికి తీసుకొని వస్తున్నాను. తప్పనిసరిగా ఈ ప్రభుత్వం నేను చెప్పిన విధంగా చేస్తుందనే ఆశిస్తున్నాను. వీరి కోసం గ్రామం కొత్తగా నిర్మించి రోడ్లు వేయాలి, బడి కట్టాలి, కరెంటు సరఫరా ఇవ్వాలనే విధంగానే మన భూసేకరణ చట్టం (ఆర్ అండ్ ఆర్)కూడా చెబుతున్నది. అట్లాగే SLBC టన్నెల్‌కు సంబంధించి కూడా నేను అక్కడికి వెళ్లి చూశాను. టన్నెల్ ఒక పెద్ద కార్యక్రమం.

2.40 మ. అధ్యక్షా, నేను ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్దకు వెళ్లి చూశాను. అది ఒక పెద్ద కార్యక్రమం. నలభై రెండో, నలభై మూడు కిలోమీటర్లు ఉంటుంది అనుకుంటున్నాను. ఆ టన్నెల్ బోర్ మిషన్ పని ఆగిపోయింది. అక్కడ పనివాళ్లు కూడా లేరు, ఆరు నెలల నుండి అక్కడ పని ఆగిపోయిందంట. ఎస్ఎల్‌బిసి పూర్తయితే నల్గొండ జిల్లాకు పెద్ద ఎత్తున గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తాయని ఆశపడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిందే ఇది. పదేళ్లు అయిపోతుంది నలభై రెండు కిలోమీటర్లలో 32, కిలోమీటర్ల పని అయిపోయిందని, ఇంకో పది కిలోమీటర్ల పని అయ్యేది ఉందని చెబుతున్నారు. దానిని పూర్తి చేసుకుంటే గ్రావిటీ ద్వారా కృష్ణా నీళ్లని పెద్దఎత్తున నల్గొండ జిల్లాకు తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి, దానిని వెంటనే పూర్తి చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఉదయ సముద్రం, బ్రాహ్మణవెల్లి ప్రాజెక్టు పనులు కూడా నత్తనడకన నడుస్తున్నాయి, వాటిని కూడా పూర్తి చేయాల్సిందిగా నేను కోరుతున్నాను.

కృష్ణా, గోదావరి నదులు మనకు చాలా ముఖ్యం. కృష్ణా నదీ నీటిలో మన వాటా ఎంతో కేంద్రం ఇంతవరకు చెప్పడం లేదని నేను పత్రికల్లో చదువుతున్నాను. రాష్ట్రం విడిపోయి పదేళ్లు అవుతున్నప్పటికీ, మన రాష్ట్రవాటా ఎంత అనేది ఇంతవరకు తేల్చకపోతే ఎలా అధ్యక్షా? తేల్చాలి కదా మీ వాటా ఇంత, మీరు ఇంత కట్టుకోండని చెప్పాలి కదా. రెండు రివర్ బోర్డుల మేనేజ్‌మెంట్ అంతా మాకు ఇచ్చేసేయండి మేము కంట్రోల్ చేస్తాం, మీకేం బాధ్యత లేదు అంటే, ఎవరు కంట్రోల్ చేస్తారు, ఎవరు వింటారు. దానిమీద కూడా రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచన చేసి మన నీళ్ల వాటా మనకే ఉండేటట్లుగా ఈ రెండు నదుల మీద మేనేజ్‌మెంట్ మనకే ఉండేటట్లుగా గట్టిగా స్టాండ్ తీసుకోవాల్సిందిగా నేను రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అట్లాగే ఇండ్ల స్థలాలు లేనటువంటి పేద వారికి ఇండ్లు నిర్మించాలని కోరుతున్నాను. మన రాష్ట్రం మనకు వచ్చింది, మనది సంపద గల రాష్ట్రం అని ఇండ్లు లేని పేదలు ఇండ్లు వస్తాయని తొమ్మిదిన్నర సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు. వారికి ఇండ్లు కల్పించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అధ్యక్షా, ఇందిరా కాంగ్రెస్ సమయంలో, 1980లో ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలను అక్వైర్ చేసి పేదలకు ఇండ్లు ఇచ్చింది. ఇప్పుడు మనకు ప్రత్యేక రాష్ట్రం వచ్చింది. అన్ని గ్రామాల్లో పేదలకు ఎవరెవరికైతే ఇండ్ల స్థలాలు లేవో వారందరి కొరకు అవసరమైతే ప్రతి గ్రామంలో ల్యాండ్ అక్వైర్ చేసి, ఇండ్లు ఇప్పించండి. ఇండ్లు లేకుండా రాష్ట్రంలో బ్రతకడం ఏమిటీ అధ్యక్షా?

అధ్యక్షా, హైదరాబాద్‌లో రెండు లక్షల చదరపు అడుగుల స్థలంలో ఉండేవారు ఒకరు. నలభై గజాల ఇండ్ల స్థలం లేక బాధపడేవారు ఇంకొకరు. ఈ వ్యత్యాసాలతో మనం సంతోషంగా, ఆనందంగా ఉండలేము. అందరం బాగుంటేనే మనం ఆనందంగా ఉంటాం. ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలను, మైనారిటీ వర్గాలను బాగా చూసుకోవాల్సిన అవసరం మనందరిపైన ఉంది.

అలాగే సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ఆలోచిస్తే, సింగరేణి బొగ్గు గనులు మన దగ్గర ఉండటం మనందరికీ గర్వకారణం. ఒకప్పుడు ఎప్పుడో ఉద్యోగాల గనిగా పేరున్నప్పుడు లక్షా ఐదువేల ఉద్యోగాలు ఉండేవంట. రాను, రాను 63వేలకు వచ్చింది. కొన్ని రోజులకు గాను అవి 43వేలకే వచ్చాయి. ఈ పరిస్థితి ఎందుకు వస్తుందని అంటే, సింగరేణి బొగ్గు గనులను ఒబి తీయడానికో, మరోదానికో ప్రైవేటైజేషన్ చేయడం వలన ఉద్యోగాల సంఖ్య తగ్గుతూ వస్తుందని

చెబుతున్నారు. రాష్ట్రప్రభుత్వం యొక్క బాధ్యత ఏమిటంటే, ఆస్తులు సృష్టించడంతోపాటు, ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించడం కూడా మన బాధ్యతే.

అందుకే, Mahatma Gandhi National Rural Employment Guarantee Scheme(MGNREGS) అని దానిద్వారా లాభాలు వస్తాయని, కమర్షియల్ కోణంలో ఆలోచించకుండా లక్షకోట్ల పైబడి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం అలాట్ చేసింది. ఇప్పుడున్నటువంటి బిజెపి ప్రభుత్వం దానికి కూడా కోతకోస్తూ 60వేల కోట్లకి కుదించిందంట. సింగరేణి కాలరీస్‌లో ఉన్నటువంటి బొగ్గు బాయిలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతున్నాను. భారతదేశంలో అత్యంత expertise ఉన్నటువంటి కంపెనీ ఇది. ఏమి ఇబ్బంది లేదు, గతంలో వాళ్లు ఉమ్మడి రాష్ట్రంలో ఓబి ఇచ్చి ఉండవచ్చు. ఓబి కూడా రద్దు చేద్దాం. మన రాష్ట్రం వచ్చిన తరువాత కూడా బొగ్గు తీయడం ప్రైవేట్ వారికే ఇస్తే ఇప్పుడు 43వేలు ఉన్న ఉద్యోగాలు ఒక దశాబ్దం తరువాత ఐదు వేలకే వస్తాయి.

ఉత్తర తెలంగాణలో ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు కూడా స్థానికంగా ఉన్నటువంటి యువతీ యువకులకు పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కలగడానికి ఇది ఏకైక ప్రభుత్వరంగసంస్థ. దీనిని కాపాడుకుందాం, దీని నిర్వహణ మొత్తం ఓబితోపాటు, బొగ్గు తీసే పని కూడా సింగరేణి కాలరీస్‌తోనే చేపిద్దాం. నేను ఒకతన్ని ఇందారం బొగ్గుబాయి దగ్గర కలిసినప్పుడు అతను చెప్పింది ఏమంటే, ప్రైవేటు అతనేమో జీతం రూ.12,500/- ఇస్తున్నాడంటా, అదే వాచ్‌మెన్ ఉద్యోగం సింగరేణిలో చేస్తున్న అతన్ని నీ జీతం ఎంత అని అడిగితే రూ.45,000/- అని అన్నాడు. ఎంత శ్రమ దోపిడి అధ్యక్షా. ఈ మధ్యలో డబ్బంతా ప్రైవేట్ వ్యక్తి ఒక్కడు దోచుకొని పోతున్నాడు. అదంతా మన బిడ్డలకి పంపిణీ చేస్తే బాగుంటుందని నేను మీద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అలా చేస్తారని నేను ఆశిస్తున్నాను.

మిషన్ భగీరథ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమం ఇది. గుజరాత్‌లో కేవలం పైపులు, ట్యాంక్‌లే ఉన్నాయి, ఇక్కడైతే మనం నీళ్లు కూడా పారిస్తున్నామని చెబుతున్నారు. ఈ ప్రాజెక్ట్‌పైనా ఎవరైనా ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని కోరుతున్నాను. ఎందుకంటే ఇది చాలా ప్రిస్టీజియస్ ప్రాజెక్ట్, ఎక్కువ డబ్బులు కూడా ఖర్చు పెట్టామని చెబుతుంది ప్రభుత్వం. మంచినీళ్లు ఎక్కడెక్కడా రావడం లేదో నేను గ్రామాలతో సహా చెబుతాను. ఒక ప్రత్యేక అధికారిని నియమించి అన్ని గ్రామాలను తనిఖీ చేసి ఎక్కడెక్కడ నీళ్లు రావడం లేదో ప్రభుత్వానికి నివేదించవుని చెప్పండి. పైపులున్నాయి, ట్యాంక్‌లున్నాయి కానీ నీళ్లు రావడం లేదు. సార్ నేను ఫోటోతో సహా పంపిస్తాను. నేను విమర్శించడానికి చెప్పడం లేదు సార్. ఉన్న వాస్తవాలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతే, కనీసం correction measures ఏమైనా జరుగుతాయని తెలియజేస్తున్నాను. దీనిమీద డబ్బులు ఖర్చు పెట్టాం కదా. వృథాగా పోవద్దనేది నా బాధ.

మిస్టర్ స్పీకర్:- అదికాదండీ నిన్న పల్లె ప్రగతిపై చర్చ జరిగింది, మంత్రిగారు సమాధానం కూడా ఇచ్చారు. మళ్లీ రిపీట్ చేయడం ఏమిటండీ.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- దయచేసి ఈ ఫొటో పంపించండి సార్(ఫొటో పంపించడం జరిగింది) Sir I am making a suggestion and a special request also. ఎందుకంటే, వాటిల్లో నీరు పారాలి సార్.

రాష్ట్రంలోని రైతుల వద్దనుండి ప్రతి సంవత్సరం ప్రభుత్వం ధాన్యం కొంటూనే ఉంది. కానీ, సమయానికి కొనడం లేదు. సమయానికి పెట్టుబడి పెట్టడం ఎంత అవసరమో, సమయానికి ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడం కూడా అంతే అవసరం. ఎందుకంటే ఇంతకుముందు లాగా గూళ్లేసి కళ్లాలు పోసుకునే పరిస్థితి లేదు. కోస్తా ఉన్నారు, రోడ్డు మీద పోస్తున్నారు. ఆ రోడ్డు మీద పోస్తున్న సందర్భంలో పది, పదిహేను రోజులు అట్లాగే ఉంటే వర్షాలు వస్తే తడుస్తున్నాయి. కుటుంబం, కుటుంబం అంతా రోడ్డు మీదనే

పడుకుంటున్నారు. ఇది ప్రాక్టికల్‌గా నేను చూసి చెబుతున్నాను. చేసిన పనికి ఫలితం రాకుండా పోతుంది. కాబట్టి, ఇప్పుడే కాకుండా భవిష్యత్తులో సీజన్ వచ్చినప్పుడు వెంటనే ఐకెపి సెంటర్స్‌తోనో, సొసైటీస్‌తోనో కొనుగోలు చేపించే కార్యక్రమం చేపట్టాలని కోరుతున్నాను. పాపం రైతులు అమాయకులు, వారికి స్లిప్ ఇస్తారు. మిల్లుకు పోయిన తరువాత క్వింటాల్ కి పది నుండి పన్నెండు కిలోల తరుగు తీస్తున్నారు. నేను చెప్పేది తప్పు అని భావిస్తే వెరిఫై చేసుకోండి. ఒప్పు అని భావిస్తే సంతృప్తి పడండి. నేను కాదని అనడం లేదు.

శ్రీ పువ్వాడ అజయ్ కుమార్:- (మైకు లేకుండా) అధ్యక్షా, గౌరవ సభ్యులు తప్పు చెబుతున్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, నేను రాష్ట్రం మొత్తం గురించి చెబుతున్నాను. ప్రభుత్వం కొనుగోలు చేయడం లేదని చెప్పడం లేదు. కొనుగోలు చేసే క్రమంలో జరుగుతున్న ఇబ్బందుల గురించి చెబుతున్నాను. సరి చేసుకుంటే మంచిది, లేదంటే గాలికి వదిలేయండి.

2.50 మ. సార్ నేను చెప్పినవన్నీ కూడా ఉపయోగపడే సలహాలే. రాష్ట్రంలో ఉన్నటువంటి బలహీల వర్గాల వారి సమస్యలు చాలా పెద్దఎత్తున ఉన్నాయి. సార్, నేను ఎక్కువ టైం తీసుకోను.

మిస్టర్ స్పీకర్:- కంక్లూడ్ చేయండి. ఇప్పటికే 50 నిమిషాలు అయింది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్ నేను ప్రజలకు మేలు కలగాలని చెపుతున్నాను. నేను వీవర్స్ ఇళ్లకు వెళ్ళాను. వీవర్స్ అందరూ నాకు చెప్పిన ఒక చిన్న అంశం మీ దృష్టికి తీసుకువస్తే వారికి న్యాయం జరుగుతుందని చెపుతున్నాను. వాళ్ళేం చెపుతున్నారంటే, మా బిడ్డలను చదివిస్తున్నాము. వారికి ఏ ఉద్యోగాలు రావడం లేదు. పోనీ వెనక్కి వచ్చి ఈ నేత పని చేపిద్దామంటే ఈ పని కూడా రావడం లేదని, వాళ్ళు అటూ, ఇటూ కాకుండా అయిపోతున్నారని చెప్పారు. మేము ప్రపంచంతో పోటీపడి ఏదైనా అప్‌డేట్ చేసుకుందామంటే ఫైనాన్షియల్ అసిస్టెన్స్ రావడం లేదు. బలహీన వర్గాలకి, గీత, నేత కార్మికులకు ఇతర వర్గాల వారికి ఫైనాన్షియల్ అసిస్టెన్స్ రావాలంటే ఎస్.సి., ఎస్.టిలకు సబ్‌ప్లాన్ పెట్టినట్టు బి.సిలకు కూడా ఒక సబ్‌ప్లాన్ పెడితే మేము కూడా మా వృత్తులను అప్‌డేట్ చేసుకోవడానికి, టెక్నాలజీ పెంచుకోవడానికి ఉపయోగపడుతుంది, దయచేసి దీన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళండని వాళ్ళు చెప్పారు, నేను మీకు చెపుతున్నాను.

అలాగే నేత కార్మికులు .. కూడు, గుడ్డ, నీడ. మనకు బట్టను అందిస్తున్న నేత కార్మికులు అడిగిందేంటంటే, వాళ్ళు బట్టలను నేయడానికి కరెంటుని ఉచితంగా అందించమని అడుగుతున్నారు. ఇది పెద్ద ఇబ్బందికరమైంది ఏమీ కాదు కదా సార్. నేత కార్మికులకు కూడా కరెంటు ఉచితంగా ఇస్తే వాళ్ళకు ఉపయోగపడుతుందని చెపుతున్నారు.

మిస్టర్ స్పీకర్:- థాంక్యూ భట్టిగారు., థాంక్యు

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, ఎట్లా సార్ .. సార్

మిస్టర్ స్పీకర్:- మీరు కంక్లూడ్ చేయడం లేదు. కంక్లూడ్ చేయండి అని చెపుతున్నాను, మీరు చేయడం లేదు. Kindly co-operate.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, నాగన్న గౌడ్ అనే ఒక చదువురాని గీత కార్మికుడు మీకు చెప్పమని నాకొక మాట చెప్పాడు. ఆయన ఏమన్నాడంటే మేము తరతరాల నుండి బాధపడుతూనే వున్నాము. మాకు పెద్దగా ఏమీ ఇవ్వాల్సిన అవసరం లేదు. మా పిల్లలకు కె.జి టు పి.జి వరకు ఇంగ్లీషు మీడియంలో పూర్తిగా ఫ్రీ ఎడ్యుకేషన్, ఫ్రీ మెడికల్ ట్రీట్‌మెంటు ఇప్పించండి చాలు, మా జీవితాలు,

మా తరువాతి తరాలు బాగుపడతాయని, ఇది ప్రభుత్వానికి చెప్పి చేపించండని చెప్పాడు.

సార్ ఇంకొక చిన్న సమస్యని మహిళలు ముఖ్యమంత్రిగారికి చెప్పమన్నారు. బెల్టు షాపులతో ప్రతి గ్రామంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు. బెల్టు షాపులు సార్, వైన్ షాపులు సార్. ప్రతి గ్రామంలో మహిళలందరూ బెల్టు షాపులపై నియంత్రణ చేయాలని కోరారు. పొద్దున్నించి

సాయంత్రం దాకా కష్టపడిపనిచేసి వచ్చిన డబ్బులను తీసుకుని త్రాగి ఇళ్ళకు వస్తున్నారు, మేము రకరకాల ఇబ్బందులు పడుతున్నామని, ఈ బెల్టు షాపులు లేకుండా చూడండని గ్రామాల్లోని మహిళలు అడుగుతున్నారు. బెల్టుషాపుల వల్ల మద్యం వల్ల చిన్న చిన్న ఆదాయం కలిగినటువంటి కుటుంబాలు .. ఒక చీప్ లిక్కర్ రెండువందల రూపాయలు. రోజుకి ఒకటి త్రాగితే నెలకి ఆరువేలు పోతున్నాయి, రెండు త్రాగితే పన్నెండువేలు పోతున్నాయి. నెలకి పన్నెండువేలు ఒక చిన్న కుటుంబం కోల్పోతే ఎంత ఇబ్బంది అవుతుందో మీరొకసారి ఆలోచించండి. కాబట్టి బెల్టు షాపులపైన నియంత్రణ తప్పనిసరిగా చేయాలని నేను మీద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సార్, ఈ రాష్ట్రవిభజనలో భాగంగా భద్రాచలంలోని ఒక ఐదు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించారు. ఈ ఐదు గ్రామాలు ఆంధ్రాలో కలపడం వలన భద్రాచలం ప్రక్కన ఉన్న దుమ్ముగూడెం మండలానికి పోవాలంటే .. అక్కడ వాళ్ళు పట్టించుకోవడం లేదు, ఆ గ్రామాలను పూర్తిగా వదలేశారు. నేను మొన్న చూశాను. వాటిని పూర్తిగా వదిలేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆ ఐదు గ్రామాలని మన రాష్ట్రంలో కలుపుకునేట్లు చేయాలి. అవి భద్రాచలానికి ఆనుకునే ఉన్నాయి సార్. ఐదు గ్రామాలే సార్, మండలాలు కాదు. ఐదు మండలాలు అడిగితే అవి వచ్చేవి కాదు, పోయేవి కాదు. కనీసం ఐదు గ్రామాలైనా వస్తే ఉపయోగం ఉంటుంది.

మా శాసన సభ్యుడు వీరయ్య గారు కూడ శాసనసభలో పదే పదే విజ్ఞప్తి చేశారు. వరదలు వచ్చినపుడల్లా వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. మనం అటు వెళ్ళాలంటే కూడా వెళ్ళే పరిస్థితి లేదు. దయచేసి ముఖ్యమంత్రిగారు దీనిమీద ఆలోచన చేయాలి.

దళితబంధు నిధులను సాధ్యమైనంతవరకు అందరికీ ఇవ్వండి, త్వరగా ఇవ్వండి. గిరిజన బంధు కూడా పెడతారని నేను ఎక్కడో చదివాను. అవి కూడా చేయండి. బి.సి సబ్‌ప్లాన్ చేయండి. బి.సి బంధు తీసుకుని రండి. మైనారిటీలకు కూడా సచార్ కమిటీ వేశారు, సాధ్యమైనంత వరకు అవి అమలు చేయడానికి ప్రయత్నం చేయండి. మైనారిటీలలో కూడా చాలా మంది పేదవారు ఉన్నారు. వారికి కూడా ఏదైనా మైనారిటీ బంధు లాంటిది పెట్టండి.

యూనివర్సిటీలలో అధ్యాపకులను పెద్ద ఎత్తున రిక్రూట్ చేయండి. మన యూనివర్సిటీలు కూడా ప్రపంచంతో పోటీ పడేట్లుగా గ్లోబలైజేషన్‌లో మల్టీ నేషనల్ కంపెనీలలో, కార్పోరేట్ సెక్టార్స్‌లో ఉద్యోగాలకు పనికి వచ్చేటువంటి కోర్సులను కూడా పబ్లిక్ యూనివర్సిటీలలో ప్రవేశ పెట్టండి. దేశం అంతా ఎలాగున్నా కానీ మన రాష్ట్రంలో శాసనసభలో చట్టం చేసి ప్రైవేటు యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్న సందర్భంలో తప్పనిసరిగా లెవెల్ ప్లేయింగ్ ఉండాలి, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉండేట్లుగా ఆలోచన చేసి అమలు చేయాలని నేను కోరుతున్నాను.

అలాగే టీచర్లు లేనటువంటి పాఠశాలలు మన రాష్ట్రంలో చాలా ఉన్నాయి. ఒకటే క్లాసు రూములో ఇంగ్లీషు, తెలుగు మీడియంలలో చెపుతున్నారు. వాటికి సంబంధించి కూడా డిఎస్‌సి ద్వారా రిక్రూట్ చేసి పాఠశాలలో ఉపాధ్యాయులను భర్తీ చేస్తే గ్రామీణ స్థాయిలో వారందరికీ పెద్దఎత్తున ఉపయోగపడుతుంది.

ఈము పక్షుల పెంపకానికి గతంలో రైతులకు పెద్దఎత్తున రుణాలు ఇచ్చారు. నాబార్డు నుంచి వచ్చిన రుణాలతో వచ్చిన ఈము పక్షుల కల్టివేషన్ బాగా దెబ్బతిన్నది. ఆ రైతులంతా అప్పులు తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏదైనా అవకాశం ఉంటే పాడి రైతులతోపాటూ వారిని కూడా పరిగణనలోనికి తీసుకుని వారికి రుణమాఫీ గురించి పరిశీలన చేయవలసిందిగా నేను కోరుతున్నాను.

అంతిమంగా గ్రామపంచాయితీలలో పనిచేసే కాంట్రాక్టు కార్మికులు, మల్టీపర్పస్ వర్కర్లు చాలా పేదవాళ్ళు సార్. తెలంగాణ పది సంవత్సరాల పండగ సందర్భంగా వాళ్ళందరినీ రెగ్యులరైజ్ చేయండి, వాళ్ళు పండగ చేసుకుంటారు. గ్రామపంచాయితీలలో, ఐకెపిలో, మిషన్ భగీరథలో

చాలామంది స్వీపర్లు, వర్కర్లు కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్‌లలో పనిచేస్తున్నారు. వారందరికీ పేస్కేలు ఇచ్చేవిధంగా చూడాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారు., అంతిమం అంతిమం అనుకుంటూ చెపుతూనే ఉన్నారు.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- సార్, కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌కి సంబంధించి జి.ఒ.నెం.46ని విడుదల చేశారు. ఆ జి.ఒ.లో ఉమ్మడి హైద్రాబాదు ఒక్కదానికే 53 శాతం ఇచ్చి మిగతా జిల్లాలకు 47 శాతం ఇవ్వడం వలన గ్రామీణ ప్రాంతంలో ఉన్న అభ్యర్థులు ఎక్కువ మొత్తంలో నష్ట పోతున్నారు. వారికి కటాఫ్ మార్కులు కూడా ఎక్కువ పెట్టడం వల్ల చాలా మంది నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి జి.ఒ.నెం.46ని మరొకసారి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

మనం సాధించుకున్న ఈ తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ పండగ చేసుకోవాలి. ఈ సంపద, వనరులు రాష్ట్రంలో అందరికీ పెద్దఎత్తున సమానంగా పంచబడాలి. ఇక్కడున్నటువంటి భూములు, ఇతర వనరులు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కావలసిన పరిస్థితులు కల్పించాలి. అందరూ ఆత్మగౌరవంతో స్వేచ్ఛగా, భయంలేనటువంటి భావ స్వేచ్ఛను వ్యక్తపరచుకునేటువంటి స్వేచ్ఛతో కూడిన తెలంగాణాని నిర్మించుకోవడానికి కావలసిన చర్యలన్నీ తీసుకోవల్సిందిగా నేను కోరుతున్నాను. ఎందుకంటే చాలా చోట్ల భావ వ్యక్తీకరణ లేదు. పోలీసు కేసులేమన్నా పెడతారేమో అని భయపడుతున్నారు. ఆ భయం లేనటువంటి పరిస్థితులను కూడా తీసుకురావలసిందిగా మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతూ ముగిస్తున్నాను. థాంక్యూ.

3.00 మ.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రసాధన- తదనంతర ప్రగతి పథం మీద ఈరోజు సభలో గౌరవనీయులు శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీగారు, శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డిగారు, శ్రీ ఈటల రాజేందర్‌గారు, శ్రీ బాల్క సుమన్‌గారు మరియు శ్రీ భట్టి విక్రమార్కగారు పాల్గొన్నారు. వారందరికీ నా ధన్యవాదాలు అధ్యక్షా.

భట్టి విక్రమార్కగారు చాలా రమ్యంగా వారి యొక్క పాదయాత్ర దృశ్యాన్ని ఆవిష్కరించే ప్రయత్నం చేసినారు. చాలా సంతోషం. నేను చేయకూడదని అనడం లేదు. మీరు మరొక పర్యాయం చేయాలని కోరుతున్నాను. పాదయాత్ర కొరకు ఒక నాయకుడు బయలుదేరితే కొందరొచ్చి తమ సమస్యలు చెప్పుకుంటారు. అది సహజమైన పరిణామం. వారి దృష్టికి కూడా సమస్యలు వచ్చినాయి కాబట్టి, మొత్తం మీద సెల్ఫ్ సర్టిఫికేషన్ బాగా ఇచ్చుకున్నారు. అద్భుతమైన పాదయాత్ర అని, ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ అని అంతా చెప్పుకున్నారు. సంతోషం. వారు చెప్పింది కూడా ఒక స్వామీజీ ప్రవచనం లాగా చెప్పినారు, వినడానికి కూడా చాలా బాగా.... (నవ్వులు) ఎవరు వద్దంటారు అధ్యక్షా, దళితబంధు సాయంత్రం వరకిచ్చేస్తే అందరికీ సంతోషమే కదా. ఎవరూ వద్దనరు దాన్ని.

ఇక్కడ ఒక విషయం తప్పకుండా స్ఫురణకు తెచ్చుకోవలసిన అవసరం ఉంది. తప్పకుండా కాంగ్రెస్ మిత్రులు, భట్టి విక్రమార్కగారు కూడా నాతోని ఏకీభవిస్తారని నేను అనుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రసాధన అనే విషయం అధ్యక్షా, 58 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం. ఒకరోజుతో వచ్చింది కాదు. ఒక నాయకుడితో వచ్చింది కాదు. 58 సంవత్సరాల ఈ సుదీర్ఘ పోరాటానికి అసలు ఆద్యులెవరు అధ్యక్షా? ఉన్న తెలంగాణాని ఊడగొట్టినోళ్లెవరు? ఇదే కాంగ్రెస్ పార్టీ, జవహర్‌లాల్ నెహ్రూ గారు. డెఫినెట్‌గా. అది హిస్టరీ కదా అధ్యక్షా? దాన్ని ఎవరూ కూడా కాదనలేరు. ఉన్నటువంటి తెలంగాణ అసలు ఉన్నది ఉన్నట్లుంటే అసలు ఎక్కడుండును? ఏ దిశలో ఉండును? తొమ్మిదేళ్లలోనే ఇంత హైట్‌కి పోయినమే, ఎందుకంటే ఎవరు ఏం మాట్లాడినా, ఏ రకమైన వ్యాఖ్యలు చేసినా టీకా టిప్పణి చేసినా కూడా ప్రపంచవ్యాప్తంగా ఒక రాష్ట్రంగాని, ఒక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గాని, ఒక దేశంగాని పెరుగుదల ఉందా, తరుగుదల ఉందా అనే పెర్‌ఫార్మెన్స్‌కి కొన్ని గీటురాళ్లుంటాయి అధ్యక్షా.

ఆ గీటురాళ్లలో ప్రధానంగా చూసేది తలసరి ఆదాయం అధ్యక్షా. Per capita income ఎంత పెరిగింది, ఎంత పెరిగితే ఆ రాష్ట్రం అంత అభివృద్ధి దిశగా పోతున్నట్లు పరిగణిస్తాం. అలాగే per capita Power కావచ్చు, per

capita docotors కావచ్చు హెల్త్ విషయంలో, ఎడ్యుకేషన్ విషయంలో, safe drinking water కావచ్చు వీటన్నిటిని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. Mother mortality rate కావచ్చు, infant mortality rate కావచ్చు, ఇటువంటి కొన్ని ఇండెక్సులు ఉన్నాయి. ఇంటర్నేషనల్‌గా ఫాలో అయ్యే ఇండెక్సులు ఇవి. తెలంగాణ ఏర్పడిన రోజు మన స్థానం ఎక్కడనో ఉంది. ఏర్పడిన నుండి నేటి వరకు మన పెద్ద రాష్ట్రాల్లో నెంబర్ వన్ స్థానంలో ఉన్నాం అధ్యక్షా.

(హర్షధ్వానాలు)

మన per capita ఈరోజు రూ.3,12,000 ఉంటే, ఏ రాష్ట్రం నుండైతే మనం విడిపోయామో, ఎవరైతే మనని ఎకసక్కేలు పలికారో, మీకు పరిపాలన రాదు, మీకు ఇది చేతకాదు, అది చేతకాదు అన్నారో వాళ్ల per capita రూ.2,19,000 అధ్యక్షా. మన per capita రూ.3,12,000. Almost one lakh rupees difference. దాన్ని మించి అధ్యక్షా, ఏ.పి. అయినా, తెలంగాణ అయినా పదేళ్ల క్రితం వచ్చిన రాష్ట్రాలు. దాన్ని మించి, చాలా స్థిరపడి, చాలా బలపడి, ఫైనాన్షియల్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా పేరున్న మహారాష్ట్ర కావచ్చు, గుజరాత్ మోడల్ అని దేశాన్ని గోల్‌మాల్ చేసి, ప్రధాన మంత్రి పదవి సంపాదించినటువంటి గుజరాత్ రాష్ట్రం కావచ్చు, ఎప్పటినుండో స్థిరపడి, 70 ఏళ్లుగా ఉన్నటువంటి తమిళనాడు రాష్ట్రం కావచ్చు, కర్నాటక రాష్ట్రం కావచ్చు ఇవన్నీ కూడా మనకంటే సైజులో చాలా పెద్దవి అధ్యక్షా. వాళ్లకి కోస్టల్ సిటీస్ ఉన్నాయి. లేదా ఢిల్లీ చంకలో ఉన్నటువంటి హర్యానా రాష్ట్రం కావచ్చు. వీళ్లందరినీ అధిగమించి, వీళ్లందరినీ తలదన్ని వీళ్లకన్నా ఎక్కువ మొత్తంలో per capita ఉన్న రాష్ట్రం ఒక్క తెలంగాణ రాష్ట్రమే అధ్యక్షా. ఇది అన్నిటికి ఇండికేటర్. ఒక సమ్మిళితమైన అభివృద్ధి జరిగితే తప్ప, ఇది సాధ్యం కాదు. ఏ ఒక్క రంగానికో, ఏ ఒక్క వర్గానికో పనులు జరిగితే, జరిగినట్లు కాదు అధ్యక్షా. రాష్ట్రంలో అన్ని రంగాలు సామూహికంగా, సమ్మిళితంగా అభివృద్ధి జరిగినప్పుడే ఇది సాధ్యమయితది.

అది విజయవంతంగా జరిగింది అనే దానికి సూచికనే మన per capita income గాని, మన per capita power utilisation గాని. దీని గురించి నేను మునుముందు వివరిస్తాను. అవి జరిగినయి.

కాని ఇక్కడ ప్రధానంగా గమనించాల్సిన అంశం ఏమిటంటే ఉన్న తెలంగాణాని ఊడగొట్టింది ఎవరు? ఎవరు బాధ్యులధ్యక్షా దానికి? జవహర్‌లాల్ నెహ్రూగారి ఆధ్వర్యంలో నానారకాలుగా... ఆరోజు కూడా విద్యార్థులు, తెలంగాణ మేధావులు, తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. ఆనాడు ఉన్నటువంటి కొండా వెంకట రంగారెడ్డిగారు, బూర్గుల రామకృష్ణారావుగారు వంటి వారు వ్యతిరేకించారు. పొడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ. మాట్లాడితే భట్టి విక్రమార్కగారు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అంటారు. ఆ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీనే మన కొంప ముంచింది. తెలంగాణాను ముంచిందే కాంగ్రెస్ పార్టీ. ఊడగొట్టిందే కాంగ్రెస్. అందులో డౌటే లేదు. అది హిస్టరీ. హిస్టరీలో అది రికార్డ్ అయి ఉంది. ఆనాడు ఇక్కడినుండి ఢిల్లీ ఫ్లైట్‌లో పోయేటప్పుడు బూర్గుల రామకృష్ణారావుగారు చెప్పారు. ఒప్పుకునేది లేదు, చచ్చినా సరే. తెలంగాణ తప్ప, వేరే మాట లేదన్నారు. తిరిగొచ్చిన తరువాత, ఢిల్లీలో వాళ్లు బలవంతంగా ఒప్పించి, పంపించిన తరువాత, ఎయిర్‌పోర్టులో విలేకరులకి ఆయన చెప్పిన మాట .. నెహ్రూ సాబ్ చెప్పిండయా, ఆ పెద్దమనిషి చెప్పిన తరువాత మనమేం మాట్లాడతాం, మజ్‌బూర్‌లో నేను ఒప్పుకొని వచ్చాను అని చెప్పిండు అధ్యక్షా. అది కూడా హిస్టరీలో ఉంది. నేను చెప్పేది ఏదో కల్పిత కథ కాదు. ఆ విధంగా ఉన్న తెలంగాణాని ఊడగొట్టింది కాంగ్రెసు.

ఆ తదనంతరం అనేక అగ్రిమెంట్లు, అవి జెంటిల్‌మెన్ అగ్రిమెంటు కావచ్చు, మరొకటి కావచ్చు, మరొకటి కావచ్చు. ఆ విడగొట్టిన సందర్భంలో ఇచ్చినటువంటి హామీలు ఒకటొకటి, ఒకటొకటి కాలరాస్తే ప్రేక్షక పాత్ర వహించిందే కాంగ్రెస్ పార్టీ. చివరికి 1969 ఉద్యమం. అందులో తమరు కూడా భాగస్వామే అధ్యక్షా. తమరికి తెలియంది కాదు. ఎంత కర్కశంగా కాంగ్రెస్

పార్టీ వ్యవహరించింది తెలంగాణ పట్ల అంటే 1956లో ఊడగొట్టిన నాడు అనేకుమందిని జైళ్లలో పెట్టినారు. సిటీ కాలేజీ దగ్గర ఫైరింగు జరిగితే ఏడుగురు విద్యార్థులు పట్టపగలు చచ్చిపోయారు అధ్యక్షా. దాన్ని ఏం ఖాతరు చేయకుండా ఆరోజు కలిపేశారు. ఆ తదనంతరం 1969 ఉద్యమం వస్తే ఎంతో హైట్‌కి తీసుకుపోయినారు. చివరికి తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల నాయకుడు ఆమోస్‌గారి మీద ఎస్మా కేసులు పెట్టి, రకరకాల కేసులు పెట్టి, జైళ్లలో బంధించినా కూడా అనేక పోరాటాలు చేసినారు. మనందరికీ తెలుసు. తమరు కూడా అందులో భాగస్వామే. తెలంగాణ ఉద్యోగస్తులకి జీతాలు ఇవ్వకపోతే, నాయకులందరూ బేగంబజారుకి బకెట్లు పట్టుకుని పోయి, దుకాణాల దగ్గర చందాలు అడిగి, ఆ డబ్బులు తెచ్చి ఉద్యోగులను కాపాడుకున్నారు. ఇదంతా చరిత్ర అధ్యక్షా. ఎంత రాచిరంపాన పెట్టారో, ఎన్ని బాధలు పెట్టారో, ఎంతమందిని కాల్చి చంపారో ఆ ఘన చరిత్రంతా కాంగ్రెస్ ఖాతాలోకే పోతుంది అధ్యక్షా.

1969లో ఆనాడు చెన్నారెడ్డిగారి నాయకత్వంలో, విద్యార్థుల నాయకత్వంలో, ఉద్యోగుల నాయకత్వంలో ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడితే చివరికి ఫైనల్‌గా డెమాక్రటిక్‌గా తెలంగాణ తన అభిప్రాయం చెప్పింది. 14కి 11 మంది ఎం. పి.లను గెలిపించి, యావత్తు తెలంగాణ గుండెను చీల్చి మా తెలంగాణ మాకు కావాలంటే ఆనాడు ఉన్నటువంటి ఇందిరాగాంధీగారు నిరాకరించి, no Telangana అన్నారు. ఇది కాంగ్రెస్ చరిత్ర. దాని తరువాత ముల్కి రూల్స్ కొల్లగొట్టబడినాయి. ఉద్యోగాలు మొత్తం మాయం అయిపోయి, నీళ్లు మొత్తం పోతా ఉంటే, తట్టెడు, పుట్టెడు మన్ను తీసి, ప్రాజెక్టులను దశాబ్దాల తరబడి పెండింగ్ పెడుతుంటే, దశాబ్దాలు అధ్యక్షా. అప్పుడు కూడా మూగ, మౌన ప్రేక్షకపాత్ర వహించింది కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులే. తెలంగాణ కాంగ్రెస్ నాయకులే. వేరే వాళ్లు కాదు. సోనియా గాంధీగారికి థాంక్స్ చెప్పి, భట్టి విక్రమార్కగారు చిన్నగా స్లిప్ అయ్యే ప్రయత్నం చేసినారు. తెలంగాణ ఎంత యాతన అనుభవించిందో, ఎంత బాధను అనుభవించిందో, ఎన్ని వేల మంది విద్యార్థులు, యువకులను కోల్పోయిందో.... 1969లో కళాశాలలు, హాస్టళ్లు అన్నీ తెలంగాణలో జైళ్లయిపోయినయి. ఆ విధంగా 41 సంవత్సరాలు ఈ దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల యొక్క మనసులను తీవ్రంగా గాయపరిచి, చాలా భయంకరంగా ఆరోజు వ్యవహారం చేసిన విషయం చరిత్రలో మరిచిపోలేము అధ్యక్షా. ఈ సందర్భంగా మనం పునశ్చరణ చేసుకోక తప్పదు. తెలంగాణ సమాజానికి ఒకసారి జ్ఞాపకం చేయవలసిన బాధ్యత మన మీద ఉంటది.

3.10 మ. ఆ తదనంతరం వచ్చిన తెలుగుదేశం పార్టీ వాళ్లు 17సంవత్సరాలు నిర్వాకం చేస్తే అప్పుడు తెలంగాణలో పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. చాలా ఘోరాతిఘోరంగా దిగజారిపోయాయి. ఎంత ఘోరంగా దిగజారినాయంటే.. అప్పుడు స్పీకర్ స్థానంలో కూర్చున్న వ్యక్తి, తమరు కూర్చున్న స్థానాన్ని అధిష్ఠించిన వ్యక్తి - ప్రణయభాస్కర్ అనే ఒక ఎమ్మెల్యే తెలంగాణ అంటే, నో నో తెలంగాణ అనే పదం వాడడానికి వీలు లేదు అని స్పీకర్ రూలింగ్ ఇచ్చిన స్థాయికి తెలంగాణ దిగజారిపోతే ఆరోజు కూడా మౌనంగా ప్రేక్షకపాత్ర వహించింది కూడా కాంగ్రెస్ పార్టీనే. ప్రతిపక్షంలో ఉండి కూడా వాళ్ల నోర్లు పెగలలేదు. అదంతా కూడా చరిత్ర కాదా? దాన్ని ఎవరు కాదన్నారు? ఆ విధంగా జరుగుతూ చివరకి చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆయన విపరీతంగా విద్యుత్తు ఛార్జీలు పెంచి సంస్కరణల పేరు పెట్టి ఆ ముసుగులో విద్యుత్తు ఛార్జీలు పెంచి ఒక సంవత్సరం కాదు మూడు సంవత్సరాలు నిరంతరంగా 15శాతం చొప్పున పెరుగుతుందని చెబితే అప్పటికప్పుడే నేను నిరసన లేఖ రాశాను. నేను ఆ రోజు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నాను. నిరసన లేఖ రాస్తే అదంతా బహిరంగంగా పేపర్లో కూడా వచ్చింది. ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో బషీర్‌బాగ్‌లో రైతులు నిరసన చేయడానికి హైదరాబాద్‌కు వస్తే పట్టపగలు .....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

మీరెక్కడ వచ్చారండీ, మీరు తర్వాత వచ్చి కూర్చున్నారు. మాకు తెలియదా! మీ ఎమ్మెల్యేల నిరాహారదీక్ష అవన్నీ మాకు

తెలుసు, మేమెక్కడకు పోయాము, మేము అక్కడనే ఉన్నాము కదా. ఆ ప్రదర్శన జరిగింది కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో. చనిపోయిన వారు కూడా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తలే, వీళ్లు ఎవరూ కాదు. వాళ్లు ఆ తర్వాత మోకా దొరికిందని అందులో చొరవడి ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద దీక్షా ప్రయత్నం మొదలుపెట్టారు. అంతవరకే తప్ప ఇంకేమి చేయలేదు. ముగ్గురిని దారుణంగా కాల్చి చంపారు. నేను అసత్యాలు చెప్పడం లేదు. ఇది చరిత్ర. It's a fact on record.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మైకు లేకుండా):- సార్, నేను కూడా ఆరోజు బషీర్‌బాగ్‌లో ఉన్నాను.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:- ఉన్నారండీ, మీరు తర్వాత దీక్ష చేసి టెంట్‌లో ఉన్నారనే విషయం అందరికి తెలుసు. అంతా అయిపోయిన తర్వాత చల్లగ వచ్చి శిబిరం పెట్టారు. ఇంకా ముందు మీ చరిత్ర చాలా ఉన్నది. మీరు ఎక్కడెక్కడున్నారో అంతా చరిత్ర ఉన్నది. తొందరపడితే ఎలా? ఆ తదనంతరం ఈ పరాకాష్ట అయిపోయింది లాభం లేదు. చివరకు ప్రజలు నిరసన తెలియజేసే హక్కు లేకుండా కాల్చేస్తున్నారని చెప్పి ఈ సమైక్య రాష్ట్రంలో న్యాయం జరగదని భావించి నేను కొంత మంది మిత్రులను కలిసి ఐదారునెలలు ఈ దఫా ఎట్టి పరిస్థితులలో తెలంగాణ ఓడిపోవద్దు, ఎందుకంటే ఈ కాంగ్రెస్ పార్టీ నాయకులే తాపకొకరు బయలుదేరాలి జై తెలంగాణ అనాలి, పిలిచి మంత్రి పదవి ఇవ్వగానే దుకాణం బంద్ చేయాలి. ఇది ఏ విధంగా తయారయిందంటే తెలంగాణ ఉద్యమమంటే కూడా ఎవ్వరు నమ్మని పరిస్థితి వచ్చింది. వీళ్లు ఎక్కడ ఉద్యమం చేస్తారనే పరిస్థితి వచ్చింది. అనేక దఫాలుగా ఈ ఉద్యమాలు చేపట్టి విరమించుకున్న వాళ్లు కూడా కాంగ్రెస్ నాయకులే. నేను పేర్లు చెప్పదలచుకోలేదు. ఎవరెవరు చేశారనేది చెప్పమంటే కూడా చెబుతాను నాకేమి అభ్యంతరం లేదు. ఏఏ రూపాలలో చేశారనేది కూడా నా దగ్గర ఉన్నది.

తదనంతరం ఐదారునెలలు సుదీర్ఘంగా చర్చ జరిపి మేధోమథనం చేసి తెలంగాణ ఎట్ల రావాలి, తెలంగాణ ప్రజలల్లోనే విశ్వాసం లేకుండా పోయింది. ఉద్యమం చేస్తామంటే కూడా వాళ్లు సహకరించే పరిస్థితి లేదు అంత కారుచీకటి అలుముకొని ఉన్నదని చెప్పి ఐదారు మాసాలు ఉద్యమ పంథా పూర్తి స్థాయిలో నిర్ణయించుకొని చివరికి 2001 ఏప్రిల్ 27వ తేదీనాడు స్వర్గీయ కొండా లక్ష్మణ్‌గారి ఇంట్లో వారు ఆశ్రయం ఇస్తే మేము అక్కడ జెండా ఎగరవేసి జై తెలంగాణ ప్రస్థానం ప్రారంభించాము. చాలా నిరాశ నిస్పృహ ఉండేది. ఇంకెక్కడి తెలంగాణ, ఎక్కడ నుంచి వస్తుంది, ఎవరిస్తారయ్యా, జరిగే పనా అనే నిరాశలోనే ప్రతివాళ్లు మాట్లాడేది తప్ప ఇంకొకటి లేకపోయేది. కోల్పోయిన ఒక నమ్మకం కలిగించడానికి నేను స్వయంగా పాట రాశాను. ఆ అవిశ్వాసం నుంచి ప్రజలను బయటపడేయడానికి, యువతను బయటపడేయడానికి ఆ పాటను నేనే స్వయంగా ఇద్దరు,ముగ్గురు కవులను కూర్చోపెట్టుకొని రాశాను. "సిపాయిల తిరుగుబాటు విఫలమయిందని అనుకుంటే దేశానికి స్వాతంత్ర్యం వచ్చేదా, రాజీలేని పోరాటమే విజయం సాధిస్తుంది, మువ్మాటికి తెలంగాణ రాష్ట్రం వచ్చి తీరుతుందని" పాటను నేనే రాశాను. అదే పద్ధతుల్లో రాజీలేని పోరాటం చేశాము, మేము ఎక్కడా వెనుకకు పోలేదు. అనేక ప్రలోభాలు పెట్టారు. పార్టీని చీల్చే ప్రయత్నాలు చేశారు. ఇంకా చాలా చాలా చేశారు. అనేక రకాలుగా బాగా హింసకు కూడా గురిచేశారు. అయినా కూడా మేము ఎక్కడ వెనుతిరగకుండా పోరాడావు కాబట్టి తెలంగాణ ఇవ్వవలసిందే అనే compulsion క్రియేట్ అయింది కాబట్టి ఆ compulsion లో వచ్చింది. దానికి సంబంధించి కొన్ని విషయాలను, ఆ గాయాలను మరచిపోలేము. చాలా చాలా గుర్తుంటాయి. వాళ్లు పెట్టిన గాయాలు, బాధలు, ఉద్యమాన్ని అవహేళనచేసే పద్ధతి, ఉద్యమంలో పాల్గొన్న ఆనాటి నాయకులను అవహేళన చేసిన పద్ధతి ఆంధ్రనాయకులకు ఏ విధంగా వాళ్లు తాబేదారులుగా వ్యవహరించిన పద్ధతి అందరికి తెలుసు.

ఎక్కడో కాదు, ఇదే శాసనసభలో కొన్ని సంఘటనలు జరిగాయి. 2004లో అద్భుతంగా మేము విజృంభిస్తున్నాము. కాంగ్రెస్ అధికారం కోల్పోయి అప్పటికి పది సంవత్సరాలు. వాళ్లల్లో నిరాశ అలుముకున్నది. తెలంగాణ అంటే మనకేదో

నూకలు చెల్లుతాయని చెప్పి మనం పొత్తు కలిస్తే మేము మీకు తెలంగాణ ఇస్తాము అంటే మేము పొత్తు కలిశాము. మంచిమాట ఎందుకంటే ఢిల్లీకి పోవాలి. ఉద్యమం ఇక్కడే గల్లీలల్లో ఉండకూడదు, it should go to Delhi. మేము తీసుకొనిపోవడానికి ఇది బెస్ట్ వే అని ఆలోచించి మేము ఆరోజు పొత్తు కలిశాము. ఆ తర్వాత అక్కడ కామన్ మినిమమ్ ప్రోగ్రామ్‌లో చాలా కష్టపడి పెట్టించాము. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగంలో కూడా చెప్పించాము. ఆ తర్వాత మళ్లీ దుకాణం మొదలవుతుంది. మళ్లీ పాత కథ. కుక్కతోక వంకరన్నట్లుగా కాంగ్రెస్‌పార్టీ ఎన్ని రకాలుగా రాచిరంపాన పెట్టిందంటే ఆనాడు ఉన్న ముఖ్యమంత్రులు మాట్లాడిన మాటలు చేసిన అవమానాలు మేము ఇప్పుడేకాదు ఎప్పుడూ మా జీవితంలో కూడా మరచిపోము. అది చరిత్ర ఉన్నన్ని రోజులు తప్పకుండా ఉంటుంది. ఏ విధంగా అంటే సెకండ్ ఎస్ఆర్‌సి అని వాళ్లు మాట్లాడడం.. తెలంగాణ కాంగ్రెస్ దానికి తబ్లా కొట్టడం, ఆ విధంగా నిరంతరంగా... రాజశేఖర్‌రెడ్డిగారు తెలంగాణలో పుడితే ఎంత బాగుండునని అప్పుడున్న జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతారు. రాజశేఖర్‌రెడ్డిగారు పోలింగ్ అయిపోయిన తర్వాత నంద్యాలలో టైమ్ చూసుకొని ... ఆ సీన్లు అన్నీ ఇప్పుడు టీవీల దగ్గర ఉన్నాయి. తెలంగాణలో 5.00గంటలకు పోలింగ్ అయిపోయిన వెంటనే నంద్యాల సభలో వారు ఇక తెలంగాణకు పోవాలంటే మనం వీసాలు తీసుకోవాలి కాబట్టి తెలంగాణ ప్రశ్నే లేదు అని చెప్పడం, వీళ్లు మౌనంగా ఉండడం, ఇదంతా నిజం కాదా? అప్పుడు గౌరవనీయులు రేణుకాచౌదరి గారు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆమె చేసిన అవమానం అంతా ఇంతా కాదు. తెలంగాణ ఇవ్వడానికి ఇదేమన్నా ఇన్‌స్టెంట్ కాఫీనా, దోశా అంత ఈజీనా అన్నారు. ఇన్ని రకాల వేధింపులు, అవమానాలు పడ్డాము. అనేకరకాల మాటలు మాట్లాడడం జరిగింది. అదే రాజశేఖర్‌రెడ్డిగారు ఆరోజు నేను తెలంగాణకు అడ్డం కాదు, నిలువు కాదు అని ముసిముసినవ్వులు నవ్వితే వాళ్లందరు కూడా ఇక్కడ మౌనపాత్ర వహించడం చూశాము. అన్నింటికి చాలా భయంకరమైన పరాకాష్ట..... వాళ్లందరూ కాంగ్రెస్ నాయకులే కదా!

సమైక్య రాష్ట్రానికి చివరి ముఖ్యమంత్రి అయిన కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చేసిన అవమానాలు ఇన్నీ అన్నీ కావు. ఆయన టీవీ దగ్గర వెళ్లడం, తెలంగాణ అంధకారమవుతుందని రకరకాలుగా చెప్పడం, చివరకు పరాకాష్టగా ఇదేశాసనసభకు భట్టి విక్రమార్కగారు డెప్యూటీ స్పీకర్‌గా ఉన్నారు.

శ్రీధర్ బాబుగారు కూడా ఆరోజు మంత్రిగా ఉన్నారు. ఇంకా చాలా మంది మంత్రులుగా ఇదే బెంచీలలో కూర్చొని ఉన్నారు. నేను నిలబడ్డ సీటులో ఆయన నిలబడి తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వను, ఏమి చేసుకుంటారో చేసుకోపోండి అని మాట్లాడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు, ఒక ఎమ్మెల్యే, ఒక మంత్రి లేచి అలా ఎలా అంటారని అడగలేదు. మౌనంగా బెల్లంకొట్టిన రాళ్లలాగ కూర్చున్నారు తప్ప ఒక్క మంత్రి కూడా లేచి అడగలేదు. మీరు అలా ఎలా అంటారు మీరు సమైక్య రాష్ట్రానికి ముఖ్యమంత్రి అని చెప్పి అడిగే సాహసం కనీసం చేయలేదు. ఇది ఫ్యాక్ట్‌కాదా? మా దగ్గర ఇప్పుడు ఆ వీడియోలన్నీ ఉన్నాయి. మీకు కావాలంటే రేపు చూపించమంటే చూపిస్తాను. సభ ఒకరోజు పొడిగించండి, ఆ క్లిప్స్ అన్నీ తెచ్చి చూపిస్తాను. అవన్నీ ఉన్నాయి. 'బడేమియాతో బడేమియా చోటే మియా సుభానల్లా' వీళ్లది ఈ కథ అంటే, బిజేపి వాళ్లు ఒక్క ఓటు-రెండు రాష్ట్రాలు అని కాకినాడలో తీర్మానం చేశారు. గడ్డకు ఎక్కారు అయిపోయింది. చంద్రబాబునాయుడు గారు ఎన్‌డిఏకు కన్వీనర్ అయ్యారు, వాజ్‌పేయ్ ప్రైమ్ మినిస్టర్ అయ్యారు. అంతా జరుగుతున్న సందర్భంలో డెప్యూటీ ప్రైమ్ మినిస్టర్‌గా ఉన్న హోమ్ మినిస్టర్ ఎల్.కె. అద్వానీగారు వచ్చి .. హైదరాబాదే తెలంగాణలో ఉన్నది, తెలంగాణ ఎందుకండీ అని హైదరాబాద్‌లో స్పీచ్ ఇచ్చి పోతారు. అదే ఎన్‌డిఏ మూడు రాష్ట్రాలు కొత్తగా ఏర్పాటు చేశారు. కానీ కాకినాడలో తీర్మానం కాకి ఎత్తుకొని పోయింది. ఎన్‌డిఏ తెలంగాణ చేయలేదు. జార్కండ్, చత్తీస్‌గడ్ వగైరా రాష్ట్రాలు చేశారు కానీ చేయకపోగా మీకెందుకండీ తెలంగాణా అనే మాటలు మాట్లాడి బిజేపీ పార్టీ కూడా తెలంగాణను కించపరిచింది. మనస్సు చాలా బాధ దుఖంతో వాటన్నింటిని భరించుకుంటూ ఏదేమైనా సరే

చివరిదాకా పోరాడాలనే తెగువతో మేము పోతుంటే ఒకాయన పెద్దాయన ఇప్పుడు లేరు కానీ పిసిసి ప్రెసిడెంట్ సత్యనారాయణరావుగారని ఉండేవారు. మీకెక్కడయ్యా, మీరు మాతోనే గెలిచారు, మీదొక బ్రతుకా, మీదొక లెక్కనా, మీదొక పార్టీనా అని మాట్లాడితే, నాకు పౌరుషం వచ్చి కరీంనగర్ ఎమ్.పి.గా నేను రాజీనామా చేశాను. నన్ను ఓడగొట్టడానికి అనేక ప్రయత్నాలు చేశారు. వాళ్లు చేయని ప్రయత్నం లేదు. వందల కోట్లు ఖర్చు పెట్టి చాలా భయంకరమైన కతలు కతలు చేసే ప్రయత్నాలు చేశారు. కానీ కరీంనగర్ జిల్లా ప్రజలు వాళ్ల చెంపమీద చెల్లుమని కొట్టినట్లుగా నన్ను రెండున్నర లక్షల మెజారిటీతో గెలిపించి మా తెలంగాణ మాకు కావాలి అనే మాట చెప్పారు. ఎన్నిరకాల గోల్‌మాల్‌లు, ఎన్ని రకాల గింగిరాలు కొట్టేయడం, తెలంగాణ అంశం అంటేనే అలవోకగా తీసిపారేస్తే ఎన్నడూ ఎవ్వరూ స్పందించరు, మాట్లాడరు, పౌరుషం లేదు.

3.20 మ. ఆరోజు టిఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి వచ్చి ఇదే సభలో నేను అక్కడ ఒంటరిగా ఉద్యోగాల మీద మాట్లాడుతుంటే మళ్లీ గోల్‌మాల్ చేయాలి ఇగ. మళ్లీ పిల్లలందరూ లేస్తున్నారు, అడుగుతున్నారు కేసీఆర్ ఎక్కడికి పోయినా వేలకొద్ది మంది వస్తున్నారని చంద్రబాబు నాయుడు గారు గిర్‌గ్లాని కమిటీ అని ఒక దానిని ఏర్పాటు చేశారు. కమిటీ మీద కమిటీలు వేశారు, మళ్లీ గిర్‌గ్లాని కమిటీ ఏందయ్యా బాబు? గిర్‌గ్లాని కమిటీ ఎందుకయ్యా, సెక్రటేరియట్ కూతవేటు దూరంలో ఉంది, 5.00 గంటలకు వెళ్లి గేటు దగ్గర అటు ఒకరు, ఇటు ఒకరం నిలబడదాం, ఒక ఆనపకాయ చేతులతో చెరొకటి పట్టుకుందాం, ఎల్లినోన్నల్లా ఇది ఏందని అడుగుదాం, ఆనపకాయ అన్నోడు తెలంగాణోడు, సొరకాయ అన్నోడు ఆంధ్రోడు ఇంకేముందయ్యా, దీనికి ఒక కమిటా? ఇంత దూరం కూడా మాట్లాడవలసిన అవసరం ఏర్పడింది. ఇది సత్యం. నేను ఇదే సభలో నిరంజన్ రెడ్డిగారు కూర్చున్న ప్లేసులో కూర్చొని మాట్లాడాను. ఇదే సభలో ఈ మాట చెప్పవలసిన పరిస్థితి. ప్రతి సందర్భంలో ఏదో ఒక రకంగా తెలంగాణ ప్రజలను అమాయకులను చేసి, వంచించి గోల్‌మాల్ చేయడం వల్ల 58 సంవత్సరాలు అంటే, సుమారు 6 దశాబ్దాలు తెలంగాణ సర్వస్వం కోల్పోయింది. ఇంత భయంకరమైన పరిస్థితి ఏర్పడింది.

ఆకలి చావులు, ఆత్మహత్యలు, వలసలు, కరెంటు కోతలు అనేకమైన బాధలకు...20, 30 ఎకరాల భూములు ఉన్న రైతులు కూడా నల్గొండ జిల్లా, మెదక్ జిల్లా, నారాయణఖేడ్ ప్రాంతం నుంచి, మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కి వచ్చి ఆటోరిక్షాలు నడిపే పరిస్థితి వచ్చింది. ఇంత దయనీయమైన పరిస్థితి ఏర్పడింది. మనందరం కూడా దానికి సాక్ష్యమే. నేను పునశ్చరణ చేయాలని చేస్తున్నాను ఎవరి కథేంది, ఎవరి పరిస్థితేందనేది. ఈ విధంగా అనేక రకాల కార్యక్రమాలు జరిగాయి. అధ్యక్షా, ఇదంతా జరుగుతుంటే, రోశయ్య గారు 14 (F) తీసుకొని వచ్చారు. ఒకపక్కన ఉద్యమం జరుగుతూ ఉంటే 14 (F) తీసుకొచ్చారు. మళ్లా అప్పుడు సిద్దిపేటలో ఉద్యోగ గర్జన పెట్టి, 3, 4 లక్షల మందిని సమీకరించి, ఆ సభ నుంచే నేను డిక్లేర్ చేశాను. ఇట్లయితే తెలంగాణ వచ్చేటట్లు లేదు మంచో, చెడో తేల్చుకుందామని కేసీఆర్ శవయాత్రనో లేదా తెలంగాణ జైత్రయాత్రనో ఏదో ఒకటి జరగాలి మంచిది అని చెప్పి నేను అప్పుడు నిరాహార దీక్షకు ఉపక్రమించాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

నిరాహార దీక్షకు ఉపక్రమిస్తే, దాని మీద నానా టీకా–టిప్పని చేసి నన్ను అరెస్టు చేసి, ఖమ్మం జైల్లో పడేసి అక్కడి నుంచి నిమ్స్‌కి తీసుకువచ్చి, ఇక్కడ పెట్టి, చివరికి వీడు చస్తడా ఏందిరా, అప్రతిష్ట పాలవుతామని చెప్పి, లోక్‌సభ అంతా అట్టుడుకుతా ఉంది. దివంగత ములాయంసింగ్ యాదవ్‌గారు లేరు, చనిపోయారు. ఆయన తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అనుకూలంగా లేకుండే. కాని

تلنگانہ بنے یا نہ بنے، وہ راؤصاحب نہیں مرنا چاہئے۔

అని చెప్పి, ఆయన కూడ లేచి అక్కడ మాట్లాడితే, 38 పార్టీలు గోల చేస్తే, ఆ దాడికి తట్టుకోలేక చిదంబరం గారిని పంపించి, అప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారు. వెంటనే తెలంగాణ

ఏర్పడే ప్రక్రియ మొదలు పెడుతున్నామని చెప్పడం, మళ్లా ఆంధ్ర లాబీలు ఒత్తిడి తేగానే, మళ్లా వెనక్కి తీసుకున్నారు. ప్రకటన చేసింది కాంగ్రెసే, మళ్లీ దాన్ని వెనుకకు తీసుకుంది కాంగ్రెసే. వెనుకకు తీసుకోవడం వల్ల, ఆ పరిణామం వల్ల, మళ్లీ కొన్ని వందల మంది విద్యార్థులు పాపం ఆవేశపడి చనిపోయారు. ఒక్కొక్క దగ్గర ఏడ్చినాం. మా ఇషాన్‌రెడ్డి చనిపోయిన నాడు, జ్ఞాపకం చేసుకుంటే ఇప్పుడు కూడా నా గొంతు గద్గతమైతా ఉంది. ఎటువంటి యువకులు పిల్లలు. చేవెళ్ల యాదయ్య గాని, ఇషాన్ రెడ్డి గాని, శ్రీకాంతాచారి గాని చాలా భయంకరంగా వాళ్లు చనిపోతుంటే కూడా కనీసం వీళ్లు పట్టించుకోలేదు. కనీసం రిలీఫ్ ఇద్దామన్న ఆలోచన కూడా చేయలేదు. ఒక నమ్మకం ఇచ్చే సాంత్వన వచనాలు కూడా చెప్పలేదు. అటువంటి బాధలో ఉద్యమాన్ని చాలా తీవ్రంగా కొనసాగిస్తూ పోయాం. ఎంత వీలైతే అంత చేసుకుంటూ పోయాం. చివరికి ఏం జరిగింది అధ్యక్షా, రాజశేఖర్ రెడ్డి గారు గతించడం, ఆ తర్వాత జగన్‌మోహన్ రెడ్డి గారిని రాంగ్ హాండిల్ చేయడం, ఆయనను రకరకాల వేధింపులు పెట్టడం, దానితో ఆయన సొంత పార్టీ స్థాపించుకున్నాడు. సొంత పార్టీ స్థాపించుకుంటే కడప జిల్లాలోని పులివెందులలో ఎంపి ఉప ఎన్నిక వస్తే నాలుగైదు లక్షల మెజారిటీతో అక్కడ ఆయన గెలవడం, తదనంతరం ఒకటి, రెండు ఎన్నికలు వస్తే అవి కూడా sweep చేయడం, ఇక మన పని అయిపోయింది ఆంధ్రలో అనే ఆలోచనకు వచ్చారు. 2014 ఎన్నికల సమయంలో దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌కు ఎదురు గాలే అధ్యక్షా. ఫలితాలు కూడా అవే వచ్చాయి. మనందరం చూశాం. అక్కడ ఆంధ్రాలో పోయింది. తెలంగాణ ఇస్తే కనీసం 10 సీట్లైన రాకపోవా అని ఓ రకమైన పద్ధతిలో ఆ ఒత్తిడిలో ఇచ్చారు తప్ప, వీళ్లు తెలంగాణ మీద ప్రేమతో ఇవ్వలేదు. ఏ ఒక్కనాడు వీళ్లకి తెలంగాణ మీద ప్రేమ ఉన్నా ఈ పరిస్థితి వచ్చేది కాదు, తెలంగాణ ఇంత దౌర్భాగ్య స్థితిలో ఉండేది కాదు. ఎప్పుడో నదులల్లో నీళ్లు వచ్చి, బ్రహ్మాండమైన పంటలు పండి, సకల అష్ట ఐశ్వర్యాలతో తులతూగేది తెలంగాణ. కాని దానికి ఈ చరిత్ర ఇదంతా ఫ్యాక్ట్ అధ్యక్షా. ఎవరూ ఏమి చెప్పినా ఇది చరిత్రలో ఉండే సత్యం. ఆ విధంగా తెలంగాణ వచ్చింది. ఆ వచ్చిన తెలంగాణలో సాధించిన ప్రగతి.

నేను నెక్స్ట్ చాప్టర్‌కి వస్తున్నాను. ఆ ప్రగతి, ఆ రోజు తెలంగాణ వచ్చిన సమయంలో ఎటు చూసినా గాఢాంధకారమే. అన్ని రంగాలు విధ్వంసమైపోయి ఉన్నాయి. ఒకటి కాదు, విద్యుత్ సంక్షోభం, వ్యవసాయ సంక్షోభం, అగమ్యగోచరంగా ఆర్థిక పరిస్థితి. సుడిగుండంలో చిక్కుకొని ఉన్నాం. అటువంటి దానిలో ఒక పవిత్రమైన యజ్ఞంలాగ ఈ పరిపాలనను స్వీకరించి, ఈ రాష్ట్రాన్ని ఎట్లాగైనా గాడీలో పెట్టుకోవాలి, నవ్వేటోని ముందర జారి పడొద్దని G.R. రెడ్డి లాంటి ఆర్థిక శాస్త్రవేత్త, ఫైనాన్స్ కమిషన్ ఆఫ్ ఇండియాకు అడ్వైజర్‌గా ఉన్న వ్యక్తి, బీహార్ ప్రభుత్వంలో పని చేస్తుంటే, రెడ్డి గారికి నేను పర్సనల్‌గా ఫోన్ చేసి, ఇన్నేళ్ల పోరాటానికి మన మాతృభూమి మనకు దక్కింది, దయచేసి రమ్మని చెబితే వారు మన్నించి వచ్చారు. ఇట్లా అనేక మంది ఆర్థిక శాస్త్రవేత్తలతో, ఇరిగేషన్ నిపుణులతో, ఇంకా ఇతరత్రా రంగాల నిపుణులతో మాట్లాడి, ఏ విధంగా చేయాలి, ఎట్లా ఏ దారి పట్టాలని, ఒక అద్భుతమైన పంథాలో ప్రయాణాన్ని మొదలుపెట్టాం. ఈ రకంగా అద్భుతమైన అభివృద్ధిని సాధించాం. నేను ఇంతకుముందే మనవి చేశాను. చిన్న చిన్న చితకా విషయాలు ఎన్నో ఉంటాయి. కాని రాష్ట్రం యొక్క స్థూల ఉత్పత్తికి ప్రధానమైన సూచికనే జిఎస్‌డిపి కూడా కాదు అధ్యక్షా, పర్ క్యాపిటా ఇన్‌కమ్. జిఎస్‌డిపి కూడా three folds పెరిగాం. అప్పుడు 5 లక్షల కోట్ల 5 వేల రూపాయలు ఉంటే ఇవ్వాళ రూ.13 లక్షల కోట్లు దాటిపోయాం. ఆరోజు రూ.90 వేలు, రూ.95 వేలు పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఉంటే ఇవ్వాళ రూ.3.12 లక్షలకు వచ్చాం. That itself is an indicator. ప్రపంచంలో ఏ వేదిక మీద పెట్టినా 'Yes' అని మాట్లాడుతారు అధ్యక్షా. ఇది కూడా ఫ్రెష్ లెక్క, మేము స్వయంగా ప్రకటిస్తున్నది కాదు. మొన్న ఆగస్టు 1వ తేదీ నాడు భారత ప్రభుత్వం యొక్క Statistical Financial Department వాళ్లు ఇచ్చినటువంటి లెక్క. ఆ విధంగా ముందుకు పోయాం.

అధ్యక్షా, ఈరోజు సాధించినటువంటి ప్రగతిలో అనేక ఆవిష్కరణలు చేశాం. నేను ఇందాకనే మనవి చేశాను. అనేక

సుస్థిరంగా ఉన్న రాష్ట్రాల కంటే వాళ్లకు ఆదర్శంగా ఎన్నో పథకాలు వాళ్లందరూ వచ్చి నేర్చుకొని పోయే విధంగా కూడా మనం తయారు చేశాం. ఇంకొక మాట ఇక్కడ నేను చెప్పక తప్పదు. కరోన, నోట్ల రద్దు, ఈ రెండే గనుక జరగక పోయి ఉంటే ఇంకా ఎంతో అద్భుతమైన ప్రగతితో మనం ముందుకు పోయే వాళ్లం. అసలు ఆ సందర్భంగా ఏర్పడిన గందరగోళం. ఏం జరుగబోతుందో, ఎవరన్నా బతుకుతరా, చస్తరా, ఈ మహమ్మారి ఎంత విపత్తు చేస్తుందనేది ఎవరూ ఊహించలేదు. ఆదాయం సున్న, పూర్తిగా పడిపోయింది. దాదాపు 95 రోజులు లాక్‌డౌన్. ఇంట్లో నుంచి ఎవరూ కదలలేని పరిస్థితి. ప్రభుత్వమే ఆంక్షలు విధించిన పరిస్థితి ఏర్పడింది. చాలా దారుణంగా ఆ సంవత్సరమంతా ఆర్థిక పరిస్థితి పోవడం, ఆ తర్వాత మళ్లీ క్రమశిక్షణతో పటిష్టమైన వ్యూహ రచన చేసుకొని ముందుకు పోతే, మళ్లీ దాన్ని కూడా అధిగమించి, బ్రహ్మాండంగా దూసుకొని పోయాం.

ఇంకొక గీటు రాయి అధ్యక్షా. తమరి ద్వారా, శాసన సభ ద్వారా శాసన సభ్యుల నియోజకవర్గాలకు ఇచ్చే డబ్బులు ఆనాడు కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎంత, ఇవ్వాళ ACDP నిధులు ఎంత అధ్యక్షా? ఆనాడు ఇచ్చింది రూ.50 లక్షలు దాటలే. ఇవ్వాళ నేను సగర్వంగా, గౌరవంగా మనవి చేస్తున్నాను, తెలంగాణ ధనిక రాష్ట్రమైంది కాబట్టి, ఆర్థిక సంపత్తి ఉంది కాబట్టి తప్పకుండా రూ.5.00 కోట్లు ఒక సభ్యుడు ఖర్చు పెట్టుకోవడానికి ఇస్తున్నాము.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఇది ఎక్కడి నుండి వస్తుంది. రూ.50 లక్షల నుండి రూ.5.00 కోట్లు అంటే ఎన్ని folds increase. ఇదంతా ఉంది కాబట్టి, కలిగింది కాబట్టి డెఫినెట్‌గా ఇది కూడా పెద్ద ఇండికేటర్ అధ్యక్షా. ఇండియాలో ఏ ఒక్క రాష్ట్రంలో కూడా శాసన సభ్యులకు ACDP నిధుల ద్వారా రూ.5.00 కోట్లు ఇచ్చే పరిస్థితి లేదు. కేవలం ఎంపీలకు మాత్రమే ఉంటుంది తప్ప ఏ ఎమ్మెల్యేలకు కూడా ఏ రాష్ట్రంలో కూడా లేదు. ఇది కూడా ఒక బ్రహ్మాండమైన సూచిక. ఇవన్నీ చేసే వాళ్లను పట్టుకొని ఒక విష ప్రచారం మొదలుపెడతారు. చెప్పిందే పది మార్లు చెబితే, చెప్పిందే వంద సార్లు చెబితే అబద్ధం కూడా నిజమవుతుందనే సామెత ఉంది. బాగా కేసీఆర్ అప్పలు చేశాడు, రాష్ట్రంలో అప్పలు చేశారు, అప్పలు పెరిగినవి, ఇదొక రెటొరిక్. అప్పల్లో మనది 23వ స్థానం. మనకంటే మించి అప్పలు చేసిన రాష్ట్రాలు 22 ఉన్నాయి మన పైన. పరిమితికి లోబడే మనం ఉన్నాం. చాలా క్రమశిక్షణతో ఉన్నాం. అది కూడా మొన్న కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్టాటిస్టిక్స్‌ను పార్లమెంట్‌లో సమర్పించారు. ఇప్పుడు జరుగుతున్న లోకసభ సెషన్‌లోనే మొన్న 3, 4 రోజుల క్రితమే Government of India has declared. లోయస్ట్ అప్పలు చేసిన రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. చాలా పురోగతి సాధించిందని కూడా వారు చెబుతున్నారు. అతి తక్కువ అప్పలతో మనం చాలా చక్కగా ఇవన్నీ కూడా చేసుకుంటూ పోతున్నాం. ఇవన్నీ కూడా రిజర్వ్ బ్యాంకు, ఫైనాన్స్ మినిస్ట్రీ వాళ్లందరూ ఇచ్చే నివేదికలలో ఉంటాయి. లోక్‌సభ సాక్షిగా కేంద్రం కూడా ఇదే చెప్పింది. ఇవన్నీ చేసి, ఈరోజు ఇంత సుస్థిరమైన ఆర్థిక ప్రగతి సాధించి, పర్ క్యాపిటా పెంచి, పవర్ పెంచి, శుద్ధమైన నీళ్లు ప్రతి ఇంటికి నల్లాతో ఇచ్చి, ఇవన్నీ చేసి తెలంగాణ సాధించుకొని వచ్చి, అష్టకష్టాలు పడి గత పది సంవత్సరాలుగా ఒక యజ్ఞంలాగ దీనిని తీసుకొని పోతా ఉంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్‌కు పిండం పెడతామని మాట్లాడుతున్నారు.

3.30 మ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసీఆర్‌కు పిండం పెడుతాం అని అంటున్నారు, ఇవన్నీ చేసినందుకు నాకు పిండం పెడతారా? ఇన్ని తిప్పలు పడ్డందుకా నాకు పిండం పెడతామంటున్నారు? మీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతో మంది మా వల్ల కాదని వదిలేసి పోయిన తెలంగాణ ఉద్యమాన్ని నా భుజాల మీద వేసుకొని, ఎన్నో తిప్పలు పడి, కష్టాలు పడి, దీక్షలు చేసి చివరకు నా చావు మీదకు తెచ్చుకొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి తీసుకొస్తే ఇప్పుడు కేసిఆర్‌కు పిండం పెడతాం అంటే ఎవరు హర్షిస్తారని అడుగుతున్నాను. ఇది పద్ధతా, ఇదొక పార్టీయా, సంస్కారమా, ఇదొక లెక్కనా, ఈ విధంగా మాట్లాడం చాలా బాధ కలుగడమే కాకుండా దుఃఖం వస్తది. పూర్తిగా ఎటు పడితే అటు విచ్చలవిడిగా మాట్లాడడం,

మీ పార్టీకి నియంత్రణ లేకపోవచ్చు కానీ సమాజం, సంఘం చూస్తుంది కదా? ఈ మధ్య రాహుల్‌గాంధీ ఒక మాటంటూ.. అందరికి మోడీ పేరే ఉందని అంటే రెండు సంవత్సరాలు కోర్టు జైలు శిక్ష విధించడం జరిగింది, లోక్ సభ సభ్యత్వం కూడా తీసేసింది. అఫ్‌కోర్స్ నిన్న సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది, మేము ఆ చర్యలు తీసుకోలేమా అంటే తీసుకోగలము కానీ మీరేదో స్వేచ్ఛ కావాలి అన్నారు. మేము స్వేచ్ఛ ఇచ్చాము, చాలా లిబరల్‌గా, డెమోక్రాటిక్‌గా ఉంటున్నాము. అన్ని రకాలుగా చాలా బాగుంటున్నాం లేదంటే మీ కాంగ్రెస్ పార్టీ వారు అలా మాట్లాడినందుకు తాట తీయడం గవర్నమెంటు అనుకుంటే పెద్ద ఇష్యూ కాదు. అయినప్పటికీ మీ పార్టీ నాయకులు అడ్డగోలుగా మాట్లాడినా మేం సంయమనం పాటిస్తున్నాము, మేం పోలీసులను ఉసిగొల్పుతలేము. అలా మాట్లాడే వారికి భవిష్యత్తులో ప్రజలే తీర్పు చేబుతారనే ఉద్దేశంతో మేము ముందుకు పోతున్నాం కాని బాధ మాత్రం కల్గుతుంది.

ఎక్కడ ఏం చేయని వాళ్లు, తెలంగాణ ఉద్యమం జరుగుతుంటే దాని మీదకు తుపాకులు తీసుకొని పోయిన వాళ్లు మాట్లాడుతున్నరు. ఇవ్వాళ రెండు పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడేమో కరీంనగర్ జిల్లాకు రైఫిల్ తీసుకొని పోయారు, భారతీయ జనతా పార్టీ నాయకుడేమో అందరూ రాజీనామా చేస్తుంటే ఆ నాయకుడు మాత్రం రాజీనామా చేయకుండా అమెరికా పారిపోయిండు. అప్పుడున్న ఒక్క ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మమ్మల్ని నమ్మి పార్టీకి రాజీనామ చేశారు. నేను అప్పుడే దీక్ష విరమణ చేసిన సమయంలో నా ఆరోగ్యం బాగాలేకున్న ఆయన కోరిన విధంగా సాయంత్రం నాలుగు గంటలకు రావాలని చెబితే కింద మీద పడి అక్కడికి వెళ్లి అప్పుడు అక్కడ ఉన్న గొప్ప కాంగ్రెస్ నాయకుడు డి.శ్రీనివాస్ గారిని ఓడించి వా లక్ష్మీ నారాయణను సిన్సియర్‌గా గెలిపించాము. ఇవన్నీ ప్రజల ముందే జరిగినవి, ఇవన్నీ ఆలోచిస్తే చాలా బాధ కలుగడమే కాకుండా దుఃఖం వస్తుంది. రాష్ట్రానికి ఇంత చేసి ఒక దారిలో పెట్టి, ఆర్థిక పరంగా గాడిలోకి తెచ్చి ఇవన్నీ చేస్తుంటే భట్టి విక్రమార్క మాత్రం దళితబంధు అందరికీ ఇవ్వాలి, తొందరగా ఇవ్వాలి అని అంటున్నారు. మీ జన్మలో ఆలోచించారా ఇలాంటి పథకాలు తేవాలని? దయచేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మ విమర్శ చేసుకోవాలి.

ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ స్వాతంత్ర్యం వచ్చిన తెల్లారే దళితుల అభివృద్ధి గురించి ఆలోచించి ఉంటే ఇవాళ దళితబంధు ఎందుకు ఇవ్వాల్సి వస్తుండేది? వారు మమ్మల్ని అనడం కాదు, దయచేసి ఒకసారి ఆత్మవిమర్శ చేసుకోవాలని కోరుతున్నాను. మేము ఈ రోజున దేశానికి ఒక దిక్సూచిగా ఉన్నాము. మేము మహారాష్ట్రకు వెళ్లి అక్కడ మాట్లాడుతుంటే తెలియని వాళ్లు కూడా మమ్మల్ని కొనియాడుతున్నారు, మీ తెలంగాణ మోడల్ మాకు కావాలని దేశమంతా, రాష్ట్రమంతా we want తెలంగాణ మోడల్ అంటున్నారు. ఇక్కడున్న వాళ్లు మేం చేసిన దానికి హర్షించకపోగా ఉల్టా తూలనాడడం, దూషించడం, పిండం పెడుతాం అని మాట్లాడుతున్నారు. తెలంగాణ ప్రజలు నా మాటలు అన్ని వింటున్నారు, వచ్చే ఎన్నికలలో ఎవరికి పిండం పెట్టాలో ప్రజలే నిర్ణయించాలి.

(అధికార పక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

తలసరి విద్యుత్తు వినియోగంలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉన్నది. జాతీయ సగటు అయితే మన సమీపంలో కూడ లేదు, అతి తక్కువ సమయంలో ఇంత విద్యుత్తు ఇచ్చాము. కాంగ్రెస్ హయాంలో విద్యుత్తు ఇస్తామని చెప్పింది తొమ్మిది గంటలు ఇచ్చేది మాత్రం పొద్దున పూట మూడు గంటలు, రాత్రిపూట నాలుగు గంటలు అక్కడికి పోయి షాక్ కొట్టి చావడం, పాములు కరిసి చావడం వల్ల వందల మంది రైతులు చనిపోయారు. ఇప్పుడు మేము 24 గంటల ఉచిత విద్యుత్తును ఇస్తుంటే దాని మీద కూడా అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ నాయకులకు ఉన్న అలవాట్లే అందరికి ఉన్నవి అనుకుంటున్నారు. ఎంత క్రమశిక్షణ, పటుత్వంతో పనిచేస్తే ఇంత అభివృద్ధి జరిగిందనే దానికి , ఇండియా మొత్తంలో ఈ ఒక్క పాయింట్ చాలు ఏదైనా పరిశీలించడానికనేది. కొన్ని సూచికలు చూస్తే అర్థం

అవుతుంది. అన్నం ఉడికిందా లేదా అని కుండ మొత్తం చూడాల్సిన అవసరం లేదు, ఒక్క మెతుకు పట్టుకుంటే తెలుస్తుంది అన్నట్లుగా కొన్ని సూచికలు చూస్తే ఏరాష్ట్రం సంగతి ఏంటని, వాకిలి చూస్తే ఇంటి సంగతి తెలిసినట్లుగా ఇండియా మొత్తంలో ఏ రాష్ట్రంలో 24 గంటల పవర్ సప్లై లేదు ఈ రోజుకు నేను ఇక్కడ మాట్లాడేసమయానికి no single State in India gives 24 hours power supply to all the Sectors. కాంగ్రెస్ పాలనా కాలంలో ఎలా ఉండేదంటే ఎప్పుడు చూసినా పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్‌లు, బోర్ల దగ్గర మోటర్లు కాలిపోవడం, గ్రామాలలో ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే ఇంటికి రెండు వేలు చొప్పున వేసుకొని కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ట్రాక్టర్ మీద పెట్టుకొని ఎలక్ట్రిసిటీ కార్యాలయాల దగ్గరకు పోయి ధర్నాలు చేసేటటువంటి భయంకరమైన పరిస్థితులుండేవి. అలాంటిది ఇప్పుడు కాంగ్రెస్ వాళ్లు మాకు నీతులు చెబుతున్నారు. మేము చాలా కష్టపడి ఈ పరిస్థితికి తీసుకొచ్చి కాపాడుతున్నాము. ఇలాంటి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ వారు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు.

రాష్ట్రం ఏర్పడిన సమయంలో నేషనల్ కాంగ్రెస్ హాయాంలో మన తెలంగాణ స్థాపిత విద్యుత్తు కెపాసిటి ఏడువేల ఏడు వందల మెగావాట్లు, ఈ రోజు తెలంగాణ స్థాపిత విద్యుత్తు కెపాసిటి 18,756 మెగావాట్లు, అతి త్వరలో దేశంలోనే అతి త్వరలో నాలుగైదు నెలల్లోనే దేశంలోనే నంబర్ వన్‌గా పబ్లిక్ సెక్టార్‌లో స్థాపించింది అల్ట్రామెగా పవర్‌ప్లాంట్, ఇప్పటివరకు ఏరాష్ట్రం కూడా సాహసం చేయలేదు. NTPC కుడా తరువాత వచ్చింది. కానీ ఒక రాష్ట్రప్రభుత్వంగా పబ్లిక్‌సెక్టార్‌లో తెలంగాణ జెన్‌కో ఆధ్వర్యంలో 4,000 మెగావాట్లతో పవర్ స్టేషన్‌ను ముప్పై వేల కోట్ల రూపాయలతో నల్లగొండ జిల్లాలోని దామరచర్లలో ఏర్పాటు చేశాము. అక్కడి మా ఎమ్మెల్యే బాస్కర్‌రావు గారు, విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి గారి సలహా మేరకు సౌత్ తెలంగాణలో కూడా న్యాయబద్దంగా పనిచేస్తున్నాము. కాకతాళీయంగా తెలంగాణలో ఉండే పవర్‌ప్లాంట్‌లన్నీ ఉత్తర భాగంలో ఉన్నాయి, అది కొత్తగూడెం కావచ్చు, పరకాలలో కాకతీయ కావచ్చు, మేం పెట్టిన భద్రాద్రి కావచ్చు, అంతకు ముందున్న ఎన్‌టిపిసి రామగుండం కావచ్చు, నిజాం కాలంనాటి పవర్‌ప్లాంట్ ఇవన్నీ కూడా గోదావరి ఒడ్డున ఉత్తర భాగం వైపు ఉన్నాయి. ఒక పవర్‌లోడ్ సెంటర్ రావాలంటే దక్షిణ తెలంగాణలో కూడా ఒక విద్యుత్తు సంస్థ ఉండాలి, దక్షిణ తెలంగాణలో విద్యుత్తు సంస్థ ఉంది లేదని కాదు 2,444 మెగావాట్ల జలవిద్యుత్ శ్రీశైలం మీద, నాగార్జున సాగర్ మీద ఉంది కానీ అది హైడ్రో ఎలక్ట్రికల్ పవర్. అది సంవత్సరం మొత్తం 24 గంటలు రాదు నీళ్లు ఉన్నంతవరకే వస్తుంది. కాబట్టి పవర్‌ప్లాంట్ సెంటర్‌లో కూడా దక్షిణ తెలంగాణలో కూడా భవిష్యత్తులో అక్కడ పరిశ్రమలు, ప్లాంటులు ఏవి వచ్చినా బ్రహ్మాండంగా ఉండాలని ఆలోచించి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి గారు నాతో ఫైట్ చేసి నల్లగొండ జిల్లాలో టేల్‌పాండ్‌లో నీళ్లు సమృద్ధిగా ఉంటాయని పదకొండు టిఎంసీల నీళ్లు ఎప్పటికీ జీవనదిలా ఉంటుందని, నీళ్ల గురించి ఆలోచన చేయవద్దని పక్కనే నాగార్జున సాగర్ కూడా ఉందని నల్లగొండలో ఏర్పాటుకు ఒప్పించారు. ఇదే పరిస్థితి మహబూబ్ నగర్ జిల్లాలో సంవత్సరం మొత్తం నీళ్లు ఉండే పరిస్థితి లేదు. నల్గొండ జిల్లాలో నాగర్జున సాగర్ ఉంది అందులో డెడ్‌స్టోరేజీ ఉంటుంది. దాదాపు 120,130 టిఎంసీల స్టోరేజి ఉంటుంది కాబట్టి అక్కడ సేఫ్ అని నిర్ధారించి నిపుణుల సలహాతో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌తో మరియు మా ఎమ్మెల్యే భాస్కర్‌రావుతో మాట్లాడి దామరచర్లలో పవర్ ప్లాంట్ పెట్టాము. ఈ మధ్యకాలంలో నేను, మంత్రిగారు అక్కడ మొత్తం తిరిగి చూసినప్పుడు మనసుకు చాలా సంతోషం అనిపించింది. కాంగ్రెస్ పార్టీ వాళ్లు దీని మీద అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పవర్‌ప్లాంట్‌ను ఆపేస్తామని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అంటున్నారు, ఇదేం మాట అన్నది నాకు అర్థం కూడా కావడం లేదు. రామగుండంలో వచ్చిన NTPC ఫస్ట్ ఫేజ్ కేవలం 700 మెగావాట్లతోనే ప్రారంభమయింది . ఎన్.టి రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేను కూడా వెళ్లాను, మొరార్జీ దేశాయ్ గారు ప్రధానమంత్రి హోదాలో వచ్చి ఫౌండేషన్ స్టోన్

వేశారు. ఈరోజున రామగుండం పవర్‌ప్లాంట్ వల్ల కరీంనగర్ జిల్లా ఎంత ఆర్థికంగా ఉందనేది చూస్తే తెలుస్తుంది.

3.40 మ. ఇవ్వాళ కరీంనగర్ జిల్లా రామగుండం ఎంత ఆర్థికంగా పరిపుష్టిచెందిందనేది మనందరికీ తెలుసు. NTPC గురించి అక్కడ చాలా గర్వంగా చెప్పుకుంటారు. అట్లాంటిది ఏకబిగిన 4వేల మెగావాట్లు వస్తే దాని మంచి తెలియదు, చెడు తెలియదు, దాని ద్వారా ఎన్ని లాభాలు జరుగుతాయనేది తెలియకుండా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడతారు, వాళ్ల నోటికే మొక్కాలి. నేను గత ఎన్నికల సందర్భంగా మా పార్టీ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని గెలిపించుకునేందుకు నల్గొండకు వెళ్లిన సందర్భంగా నేను మాట్లాడుతూ మేం 30వేల మెగావాట్లతో పవర్ ప్లాంటును ఏర్పాటుచేస్తే దానిని తీసేస్తామని చెబుతున్న కాంగ్రెస్ అభ్యర్థిని ఈ నల్గొండ ప్రజలు గెలిపించుకుంటారా లేదంటే టీఆర్ఎస్ అభ్యర్థిని గెలించుకుంటారా అని అడిగినందుకు అక్కడి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడగొట్టి టీఆర్ఎస్ అభ్యర్థిని భూపాల్‌రెడ్డి గారిని గెలిపించారు. ఇప్పుడు కూడా వారు మాట్లాడుతున్నదేమంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దామరచర్లలోని పవర్ ప్లాంటును బందు చేస్తామని చెబుతున్నారు. ఇప్పటివరకు 18వేల 756 మెగావాట్లకు చేరుకున్నాము, మేం లక్ష్యంగా పెట్టుకున్న 27వేల మెగావాట్లకు అతి త్వరలో చేరుకోబోతున్నాము. 4వేల మెగావాట్ల దామరచర్ల పవర్ ప్లాంటు రాబోయే అయిదారు నెలల్లో ప్రారంభించుకోబోతున్నాము.

అదే విధంగా NTPCకి సంబంధించి చెప్పాలంటే గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి మన మీద ఏం పగనో నాకు తెలియదు, అసలు బిజెపి పార్టీ వైఖరి ఏంటో తెలియదు గాని మాటలు పొడువు, పొడువు మాట్లాడతారు, తెలంగాణ అంటేనే వారికి ఏం దుష్మనో నాకైతే అర్థం కాదు. పార్లమెంటులో చాలాసార్లు వారు తల్లిని చంపి బిడ్డను బ్రతికించారని అంటారు. ఢిల్లీ నుంచి బిజెపి నాయకులు తెలంగాణకు వచ్చి మాత్రం తెలంగాణ ప్రజల ఓట్లు కావాలని అడుగుతారు. పునర్విభజన ద్వారా NTPCకి మ్యాండేట్ చేసింది. దాంట్లో ఎక్స్‌క్లూజివ్‌గా 4వేల మెగావాట్ల ప్లాంటు పెట్టి దాని ద్వారా మొత్తం తెలంగాణ రాష్ట్రానికే సరఫరా చేయాలని పది సంవత్సరాల క్రితం చట్టం పాస్ చేస్తే నేటివరకు ఆలి లేదు, శివ లేదు, ఏం లేదు. ఏమేం కావాలో అన్నీ ఇచ్చాము. నేను స్వయంగా రామగుండానికి మూడు సార్లు వెళ్లి, మాట్లాడటమే కాకుండా అన్ని పరిశీలించిన తర్వాత కేవలం 1600 మెగావాట్లు మాత్రమే చేపట్టారని తెలిసి నేను ఎందుకు 1600 మెగావాట్లే చేపడతారని అడిగితే మాకు పైనుంచి ఆదేశాలు వచ్చాయి, మేమేం చేస్తామని చెప్పేవారు. అసలు ఆ పైనుంచి ఆదేశించే వారికేమైనా జబ్బు ఉన్నదా? ఎందుకంటే విద్యుచ్ఛక్తి దేశంలో పెరుగుతుంటే పెంచుతరు కాని తగ్గిస్తారా? ఇందాక మిత్రుడు అక్బరుద్దీన్ ఓవైసీ గారు చెప్పినట్లుగా దేశం ప్రగతి పథంలో పోకుండా కట్ చేస్తున్నారు. మ్యాండేట్‌గా చట్టాన్ని కూడా గౌరవించే సంస్కారం లేనటువంటి కేంద్ర ప్రభుత్వం ఉండటం మన దురదృష్టం. 1600 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని మొదలు పెట్టి అది కూడా రేపు అయిపోతుంది సార్ అని చెబుతారు కాని అది కాదు. దీనికి సంబంధించి మాత్రం మన రాష్ట్ర బిజెపి నాయకులు మాట్లాడరు. మన రాష్ట్రం నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నారు. ఢిల్లీ నుంచి బిజెపి పార్టీకి చెందిన అమిత్‌షా వంటి నాయకులు మన రాష్ట్రానికి వచ్చి పెద్ద పెద్ద మాటలు మాట్లాడటమే కాకుండా ఇక్కడి ప్రభుత్వాన్ని నెల రోజుల లోపల కూలగొడతామని అంటారు. వారికి చేతనైతే ఈ కరెంటు మన తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాలి గాని అది మాత్రం చేత కాదు. నేను బాధతో ఈ విషయాన్ని చెబుతున్నాను. అందులో 1600 మెగావాట్లు సిద్ధమైంది, దీని గురించి నేను ఢిల్లీ పెద్దలతో మాట్లాడిన సందర్భంగా మీరు ఇవ్వకపోతే మేం ఢిల్లీలో ధర్నా చేస్తామని చెబితే ధర్నాలు అవసరం లేదు, 1600 మెగావాట్లు సిద్ధంగా ఉన్నదని చెప్పారు, దానికి మాత్రం ప్రధానమంత్రిగారు వచ్చి జాతికి అంకితమిస్తామని అంటారు. ఈ బిజెపి నాయకులు రైల్వే స్టేషన్‌లలోని లిఫ్టులను కూడా జాతికి అంకితం చేస్తారు. దవాఖానాలలో లిఫ్టులు పెట్టి కూడా దానిని జాతికి అంకితం చేస్తున్నామని అంటారు. వందే భారత్ రైలు అని చెప్పి వందసార్లు జండా ఊపుతారు. ఈ రకంగా

మోడీ గారు వచ్చినప్పుడల్లా వారి నాయకులు పెద్ద లైను, ఎయిర్‌పోర్టులో పెద్ద ప్రోటోకాల్ హంగామా, కథ, కార్ఖానా, పెద్ద ఊరేగింపు, సిటీ నిండా పెద్ద పెద్ద కటవుట్లు వంటి వాటికి మాత్రం సిద్ధంగా ఉంటారు. ఏ పార్టీ ఏం చేస్తున్నదనేది తెలంగాణ ప్రజలకు కూడా తెలియాలని చెబుతున్నాను. ఆ **1700** మెగావాట్ల విద్యుత్తు మాత్రం సచ్చో, చెడో అందుబాటులోకి వస్తున్నది. సింగరేణిలో ఇప్పుడున్న **1200** మెగావాట్లు కాకుండా **800** మెగావాట్లకు మొన్న నేనే పర్మిషన్ ఇచ్చాను. రాబోయే రెండున్నర సంవత్సరాలలో అది కూడా రాబోతున్నది. మరొక **6**వేల **400** మెగావాట్ల థర్మల్ పవర్ యాడ్ కాబోతున్నది, దాని ద్వారా సుమారుగా మనం ఎంచుకున్నటువంటి **25**వేల మెగావాట్ల విద్యుత్తు రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం వెలుగొందబోతున్నదని నేను సంతోషంగా ప్రకటిస్తున్నాను.

(ఈ దశలో అధికారపక్ష సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

25వేల మెగావాట్ల విద్యుత్తు గోలీలు ఆడుకుంటే వస్తుందా? తమాషాగా కథలు కడితే వస్తుందా? ఎంతో మేధోమథనం చేయాలి, ఎంతో తపన పడాలి, ఎంతో మంది మేధావులను ఇన్‌వాల్వ్ చేయాలి, ఎంత ప్రణాళికా రచన జరగాలి, నిధుల కూర్పు ఎలా జరగాలి, దానిని ఎంత పర్స్యూ చేయాలి అనేది ఆలోచించకుండా ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడతారు.

గత టర్మ్‌లో పెద్దలు జానారెడ్డి గారు ఈ సభలో మల్లు భట్టి విక్రమార్క గారి స్థానంలో వారు ఉన్నప్పుడు, నేను నా స్థానంలో నిలబడి మాట్లాడుతూ, రాబోయే రెండు సంవత్సరాలలో **24** గంటల ఉచిత విద్యుత్తును రైతులకు అందిస్తానని చెబితే, వారు సుర్రున లేచి ముఖ్యమంత్రి గారూ, మీరు రెండు సంవత్సరాలు అంటున్నారు, మీరు నాలుగు సంవత్సరాలలో ఇచ్చినా కూడా నేను మా పార్టీ కండువాను పక్కకు పడేసి మీ గులాబీ కండువా వేసుకొని టీఆర్ఎస్ పార్టీ తరపున ప్రచారం చేస్తానని చెప్పారు కానీ వారు ఆ పని చేయకుండా పారిపోయారు. ఈ విషయాన్ని ఇదే శాసనసభలో వారు మాట్లాడారు. ఈ రకంగా ప్రతి విషయంలో కొత్త రాష్ట్రం ఏర్పడింది, ఒక లైన్‌లో పెట్టుకోవాలి, సర్దుకుంటున్నాము, అనేక వ్యతిరేకతలు, ఇబ్బందుల మధ్య కేంద్రం అనుసరిస్తున్న వివక్షపూరితమైన విధానాల మధ్యే మనం కొనసాగాలి. కేసీఆర్ కింద పడి, మీద పడి ప్రజలకు అన్ని చేసిండు ఒక్క రుణమాఫీ చేయలేదు కాబట్టి మేం ఇక అందుకుంటామని నిన్న, మొన్నటి వరకు ప్రతిపక్ష పార్టీల నాయకులు చాలా ఆశ ఉండేది. ఆ రుణమాఫీని కూడా మేం ప్రకటించాం, నెల రోజుల్లో ఎక్కడిదక్కడ అయిపోతుందని అర్థమై ప్రతిపక్షాలు ఎక్కడికక్కడ చల్లబడిపోయారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ ప్రతిపక్ష పార్టీలు గెలిచేది లేదు, సచ్చేది లేదన్నది అందరికీ తెలుసు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అమెరికాలో మాట్లాడుతూ, రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తే సరిపోతుందని వారి మనసులోని మాటను చెప్పారు. ఆయన అన్న మాటలు వీడియోలలో ఉన్నాయి కదా. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గతంలో ఏ పార్టీ ఇవ్వని విధంగా మా పార్టీ **24** గంటల ఉచిత విద్యుత్తును ఎలా ఇస్తున్నది? అంటే దానికొక ప్రత్యేకమైన నిబద్ధత, పాలసీతోబాటు ఎప్పటికప్పుడు నిధుల కూర్పు, ఎప్పటికప్పుడు మానిటరింగ్ వంటి చేస్తాము, నా ఐ ప్యాడ్‌లో, నా సెల్‌ఫోన్‌లో కూడా పూర్తి సమాచారం ఉంటుంది. ఎప్పటికప్పుడు నేను నా సెల్‌ఫోన్‌లో ఎన్ని సైకిల్స్‌లో విద్యుత్తు పోతున్నది, ఒకవేళ యాభై సైకిల్స్ మీద పోకుంటే వెంటనే నేను వాళ్లకు ఫోన్ చేసి గ్రిడ్ కొలాప్స్ అవుతుంది జాగ్రత్తగా ఉండాలని సూచిస్తాను. అంత మానిటర్ చేస్తేనే **24** గంటల ఉచిత విద్యుత్తు సరఫరా అన్ని సెక్టార్లకు అందించగల్గుతున్నాము. రాబోయే ఎన్నికలలో కూడా ఈ ప్రతిపక్ష పార్టీలు గెలిచేది లేదు, సచ్చేది లేదు కానీ గెలిస్తే ఏం చేస్తామనేది మాత్రం చెప్పారు. ఈ ప్రతిపక్షపార్టీలకు ఓట్లు వేస్తే గొడ్డలి వారి బుజం మీద సిద్ధంగా ఉన్నదని చెప్పకనే చెప్పారు. నూటికి నూరు శాతం గతంలోకంటే ఇంకొక ఏడెనిమిది సీట్లు ఎక్కువతో మేమే గెలుస్తాము. అందులో

ఎవ్వరికీ అనుమానం అవసరమే లేదు. మేం అవలంబించే విధానం వల్ల అంటే మా పరిపాలనలో నీతి, నిజాయితీ ఉంటే భగవంతుడు, ప్రకృతి కూడా కరుణించడం జరుగుతున్నది. గడచిన పది సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నది, పది సంవత్సరాల నుంచి కడుపునిండా కాలం అయితున్నది. దానివల్ల మనకు హైడల్ విద్యుత్తు రెండున్నర, మూడు మాసాలు మనకు ఆ పవర్ దొరుకుతున్నది. అది చాలా చీప్‌గా వస్తుంది. దానిని మేం అమ్ముకొని సొమ్ము చేసుకోవడం లేదు. 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తామని ప్రతిజ్ఞ చేశాం కాబట్టి పవర్ బ్యాంకును ఏర్పాటు చేసుకొని రాజస్థాన్‌కు అవసరమున్నందున వారికి ఇస్తున్నాము అంటే వారి దగ్గర మన విద్యుత్తును ఎక్స్ఛేంజ్ పద్ధతిలో దాచుకుంటున్నాము, మనకు అవసరమున్నప్పుడు వారి దగ్గరి నుంచి తీసుకొని 24 గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేయడానికి బ్యాలెన్సుగా మెయింటెయిన్ చేస్తున్నాము. మనకు ఎప్పుడు అవసరముంటే అప్పుడు వారు మనకు తిరిగి ఇచ్చే విధంగా కండీషన్ పెట్టుకొని ఇస్తాము. ఇంత నిబద్ధత ఉంటే తప్ప 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా అందించలేము. అన్ని సీజన్లలో ఎంత పీక్ లోడ్ వచ్చినా అంటే మే మాసంలో కూడా 24 గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్తు సరఫరా ఉంటుంది, ఈ మధ్య కాలంలో కూడా అనుకోని విధంగా సుమారు 70 సెంటీమీటర్ల వర్షం కురిసినా ఒక సెకను కూడా కరెంటు కోత లేకుండా విద్యుత్తు సరఫరా చేయగలిగాము.

త్రాగునీటికి సంబంధించి ప్రతిపక్ష పార్టీలు మాట్లాడితే మిషన్ భగీరథ గురించి విమర్శలు చేస్తుంటారు. భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ ఏదో ఒక గ్రామంలో పైపులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. పైపులు ఎక్కడో ఒక దగ్గర ఉంటే ఉండొచ్చు అది పెద్ద ఇష్యూనా అని అడుగుతున్నాను. ప్రతి రోజు కొన్ని కోట్ల లీటర్ల నీటిని సరఫరా చేసే దాంట్లో ఎక్కడో ఒక గ్రామంలోని సందులో ఉన్న పైపుల నుంచి నీళ్లు రావడం లేదని మాట్లాడం కరెక్టా అని అడుగుతున్నాను. పార్లమెంటులో మాట్లాడుతూ వందశాతం ట్యాప్ కనెక్షన్లు ఇచ్చిన ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని ఇప్పటివరకు డజన్ సార్లు చెప్పడం జరిగింది. ట్యాప్ కనెక్షన్ లేని ఇల్లే లేదు. జల మండలి ద్వారా ఒక కిలోమీటరు పైపులైను వేసి నీళ్లు ఇవ్వాలంటే అయిదారు లక్షల రూపాయలు కట్టాలనే విధంగా పరిస్థితి చాలా దారుణంగా ఉండేది. అయిదారు లక్షల రూపాయలు కట్టాలంటే సామాన్య ప్రజలు ఎక్కడి నుంచి కడతారని ఆలోచించి ప్రభుత్వమే అప్పుడు చొరవ తీసుకొని హెచ్ఎమ్‌డిఏ పరిధిలో కొత్తగా కాలనీలు వస్తున్నాయి కాబట్టి నీటి సరఫరా సిస్టం జలమండలి ద్వారా వద్దనే ఉద్ధేశంతో దానిని మిషన్ భగీరథ కిందకు తీసుకొచ్చి వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము.

ఇందాక భట్టి గారు దళిత వాడలు, గిరిజన వాడలు అని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో ఎవ్వరికీ ఉచితంగా నీళ్లు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇవ్వలేదు. పబ్లిక్ స్టాండ్‌పోస్టు అంటే వాటిని వీధి కొలాయిలు అంటారు. రాష్ట్రంలోని ఏ నగరంలో లేని విధంగా హైదరాబాదు నగరంలో పబ్లిక్ స్టాండుపోస్టులు, వీధి కొలాయిలు లేని ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నుంచి నల్లా ద్వారా నీళ్లను అందుబాటులోకి తెచ్చాం కాబట్టి వాళ్లు తీసుకుంటున్నారు. ఆ నల్లా కనెక్షన్ ఎలా వచ్చింది? గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో నేను బంజారాహిల్స్‌లో భట్టి విక్రమార్క గారి ఇంటి పక్కనే ఉండేవాడిని, అక్కడ ప్రతిరోజు ఆటోరిక్షా అతను మైకులో నల్లా బిల్లులు చెల్లించకపోతే ఇవి గుంజుకపోతం, అవి గుంజుకపోతం అని చెప్పుకుంటూ తిరిగేవాడు. ఒక రోజు నేను ఇదేం కథ ఇలా చెప్పుకుంటూ తిరుగుతున్నాడని అడిగితే నల్లా బిల్లులు చెల్లించనివారిని ఈ విధంగా రాసి రంపాన పెడుతున్నారని చెప్పారు. దానిని పాఠంగా తీసుకొని ఈ పేద వర్గాలకు త్రాగునీరు అందించాలంటే ఏం చేయాలని ఆలోచించి మునిసిపల్ శాఖామాత్యులు రామారావు గారికి చెప్పి ఒక్క రూపాయికి నల్లా కనెక్షన్ పద్ధతిలో డ్రైవ్ చేసి మొత్తం అర్బన్ ఏరియాలు అంటే హైదరాబాదు నగరంతో సహా ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇస్తున్నాము.

3.50 మ. ఒక్క రూపాయికే ఇస్తారా? ఇండియాలో ఎక్కడైనా ఇచ్చారా? ఒక్క రూపాయికే నల్లాకనెక్షన్ ఇచ్చి

పేదలందరికీ ఇరవై వేల లీటర్ల వరకు ఉచితంగా మంచి నీటిని సరఫరా చేస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. అనేక పర్యాయాలు తమరు, మేము శాసన సభ్యులుగా ఉన్నాము. పాపం సర్పంచులు.. ఒక్కొక్క ఊర్లో ఇరవై రెండు బోర్లు, ఇరవై ఆరు బోర్లు, పద్దెనిమిది బోర్లు, పదహారు బోర్లు వేసిన తర్వాత అవి కాలిపోవడం, నీళ్లు అందకపోవడం జరిగేవి. ఎమ్మెల్యే ఏసిడిపి నిధులన్నీ దానికే ఖర్చు అయ్యేవి. ఎమ్మెల్యే, ఎమ్.పి.ల దగ్గర ఉన్న నిధులన్నీ ఆ కాలిపోయిన మోటర్లకు, నీళ్ల సరఫరాకే ఖర్చు చేసేవారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక్క రూపాయి బిల్లు కూడా తీసుకోకుండా మిషన్ భగీరథ ద్వారా ఉచితంగా తాగు నీరు అందించే దేశంలో ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. కాంగ్రెస్ హయాంలో ముక్కు పిండి నల్లా బిల్లులు వసూలు చేసేవారు, ఎన్ని బాధలు పెట్టారు, ఎన్ని ఊర్లకు కరెంట్ కట్ చేశారు. కరెంట్ బిల్లు కట్టలేదని నిర్దాక్షిణ్యంగా కరెంట్ కట్ చేసేవారు. కానీ ఈ రోజు ప్రభుత్వానికి ఆర్థిక భారమైనా కూడా భరించింది ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం అన్ని రకాలుగా నిలదొక్కుకొని ముందుకు పోవాలనే దూరదృష్టితో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు బాగుపడాలి.

ఇప్పుడు కొన్ని విషయాలు మాయమయ్యాయి, వర్షాకాలం వచ్చిందంటే ఆదిలాబాద్ జిల్లాలో అంటురోగాలు, అనేక పత్రికల్లో పెద్ద పెద్ద హెడ్డింగులతో మంచమెక్కిన మన్యం అంటూ వచ్చాయి. వందల మంది, 150 మంది చనిపోయారంటే దానిని UNO వాళ్లు, ఢిల్లీ నుంచి ఎవరెవరో వచ్చి చూసి వెళ్లే వాళ్లు. INDIA TODAY వంటి జర్నల్స్‌లో రాయడం, ఇవన్నీ కాంగ్రెస్ చరిత్ర.. బిఆర్ఎస్ చరిత్ర కాదు. ఇవాళ ఆదిలాబాద్‌లో అంటు రోగాలు ఎక్కడికి పోయాయి, మాయమైపోయాయి. ఒక్క మనిషి కూడా అటువంటి బాధ పడడంలేదు. అటు ఆరోగ్య శాఖ, మంచి నీటి సరఫరా శాఖల సమన్వయంతో అన్ని రోగాలు మాయమయ్యాయి. ఇటీవల ఒకాయన దశాబ్ది ఉత్సావాలు ఎందుకు జరుపుతున్నారని వంకర నోరు పెట్టి మాట్లాడుతున్నారు. నీళ్లు ఎట్లా వస్తాయో వాళ్లకు తెలియదు, ఒక్కొక్క పాయింట్ నుంచి 600 నుంచి 2,000 గ్రామాలకు నీరు అందుతుంది, ఇది ఒక అద్భుతమైన పథకం. నేను ఈ పథకంలో జీవించాను. మొత్తం గ్రామాలలో 20,000 Habitation Centers అన్ని గ్రామపంచాయతీలు కావు. In all the Habitations ఇప్పుడు ఎన్ని OHSR ట్యాంకులు ఉన్నాయో వాటన్నింటి ఎత్తులు కొలిపించి, ఎక్కడైతే శుద్ధి జరుగుతుందో ఆ సప్లై పాయింట్ దగ్గరకు గుట్టల మీద ట్యాంకులు కట్టాము. ఆ గుట్ట నుంచి జీరో కరెంట్ బిల్లుతో గ్రావిటీ ద్వారా ప్రతి గ్రామానికి మంచి నీళ్లు నేరుగా వాళ్ల గ్రామాలల్లో ఉన్న ట్యాంకులలో పడుతున్నాయి. నేడు ఏ గ్రామాల్లో కూడా సంపులు, పంపులు, మోటర్లు లేవు, నేరుగా గ్రామాల్లోని ట్యాంకుల్లో నీళ్లు పడుతాయి, ఆ ట్యాంకు నుంచి ప్రతి ఇంటికి నీళ్లు పోతాయి. ఇది జరుగుతున్న సత్యం.

ఇంత అద్భుతంగా మిషన్ భగీరథ జరుగుతుంటే.... మన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయాకర్ రావు గారు మూడు నెలలకొకసారి ఢిల్లీకి వెళ్లి అవార్డులు తెచ్చుకుంటుంటే, సర్పంచ్‌లకు, గ్రామాలకు అవార్డులు వస్తుంటే అవి ప్రతిపక్షాలకు కనిపించవు. ఢిల్లీలో మా సోపతి ఉన్న పార్టీ లేదు, మమల్ని రాచి రంపాన పెట్టే బిజెపి పార్టీయే అధికారంలో ఉంది. ఆ పార్టీ మాకు వ్యతిరేకంగా ఉంది, అయినా కూడా వాళ్లకు అది తప్పడంలేదు. వాళ్లకు ఇష్టం లేకపోయిన మనకు అవార్డులు ప్రకటించి ఇవ్వాల్సి వస్తుంది. మిషన్ భగీరథ నీళ్లు ఇచ్చిందా? అంతకుముందు ప్రజలు మంచి నీళ్లు తాగలేదా అని శ్రీధర్ బాబుగారు మాట్లాడారు, ఎందుకు తాగలేదు అధ్యక్షా, కాంగ్రెస్ హయాంలో చాలా అద్భుతంగా మంచి నీళ్లను ప్రజలు తాగారు, నల్గొండలో మంచి నీళ్లు తాగి లక్షన్నర మందికి నడుములు వంగిపోయాయి, ఆదిలాబాద్ జిల్లా మంచమెక్కిన మన్యం అయిపోయింది. ఇవాళ ఫ్లోరోసిస్ మాయమైపోయింది. భారతదేశంలో జీరో ఫ్లోరోసిస్ ఉన్న రాష్ట్రం ఏదైనా ఉంది అంటే అది తెలంగాణ రాష్ట్రం మాత్రమే, దీనిని భారత ప్రభుత్వమే ప్రకటించింది. ఇది మేము ప్రకటించలేదు భారత ప్రభుత్వమే ప్రకటించింది.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

మేము దీనిని కూడా చూడము, కేసీఆర్‌కు మాత్రం పిండం పెడతామంటారు. ఇది సంస్కారమా, ఇదంతా ఉట్టిగనే గాలిలోకెళ్లి వచ్చిందా? మిషన్ భగీరథ అని మాటలు చెప్పగానే వస్తదా? నేను ముఖ్యమంత్రిగా గుట్టల వెంట తిరిగాను. ఒక్కొక్క జిల్లాకు వెళ్లి, రివ్యూలు తీసుకుంటూ, ఇంజనీర్లను గుట్టలు ఎక్కించి వాటి ఎత్తులను కొలిపించి స్వయంగా తిరిగాను. ఇవాళ మీ జిల్లా నుంచి మంత్రి ప్రశాంత్ రెడ్డి గారు కొంతకాలం మిషన్ భగీరథకు ఛైర్మన్‌గా వ్యవహరించారు. మంత్రి రామారావుగారు మరియు ఇతరులు గుజరాత్ వెళ్లి అక్కడ ఎట్లా జరుగుతుందో చూసి వచ్చారు. ప్రత్యక్షంగా అనుభవం తీసుకొని అందులో ఉన్న సమస్యలను గుర్తించి ఫూల్‌ప్రూఫ్ మెథడ్, లెస్ పవర్ ఎక్స్‌పెండీచర్‌తో గ్రావిటీ ఎక్కువ పోయేట్లు చేశాము కాబట్టి అద్భుతంగా ఈ పథకం ముందుకు వెళ్తోంది.దానిని ఇతర రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి వాళ్లు ముక్కున వేలు వేసుకుని వాళ్లు వెళ్లి వాళ్ల రాష్ట్రాలను డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే 13 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వచ్చి చూసి వెళ్లారు. మన పొరుగున ఉన్న మహారాష్ట్రలో 22 గజాల బావి లోతులోకి దిగి నీళ్లు గుంజుతున్నారు. ఇప్పటికీ నీళ్లు తీసుకుంటున్నారు. ఏవిధంగా ఇస్తున్నారని అక్కడ నుంచి ఇప్పటికే 15,000 మంది వచ్చి చూసి వెళ్లారు. మా రాష్ట్రంలో ఆ విధంగా కావాలని డిమాండ్ చేస్తున్నారు. జరిగేవన్నీ మేము ఏం గమనించము, నిందిస్తాము, ఏదో ఒక ఊరిలో సందులో పైప్ లైన్ రాలేదు. నాకు ఒక మహిళ చెప్పిందని భట్టి విక్రమార్కగారు ఫోటో పంపిస్తే..... ఉండొచ్చు, అది పెద్ద సమస్యనా. భట్టివిక్రమార్కగారూ.. రెండున్నర లక్షల స్క్వేర్ కిలోమీటర్ల పైప్ లైన్ గ్లోబ్ చుట్టూ తిరిగితే ఆ పైప్ లైన్ ఐదు సార్లు తిరుగుతుంది. రెండున్నర లక్షల కిలోమీటర్ల పరిధి విస్తరించి నీళ్లు సప్లై చేసేదానిలో ఎక్కడో ఒక మూలకు పైపులేకపోతే బాగుచేస్తారు అందులో ఏముంది?

మొన్న వీఆర్ఏలను రెగ్యులర్ స్కేల్‌లోకి తీసుకున్నాము. కాంగ్రెస్ హయాంలో వీఆర్ఏలతో వెట్టిచాకిరీ చేయించారు, కేవలం నాలుగైదు వేల రూపాయలు మాత్రమే ఇచ్చేవారు. బిఆర్ఎస్ వచ్చిన తర్వాత పది వేల రూపాయలు చేశాము, తరువాత మరో వెయ్యి రూపాయలు పెంచి పదకొండు వేల రూపాయలు చేశాము. వాళ్లందరూ మేము చదువుకున్నాము సార్, మాకు ఒక అవకాశం కల్పించండి అంటే ఇరవై ఒక్క వేల మందికి రెగ్యులర్ స్కేల్ ఇచ్చి వాళ్లను ఆదుకున్నాము. అదే సమైక్య రాష్ట్రం ఉంటే ఇది జరిగేదా, తెలంగాణ వచ్చింది కాబట్టి, తెలంగాణ ప్రగతి సాధిస్తున్నది కాబట్టి, తెలంగాణ ధనిక రాష్ట్రం అవుతున్నది కాబట్టి చేయగలిగాము, క్రమంగా చేసుకుంటూ పోతున్నాము. అందులో నుంచి మూడు వేల ఏడు వందల పైచిలుకు మందిని మిషన్ భగీరథ నిర్వహణను చూడడానికి కేటాయించాము. ఇప్పటివరకు కాంట్రాక్ట్ ప్రకారం నడుస్తుండేది. ఎందుకంటే పదేళ్లు కాంట్రాక్టర్లకే నిర్వహణ బాధ్యత ఉండేది. ఇప్పుడు ఈ మూడువేల ఏడు వందల మందిని వాళ్లకు ఇస్తున్నాము. ప్రాజెక్టుల కింద కెనాల్ పూర్తి కావాలని భట్టి విక్రమార్క అన్నారు, మీరు ఎంత పుణ్యాత్ములు భట్టివిక్రమార్కగారు... శ్రీరాం సాగర్ ప్రాజెక్టు మొదలు పెట్టింది ఎప్పుడు, ఫౌండేషన్ వేసింది ఎవరు, కాలువలు తవ్వింది ఎవరు, దాని వివరాలను తరువాత చెబుతాను.

కాకతీయ రెడ్డి రాజులు వారు పుణ్యం కట్టుకొని.. వాళ్లకు ఆ ఆలోచన ఎవరిచ్చారో, ఆ విజ్ఞానం ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు. ఆనాడు 11వ శతాబ్దంలోనే 75,000 గొలుసు కట్టు చెరువులను తెలంగాణలో నిర్మించారు. ఇదే తెలంగాణకు మేజర్ ఇరిగేషన్. 15లక్షల నుంచి 20 లక్షల ఎకరాలు సాగు అవుతుండేది. కానీ ఈ సో కాల్డ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, సమైక్య రాష్ట్రంలో తెలంగాణ కాంగ్రెస్ నాయకులు మూగ, మౌన ప్రేక్షక పాత్ర వహించిన సీన్లల్లో ముప్పై వేల నుంచి ముప్పై ఐదు వేల చెరువులు మాయమయ్యాయి, కబ్జాలకు గురయ్యాయి. ఉన్న చెరువులు అన్నీ పళ్లాలు, తాంబాలాలుగా తయారయ్యాయి. ఏ చెరువు చూసినా నీళ్లు కనిపించలేదు, సర్కారు తుమ్మ చెట్లు, తెగిపోయిన కట్టలు, తెగిపోయిన అలుగులు ఉన్నాయి. చెబితే చాలా మందికి తెలియదు, ప్రొఫెసర్ జయశంకర్‌గారు మన మధ్య లేరు, నేడు మనమందరం వారి జన్మదినం జరుపుకున్నాము, శాసన సభలో వాళ్లకు పూలతో శ్రద్ధాంజలి అర్పించాము. ఆయన గొప్ప వ్యక్తి, జయశంకర్ గారి గొప్పతనం గురించి నేను చెబుతాను, ఎందుకంటే ఆయన పుట్టిన రోజు కాబట్టి జ్ఞాపకం చేస్తున్నాము,

ఎంతోమంది తెలంగాణ ఉద్యమంలోకి వచ్చారు, పోయారు. కానీ జై తెలంగాణ అన్న ఆయన .. వరంగల్ మర్కజీ స్కూల్‌లో 10వ తరగతి విద్యార్థిగా ఎప్పుడైతే పిడికిలి ఎత్తాడో ఆయన చనిపోయే చివరి క్షణం వరకు కూడా తెలంగాణ మీద రాజీపడలేదు.

4.00 సా. నేను ఒక మాట అడిగాను. జయశంకర్ గారూ.. 1969లో ఉద్యమం నీరు కారిపోయింది కదా, ఆ తరువాత ఏమి చేశారు, అప్పటికి మీకు ఇంకా ఆశలు ఉండెనా అని అంటే ఆయన ఒక మాట చెప్పాడు. ప్రతి సంవత్సరం బడ్జెట్ విశ్లేషణ చేస్తూ, కంప్యూటర్‌లో నిక్షేపం చేస్తూ, తెలంగాణకు జరిగే అన్యాయాలను రికార్డు చేస్తూ ఎదురు చూసుకుంటూ ఉన్నామని అన్నాడు. ఆనాడు ఎందుకోసమని నేను అడిగితే, ఎన్నటికైనా నీలాంటి కేసిఆర్ ఒకరు రాకపోతడా అని ఎదురు చూసుకొంటూ ఉన్నామని అన్నాడు.

ఆరోజు సమావేశాల్లోకి పోతే పదిమంది, పదిహేను మంది వచ్చేది. తెలంగాణలో ఏ మూలకు పిలిచినా పోదుము, 15మంది వచ్చినా సరే ఎన్నటికైనా కేసిఆర్ లాంటి వాడు రాకపోతడా, వచ్చిన నాడు కనీసం 15మంది అయినా ఉండాలి జై తెలంగాణ అనేందుకు అని చెప్పి దానిని కాపాడుకొంటూ పోయామని చెప్పిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ గారు. ఆయన బ్రతికున్న రోజుల్లో తెలంగాణ ఇగ అయితది అనుకున్నప్పుడల్లా కూర్చోని మాట్లాడుకునే వాళ్లం. దురదృష్టం ఏమిటంటే, విద్యాసాగర్ రావు గారు, ప్రొఫెసర్ జయశంకర్ గారు ఇద్దరికీ ఇద్దరు లేరు ఈరోజు. ఈ సత్యం మీకు చెప్పాలి అధ్యక్షా, ఇది చాలామందికి తెలువదు.

తెలంగాణ వస్తే ప్రయాణం ఎక్కడ మొదలుపెట్టాలి? శిథిలమైనటువంటి తెలంగాణ పునర్ నిర్మాణం ఎక్కడినుండి ప్రారంభం కావాలి? ఇలా ఆలోచిస్తూ అనేక పర్యాయాలు కూర్చునేది. తెలంగాణ రావడానికి మూడు, నాలుగు నెలల ముందు ఢిల్లీలోని నా ఇంట్లో ఒకరోజు మాట్లాడుతున్నాం. రాత్రి రెండుదాకా కూర్చున్నాం. నా దురదృష్టం ప్రొఫెసర్ జయశంకర్ గారు, విద్యాసాగర్ గారు మనమధ్య లేరు, ఇద్దరు చనిపోయారు. రాత్రి రెండు వరకు కూర్చోని ఆలోచిస్తే మాకు తేలింది. మొదలు చెరువులే మంచిగ చేసుకోవాలి, అవే తెలంగాణకు అన్నం పెడుతాయి అని అనుకున్నాం. ఆ కాకతీయ రాజులు కట్టారు కాబట్టి, వాళ్ల పేరు పెట్టుకుంటేనే మనకు బర్కత్ ఉంటుంది. కాబట్టి, వాళ్ల పేరునే పెట్టాలని చెప్పి తెలంగాణ రావడానికి ఐదారు నెలల ముందే మిషన్ కాకతీయ అనే పేరును మేము స్థిరీకరణ చేయడం జరిగింది. అది తెలంగాణ వచ్చినాక పెట్టింది కాదు, తెలంగాణ రాకముందే అక్కడినుండి ప్రారంభం కావాలని పెట్టినాం, తీసుకున్నాం. అద్భుతంగా మిగిలి ఉన్న 46,000 చెరువులను ఒక యజ్ఞం లాగా చేశాం.

ఎంత అందుకున్నారు, ఎంత ఆర్తి తెలంగాణ ప్రజలల్లో అంటే, అప్పుడు హరీష్ రావు నీటిపారుదల శాఖను చూసేవాడు. మట్టి ఎక్కడికి పోవాలని అతనికి అనుమానం వచ్చింది. తీసిన సిల్ట్ ఎక్కడికి పోవాలని అనుమానం వచ్చింది. నేను చెప్పాను, హరీష్ అట్ల కాదు, రైతులను ప్రోత్సహించండి వారు తీసుకుపోతారని చెప్పాను. లక్షల ట్రాక్టర్ల మట్టి, సర్కారుకు రూపాయి ఖర్చు లేకుండా కొన్ని లక్షల ట్రాక్టర్ల మట్టిని జనాలు తీసుకొనిపోయారు. దాంతో పొలాలు సారవంతమయ్యాయి, ఈ పూడికలు పోయాయి, ఆ కంపచెట్లన్ని పోయాయి, కట్టలు బలీయమయ్యాయి, కొన్ని డబ్బులు పెట్టి మత్తళ్లన్నీ బాగు చేశాం. ఈరోజు ముప్పది లక్షల బోర్లు సుభిక్షంగా నీళ్లు పోస్తున్నాయంటే మిషన్ భగీరథ పుణ్యమే.

వాళ్లకేమైనా స్టడీ ఉందా, కాంటూరు తెలుస్తుందా, ఎత్తు పల్లాలు తెలుస్తాయా? ఎంత అడ్డగోలుగా మాట్లాడుతారు, అర్థమే కాదు అధ్యక్షా. ఎందుకండీ నాకర్థం కాదు కాంగ్రెసోళ్లకు కాళేశ్వరం మీద ఏడుపు? దానిగురించి ఏమైనా అర్థం అవుతుందా వాళ్లకు? ఈయాళ కాళేశ్వరమే లేకపోతే, భట్టి విక్రమార్క గారు పాదయాత్ర చేసినప్పుడు మాట్లాడిన ఆయన ఉపన్యాసం విన్నాను. తుంగతుర్తిలో

చూపిస్తురా కాళేశ్వరం నీళ్లు పారేదని అన్నాడు ఆయన. అధ్యక్షా, ఒకవేళ కాళేశ్వరం ఇంటర్‌వెన్షనే లేకపోతే ఎక్కడివి నీళ్లు తుంగతుర్తికి, సూర్యపేటకు, డోర్నకల్‌కు, మహబూబాబాద్‌కు? ఈ జన్మలో నీళ్లు చూద్దువా? కోదాడకు కూడా వస్తున్నాయంటూ, వెనుకనుండి మా ఎమ్మెల్యే చెబుతున్నాడు ఆయన నియోజకవర్గంలో కూడా యాభైవేల ఆయకట్టుకు నీరు పారుతుందని. ఎస్సారెస్పీ నుండి కోదాడ వరకు నీళ్లు పారేటివేనా అధ్యక్షా? మేము చేసింది ఏంది అధ్యక్షా, వారికి తెలియదు. వారు కట్టలేదు కాబట్టి, వారికి ఐడియా లేదు.

కాళేశ్వరం కట్టినాం కాబట్టి, ఎస్సారెస్పీని మీదికే పరిమితం చేశాం. మీద ఐదారు నియోజకవర్గాలకే దానిని పరిమితం చేశాం. ఎందుకంటే, దాంట్లో తమరికి తెలుసు తమరి జిల్లా, తమరికి బాగా ఐడియా ఉంది. ఇంక మీ ఊరే నిజాంసాగర్ కింద ఉంది. ఒకనాడు 2,75,000 ఎకరాలు పారిన నిజాంసాగర్‌ను యాన్నుంచి ఈందాక నీలుగపెట్టింది కాంగ్రెసోళ్లే, వాళ్ల పుణ్యామే అది. మీరు ఎన్నిమార్లు దర్నా చేశారు అధ్యక్షా. ఎన్ని సందర్భాల్లో నిజామాబాద్ కలెక్టరేట్ ముందు ధర్నాలు చేపట్టారు. మన ఫైనాన్స్ సెక్రెటరీ గారు రామకృష్ణా రావు గారు యాది చేసుకొంటూ చెబుతారు నాకు. నేను బోధన్ సబ్ కలెక్టర్‌గా పోయాను సార్, పోచారం గారు నా జీపుకు అడ్డం కూర్చున్నారు. ఎందుకు కూర్చున్నారంటే, గిట్ల సంగతి అని చెప్పి వారు యాది చేస్తారు అధ్యక్షా.

అటు మెదక్ జిల్లా ఘనపురం వాసులు, నిజామాబాద్ జిల్లా మీ బతుకు ఏవిధంగా తయారు చేశారో అందరికీ తెలిసిందే. ఇదే కాంగ్రెస్ ఘనులే, ఇదే సమైక్య పాలకులే. ఇక్కడ మూగనోము పట్టిన కాంగ్రెస్ నేతల పుణ్యమే అది. అది కేవలం లక్షా, లక్షా పదివేల ఎకరాలే మిగిలిపోయింది. లక్షా పదివేల ఎకరాలు మిగిలిపోతే కింద ఉన్నదానికి ఏడువంగా మొత్తుకోంగా, మొత్తుకోంగా గుత్పా అని ఒక స్కీం పెట్టారు. గోకుడు, అవతల పడుడు.. చంద్రబాబు నాయుడు హయాంలో కాంగ్రెసోళ్లు నోరు మూసుకునుడు.

గులాబి జెండా ఎగురవేసినాక నేను పోయి నేను పాట రాస. గుత్ప కాడ రాయి పాతి గుండు కొట్టి పోయిండు అని నేను పాట రాశాను. అందరు పాడారు, దేశమంతా క్యాసెట్లో రికార్డు అయింది. దాని తరువాత మొదలు పెడితే ఆ గుత్ప ముందల పడ్డది తెలంగాణ ఉద్యమ ఫలితంగా. అలీసాగర్ గుత్పా అయిపోతే నిజాంసాగర్ కింద ఏదైతే చెడిపోయిన ఆయకట్టు ఉందో దానికి గుత్పా ద్వారా, అలీసాగర్ ద్వారా ఈరోజు కొంత సప్లిమెంట్ చేస్తా ఉన్నాం. ఇప్పుడు ఎస్సారెస్పీ ద్వారా కొంత చేస్తున్నాం. ఎస్సారెస్పీ అంటే ఏమిటీ అధ్యక్షా, నిజామాబాద్‌లో నిజాంసాగర్ కోల్పోయినటువంటి ఆ లక్షా డెబ్బది అయిదు వేల ఆయకట్టు స్థిరీకరణ కావాలి. నిజామాబాద్‌లో మంత్రి ప్రశాంత్‌రెడ్డి గారి నియోజకవర్గంలోని భీంగల్ లాంటి ఎతైన ప్రాంతాలకు నీళ్లు రావాలి, ఇంకా కొన్ని ప్రాంతాలకు నీళ్లు రావాలి. అదేవిధంగా ఆదిలాబాద్‌లో ప్యాకేజ్– XVII, ప్యాకేజ్– XVIII ద్వారా ఉన్నటువంటి నిర్మల్, ముథోల్ తాలుకాలకు నీళ్లు రావాలి. శ్రీరాంసాగర్ అంటే, మునుపటి శ్రీరాంసాగర్ కాదు అధ్యక్షా అది. దాని నుంచి కొన్ని వేల గ్రామాలకు మంచినీళ్లు రావాలని మిషన్ భగీరథ కనెక్షన్ పెట్టాం. మంచినీళ్లు రావడం కోసం ఏమి చేశాం అధ్యక్షా అంటే, శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం పెట్టాం. ఎప్పుడైతే కాళేశ్వరం పైనుండి నీళ్లు రావో, అప్పుడు దీనినుండి, ప్రాణహిత నుండి తీసుకొనిపోయి దాంట్లో పోసేటట్లు పెట్టాం. అది వారికి తమాషాలాగా అనిపిస్తుంది. వారికి రైతుల బ్రతుకు తెలిస్తేనా? బ్రతుకు విలువ తెలిస్తేనా, పంటల విలువ తెలిస్తేనా.

మొన్న ఏమైంది అధ్యక్షా, ఒకటిన్నర నెల కాలం సుక్క వర్షం పడలేదు. నాతో తమరే మాట్లాడారు. బాన్సువాడ, బోధన్‌లో ఒక అలవాటు ఉంది. అందరికన్నా ముందు రోహిణీ కార్తెలో నారు పోస్తరు. నిజాంసాగర్‌లో పాతవి ఐదు టిఎంసిలు ఉన్నాయి, మరి మేము నారు పోయిస్తున్నాం, మరి ఇద్దామా నీళ్లు అని తమరే నాకు ఫోన్ చేస్తే, సమస్య ఏమి లేదని చెప్పి మల్లన్నసాగర్‌లో ఉన్నాయి తీసుకుందామని చెప్పడం జరిగింది. ఆవిధంగా మంచిగా మీరు నాట్లు వేయించారు. కానీ, నీళ్లు వస్తలేవు. ఏమి చేయాలి అధ్యక్షా.

పైసలు ఖర్చుపెట్టి చేసుకున్నటువంటి శ్రీరాంసాగర్ పునరుజ్జీవన పథకం ఉంది కాబట్టి, ప్రాణహితలో అప్పటికే

వరద ప్రారంభమైంది కాబట్టి, నీళ్లు పైకి పోసుడు మొదలుపెట్టాం. ప్రకృతి ఏమిటో తెలియదు, మనం అనేక కరవులు చూశాం, అల్లాడినం. అదే ఎస్సారెస్పీ ఎండిపోతే మొసళ్లు బయటకు వచ్చి చచ్చిపోయాయి. రైతులందరు శనగ పంటలు వేశారు. వీటన్నింటి అనుభవాల దృష్ట్యా ఎస్సారెస్పీ ఆయకట్టుకు ఎట్టిపరిస్థితుల్లో దానికి నీళ్లు అందాలే అని మిడ్‌మానేరు పైవరకే ఎస్సారెస్పీని పరిమితం చేసుకున్నాం. అటు ఆదిలాబాద్‌కు గానీ, నిజామాబాద్‌కు గానీ, కింద ఉన్నటువంటి కోరుట్ల, జగిత్యాల మెట్‌పల్లి, చొప్పదండి, పెద్దపల్లి వగైరా నియోజకవర్గాలకు నీళ్లివ్వాలని దానిని అక్కడికే కట్ చేశాం.

కింద ఉన్నటువంటి ఈటల రాజేందర్ గారి నియోజకవర్గమైన హుజూరాబాద్ కావచ్చు, వరంగల్ జిల్లా కావచ్చు, డోర్నకల్, మహబూబాబాద్, తుంగతుర్తి, సూర్యాపేట, కిందవరకు ఉన్నటువంటి కోదాడ వరకు కావచ్చు నీళ్లు పారిస్తున్నదే కాళేశ్వరం ప్రాజెక్ట్. అది వారికి తెలియదాయే, వారికి చెప్పేవారు లేరాయే. వారు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారు. ఒకవేళ కాళేశ్వరమే కట్టకపోతే మెదక్‌లో మల్లన్నసాగర్ ఎక్కడిది అధ్యక్షా! కొండపోచమ్మ సాగర్ ఎక్కడిది, రంగనాయకసాగర్ ఎక్కడిది, ఇల్లంతకుంటలో అన్నపూర్ణ ఎక్కడిది, వాటిల్లో నీళ్లు ఎక్కడివి? అదనపు ఆయకట్టు ఎప్పుడు వస్తది అని భట్టి విక్రమార్క గారు అడుగుతున్నారు. సిద్ధిపేటలో వచ్చింది అదనపు ఆయకట్టు కాదాండీ, గజ్వేల్‌లో వచ్చింది అదనపు ఆయకట్టు కాదాండీ, దుబ్బాక నియోజకవర్గంలో పారేది అదనపు ఆయకట్టు కాదా?

శ్రీరాంసాగర్ నుండి తుంగతుర్తికి వారు ఎప్పుడైనా నీళ్లు ఇచ్చారా అధ్యక్షా? తెలుగుదేశం హయాంలో గానీ, కాంగ్రెస్ హయాంలో గానీ తుంగతుర్తికి నీళ్లు ఎన్నడైనా పోయాయా? అధ్యక్షా, చెబితే నవ్వు వస్తుంది. చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఓ... ఇగ తెస్తున్నాం హటో, హటో అని చెప్పి వరంగల్‌కో యాడికో పోయి నీళ్లు ఇడిచారు. దేవాదులకు కాదు, కురవకు పోయి నీళ్లు విడిచారు. ముఖ్యమంత్రి గారు ఎట్లెట్లపోతే కాలువలకు నీళ్లు అట్లట్ల పోయినయి. మళ్లీ ఆయన ఎట్లెట్ల వాపస్ వచ్చాడో అట్లట్లనే నీళ్లు కూడా వాపస్ వచ్చాయి. నీళ్లు పోయి కురవిని ముద్దిచ్చుకొని ఆయింత వాపస్ వచ్చినాయి ఖతం. ఇక తరువాత జీవితంలో రాలేదు. ఈరోజు ఎంత అద్భుతమైన జలధారలు అంటే అధ్యక్షా. కాళేశ్వరం పుణ్యమా అని కరీంనగర్ జిల్లాలో నాలుగు సజీవ జలధారలు. అప్పర్ మానేర్ ప్రాజెక్ట్ నుండి పోయేటువంటి మానేర్ రివర్. వందలాది చెక్‌డ్యామ్‌లతోని దక్షిణ కరీంనగర్‌లో దక్షిణం నుండి పారి ఉత్తరానికి పోయేటువంటి ఒక అద్భుతమైనటువంటి జలధారలు.

4.10 సా. కాళేశ్వరం పుణ్యమా అని కరీంగనర్ జిల్లాలో అప్పర్ మానేరు ప్రాజెక్టు నుంచి పోయే మానేరు రివర్, దక్షిణ కరీంనగర్‌లో దక్షిణం నుంచి పారి తూర్పుకు, ఉత్తరానకు పోయేటువంటి అద్భుతమైన నాలుగు సజీవ ధారలు జలధారలు ఉన్నాయి. వందలాది చెక్‌డ్యాంలతో వరద కాలువలు ఒక రిజర్వాయరుగా మార్చబడి ఎస్.ఆర్.ఎస్.పి పునరుజ్జీవం కోసం ఒక అద్భుతమైన సజీవ జలధార ఒకటిన్నర టిఎంసి నీళ్ళతో సంవత్సరం పొడుగునా నీళ్ళు ఒడ్డులు పట్టుకుని ఉంటున్నాయి. కాకతీయ కాలువ- నిండు గర్భిణిలా తొమ్మిది నుంచి పది నెలలు పారుతూ రెండు పంటలు పండిస్తూ కాకతీయ కెనాల్ ఒక సజీవ జలధార.

అదే ఉత్తరాన గోదావరి అధ్యక్షా! దీన్ని గుర్తు చేసుకుంటే కళ్ళ వెంబడి నీళ్ళు వస్తాయి. చాలా బాధ అయితది. నేను దేవుడిని నమ్ముతాను, పాత విధానాలు కొన్ని నమ్ముతాము. ఎక్కడ నది దాటినా పెద్దలు ఇచ్చిన విజ్ఞానం ప్రకారం ఒక రూపాయి బిళ్ళనో, ఒక నాణెమో వేసుకుంటూ పోతాను. నేను అనేక సందర్భాలలో గోదావరి దాటి వెళ్ళి వస్తావుంటే నీళ్ళు ఉన్నాయేమో డబ్బులు వేద్దామంటే గోదావరిలో అసలు నీళ్ళు కనపడకపోయేది. ఒక మడుగునో, గుంటనో ఉంటే దాన్ని వెతికి దాని దగ్గరకు పోయి పైసలు వేసి వచ్చేది. కానీ ఈరోజు, నేను మొన్న మంచిర్యాల, ఆసిఫాబాద్ వెళ్ళి తిరిగి వస్తుంటే ఆ గోదావరి బ్రిడ్జి మీద మా చంద్రన్న అక్కడ కాసేపు ఆపితే కళ్ళముందు సముద్రం లాంటి గోదావరి. ఆనాడు

ఎండిపోయి దుమ్ముకొట్టుకుపోయిన గోదావరి. మీకేమర్థమవుతదండీ ఇదంతా? మోటరు పెట్టకుండా గోదావరికి రెండు దిక్కులా కూడా ఐదైదు కిలోమీటర్ల దూరంలో నీళ్ళు కక్కుతున్నాయి బోర్లన్నీ. పెర్కోలేషన్ జరిగి కరెంటుతోని ప్రమేయం లేకుండా అద్భుతంగా గోదావరి నీళ్ళు కక్కుతున్నాయి బోర్లు. పేపర్లలో, టివిలలో ఫోటోలు వస్తున్నాయి. గోదావరి మీద ఎన్ని బ్యారేజీలు అధ్యక్షా!

ఇప్పుడే భట్టిగారు ప్రస్తావించిన సీతమ్మ సాగర్ పూర్తి కాలేదు. అవుతావుంది., 65 శాతం పనులు పూర్తయ్యాయి. సీతమ్మ సాగర్ 37 టిఎంసిలు, సమ్మక్కసారక్క 8 టిఎంసిలు, లక్ష్మీ బ్యారేజి, సరస్వతి బ్యారేజి, పార్వతి బ్యారేజి, ఎల్లంపల్లి బ్యారేజీ వీళ్ళ కాలంలో పెండింగు పెట్టారు, దాన్ని మేము పూర్తి చేశాము. మిడ్‌మానేరు పెండింగుపెట్టారు దాన్ని పూర్తి చేశాము. సదర్మట్ బ్యారేజీ నిజాం కాలంలో కట్టింది. అది పాతబడిందని ఇంద్రకరణ్ రెడ్డి గారు అక్కడ ఉన్న ఎం.ఎల్.ఎలు నా ప్రాణం తీసి దాన్ని మళ్ళీ కట్టించారు. సదర్మట్ బ్యారేజీ పూర్తయింది. దానిద్వారా కూడా బ్రహ్మాండంగా నీళ్ళు వస్తున్నాయి. మేము గోదావరి నది మీద ఇన్ని బ్యారేజీలు కట్టాం. 250 కిలోమీటర్ల గోదావరి నది. తొమ్మిదేళ్ళ క్రితం దుమ్ము మాత్రమే కనపడే గోదావరిలో 250 కిలోమీటర్ల సజల సుజల గోదావరి 100 టిఎంసిల నీళ్ళు చేలకుంటున్నాయి. 100 TMC water. (సభలో చప్పట్లు). వాళ్ళు సొంతంగా చూశారో లేదో నాకు తెలియదు. కానీ పోదామంటే చెప్పండి మా ఎం.ఎల్.ఎలను మిమ్మల్ని కలిపి పంపిస్తాము. చూసిరాండి మంచిగా. మీరు కూడా పైసలేసి దండం పెట్టి రండి. ఈరోజు కళ్ళకు కనపడుతుంది అధ్యక్షా. ఎవరో ఒక వెకిలి పేపరోడు అది వేస్టు అని రాస్తాడు. ఏమైంది అధ్యక్షా, మేము మొన్న నీళ్ళు పోశాము. ఐదు, ఆరు టిఎంసిల నీళ్ళు పోశాము అంతే, కాలం వచ్చింది, భగవంతుడి దయతో మంచి వర్షాలు పడ్డాయి. నేను చిత్రీకరించిన అధ్యక్షా మా ఫ్రెండ్స్‌తో మాట్లాడుతూ. ప్రాణహిత నీళ్ళను, క్రింది గోదావరి నీళ్ళను మీది గోదావరిలో పోసే వరకు గోదావరి తల్లికి కోపం వచ్చి ఉప్పొంగింది, మన ఎస్.ఆర్.ఎస్.పి నిండింది. తమాషా ఏంటంటే దానిమీద జైక్వాడ్ అని మహారాష్ట్రలో ఒక ప్రాజెక్టు ఉంటుంది. ఇప్పటివరకు కూడా 45 టిఎంసిలే నీళ్ళు అక్కడ ఉన్నాయి. కేవలం 45 టిఎంసిలే ఉన్నాయి. జైక్వాడ్‌లో నీళ్ళు రాలేదు. మధ్యలో కురిసినటువంటి వానలకు మన కడెం ప్రాజెక్టు, గడ్డెన్నవాగు ప్రాజెక్టు, మన స్వర్ణ ప్రాజెక్టు పొంగితే అవన్నీ వచ్చి గోదావరిలో కలిసి బ్రహ్మాండంగా అన్నీ ప్రాజెక్టులు నిండిపోయాయి. ఈ కిటుకు తెలవక, ఈ రహస్యం తెలవక దాని నిర్వహణ తెలవక, దాని గురించి అవగాహన లేక ఎవడో ఒక పిచ్చి పేపరోడు రాస్తాడు. నిలువెల్లా విషం పెట్టుకున్న కొన్ని పేపర్లు ఉన్నాయి. రకరకాలుగా వ్యతిరేకిస్తారు. ఎవడో ఇంకో పిచ్చి మేధావి ఉన్నాడు, వాడికి ఈక తెలవది, తోక తెలవది. మన ప్రాంతం మనిషికాదు, మన రాష్ట్రం మనిషికాదు. ఆయన కాళేశ్వరం వేస్టు అంటాడు.

ఒక విషయాన్ని అర్థం చేసుకోవడానికి బుర్ర కావాలి అధ్యక్షా. ప్రతి ప్రభుత్వానికీ కొన్ని ప్రాథమ్యాలుంటాయి. గోదావరి, కృష్ణా రెండు నదులు 100 మీటర్ల లోపు పారతాయి. దయచేసి అందరు యువ ఎం.ఎల్.ఏలు వినాలని నేను కోరుతున్నాను. మహరాష్ట్రనుంచి తెలంగాణకు వచ్చే వరకు రెండు నదులు పారే బెడ్ లెవల్ వాటర్ 100 మీటర్ల లోపు ఉంటుంది. మనం ఇప్పుడు కూర్చుని ఉన్న ఈ అసెంబ్లీ, ఈ హైద్రాబాదు సిటీ 535 మీటర్ల లెవల్‌లో ఉంటుంది. దక్షిణం, ఉత్తరం రెండు దిక్కుల నుంచీ లేస్తూ లేస్తూ వచ్చి హైద్రాబాదు వచ్చే వరకు 535 మీటర్లు. మళ్ళీ తూర్పుకు వాలు ఉంటుంది. కృష్ణా, గోదావరి రెండూ అటు పారతాయి. ఆ రెడ్డి రాజులకు, కాకతీయ రాజులకు ఎవరు బుద్ధి చెప్పారో ఏంటో కానీ దీన్ని ముందే గమనించే వాళ్ళు ఆనాడు 75,000 ట్యాంకులు/ చెరువులు కట్టారు. ఇక్కడ పడ్డ వర్షం ఆగాలి, వాటర్‌కి చెక్ కావాలి అని. ఆ రకంగా జరిగింది. దీనికి నీళ్ళు రావాలి ఎట్లా వస్తాయి అధ్యక్షా. తమాషాలు చెప్తే, కథలు చెప్తే, గోలీలు ఆడుకుంటూ కూర్చుంటే వస్తాయా. ఒక ప్రబల ప్రయత్నం జరగకపోతే వస్తదా? దాని ప్రయత్నమే కాళేశ్వరం. అల్టిమేట్‌గా రేపటి రోజుల్లో దక్షిణ తెలంగాణని కాపాడేది కాళేశ్వరమే. మా మిత్రుడు నిరంజన్ రెడ్డి నాతోని మాట్లాడుకుంటూ చెప్తారు, సార్ ఎన్నటికైనా కృష్ణా వాటర్‌లో ధోకా జరిగితే కాళేశ్వరం

నీళ్ళు మాకు రావాలి అని మా మహబూబ్‌నగర్ ఎం.ఎల్.ఎలు మా మంత్రులందరూ మాట్లాడతారు. తప్పక వస్తది. గండిపేట గ్రావిటీతోని వస్తున్నది. అక్కడ నుంచి ఒక చిన్న లిఫ్ట్ పెట్టుకున్నా మహబూబ్‌నగర్‌లో పడతది. మీరంతా రంది పడకండి అల్టిమేట్‌గా మనం తీసుకుందాం కొండపోచమ్మ నుంచి మీకు అవకాశం ఉందని వాళ్లకు పదేపదే నేను చెపుతున్నాను.

ఈరోజు రంగారెడ్డి, పాత రంగారెడ్డి జిల్లా అదేవిధంగా మొత్తం పాలమూరు జిల్లాకు ఒక అద్భుతమైన వరప్రదాయిని అది. మీకు నమ్మకం లేకపోవచ్చు కానీ రెండు మూడు నెలలలో నింపబోతున్నాము. వట్టెం, ఏదుల, కరివెన, ఉద్దండాపూర్ ఈ రిజర్వాయర్లన్నీ తొందరలోనే నిండబోతున్నాయి. పనులు దగ్గరకు వచ్చాయి. పాలమూరు ఎత్తిపోతల పథకం కూడా పూర్తయింది. భట్టిగారు చెప్పినట్టు రిహాబిలిటేషన్ కూడా అయిపోయింది. ఇంకెవరన్నా ఒకళ్ళు ఇద్దరు మిగిలి ఉంటే తప్పకుండా వారికి చేస్తాము.

ఇంకొకటి చెప్పాలధ్యక్షా. చెప్పినా కొద్దీ నాకు జ్ఞాపకం వస్తది. ద బెస్ట్ రిహాబిలిటేషన్ కాలనీస్‌ని ఇప్పటివరకు భారతదేశంలో కట్టింది ఒకే ఒక్క తెలంగాణ ప్రభుత్వమని అంతర్జాతీయ సంస్థలు వచ్చి మనల్ని పొగుడుతున్నాయి. నా నియోజకవర్గం గజ్వేల్‌లోనే **22000** నుండి **23,000** ఇళ్ళు కట్టాము. ఆ కాలనీ చూస్తే మనమే అక్కడ ఉండాలి అనిపిస్తుంది. **100** అడుగుల రోడ్లతో, బ్రహ్మాండమైన వసతి సదుపాయాలతో అద్భుతమైన రిహాబిలిటేషన్ సెంటర్లు కట్టింది తెలంగాణ, దానికి దేశ విదేశాల నిపుణులు సెంట్రల్ వాటర్ కమీషన్ నిపుణులు వచ్చి శభాష్ తెలంగాణ అని భుజం తట్టి పోతున్నారు. వీళ్ళేమో నిందిస్తున్నారు అధ్యక్షా, వాళ్ళ పుణ్యం వాళ్ళకే.

కాంగ్రెస్, టిడిపి ఇద్దరి హయాంలలో కూడా ప్రాజెక్టులను గెలుకుడు, ఆడ పెట్టుడు, ఒక్క ప్రాజెక్టు కంప్లీట్ కాదు. దశాబ్దాలు గడుస్తాయి. మేము అధికారంలోకి వచ్చిన తరువాత సత్వర చర్యలు తీసుకుని మూలకు పడ్డటువంటి మిడ్‌మానేరు పూర్తి చేశాము. ఎల్లంపల్లి పూర్తి చేశాము, కల్వకుర్తి పూర్తి చేశాము, నెట్టెంపాడు పూర్తి చేశాము, బీమా పూర్తి చేశాము, దేవాదుల లిఫ్ట్ పూర్తి చేశాము, ఎన్ని చర్యలు తీసుకున్నాము అధ్యక్షా. పాకాల చెరువు – పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట ఎం.ఎల్.ఎ నాతో పోరాటం చేసి మీరు ఎట్లయినా చేసి ఇది చేయాలి అని చెపితే దేవాదుల, పాకాలకు లింకు చేశాము. ఇప్పుడు ఆ లిఫ్ట్ బ్రహ్మాండంగా నీళ్ళు పోస్తావుంది. అప్పుడు అక్కడ ఒక పంట పండితే ఎక్కువ అన్నట్టు ఉంటుండే. ఇప్పుడు రెండు పంటలు బ్రహ్మాండంగా పండుతున్నాయి. ఇదంతా బి.ఆర్.ఎస్ శాసనసభ్యులు, మంత్రులు ఏ జిల్లాకు ఆ జిల్లాలలో, ఏ నియోజకవర్గానికి ఆ నియోజకవర్గంలో చేస్తే వచ్చిన కృషి. పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన పుణ్యం వల్ల ఈరోజు రైతులు దర్జాగా కాలు మీద కాలు వేసుకుని పాకాల ఆయకట్టు నీళ్ళతో రెండు పంటలు పండించే పరిస్థితి. ఇది మేము చేశాము. మాట్లాడితే కమీషన్ అంటారు. ఏమన్నా చేస్తే కమీషన్. ఇదా అధ్యక్షా. ఈ రకమైన దిక్కుమాలిన ఆరోపణలతోని ...

ఇంకో సజల దృశ్యం అధ్యక్షా. చాలా మందికి ఈ విషయం అర్థం కాదు. ఎంత చెప్పినా అర్థం కాదు. అది వాళ్ళ కర్మ, మేము చేసేది ఏమీ లేదు. కాకతీయ రాజులు ఇచ్చిన వరప్రదాయమైనటువంటి చెరువులే మన పెర్కొలేషన్ ట్యాంకులు. ఆ నీళ్ళు మీదికి పారిచ్చేటివి కాదు. భూగర్భానికి కూడా జలాలు సరఫరా చేసే పెర్కొలేషన్ ట్యాంకులు అవి. ఇది అందరికీ అర్థం కాదు. మేము ఏమి చేస్తున్నాము అధ్యక్షా. ఏ ప్రాజెక్టు అయినా కానీ కల్వకుర్తి కానీ నెట్టెంపాడు కానీ ఇంకోటి కానీ ఇంకోటి కానీ. వర్షాలు పడుతున్నపుడు చెరువులు నింపారా? ముందు చెరువులు నింపండి అని నేను మా మంత్రులకు ఫోను చేసి అడుగుతాను. పారకం ద్వారా పారేది పారకం ద్వారా పారుతది, పెర్కొలేషన్ ద్వారా పారేది బోర్ల ద్వారా పారతది. తెలంగాణ లైఫే అది. It is a multi strategy. డైరెక్టు ఆయకట్టు ఉంటే అట్లే పారతది. లేని దగ్గర బోర్లతోని పంటలు పండుతాయి. అద్భుతమైన పంటలు పండుతాయి. ప్రాజెక్టులు వదిలిపెట్టి ఇప్పుడు చెక్‌డ్యాంల మీద పడ్డారు. చెక్‌డ్యాంలు అధ్యక్షా, ఎన్ని చెక్‌డ్యాంలు! మా

దేవరకద్ర ఎం.ఎల్.ఎ ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి, నేను స్వయంగా చూశాను. సోషల్ మీడియాలో వస్తే మిత్రులు నాకు చూపించారు. ఆయన నియోజకవర్గంలో పెద్దవాగు అని ఉంటుంది. ఆయన నియోజకవర్గంలో 30 చెక్‌డ్యాంలు కట్టారు. వలవలలాడిపోయిన కరువు ప్రాంతం అధ్యక్షా దేవరకద్ర. గతంలో మా పార్టీ పిల్లోడు చనిపోతే మేము, మా నిరంజన్‌రెడ్డిగారు అక్కడకు వెళ్ళాము. ఆ అడ్డాకాలువ నుంచి పోతుంటే ఆ చెరువుల్లో మొత్తం కంపనే. మొత్తం ఎండిపోయి మంచినీళ్లకు ఘోష పడ్డ పరిస్థితి అధ్యక్షా. అలాంటి చోట్ల ఒక్కొక్క నియోజకవర్గంలో 20,30 చెక్‌డ్యాంలు కట్టాము. అధ్యక్షా నేనొక మాట చెపుతాను. పాత మహబూబ్‌నగర్ జిల్లా పెద్దవాగు, చిన్న వాగు, మన్నె వాగు, వేలుగొమ్ముల వాగు, మున్ననూరు వాగు, కాకరకాని వాగు, నక్కవాగు దయ్యాల వాగు, దుందుబి వాగు... ఇట్లా చాలా ఉన్నాయి. ఇట్లా ఇంకా చాలా ఉన్నాయి. వందలకొద్దీ ఉన్నాయి అధ్యక్షా.

4.20 సా. అధ్యక్షా, అలాగే రంగారెడ్డి జిల్లాలో కార్నా వాగు, పెదవాగు, చినవాగు, మూసీనది, ఈసావాగు, షామీర్‌పేట వాగు.

ఆదిలాబాద్‌లో పెదవాగు, కడెంవాగు, స్వర్ణనది, మేడిపల్లివాగు, దొనెగం వాగు, చినశుద్ధ వాగు, వాంకిడి వాగు, సిర్పూర్‌వాగు, టేకుమట్ల వాగు. అలాగే పాత కరీంనగర్‌లో పెదవాగు, కోరుట్ల వాగు, మోతేవాగు, మోడెతుమ్మెదవాగు, ఎల్లమ్మవాగు, ఇదుకుల వాగు, మూలవాగు, హుసేన్‌మియా వాగు.

మనోహర్ రెడ్డిగారు మా పెద్దపల్లి ఎమ్మెల్యే వచ్చి మాకు ఒక్క మూడు చెక్‌డ్యాములు సరిపోతుంది సార్ అన్నాడు. ఇవన్నీ వట్టిగ కావు. తపనపడితే అయితయి. వెదికి, వెదికి, ఎమ్మెల్యేలంతా సర్వేలు చేయించి పనిచేశారు కాబట్టి, ఇవ్వాళ రైతులు మంచిగున్నారు కాబట్టి, బతుకుతున్నారు. ఖమ్మంలో పాములవాగు, ముర్రేడు, రాళ్లవాగు, బుగ్గవాగు, మున్నేరు, కోడిపుంజుల వాగు, పాలేరు వాగు, ఆకెర వాగు, వైరా నది.

మెదక్ దబ్బవాగు, నల్లవాగు, మంజీరా నది, పెదవాగు, నక్కవాగు, దొమ్మాట వాగు, కొడెలేరు వాగు, హల్దివాగు. వరంగల్ పోతే అధ్యక్షా పెదవాగు, చాకలివాగు, ఆకేరు, మున్నేరు, పాలేరు, యశ్వంతపూర్ వాగు, బయ్యన్నవాగు, నేరెళ్ల వాగు. నల్లగొండకి పోతే కానుగల్లు వాగు, హాలియా నది, తుంగపాడు, డిండి నది, మునుగోడు వాగు, తిప్పర్తి వాగు, ఆలేరు వాగు, బిక్కేరు వాగు, మూసీ నది.

నిజామాబాదుకి పోతే, తమరి జిల్లా పులాంగు వాగు, కప్పలవాగు, పెదవాగు, పసుపువాగు, మంజీరా నది, కౌలాస్ వాగు, కళ్యాణివాగు. ఈ విధంగా చాలా ఉన్నాయి అధ్యక్షా, నేను మచ్చుకి చెప్పా. నాలుగువేల కోట్ల రూపాయల ఖర్చుతోని అద్భుతంగా ఎక్కడికక్కడ మేము నదుల మీద చెక్ డ్యాంలు కట్టాము. ఎక్కడో ఒక చోట పొంగి, వర్షాలు పడి, కోసుకుపోతే , పొలాలను, రైతులను కాపాడుతాం. మీరా కాపాడేది? మేం కాపాడుతాం. హండ్రెడ్ పర్సెంట్ కాపాడతాం.

అధ్యక్షా కేంద్రం ఏక్ అణా ఇవ్వకున్నా, హైదరాబాద్ వరదల్లో మునిగింది, బాధపడ్డది, నష్టమొచ్చిందంటే బండి పోతే బండిస్తాం, గుండు పోతే గుండిస్తాం అని మాట్లాడినోళ్లు, బండి లేదు, గుండు లేదు, ఎవడెక్కడికి పోయిండో పత్తా లేదు, ఏక్ అణా రాలే. చివరికి మేమే ఇచ్చాం అధ్యక్షా. మొన్న ప్రకృతి వైపరీత్యం వచ్చింది. ఇండియన్ హిస్టరీలో ఫస్ట్ టైం అధ్యక్షా. ఏ గవర్నమెంట్ ఇవ్వలేదు ఎకరానికి పదివేలు, రాళ్లవాన కొడితే. హెయిల్ స్టార్మ్ వచ్చి, మొక్కజొన్న పంట దెబ్బ తంటే, దయాకర్‌రావుగారి వరంగల్ జిల్లాలో, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో, మధిర బోనకల్‌లో జరిగితే నేను స్వయంగా పోయి ఎకరానికి పదివేలు ఇస్తామని చెప్పి, ఇచ్చేశాం. ఎక్కడున్నా పెండింగ్ ఉంటే, గౌరవ శాసన సభ్యులు చెబితే, అవి కూడా ఇచ్చేస్తాం.

అదే విధంగా నేడు తెలంగాణలో ఎక్కడికి పోయినా మనకి దృశ్యాలు కనబడతాయి. మండుటెండల్లో, మే నెలలో చెరువులన్నీ నిండుగా కనబడుతున్నాయి. చెరువుల మీద కట్టిన చెక్ డ్యాంలు అలుగులు పారుతున్నాయి. మెదక్ జిల్లాలో, తూప్రాన్ మండలంలో యాదాపూర్ అని గ్రామం ఉంటుంది. అక్కడ ఒక రెడ్డిగారుంటారు. వాళ్లందరికీ అక్కడ పొలాలున్నాయి. నీళ్లు బాగా వస్తే, యాటని కోసి, మీకు దావత్

చేస్తానని ఊరివాళ్లకి చెప్పాడు. నిజాంసాగర్ నీళ్లు విడుదల చేయడానికి ఆనాడు తమరు కూడా స్వయగా వచ్చారు. మేము కూడా వచ్చాము. అక్కడికి మనందరం పోయి, నీళ్లు విడిచాము. ఆ నీళ్లు యాదాపురం మీదనుంచే పెళతాయి, నిజాంసాగర్‌కు. ఆరోజు ఆ రెడ్డిగారు, చెప్పినట్లు 8,10 యాటలను కోసి, ఊరందరికీ భోజనాలు పెట్టాడు. ప్రజలు అంత సంతోషంగా ఉన్నారు. ఈ విధంగా అనేక రకాల చర్యలతో అటు భూగర్భ జలాలు పెరిగిపోయి, బోర్లు సుభిక్షంగా పోసి, 24 గంటల కరెంటుండి, ఇవన్నీ కూడా జరిగినాయి.

ఎక్కడి నుండి ఎక్కడికి పోయింది తెలంగాణ? తొలి వ్యవసాయ మంత్రి తమరే. ఆరోజు నేను తమరికి పేరు కూడా పెట్టుకున్నా. మీ పీరియడ్‌లోనే చాలా అద్భుతంగా జరుగుతున్నాయి సార్, మీ అడుగు మంచిది అని నేను మీకు లక్ష్మీపుత్రుడు అని పేరు పెట్టుకున్నా అధ్యక్షా. తమరు వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు. ఎన్ని సాధించినం మనం? ఇవ్వాళ మీ పరంపర నిరంజన్‌రెడ్డిగారు కొనసాగిస్తున్నారు. వారికి కూడా ధన్యవాదాలు. ఆరోజు 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా వాడుతుండె, తెలంగాణలో. ఇవ్వాళ 27,28 లక్షల మెట్రిక్ టన్నులు వాడుతున్నాము. where to where? ఎరువులను మనుషులయితే తినరు కదా అధ్యక్షా? తింటమంటే కాంగ్రెస్ వాళ్లకి పంపిస్తం, మాకభ్యంతరం లేదు. అదయితే మనుషులు తినరు. అది పంటలకే వాడాల్సివస్తుంది.

ఆనాడు తమరు స్వయంగా ఎన్ని ఢిల్లీకి చక్కర్లు కొట్టారు? ఎన్నిసార్లు ఆ సెక్రటరీల దగ్గరకు పోయారు. ఎన్నిసార్లు ఆ మంత్రుల దగ్గరకు పోయారు? ఎరువు బస్తాల కోసం? మొదలుపెట్టిందే మీరు. నేను చెప్పుడు, మీరు పోవుడు, లెటర్లు రాసుడు, ఒక 15, 20 చక్కర్లు తమరే ఢిల్లీకి కొట్టిన్రు. అట్లపోయి, వాళ్లని పీడించి తెస్తే, ఇవ్వాళ స్టెబిలైజ్ అయితే, బ్రహ్మాండమైన ఎరువులు ఉన్నాయి. నేడు ఎక్కడున్నా ఎరువుల కొరత ఉందా అధ్యక్షా? అదే కాంగ్రెస్ పీరియడ్‌లో చెప్పుల లైన్లు, పోలీసు స్టేషన్లో ఎరువుల బస్తాలు, మళ్లా కాంగ్రెస్ వస్తే అదే గతి వస్తది. మళ్లా చెప్పుల లైన్లు, లాఠీ చార్జిలు, మూడు గంటల కరెంటు అంటున్నారు, మూడు కాదు, ఏడు కాదు, ఏదీ రాదు. మా సోదరుడు ఒకాయన చెప్తున్నాడు, మళ్లా కాంగ్రెస్ గిట్ల వస్తే కరెంటు గోల్‌మాల్, రైతుబంధుకి రాంరాం, దళితబంధుకి జై భీమ్ అని.

కాంగ్రెస్‌వాళ్లు ఇద్దరికిద్దరు సభలో లేకుండా ఎటో వెళ్లిపోయారు, వాళ్ల చరిత్ర బయటకు వస్తుందని, పాపం ఒక్క వీరయ్యగారిని విడిచిపెట్టి పోయారు. ఆయన అమాయకుడు అధ్యక్షా. అలాగే కాళేశ్వరం కడుతుంటే ఎన్ని కేసులు అధ్యక్షా? 467 కేసులు వేశారు. అడుగు తీసి అడుగు వేస్తే కేసు. ఇదే శ్రీధర్‌బాబుగారు పెద్దపల్లి కలెక్టరేట్‌లో పెద్ద వీరంగం చేసి, భయంకరమైన కథ. అనేకమైన కేసులు వేసి, అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరికి చచ్చిపోయిన వ్యక్తుల పేరు పెట్టి, కేసులు వేశారు. సరే, వాటన్నిటిని కూడా ఎదుర్కొని, తట్టుకుని, ఇవ్వాళ ఒక అద్భుతమైన పని చేసినం. తత్ఫలితంగా ఖమ్మం నుండి వచ్చే సీతారామ ప్రాజెక్టు, రంగారెడ్డి-మహబూబ్‌నగర్‌కి సంబంధించినటువంటి పాలమూరు ఎత్తిపోతల, జహీరాబాద్-నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గాలకు నీళ్లిచ్చే సంగమేశ్వర్-బసవేశ్వర్, తమరి జిల్లాలో జుక్కల్ నియోజకవర్గంలో నాగమడుగు, అతి త్వరలోనే పూర్తికాబోతా ఉన్నాయి అధ్యక్షా. ఇవి పూర్తవుతాయి. బ్రహ్మాండంగా వాటన్నిటిని కూడా మేమే పూర్తిచేస్తం, తప్పకుండా ప్రజలు మమ్మల్నే గెలిపిస్తారు, అందులో ఎలాంటీ డౌటు కూడా లేదు. ఇవన్నీ పూర్తిచేసి, మళ్లీ మనమే ఇనాగురేషన్ చేస్తాం. ఎక్కడి నుండి ఎక్కడికి పోయింది!

ఆ విధంగా మొత్తం దేశంలోనే తలమానికం తెలంగాణ అనే పరిస్థితి తెచ్చే దాకా విశ్రమించం, కచ్చితంగా అన్ని పూర్తిచేస్తం, ఆ విధంగా ముందుకు పోతం అధ్యక్షా. ఇప్పుడే నేను చెప్పినా. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కొన్ని సంఘటనలు యాదికి రాక తప్పదు. సబ్‌స్టేషన్ల కాడ పోలీసు ఫైరింగులు, ఎరువుల దుకాణాల కాడ లొల్లి. తమరైతే మరీ కార్యకర్తలాగా, ఎంత తపన, ఎంత అద్భుతమంటే, నేను ఒకరోజు తమరికి ఫోన్ చేసిన. ఇంకొక రోజు మీరు నాకు ఫోన్ చేశారు. 5 టిఎంసీలే ఉన్నాయి, ఏం సంగతి, నాట్లు

వేయించాలా, అంటే, సింగూరులో స్టాక్ ఉంది, భయపడేది లేదు, మల్లన్నసాగర్ కూడా ఉంది, we will go ahead అన్నాను. ఆ తరువాత మీరు మళ్లా ఫోన్ చేశారు. కొద్దిగా ఫైనాన్స్ సెక్రటరీగారికి చెప్పండి, చందూరు లిఫ్ట్‌ల పనులు జరుగుతున్నాయి, వాటి బిల్లులు చెల్లిస్తే, పనులు త్వరగా జరుగుతాయి అన్నారు. ఇంకా మీరు చెప్పారు అక్కడే చిన్న షెడ్డు వేయించి, నేను అక్కడనే కూర్చుంటున్నా అన్నారు. నిజాంసాగర్ కెనాల్ నుండి నీళ్లు వదిలితే, పదివేల ఎకరాలు, పన్నెండు వేల ఎకరాలకు నీళ్లు వస్తాయనే ఉద్దేశంతోని, చెరువు నింపితే అక్కడి నుండి మరొక మూడు వేల ఎకరాలకు నీళ్లు వస్తుందని .. ఈ రకంగా తపన పడుతున్నాం అధ్యక్షా.

మీరు ఫోన్ చేస్తే ఎన్నడు కూడా ఈ ఆఫీసర్‌ని ట్రాన్స్‌ఫర్ చెయ్యండని ఏరోజు కూడా అడగలేదు. నిజాంసాగర్ నీళ్ల సంగతేంటి, నార్లు పోయించమంటారా, జాకోరా సంగతేంటి, చందూరు లిఫ్టు సంగతి... ఇవి మాట్లాడుతారు తప్ప, వేరే ఏదీ మాట్లాడలేదు. ఆ రకంగా పోతేనే ఈ ఫలితాలు వస్తున్నాయి. కాంగ్రెస్ పాలనలో ఆపద్బంధు అని పెట్టారు. రైతులు చనిపోయి, ఏడాది గడుస్తున్న వచ్చేది కాదు. ఆరు నెలలు, మూడు నెలలు, పైరవీకారులని పట్టుకుని, లీడర్లని పట్టుకుని తిరిగితే చివరికి ఇరవై వేలు, పదివేలు, ఐదు వేలు చేతిలో పెట్టేవారు. పెద్ద దొంగ ఉన్న కాడ అట్ల, చిన్న దొంగ ఉన్న కాడ ఇట్ల అనుకోండి. రకరకాలుగా ఉండేది. ఎన్నడూ, ఏ ఒక్క రైతుకి యాభై వేలు రాలేదు. ఎన్నడూ ఆరు నెలల లోపల కూడా రాలేదు. ఇది ఫ్యాక్ట్. ఇవ్వాళ కడుపులో చల్ల కదలకుండా వస్తున్నది. వ్యక్తి చచ్చిపోతే పుట్టెడు దుఃఖంలో ఉంటారు కుటుంబ సభ్యులు. వాళ్లు దఫ్తర్‌కి పోయేది లేదు, దరఖాస్తు పెట్టేది లేదు. ఎక్కడా పైరవీ చేసేది లేదు. ఎవనికి పైసా లంచం ఇచ్చే పరిస్థితి లేదు. ఇన్సూరెన్సు డబ్బులు మొత్తం ప్రభుత్వమే కడుతుంది కాబట్టి, ఆ టైంలోనే నామినీ పేరు రాయిస్తున్నాము కాబట్టి, అడ్రస్ మన దగ్గర ఉంది కాబట్టి, రైతు అకౌంట్ మన చేతిలో ఉంది కాబట్టి, వారం, పది రోజుల లోపల దినకర్మలు పూర్తికాకముందే ఆ ఐదు లక్షల రూపాయల మొత్తం వారి ఖాతాలో పడుతున్నది అధ్యక్షా. ఇప్పటికి అలా ఒక లక్ష కుటుంబాలకి పోయింది.

4.30 సా. ఇప్పటికే లక్ష కుటుంబాలకు ఇవ్వడం జరిగింది. మన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఎమ్మెల్యే హనుమంత్ షిండే గార్ల నియోజకవర్గాలైన ముథోల్ మరియు జుక్కల్ మహారాష్ట్ర బార్డర్‌లో ఉంటాయి. మహారాష్ట్ర రైతులు వచ్చి మన దగ్గర అరెకరం భూమి కొనుక్కొని బోర్ వేసి అటు పారించుకుంటున్నారు. నేను మహారాష్ట్రకు వెళ్లినప్పుడు ఎందుకు చేస్తున్నారు ఇదంతా అని వాళ్లను అడిగితే వాళ్లు ఏమి చెబుతున్నారంటే .. సార్ తెలంగాణలో అరెకరం భూమి కొంటే నేను తెలంగాణ రాష్ట్ర రైతును అయిపోతున్నాను కాబట్టి చనిపోతే కూడా ఐదు లక్షల రూపాయల బీమా వస్తున్నది. అంతే కాకుండా నేను కొనుక్కున్న అరెకరం భూమికి ఐదు వేల రూపాయల పెట్టుబడి సాయం కూడా వస్తున్నది. కరెంటు ఉచితంగా వస్తున్నది కాబట్టి మంచిగా ఉన్నదని చెబుతున్నారు. అనుకోని పరిస్థితులలో రైతు మరణిస్తే ఏ పైరవీ అవసరం లేకుండా కాలు బయట పెట్టకుండా ఐదు లక్షల రూపాయల బీమా వస్తున్నది.

కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో మొత్తం తెలంగాణ వరి ధాన్యం దిగుబడి 68లక్షల టన్నులు. నేడు మూడు కోట్ల టన్నులు దాటిపోయి పంజాబ్‌ను తలదన్నిపోతున్నాము. కూర్చున్న చోట మాట్లాడాలంటే నేను కూడా ఎన్నైనా చెప్పగలను. కూర్చున్న చోట నుంచే మస్తు సున్నాలు ఎక్కించి చెప్పడం పెద్ద సమస్య కాదు. ధాన్యం కొనడం ఆలస్యమవుతున్నందున త్వరగా కొనుగోలు చేయాలని భట్టి విక్రమార్కగారు అంటారు. మీ కాంగ్రెస్ పాట్టివాళ్లమనకుంటున్నారా, మీ కాంగ్రెస్ పంట అనుకుంటున్నారా? మూడు కోట్ల టన్నుల ధాన్యం గుంజటానికే రెండున్నర నెలలు పడుతుంది. ఎక్కడెక్కడి డిసిఎమ్‌లు, ట్రాక్టర్లు సరిపోవడం లేదు. గిర్నీలు సరిపోవడం లేదు, స్టాక్‌లు పెడదామంటే వాల్యూమ్ సరిపోవడం లేదు. గతంలో హరీష్‌రావుగారు ఈ శాఖకు మంత్రిగా ఉన్నప్పుడు ముప్పై లక్షల టన్నుల గోదాములు ఆగమేఘాల మీద ఒకే సంవత్సరంలో నిర్మాణాలు చేపట్టడం జరిగింది. గతంలో మూడు లక్షల టన్నుల కెపాసిటీ ఉంటే ఇప్పుడు ముప్పై లక్షల టన్నుల గోదాములు సామర్థ్యం పెంచినా కూడా సరిపోవడం

లేదు. మన రాష్ట్రంలో ఇసుక పండినట్లుగా వరి ధాన్యం పండుతోంది, మన తెలంగాణ రాష్ట్ర రైతులు ఎంత గొప్పవారంటే కరెంటు ఫ్రీగా ఇచ్చి, రైతుబంధు ఇచ్చి పంటలు పండించండయ్యా అంటే, పంజాబ్‌ను తలదన్నే విధంగా పంటలు పండించే రైతులు నా తెలంగాణ రైతులు. అందుకు నేను గర్వపడుతున్నాను. పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ గారు రోజూ ఫికర్ పడతారు. మొన్న నాతో పంచాయతీ..... సార్ మళ్లీ బుల్లెట్లు వచ్చినట్లు వడ్లు వస్తాయి. మా దగ్గర ఇప్పటికే కోటి టన్నులు నిల్వ ఉన్నాయి, ఇటీవల తడిసిన ధాన్యం కొన్నాము, వాటిని ఏమి చేయాలని అంటే ఆక్షన్ పెట్టి అమ్మేయమని చెప్పాను. 500కోట్ల రూపాయల నష్టం వస్తే మన రైతుల పేరు మీద దిష్టితీసినామనుకుందాం, ఆక్షన్ చేసి అమ్మేయమని చెప్పాము. వారు ఇప్పుడు ఆక్షన్ చేస్తూ ఉన్నారు. ఆ రకంగా ఒక కోటి టన్నులు ఇప్పుడు ఆయన ఆధ్వర్యంలో రెడీగా ఉన్నాయి. అవి కూడా తడిసి, రంగు వెలిసిన ధాన్యం. ఈ విషయంలో కూడా కొంతమంది బుద్ధిమంతులు రక రకాలుగా మాట్లాడుతారు. కొంత నష్టం వస్తుంటుంది .. ఏ విధంగా అంటే మనం ధాన్యం కొనుగోలు చేస్తాం, తీసుకున్నంత ధాన్యాన్ని ఎఫ్‌సిఐకు ఇస్తాము, ఆ టైమ్‌లో మనం బ్యాంక్‌లోన్ తీసుకుని కొనుగోలు చేస్తాము. మనకు ఎఫ్‌సిఐ నుంచి డబ్బులు రావడానికి మూడు నెలలు నుంచి ఆరు నెలల సమయం పడుతుంది. సుమారు ఆరు వందల కోట్ల నుంచి వెయ్యి కోట్ల వరకు మిత్తి మన మీద పడుతుంది. అయినా కూడా ఏం బాధపడకండి, ఇది మన రైతులకోసం మన రైతాంగాన్ని నిలబెట్టాలి కాబట్టి ఆ డబ్బుకు వెనకాడవద్దని నేను చెప్పాను. కొంత మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అక్కడక్కడకు వెళ్లి డ్రామాలు చేస్తున్నారు. మొదట బిజేపీ వాళ్లు వెళ్లారు. వాళ్లకు శృంగభంగమైంది. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకులు వెళితే అనేక జిల్లాలలో రైతులు తిట్టి వెళ్లగొట్టారు. మీరెందుకు వచ్చారు, మీకేం పని, సర్కారు మంచిగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నది, ఒక దినం వెనుకనో ముందో మేమే అమ్ముకుంటాము మీరు వెళ్లండని చెప్పారు. రెండు నెలల సమయందాకా కొనుగోలు చేస్తుంటే కూడా టైమ్ సరిపోవడం లేదు. అనుకోకుండా ఎక్కడైనా ధాన్యం తడిసిపోతే కూడా దాన్ని వదలకుండా సేమ్ రేటు ఇచ్చి కొంటున్నాము. ఇంకా చర్యలు తీసుకుంటున్నాము. ఈ మధ్యనే మంత్రిగారు జపాన్ రైస్ మిల్లర్లను పిలిపించి మాట్లాడారు. రెండు కోట్ల టన్నుల ధాన్యం సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ఆధ్వర్యంలోనే మనం మిల్లింగ్ చేయాలని రాష్ట్ర మిల్లింగ్ కెపాసిటీ సరిపోవడం లేదని నిర్ణయం తీసుకున్నాము. అతి షార్ట్‌పీరియడ్‌లో అది కూడా అమలులోకి తేబోతున్నాము. నాలుగు కోట్ల టన్నులకు ధాన్యం దిగుబడి పెంచబోతున్నాము. ఏ రాష్ట్రం కూడా రైతులు పండించిన పంటను మొత్తం కొనదు. రైతులు పండించిన పంట మొత్తం కొనుగోలు చేసి ఐదారు రోజుల లోపు రైతుల బ్యాంకు ఖాతాలకు డబ్బు పంపించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.

(అధికారపక్షం పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేశారు)

భట్టి విక్రమార్కగారు సభలో ఉంటే మంచిగా ఉండేది. వడ్లు కొనాలంటే చిట్టీ ఇస్తారంట, ఎక్కడైనా రైతుకు చిట్టీ ఇచ్చారా? వాళ్ల జమానా గుర్తుకొచ్చి చెప్పినట్లున్నారు. ఇప్పుడు చిట్టీ లేదు పొట్టీ లేదు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రికార్డు అవుతుంది. ధాన్యం డబ్బులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలలో పడుతున్నాయి. వాళ్ల జమానాలో సేట్ల చుట్టూ, బీట్ల చుట్టూ, మండీల చుట్టూ తిప్పారు. ఇప్పుడు అలా కాదు. ఇంకా మున్ముందు చాలా చరిత్ర ఉన్నది. నేషనల్ కాంగ్రెస్ బంగారు పరిపాలనలో వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ స్థానం 15 శాతం. బిఆర్ఎస్ గరీబ్ రైతుల పార్టీ ఆధ్వర్యంలో మేము మూడు కోట్ల టన్నులు పండిస్తున్నందుకు మా స్థానం మొదటి స్థానంగా ఉన్నది.

(అధికారపక్షం పార్టీ సభ్యులు హర్షధ్వానాలు చేశారు)

ఇవి కూడా వట్టిగనే వచ్చాయా? తమరు వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు 2,600క్లస్టర్లు చేశారు. ప్రతి క్లస్టర్‌కు ఒక ఏఈఓను నియమించాము. నకిలీ విత్తనాల బెడద మీద పి.డి.యాక్ట్ తెచ్చాము. ఇరవైనాలుగు గంటలు ఒక్క రూపాయి ఛార్జ్ లేకుండా ఫ్రీగా కరెంటు ఇస్తున్నాము. ఇవన్నీ వట్టిగనే వస్తాయా? బంగారు కాంగ్రెస్ పరిపాలనలో రైతుల మీద రెండు వేల కోట్ల రూపాయలు నీటి తీరువా బకాయిలు ఉంటే, తాపకొకసారి వెళ్లి వాళ్లను వేధించడం చేశారు. మేము దాన్ని

రద్దు చేశాము. వాళ్ల పాలనలో రైతుల మెడ మీద కత్తి పెట్టి నీటి తీరువా వసూలు చేశారు. నేడు మన రాష్ట్రంలో నీటి తీరువా లేదు. మహరాష్ట్రలో దాన్ని పానీ పట్టీ అంటారు. నేను హమారా పాస్ కోయి పానీ పట్టీ నహీయే కుచ్ బీ నహీయే అని చెప్పాను. వాళ్లు చాలా ఆశ్చర్యపడి మీది ఇండియానేనా అని అడుగుతున్నారు. ఆ రకంగా ఏడు వేల పైచిలుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు పెట్టి ఒకనెల రోజుల పాటు ఎమ్ఆర్ఓలు, ఆర్‌డిఓలు, జిల్లా కలెక్టర్లు, మొత్తం నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేలు, జిల్లాల మంత్రులు నిలబడి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఇది ప్రజల ముందు ఉంది. ఇప్పుడు నేను మాట్లాడిన ప్రతి మాటను ప్రజలు వింటున్నారు. బిజేపీ ప్రభుత్వం మాకు తాఖీదులు ఇచ్చి మోటర్లకు మీటర్లు పెట్టాలి లేకపోతే 0.5% ఎఫ్ఆర్‌బిఎమ్ కట్ చేస్తామన్నారు. దాని ద్వారా మనకు వాటిల్లే నష్టం సంవత్సరానికి ఐదు వేల కోట్ల రూపాయలు. ఐదు సంవత్సరాలకు ఇరవై అయిదు వేల కోట్ల రూపాయలు. ఇరవై అయిదు వేల కోట్ల రూపాయల ఆర్థిక నష్టాన్ని భరించాము కానీ మేము రైతుల మోటార్లకు మీటర్లు పెట్టలేదు. కరోనా, నోట్ల రద్దు వల్ల ఆర్థిక మాంద్యం వచ్చినా వ్యవసాయం ఆపలేదు, రైతుబంధు ఆపలేదు, వడ్ల కొనుగోలు ఆపలేదు, చివరకు రైతు రుణమాఫీ విషయంలో కూడా మాట నిలబెట్టుకున్నాము. ఒక నెలలో ఆ ప్రక్రియను పూర్తి చేసి మొత్తం తీర్చేస్తాము. కాంగ్రెస్ నాయకులు ఇద్దరికిద్దరు సభలో లేరు, నాకు పరేషాన్ కాబట్టె. పొడెం వీరయ్యగారు సభలో ఉన్నప్పటికీ ఆయనేమో అమాయకులు.

ఇంకొకటి చాలా దుర్మార్గమైనది, బాధకలిగిందేమంటే నేను కూడా ఒక రైతు బిడ్డనే, తమరు, తమరితోబాటు ఇక్కడ ఉన్న చాలా మంది శాసనసభ్యులు కూడా రైతు బిడ్డలే. ఎన్ని గోల్‌మాల్‌లు, ఎన్ని బాధలు అంటే ఒక రైతుకు ఎంతమంది భర్తలు అంటే .. విఆర్ఓ ఒక భర్త, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గిర్దావర్ ఒక భర్త, ఎమ్ఆర్ఓగారు ఒక భర్త, ఆర్‌డిఓ ఒక భర్త, జాయింట్ కలెక్టర్ ఒక భర్త, కలెక్టర్ ఒక భర్త, రెవెన్యూ సెక్రటరీ ఇంకో భర్త, సిసిఎల్ఏ అనేవారు, ఆయన మీద రెవెన్యూ మంత్రిగారు వీళ్లల్లో ఎవరి దయ తప్పినా, ఎవరికి కోపం వచ్చినా భూమి గల్లంతు అవుతుంది. ప్రతి దగ్గర కోర్టు ఉంటుంది. ఎమ్ఆర్ఓ కోర్టు, ఆర్‌డిఓ కోర్టు, జాయింట్ కలెక్టర్ కోర్టు, కలెక్టర్ కోర్టు, సెక్రటరీ కోర్టు ఆతర్వాత మంత్రి కోర్టు.. వీళ్లలో ఏ ఒక్క పెద్ద మనిషి ముక్కు విరిసినా ఉన్న భూమి ఊసిపోతుంది. గతంలో అంత దీనస్థితి తెలంగాణ రైతాంగానికి ఉండేది. అవన్నీ నా కండ్లతో నేను స్వయంగా చూసి అనేక రకాల బాధలు పోవాలని, రైతులు గోస పడుతున్నారు, వాళ్ల భూమి వాళ్లది కాకుండా పోతున్నది. దాని మీద పెత్తనం ఇంకొకరు చెలాయిస్తున్నారని వేలకోట్ల రూపాయలు లంచాలు దండుకుంటున్నారని చాలా ధైర్యంగా ఫ్యూడల్ వ్యవస్థకు ప్రతీకగా ఉన్న పటేల్ పట్వారీ సిస్టమ్‌ను ఎన్.టి రామారావుగారు పుణ్యం కట్టుకొని తీసేసి దాని ద్వారా వచ్చిన ఆఫ్‌షూట్ విఆర్ఓ వ్యవస్థను తీసేశాము. రికార్డులన్నింటిని డిజిటలైజ్ చేశాము. దాని ఫలితమేమంటే .....దేశంలోని తెలంగాణ రాష్ట్రంలో **141** స్థలాలలో రిజిస్ట్రేషన్లు గతంలో జరుగుతుండేవి. రిజిస్ట్రేషన్లకు వెళ్లాలంటే ప్రజలు సద్దులు కట్టుకొని వెళ్లాల్సి వచ్చేది. ఏ టైమ్‌కు అవుతుందో ఈ రోజు వెళ్లి రోజంతా ఉన్నా మళ్లీ రేపు రమ్మని వెళ్లగొడతారో.....భగవంతునికి తెలుసు, దానికి ఒక టైమ్‌లేదు, గంటలు, పూటలు, రోజుల తరబడి పడిగాపులు పడే దుస్థితి. నేడు ధరణి పుణ్యమా అని మొత్తం రికార్డులను డిజిటలైజ్ చేసిన తర్వాత పది నిమిషాలలో రిజిస్ట్రేషన్ అవుతుంది. ఆ తర్వాత ఐదు నిమిషాలలో మ్యుటేషన్, మరో అయిదు నిమిషాలలో వెబ్‌సైట్‌లో వచ్చేస్తుంది. భూమి కొన్నటువంటి ఒకకొడుకు భూగోళం మీద ఎక్కడున్నా సరే ఆయన సెల్‌ఫోన్‌లో చూసుకోవచ్చు. రైతు సొంతంగా రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ కాగానే తన సెల్‌ఫోన్‌లో చూసుకునే సదుపాయం ఉన్నది. ఈ విధానం ఉన్నందున ఖండితంగా ధాన్యం పైసలు రైతు బ్యాంకు ఖాతాలో పడుతున్నాయి.

4.40 సా. అది ఎంత సుందరమైన దృశ్యం అధ్యక్షా ఊహించుకుంటే. జూన్ నెల వచ్చింది, పెట్టుబడి పెట్టే సమయం వస్తుంది, వేల, లక్షల మంది రైతుల యొక్క సెల్‌ఫోన్‌లలో టింగ్ టింగ్‌మని మ్రోగుతాయి. అది చూసుకుంటారు. ఆ వచ్చినయిరా పైసలు అని, రైతు బంధు

డబ్బులు వచ్చాయని ఒకరికొకరు చెప్పుకుంటారు. ఇవ్వాళ ధరణి ఉంది కాబట్టి, బ్యాంకు అకౌంట్‌లు మన దగ్గర ఉన్నాయి కాబట్టి, మెయిన్‌టెయిన్ చేస్తుంది డిపార్ట్‌మెంట్ కాబట్టి, వ్యవసాయ శాఖ మంత్రి గారు, అధికారులందరూ పర్‌ఫెక్ట్‌గా మెయిన్‌టెయిన్ చేస్తున్నారు కాబట్టి టక్కున ఇక్కడ హైదరాబాద్‌లో రిలీజ్ చేస్తే ఎటువంటి దరఖాస్తు లేకుండా, ఎటువంటి ఆఫీసుకి పోకుండా, రూపాయి లంచం లేకుండా నేరుగా రైతుల ఖాతాలో పడిపోతున్నాయి. దగ్గర దగ్గర 72, 73 వేల కోట్ల రూపాయలు అత్యంత పారదర్శకంగా, అత్యంత అవినీతి రహితంగా రైతుల అకౌంట్‌లో ట్రాన్స్‌ఫర్ చేసిన ఒకే ఒక ప్రభుత్వం ఇవ్వాళ తెలంగాణ ప్రభుత్వం.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

బీమా ఏంది అధ్యక్షా? ఎక్కడికీ పోయేది లేదు, దరఖాస్తు పెట్టేది లేదు, ఎవరికి దండం పెట్టేది లేదు, నేరుగా వచ్చి రైతు నామిని యొక్క ఖాతాలో పడుతుంది ధరణి వల్లనే. ఇవ్వాళ వీళ్లు ఎంత అన్యాయంగా, ఎంత దుర్మార్గంగా మాట్లాడుతారంటే, ధరణి తీసేస్తాం. తీసేసి ఏం చేస్తరండి, నేను అడుగుతున్నాను. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు, రైతాంగానికి సమాధానం చెప్పాలి. నేను ప్రజల పక్షాన డిమాండు చేస్తున్నాను. ధరణి తీసేసి ఏం చేస్తరు? మళ్లా రాబందుల రాజ్యమా? మళ్లా పైరవీకారుల రాజ్యమా? మళ్లా భూ కబ్జాల రాజ్యమా? ఒక్కొక్క భూమికి 2,3 రిజిస్ట్రేషన్‌ల రాజ్యమా? రిజిస్ట్రేషన్‌ల కోసం రోజులు, వారాల తరబడి పడిగాపులు పడే రాజ్యమా? ధరణి తీసేసి ఏం చేస్తారు? ఎట్లా మాట్లాడుతున్నారు, మీకు ఎట్లా మాట్లాడబుద్ధవుతుంది?

అధ్యక్షా, మొన్న హరీష్ చెప్పారు, నేను మళ్లా చెబుతున్నాను. ధరణి అంటే ఎగ్జాక్ట్‌గా ఏంది, భూమి మీద నేను ఇంతకుముందు చెప్పిన భర్తలందరూ తొలగిపోయారు. భూమికి భర్త ఎవరయ్యారు, రైతే భర్త అయిండు ఇవ్వాళ. నీకు ఉన్న 3 ఎకరాలకో, 4 ఎకరాలకో, 5 ఎకరాలకో, 10 ఎకరాలకో నువ్వే యజమానివి. ఆ యాజమాన్య హక్కును ఉంచుకోవాలన్నా, మార్చు కోవాలన్నా, గిఫ్ట్‌గా ఇయ్యాలన్నా లేదా అమ్ముకోవాలన్నా నీ బొటన వేలుతోనే సాధ్యమవుతుంది. ఇంతకుముందు కలెక్టరు దగ్గర, ఆర్డీఓ దగ్గర, ఎమ్మార్వో దగ్గర, రెవెన్యూ మినిస్టర్ దగ్గర ఉన్న అధికారాన్ని, ప్రభుత్వంలో వివిధ అంచెలలో ఉన్న అధికారాన్ని మా దగ్గర నుంచి తీసేసి మేము రైతులకిచ్చాం. ఒక సెన్‌టెన్స్‌లో చెప్పాలంటే, this is empowerment of democracy, empowerment of farming community of Telangana.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

నేను తెలంగాణ రైతాంగాన్ని కోరుతున్నాను, ఇంత మంది దగ్గర ఇన్ని అంచెలలో ఉన్న పెత్తనాన్ని పీకేసి, ప్రభుత్వంలో ఉన్న అధికారాన్ని తీసేసి, నీ భూమి మీద నీకే ప్రభుత్వం అధికారానిచ్చింది. నీ సొంత బొటన వేలుతోనే మారే అవకాశం పెట్టింది. లేకపోతే ఎవరూ కూడా దానిని మార్చలేరు. ఏ ఒక్క వ్యక్తి మార్చలేడు. విఆర్ఓ లేడు. ఉన్న గిరిదావర్ గాని, ఎమ్మార్వో గాని, ఆర్డీఓ గాని, కలెక్టర్ గాని, చివరికి రెవెన్యూ సెక్రటరీ గాని, రెవెన్యూ మినిస్టర్ గాని, చీఫ్ మినిస్టర్ కూడా మార్చే అధికారం లేదు. కేవలం రైతు బొటన వేలే మారుస్తుంది. ఆ అధికారం ఇవ్వాళ నీ చేతుల్లో ఉంది. తెలంగాణ రైతన్న, నీ చేతులో ఉంచుకుంటవా, ఈ దుర్మార్గ కాంగ్రెస్ ప్రచారానికి బలయితవా, నిర్ణయం తీసుకో. నేను రైతులకే వదిలేస్తున్నా. ఇట్లా మాట్లాడి, ఇంత కష్టపడి, ఇంత మంచి సిస్టం తీసుకువచ్చినా వాకు పిండం పెడతావుని వారు మాట్లాడుతారు. ఎవరికి పిండం పెట్టాలో ఈ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయించాలి. మంచి, చెడులను ప్రజలు తేల్చుకోవాలి.

అధ్యక్షా, చెప్పుకుంటూ పోతే చాలా ఉంది. కాలాతీతం కూడా అయిపోయింది. నేనైతే ఇంకా తినలేదు. సభ్యులు మధ్య మధ్యలో తిని వచ్చినట్లున్నారు. మాట్లాడితే కనీసం ఇంగితం లేకుండా ఎటుపడితే అటే ధరణి తీసేస్తామని మాట్లాడుతారు. అధ్యక్షా హరితహారం. దాన్ని కూడా విమర్శించారు. ఈ మధ్య బందయ్యారు, కాని విమర్శించారు. ఎంత అద్భుతమైన స్కీమ్ సార్ అది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అంటారు భట్టి విక్రమార్క గారు. మీ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఆధ్వర్యంలోనే అద్భుతమైన అడవులన్నీ నరికి నాశనం చేయబడ్డాయి. మీ

సాక్షిగానే, మీ పరిపాలనలోనే కదా. ఎంత దట్టమైన అడవులు మాయమైనాయి. ఇవ్వాళ మేము దాన్ని పునరుద్ధరించడానికి అనేక రకాల కార్యక్రమాలు తీసుకుంటున్నాం. మొత్తం కలెక్టర్‌లు, ఆఫీసర్లను ఇన్వాల్వ్ చేసి, గ్రీన్ ఫండ్ యాక్ట్ తీసుకువచ్చి, గ్రామ పంచాయతీలు 10 శాతం, అన్ని స్థానిక సంస్థలు 10 శాతం మ్యాన్‌డేట్ చేసి, గ్రీన్ బడ్జెట్ పెట్టించి, ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి గ్రీన్ ఫండ్ క్రియేట్ చేశాం. గ్రీన్ ఫండ్‌లో అందరినీ భాగస్వాములను చేశాం. నెలకు రూ.100/-లు ఐఏఎస్ ఆఫీసర్లు కూడా ఇస్తున్నారు. ఐపిఎస్ ఆఫీసర్లు ఇస్తున్నారు. ఎమ్మెల్యేలు, ఎంపిల దగ్గర నుంచి పోతున్నాయి. చదువుకునే విద్యార్థులకు రూ.5/-లు పెట్టాం, ఎక్కువగా పెట్టలేదు. మేము కూడా పార్టిసిపెంట్స్ చేస్తున్నాం. చెట్లను నరికే కల్చర్ పోవాలి, చెట్లు పెట్టాలనే జ్ఞానం రావాలని గ్రీన్ ఫండ్ కూడా క్రియేట్ చేశాం. ఈ 9 ఏళ్లలో 7.70 శాతం అడవిని పెంచాం. 273 కోట్ల మొక్కలు నాటినాం. అవన్నీ కూడా బ్రహ్మాండంగా ఏ మున్సిపాలిటీకి వెళ్లినా, ఏ పట్టణానికి పోయినా, ఏ గ్రామానికి పోయినా అద్భుతంగా స్వాగతం చెబుతున్నాయి. అద్భుతంగా హైదరాబాద్ గ్రీన్ సిటీ అని అవార్డు కూడా వచ్చింది. ఆ మధ్య దారులన్నీ పూల తేరులైనాయని చెప్పి, కామారెడ్డి జిల్లాకు సంబంధించిన ఒక కవి గారు రాశారు. వారికి కూడా నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వైద్యం, విద్య గురించి నిన్ననే మంత్రి హరీష్‌రావు చాలా చక్కగా ఈ సబ్జెక్టు గురించి చెప్పారు. నేను దాన్ని ఎక్కువగా ముట్టుకోదలుచుకోలేదు. ఒక్కటే ఒక మాట చెబుతాను అధ్యక్షా. వైద్యం అనగానే సూది, మందు, డాక్టర్ ఇది కాదు, a Government's concern for the people in this sector is very very important. దవాఖానాలు కట్టామనగానే కాదు, మీకు ఎంత కన్సర్న్ ఉంది, మీరు ఏం చేయాలనుకుంటున్నారు అనేది చాలా ఇంపార్టెంట్. ఆ దృష్టి కోణంలోనే దీన్ని మేము ఆవిష్కరించాం. ఎవరైనా చరిత్రలో ఊహించారా? కంటి వెలుగు అనే కార్యక్రమం పెట్టి రాష్ట్రంలో యావత్ మంది ప్రజలకు కళ్ల పరీక్షలు చేసి, కళ్లద్దాలు ఇచ్చారా ఎక్కడైన ఇండియాలో. ఘనత వహించిన కాంగ్రెస్ పాలనలో వాళ్ల బుర్రకైన తట్టిందా ఈ ఆలోచన? ఎవరో పాపం, లయన్స్ క్లబ్ వాళ్లో అక్కడక్కడ శిబిరాలు పెడతారు తప్ప ఫ్రీ ఐ క్యాంప్ అని. డాక్టర్ గుళ్లపల్లి నాగేశ్వరరావు గారని మన ఎల్వీ ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ ఫౌండర్. ఒక కార్యక్రమానికి నేను వెళితే నాతోపాటు వారూ వచ్చారు. నాకన్న ముందు వారు మాట్లాడారు. అప్పుడు ఏమన్నారంటే .. నేను మొత్తం ప్రపంచంలో 'eradication of blindness' మీద ఎన్నో కాన్ఫరెన్స్‌లు తిరిగాం, ఎక్కడా కూడా సరైన సమాధానం రాలేదు, but this gentleman, this Chief Minister of Telangana, has shown the way to the whole world. He addressed the problem.

(అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

ఒక ప్రభుత్వం చేపడితే, ఎంత గొప్పగా చేయగలుగుతుందో ఆయన నిరూపించి చూపించాడు, రెండవ దఫా కూడా చేస్తున్నాడు, చాలా సంతోషం అని అన్నారు. పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులు ఖమ్మం జిల్లా వచ్చి అది చూసి ఆశ్చర్యపోయి, మేము మా రాష్ట్రాల్లో చేస్తామని చెప్పి ప్రకటించారు. ఒక కేసీఆర్ కిట్, ఒక అమ్మ ఒడి వాహనం, ఏక్ అణా ఖర్చు లేకుండా వాళ్లని తెచ్చి, కేసీఆర్ కిట్ అంటే ఇచ్చే నాలుగు వస్తువులు కాదు అధ్యక్షా. ఒక రూ.12 వేలు, రూ.13 వేలు వాళ్లకు ఇస్తున్నాం. దాని వెనుక పెద్ద ఫిలాసఫీ ఉంది. పేద మహిళలు గర్భిణీలు అయితే, వాళ్లకు భోజనం లేకపోతే, కూలీ రాకపోతే, wage loss అయితే, వాళ్లు పని చేస్తుంటారు. అది తల్లికి క్షేమం కాదు, పిల్లకు క్షేమం కాదు. మానవీయ దృక్కోణంలో తీసుకొని వాళ్ల wage lossని భర్తీ చేసేదే కేసీఆర్ కిట్ అధ్యక్షా. వాళ్లకు పైసా ఖర్చు లేకుండా వారిని ఇంటి దగ్గరి నుంచి ఫ్రీగా వాహనంలో తీసుకు వెళ్లి, డాక్టర్‌లకు చూపెట్టి, టెస్ట్‌లు చేయించి, పైగా మందులిచ్చి, డెలివరీ సమయంలో మళ్లీ తీసుకువెళ్లి, డెలివరీ చేయించి, మళ్లీ ఉచితంగా తిరిగి ఇంటి దగ్గర దించుతారు. That is the concern of the Government. మేము ఎన్ని చేసుకుంటూ వెళ్లామో, నిన్న హరీష్‌రావు గారు చెప్పారు, నేను చర్విత చరణం

చేయదలచుకోలేదు. ఏ విధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు వస్తున్నాయి, అవన్నీ ఏ విధంగా చేస్తున్నాం. అవన్నీ కూడా చేశాం.

విద్య విషయంలో చూస్తే గురుకుల పాఠశాలలు, ఇండియాలోనే ఎక్కడా లేవు. అవి పాఠశాలలు కావు అధ్యక్షా, కాలేజీలు. అన్నింటిని జూనియర్ కాలేజీలుగా చేశాం. గతంలో లేవు. వీళ్ల కాలంలో మైనారిటీలు, ఎస్సీలు, ఎస్టీలు అవన్నీ కలిపి **250, 270** అమాం బాపతు గురుకుల పాఠశాలలు ఉండేవి. వాళ్లకు డబ్బులే ఇయ్యక పోయేది. డబ్బులే రిలీజ్ కాకపోవు. ముక్కి పోయిన బియ్యం, పురుగులు పట్టిన బియ్యం పెట్టేది. ఇంతకుముందే అక్బర్ బాయ్‌సాబ్‌కూడా చెప్పాడు. ఒక్కొక్క విద్యార్థి మీద రూ.**1,25,000/-**లు ఖర్చు చేస్తూ, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, మేము గురుకుల కాలేజీలు తీసుకువచ్చాం. **2014** సంవత్సరం కంటే ముందు తెలంగాణలో జూనియర్ కాలేజీల సంఖ్య కేవలం **443** మాత్రమే. ఈరోజు ప్రభుత్వ, గురుకుల కాలేజీలు అన్నీ కలిపి మొత్తం **1372** కొత్త జూనియర్ కాలేజీలు తీసుకురావడం జరిగింది within a short span of 9 ½ years.

4.50 సా. తొమ్మిదిన్నరేండ్ల కాలంలో మొత్తం రెసిడెన్షియల్ కాలేజీలు, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ దీంతో మేము కొత్తగా యాడ్ చేసిన **1,372** కాలేజీలను కలుపుకుంటే రాష్ట్రంలో ఈ రోజు **1775** జూనియర్ కాలేజీలు కొలువుతీరి ఉన్నాయి, వీటిలో మూడు లక్షల అరవై ఆరు వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు, చదువుకోవడమే కాదు నీట్ లాంటి పరీక్షలలో గొప్ప గొప్ప ర్యాంకులు తెస్తున్నారు. కాలేజీలలో చదువుకొని ఆ పిల్లలు బస్తీలకు వెళ్లినప్పుడు ఇంగ్లీష్ భాషలో మాట్లాడుతుంటే వారి తల్లిదండ్రులలో కనిపించే ఆనందం మాకు ఎంతో సంతోషం కల్గిస్తున్నదని ఈసందర్భంగా తెలియచేస్తున్నాను. ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కింద ఇరవై లక్షల రూపాయలు ఇచ్చి ఇతర దేశాలకు విద్యను అభ్యసించడానికి పంపిస్తున్న ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని తెలియజేస్తున్నాను. ఈవిధంగా ఎక్కడా చేయరు.

సంక్షేమం గురించి చూస్తే.. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు భట్టి విక్రమార్క గారు మాట్లాడితే ఒంటి కాలు మీద లేస్తరు. కాంగ్రెస్ పార్టీ హయాంలో, వారి గొప్ప పాలనలో వృద్ధులకు పెన్షన్ రెండు వందల రూపాయలు ఇస్తే మేము ఇస్తున్నది రెండు వేల రూపాయలు. దివ్యాంగులకు గత పాలకులు ఐదు వందల రూపాయలు ఇస్తే మేం ఇస్తున్నది నాలుగు వేల పదహారు రూపాయలు, వారి పాలనలో బీడీ కార్మికులకు, టేకేదారులకు పెన్షన్ లేదు కానీ మేం ఇస్తున్నాం, ఒంటరి మహిళలకు, బోదకాలు ఉన్న బాధితులకు వారి పాలనలో పెన్షన్ లేదు, మేము ఇస్తున్నాము, డయాలసిస్ పేషెంట్లను వారు పట్టించుకోలేదు, మేము వారికి కూడా పెన్షన్ ఇస్తున్నాము. సంక్షేమంలో వీరు పేదల కడుపులు ఏవిధంగా నింపారో చూస్తే రేషన్ ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ నాయకులకు చేతులు రాలేదు, ఆ ఇచ్చిన రేషన్ కార్డులు కూడా పరిమితంగా ఇచ్చేవారు. ఇంట్లో ఎంత మంది ఉన్నా మనిషికి నాలుగు కిలోలు మాత్రమే వారు ఇచ్చేవారు, ఇరవై కిలోలకు మించి ఇవ్వలేదు. కానీ మేము ఎంతమంది ఉన్నా మనిషికి పదికిలోల చొప్పున ఇస్తున్నాము. ఈ విషయం ప్రజలందరికీ తెలుసు, వారి అనుభవంలో కూడా చూస్తున్నారు. ఇది కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సంక్షేమ పాలనకు మా ప్రభుత్వ సంక్షేమ పాలనకు మధ్య ఉన్న తేడా అని తెలియజేస్తున్నాను.

"దళితబంధు" కార్యక్రమం విషయానికొస్తే ఈ పథకం ప్రపంచంలోనే ఎక్కడ కూడా లేదు. ఇలాంటి ట్రాన్స్‌పరెన్సీ స్కీం ఏ రాష్ట్రంలో లేదు . భట్టి విక్రమార్క గారి నియోజకవర్గంలోని చింతకాని మండలాన్ని శాచురేషన్ మోడ్‌లోకి తీసుకొని వందశాతం కంప్లీట్ చేశాం, ఇంకా ఏమైనా మిగిలి ఉంటే మిగతా మండలాలకు కూడా కంప్లీట్ చేస్తాం, ఇంకా కొన్ని మండలాలు కూడా తీసుకొని తొందరగా శాచురేషన్ మోడ్‌లోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాము. బలహీన వర్గాల ప్రజలకు లక్ష రూపాయల చొప్పున ఇస్తున్నాము. అక్బరుద్దీన్ ఓవైసీ గారు కోరినట్లుగా మైనారిటీ సోదరులకు కూడా లక్ష రూపాయలు ఇస్తున్నాము.

اکبر صاحب! آپ نے اس کو لون کہا تھا، یہ لون نہیں ہے، one time grant ہے۔ اس میں ہمارے مسلمان بھائیوں کو بھی ملے گا۔ وزیر فینانس نے مجھ سے شخصی طور پر ملاقات کرتے ہوئے مسلمانوں کو بھی اس میں شامل کیا ہے۔ ہم زیادہ سے زیادہ دینے کی بھرپور کوشش کریں گے۔

మైనారిటీల సంక్షేమం మీద కాంగ్రెస్ పార్టీకి ఎంత ప్రేమ ఉందంటే ఆరవైఏండ్లు దాదాపు వారి ఓట్లను తీసుకున్నారు. వేరే రాష్ట్రాలకు అసదుద్దీన్ ఓవైసీగారు వెళ్లినా, మేము వెళ్లినా మాకు వాళ్లు బ్రాండ్ వేస్తారు, మేమంటా బిజేపీకి బి-టీమ్ అంటా, ఒకాయన పుణ్యాత్ముడు శరత్ పవార్‌గారు ఆయన కూడా మమ్మల్ని బిజేపీకి బి-టీమ్ అన్నారు. ఆయన చక్కగపోయి బిజేపీలోకి వచ్చారు.

کون بی ٹیم ہے، اسد الدین اویسی بی ٹیم ہے؟ مجلس پارٹی زندگی تمام مسلمانوں کے حق کے لئے لڑ رہی ہے،

వాళ్లకు బి-టీమ్‌అని మీరు బ్రాండ్ వేస్తారు. బిఆర్ఎస్ మహారాష్ట్రలో అడుగుపెట్టగానే వనుకుడుపుట్టి బి-టీమ్ అని బ్రాండ్ వేస్తారు. అసలుకు వస్తే మైనారిటీల మీద వీళ్లకు ఎంత ప్రేమ ఉన్నదంటే పది సంవత్సరాలు మా కంటే ముందు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన చేసింది. ఆ పది సంవత్సరాలల్లో

اقلیتی بہبود کے لئے جو پورے دس سالوں میں کانگریس نے بجٹ الاٹ کیا، وہ 925 کروڑ روپے ہے۔ ان دس سالوں میں بی آر ایس حکومت نے جو الاٹ کیا وہ 12,094 کروڑ روپے ہے۔ یعنی ہمارے ایک سال کا بجٹ کانگریس کے دس سال کے بجٹ کے برابر ہے۔ پھر بھی ہمارے اکبر صاحب ہم سے مطالبہ کرتے رہتے ہیں اور لڑتے رہتے ہیں۔ ہم با لکل لڑیں گے، کوئی بات نہیں۔ انہیں مطالبہ کرنا چاہئے اور آگے مزید کام کرنا چاہئے۔ اس لئے وہ لڑ رہے ہیں۔ ہم ان سے ناراض نہیں ہوتے۔ ہم ان شاء اللہ آگے مل کر لڑتے رہیں گے۔

మీకు చాలా డౌట్లు ఉన్నాయి. మేం డైరెక్టుగా సెక్యులర్ పార్టీ అని డిక్లేర్ చేసుకున్నాం. ఎవరెన్ని మాట్లాడినా మజ్లిస్ పార్టీ, మేము ఫ్రెండ్లీ పార్టీ అని డిక్లేర్ చేసుకున్నాము. ఇప్పుడు కూడా ఫ్రెండ్లీ పార్టీగా ఉన్నాము, భవిష్యత్తులో కూడా ఫ్రెండ్లీ పార్టీగా ఉంటాం, మంచి మంచి ఫలితాలు సాధిస్తాం, తప్పకుండా రాష్ట్ర ప్రజానీకానికి మైనారిటీలు గాని, పేదలు గాని గరీబులు గాని అందరికీ మేలు చేస్తాము.

సంక్షేమంలో నాయీ బ్రాహ్మణుల సెలూన్‌లకు, రజకులను గత పాలకులు ఎన్నడూ పట్టించుకోలేదు. మేం వారికి 250 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటును ఇస్తున్నాము. మేం రైతన్నలకు, నేతన్నలకు, గీతన్నలకు అయిదు లక్షల రూపాల బీమా సౌకర్యాన్ని కల్పించాం, తప్పకుండా నెరవేరుస్తాము. గీత కార్మికులకు శాశ్వతంగా చెట్ల రకం తీసివేయడం జరిగింది. గతంలో చిన్న చిన్న అధికారులు కూడా గీతన్నలను బెదిరించేవారు. ఇప్పుడు అలాంటి బాధ లేకుండా చేశాము. కాంగ్రెస్ పాలకులు వారి హయాంలో రంగారెడ్డి జిల్లాలో మొత్తం కల్లు దుకాణాలను మూసేస్తే మేం మా పద్మారావు గారి నాయకత్వంలో మరలా వాటన్నింటిని తెరిపించి పాత సొసైటీలన్నింటిని పునరుద్ధరించి గీత కార్మికుల సంక్షేమానికి పాటు పడుతున్నాము. బలహీన వర్గాల ఇండ్ల బకాయిలు 4వేల కోట్ల రూపాయలు మేం మాఫీ చేశాము. గత పాలకుల హయాంలో ముక్కు పిండి వసూలు చేశారు. గొల్ల, కురుమ సోదరులకు గొర్రెలు పంపిణీ చేసి దేశంలోనే నంబర్ వన్ స్థాయికి వచ్చాము. పింక్ రెవల్యూషన్, గ్రీన్ రెవల్యూషన్, వైట్ రెవల్యూషన్ వంటి రెవల్యూషన్‌లు తెచ్చాము. పాడి రైతులకు గత పాలకులు ఎన్నడూ ప్రోత్సాహకాలు ఇవ్వలేదు. మా శ్రీనివాస్ యాదవ్ గారి ఆధ్వర్యంలో లీటరుకు నాలుగు రూపాయల ప్రోత్సాహకం ఇస్తున్నాము. బ్రాహ్మణులనైతే గత పాలకులు ఎన్నడూ పట్టించుకోలేదు. మేం బాజాప్తా ప్రతి వర్గం సంక్షేమం, రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి సంక్షేమం మాకు ముఖ్యం కాబట్టి బ్రాహ్మణ సంక్షేమానికి కూడా బడ్జెట్‌లో నిధులు కేటాయించే ఏకైక రాష్ట్రం, దమ్మున్న ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమని తెలియజేస్తున్నాను.

మేం ఓట్ల కోసం భయపడం, వీళ్లేమనుకుంటారు, వాళ్లేమనుకుంటారని చూడం, మైనారిటీల కోసం చేసినా, బ్రాహ్మణుల కోసం చేసినా, వెనుకబడిన వారికోసం చేసినా, దళిత గిరిజన సోదరుల కోసం చేసినా బాజాప్తా గుండె చిరి చేస్తాం తప్ప భయపడుకుంటనో, ఇంకొకటి చేస్తూనో చేయము. ఆ రకంగా బ్రాహ్మణ సమాజాన్ని ఆదుకుంటున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. తండాలు గ్రామ పంచాయతీలు చేయాలని దశాబ్దాల తరబడి కొట్లాడితే, వందల కిలోమీటర్లు పాదయాత్ర చేస్తే ఏనాడు గత ప్రభుత్వాలు వారిని పట్టించుకోలేదు. మధ్యలో

అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం కూడా పట్టించుకోలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆదివాసీ గూడాలను, గోండు గూడాలను, కోయ గూడాలను, బంజారా తండాలను అద్భుతంగా 3,700 వరకు గ్రామ పంచాయతీలను చేశాం, నిధులు వాళ్లకే ఇస్తున్నాం, అద్భుతంగా ఆ తండాలన్నీ వెలిగిపోతున్నాయి. వాళ్ల అభివృద్ధి వాళ్లే చేసుకుంటున్నారు. వాళ్ల గ్రామాల మీద వాళ్లకే పెత్తనం వచ్చినందున బ్రహ్మాండంగా ముందుకు పోతున్నాం.

గిరిజనులకు పది శాతం రిజర్వేషన్‌ను కూడా అమలుచేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే. గత పాలకులేదో మాకంటే ఎక్కువ ఇచ్చినట్లు, మేం ఏం ఇవ్వనట్లు భట్టి విక్రమార్క గారు చిత్రీకరణ చేశారు. In the entire history of India within one go నాలుగు లక్షల ఒక వెయ్యి పైచిలుకు ఎకరాల భూమికి పట్టాలిచ్చిన ఒకే ఒక పార్టీ బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం. పోడు భూములకు పట్టాలివ్వడమే కాకుండా పాస్ బుక్కులు కూడా ఇచ్చాము, ఇన్ని చేసి ఊరుకోకుండా వారికి వెంటనే రైతుబంధు డబ్బులు వారి అకౌంట్లలో జమ చేయాలని ఆర్థికశాఖ మంత్రిగారికి ఆదేశాలివ్వడం వలన వెంటనే వారందరికీ రైతుబంధు డబ్బులు వారి అకౌంట్లలో ఇప్పటికే జమైనందుకు వారందరూ చాలా సంతోషంగా ఉన్నారు. కానీ భట్టి విక్రమార్క గారు మాత్రం ఎక్కడో ఒక విషయాన్ని తీసుకొచ్చి సభలో మాట్లాడుతూ ఫలానా వారికి పాస్ పుస్తకాలు ఇవ్వలేదని చెప్పారు. ఎక్కడైనా సమస్య ఉంటే తప్పనిసరిగా సరిచేస్తాము. Those small issues is not a big thing. లక్షలాది మందికి ఇచ్చిన వాళ్లం వారికి మాత్రం ఇవ్వమా, తప్పనిసరిగా ఇస్తాము.

ఇక ఘనత వహించిన మన భారత ప్రధానమంత్రిగారు మరియు వారి పార్టీ నాయకులు ఎలా మాట్లాడతారంటే మనం చేస్తున్న సంక్షేమమంతా రేవుడి కల్చర్ అంటారు. కానీ కర్నాటక రాష్ట్రంలో ఎన్నికలు రాగానే ఇదే బిజెపి నాయకులు ఇంటికి అర లీటరు పాలు ఇస్తామని చెప్పారు. అది రేవుడి కల్చర్ కాదట. ఉచిత సిలిండరు, ఉచిత పాలు అని చెప్పినందుకు వాళ్ల నోటికే మొక్కాలి.

5.00 సా. కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవిగాని వాగ్దానాలు చేశారు. ఖమ్మం మీటింగ్‌లో వృద్ధులకు పెన్షన్ నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పారు, మేము ఐదు వేల రూపాయలు ఇస్తామని మాకు చెప్పడానికి రాదా? ఏదైనా చెప్తే చేయాలి, మీరు గెలిచేదా సచ్చేదా, కాంగ్రెస్ పార్టీకి బరువా బాధ్యతనా? నిన్నగాక మొన్న కర్ణాటకలో ఇలాగే అలవికాని వాగ్దానాలు చేస్తే, ఈ రోజు పేపర్లల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ వచ్చింది. రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేవు, ఎస్సీ, ఎస్టీ ఫండ్స్‌ను మళ్లించి వాగ్దానాలు నిలబెట్టుకునే ప్రయత్నం చేయాల్సి వస్తున్నది, ఇది ఆ రాష్ట్ర ప్రభుత్వం పరిస్థితి. అందువల్ల చేయగలిగిందే చెప్పాలి, చెప్పింది ధైర్యంగా చేసే పద్ధతి ఉండాలి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి హర్షధ్వానాలు)

నాలుగు ఓట్ల కోసం ఇష్టం వచ్చింది చెప్పి, అలవికాని వాగ్దానాలు చేస్తున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ ఎంత? రాజస్థాన్ ఎంత ఇస్తున్నారు? ఏ ఒక్క రాష్ట్రంలో వెయ్యి రూపాయలకు మించి పెన్షన్ ఇవ్వడంలేదు గాని తెలంగాణలో నాలుగు వేల రూపాయలు ఇస్తారా? ప్రజలకు మాయ మాటలు చెప్పి తరువాత చేతులు ఎత్తేస్తే ఎట్లా? ఏం చెద్దామని మాట్లాడుతున్నారు. ఇంతకు ముందు అనుభవాలు ఉన్నాయి. ఇదే రాష్ట్రంలో ఇదే కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. మేము మీ కాంగ్రెస్ పార్టీ అంత గొప్ప వాళ్లము కాదు, లక్ష వరకు రుణమాఫీ చేస్తామని అన్నాము. ఎన్నికల ఫలితాలు చూస్తే మేము 88 సీట్లు గెలిచాము, కాంగ్రెస్ 19 సీట్లు గెలిచింది. అలవి కానివి చెబితే ఎట్లా? ఎటు పడితే అట్లా మాట్లాడితే కూడా ప్రజలు నమ్మరు. ఏ విధంగా పెంచాలో పెంచుతాము, ఎక్కడికి తీసుకువెళ్లాలో ఆలోచిస్తాము, ఒకేసారి పెంచము, క్రమానుగతంగా తీసుకెళ్తాము. అవన్నీ రాబోయే రోజుల్లో చేసుకుంటూ ముందుకుపోతాము. ఏదో చెప్పి ఓట్లు కొట్టుకొనిపోదామని ప్రతిపక్షాలు అనుకుంటున్నాయి, కానీ మా దగ్గర ఇంకా గంపెడన్ని పథకాలు ఉన్నాయి, మా దగ్గర చాలా అస్త్రాలు ఉన్నాయి, మా అమ్ముల పొదలో ఇంకా చాలా ఉన్నాయి.

ప్రజలకు సంక్షేమం చేసేదే మేము, రాష్ట్రఆదాయాన్ని పెంచింది మేము, సంక్షేమం అమలు చేసి నడిపించింది మేము, సుమారు ఏడేళ్ల నుంచి మేము బాజాప్తా మొదలు వెయ్యి రూపాయలు పెన్షన్ ఇచ్చాము, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో ఆర్థం కానందున తరువాత కాలంలో ఆదాయం పెంచుకుంటూ రెండు వేలకు పెంచాము. కళ్యాణ లక్ష్మి పథకానికి మొదలు యాభై ఒక్క వేల రూపాయలు ఇచ్చాము, తరువాత దానిని కూడా పెంచుకున్నాము, గొర్రెల యూనిట్‌కు మొదలు యూనిట్ కాస్ట్ తక్కువ పెట్టుకున్నాము, ధరలు పెరిగాయని మంత్రి శ్రీనివాస్ యాదవ్‌గారు చెబితే దానిని కూడా పెంచాము. లక్ష రూపాయలు ఉన్న యూనిట్‌ను లక్షా డెబ్బై వేలకు పెంచాము. రైతు బంధు నాలుగు వేలరూపాయలతో మొదలు పెట్టాము, ఐదు వేలరూపాయలకు వచ్చాము. రాబోయే రోజులలో ఎంత మేరకు పెంచగలమో తప్పకుండా మేము కూడా ఆలోచించుకుంటూ ముందుకు పోతాము.

ఉద్యోగుల గురించి చెప్పాలంటే, భారతదేశంలోనే అత్యధిక జీతాలు పొందుతున్నదే తెలంగాణ ఉద్యోగులు. ఉద్యమ సమయంలో నేను చెప్పాను, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువ జీతాలు ఇస్తామని చెప్పాము, ఇచ్చి చూపించాము, అన్న మాట నిలబెట్టుకున్నాము. మాకు మానవీయ దృక్కోణం ఉంది కాబట్టి భారతదేశ చరిత్రలో మీ కాంగ్రెస్ చరిత్రలో కానీ, ఇంకో చరిత్రలో కానీ హయాంలోనైనా గానీ ఎక్కడా ఇవ్వరు. చిన్న చిన్న ఉద్యోగుల గురించి ఈ రోజు ఉదయం కాంగ్రెస్ నాయకులు మొసలి కన్నీళ్లు కార్చారు, కానీ మేము వాస్తవంలో చేశాము. 30 శాతం పిఆర్‌సి మా ఉద్యోగులకు ఇస్తే, ఔట్ సోర్సింగ్ మరియు ఇతర చిన్న చిన్న ఉద్యోగులకు కూడా 30 శాతం జీతాలు పెంచాము. భారత దేశ చరిత్రలో మొదటిసారి పెంచాము. వాళ్లకు ఎప్పుడు పెంచరు, ఏదో కన్సాలిడేటెడ్ ఫిగర్ పెంచుతారు. మన శాసన సభలో పని చేసే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా 30 శాతం పిఆర్‌సిని తమరి నాయకత్వంలోనే పెంచాము, ఇది నిజం. గతపాలకులు వారి చరిత్రలో ఈ విధంగా ఎన్నడూ చేయలేదు.

ఇటీవల ఉద్యోగ సంఘాలను పిలిచి మాట్లాడాము, తక్కువ సమయంలోనే కొంత మధ్యంతర భృతిని ఇచ్చి పిఆర్‌సిని కూడా వేస్తాము. మా ఉద్యోగులు చెమటోడ్చి పని చేస్తున్నారు, ఇంజనీర్ల పుణ్యాన ప్రాజెక్టులలో నీళ్లు కనిపిస్తున్నాయి, మా ఫారెస్ట్ ఆఫీసర్ల పుణ్యాన మా వనాలు పెరుగుతున్నాయి, వ్యవసాయ అధికారుల పుణ్యాన కోట్ల టన్నుల ధాన్యం పండుతున్నది. అనేక రకాల రెగ్యులేటరీ అధికారులు, ఎక్సైజ్ అధికారులు, రవాణా శాఖ అధికారులు కోట్ల రూపాయల ఆదాయం తెచ్చిపెడుతున్నారు, క్రమశిక్షణతో మాట్లాడుతున్నారు. కమర్షియల్ ట్యాక్స్ ఎక్కడి నుంచి ఎక్కడికి పోయింది? ఒకప్పుడు ఎంత ఉంది ఇప్పుడు ఎంత ఉంది.? స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో గతంలో ఎంత ఆదాయం వచ్చేది ఇప్పుడు ఎంత వస్తోంది? ఉద్యోగులు కష్టపడి, చెమటోడ్చి పని చేసి ఆదాయం తెస్తున్నారు కాబట్టి వాళ్లసొమ్ములో వాళ్లకు కూడా కొంత వాటా ఇచ్చి ప్రజలతోపాటు ఉద్యోగులకు కూడా కడుపు నిండా అన్నం పెట్టుకుంటున్నాము. ఉద్యోగులకు ఈసారి కూడా దేశం ఆశ్చర్యపోయే విధంగా పే స్కేల్ ఇస్తాము. రాష్ట్రప్రభుత్వానికి డబ్బులు సమకూరితే ఏం చేసుకుంటాము, ఉద్యోగులు కూడా మా పిల్లలే. రాష్ట్రం ధనిక రాష్ట్రమైతే, ఉద్యోగులు కూడా ధనికులు కావాలి. షార్ట్‌పీరియడ్‌లోనే కొంత ఐఆర్(మధ్యంతర భృతి) ఇచ్చి, పిఆర్‌సిని అపాయింట్ చేస్తాము. వారి సిఫార్సులను అనుసరించి మళ్లొకసారి బ్రహ్మాండంగా జీతాలు పెంచుతాము. రాష్ట్రం ఏర్పాటైన తరువాత ఇప్పటికే డెబ్బై శాతం పెంచాము, అంటే ఒకసారి నలభై శాతం మరొకసారి ముప్పై శాతం జీతాలు పెంచాము, ఈసారి కూడా మంచి పర్సంటేజ్‌తో ఉద్యోగుల జీతాలు పెంచుతామని మనవి చేస్తున్నాను.

నేను తక్కువ సమయంలోనే ముగిస్తాను. సింగరేణిలో ఔట్‌సోర్సింగ్ విధానం పెట్టారని భట్టిగారు పెద్ద పెద్ద మాటలు మాట్లాడారు. అది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే పెట్టింది, బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టలేదు. మీరు పెట్టిన దాన్ని మేము మార్చకుండా ఇంకా బెటర్ చేశాము. ఏం బెటర్ చేశామంటే .. మొట్టమొదటి దఫాలో లక్షా ముప్పై రెండువేల ఉద్యోగాలు ఇచ్చాము, మళ్లీ ఇప్పుడు లక్ష ఉద్యోగాల భర్తీకి ప్రక్రియ కొనసాగుతోంది. ఇది ఆల్ టైం రికార్డు, ఇంత తక్కువ సమయంలో ఇన్ని ఉద్యోగాలు ఎప్పుడూ ఇవ్వలేదు, ఏ

ప్రభుత్వం చేయలేదు. సింగరేణిని నిండా ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం. సింగరేణి వంద శాతం తెలంగాణ కంపెనీ. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు, సమైక్య రాష్ట్రంలో వాళ్లకు పరిపాలన చేతకాక కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చారు. ఆ అప్పులు తిరిగి చెల్లించలేక కేంద్రానికి 49 శాతం వాటా కట్టపెట్టారు, ఇది చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానిదే. సింగరేణిని ముంచుంది కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ పరిపాలన నిర్వాకమే. సింగరేణిలో 100 శాతం తెలంగాణ వాటా ఉంటే దాంట్లో 49 శాతం కేంద్రానికి కట్టపెట్టింది కాంగ్రెస్ పరిపాలన ఫలితం. కాంగ్రెస్ పది సంవత్సరాల పరిపాలన తర్వాత బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ హయాంలో సింగరేణి టర్నోవర్ కేవలం రూ.12 వేల కోట్లు, బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగరేణి టర్నోవర్ రూ.33 వేల కోట్లకు పెంచాము. గతంలో సింగరేణికి వచ్చే లాభాలు రూ.419 కోట్లు, దాన్ని ఇవ్వాళ రూ.2,222 కోట్లకు పెంచాము. సింగరేణి కార్మికులకు శుభవార్త చెబుతున్నాను. గతంలో దసరా, దీపావళి బోనస్ రెండూ కలిపి ఇచ్చేది రూ.83 కోట్లు మాత్రమే, ఈ రోజు బిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థను కాపాడి టర్నోవర్ పెంచి, లాభాలు పెంచి, కంపెనీ నష్టాలు తగ్గించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డివిడెండ్లు కూడా ఇస్తూ, దసరా, దీపావళి బోనస్ రెండూ కలిపి వచ్చే అక్టోబర్, నవంబర్ మాసాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చేది వెయ్యి కోట్ల రూపాయలు.

టిడిపి హయాంలో డిపెండెంట్ ఉద్యోగాలు ఊడగొట్టారు, కాంగ్రెస్ హయాంలో దానిని పునరుద్ధరించకపోగా దానిని కొనసాగించారు. గని ప్రమాదంలో కార్మికుడు చనిపోతే ఒక లక్ష రూపాయలు వాళ్ల మొఖాన పడేసేవారు. ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం చనిపోయిన కార్మికుడికి కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తోంది, డిపెండెంట్ ఉద్యోగం తీసుకోకపోతే రూ.25 లక్షల ప్యాకేజీ ఇస్తున్నాము. సింగరేణి కార్మికులు ఇళ్లు కట్టుకుంటామంటే వడ్డీలేని 10 లక్షల రూపాయల రుణ సౌకర్యం కల్పిస్తున్నాము. సింగరేణి భూములలో సింగరేణి కార్మికులే కాక పేదలు, గడ్డం గీసుకునే వాళ్లు, బట్టలు ఉతికే వాళ్లు, అనేక రకాల పేదలు వచ్చి సింగరేణి భూములలో గుడిసెలు వేసుకుంటూ ఉంటే జీ.ఓ.నెం.76 ద్వారా ఇరవై వేల మందికి పట్టాలు ఇచ్చి ఆదుకున్నాము. కాంగ్రెస్ నుంచి నేర్చుకునే అవసరం మాకు లేదు. ఇది మేము సాధించిన ప్రగతి అన్నది ఎవ్వరిని అడిగినా చెబుతారు.

నిన్న మునిసిపల్ శాఖ మంత్రి రామారావు మాట్లాడుతూ ఐ.టి మరియు ఇండస్ట్రీస్ మీద చాలా విషయాలు చెప్పారు. మంత్రి వివరించిన ఫలితాలు రెండు లక్షల యాభై ఒక్క వేల కోట్లు ప్రాక్టికల్‌గా తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు. తద్వారా స్థాపించబడిన ఇరవై లక్షల పరిశ్రమలు, అందులో పదిహేడు లక్షల ఇరవై ఒక్క వేల మందికి దొరికిన ఉద్యోగాలు ఇవన్నీ వట్టిగనే అవుతాయా? తమాషా, చక్కిలిగింతలు పెడితే అవుతాయా? కాంగ్రెస్ హయాంలో ఐటీ రంగంలో ఉద్యోగుల సంఖ్య మూడు లక్షలు. ఈ తొమ్మిదిన్నర ఏండ్లలో రాష్ట్రంలో ఐ.టి. ఉద్యోగుల సంఖ్య తొమ్మిది లక్షల పదిహేను వేలు. కాంగ్రెస్, టిడిపి రెండు పార్టీల యాభై ఏండ్ల పరిపాలనలో ఐ.టి. ఉద్యోగుల సంఖ్య మూడు లక్షలు ఉంటే, మా బిఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నర ఏండ్ల పరిపాలనలో ఆరు లక్షల పదిహేను వేల మంది ఉద్యోగులను చేర్చాము.

5.10 సా. అదే విధంగా సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ గురించి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ మాకు అధికారం అప్పజెప్పినప్పుడు రూ.57,258 కోట్లు, ఇప్పుడు మా హయాంలో రూ.2,47,275 కోట్లు సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ అవుతున్నాయి. ఈ రంగంలో ఇంకా ముందుకు దూసుకుపోతున్నాము. ఈ ఒక్క మాట నేను ఎందుకు చెబుతున్నానంటే దీనికొక నిబద్ధత, క్రమశిక్షణ కావాలి, దోపిడీ బంద్ కావాలి, లంచాలు తీసుకోవద్దు, అందులో ఎటుపడితే అటు ఆశించనప్పుడే సాధ్యమవుతాయి.

టి.ఎస్.ఐపాస్‌లో పారదర్శక విధానాన్ని అమలులోకి తీసుకొచ్చాము, తద్వారా పరిశ్రమలు పెరుగుతున్నాయి. టి.ఎస్.బిపాస్‌ను అమలులోకి తెచ్చాము. ఇటీవల జైన సంఘానికి మేము స్థలం కేటాయిస్తే ఒక జైన్ పెద్దమనిషినాకు

చెప్పిందేమంటే.. సార్ మీరు ప్రవేశపెట్టిన టి.ఎస్.బిపాస్ ఎంత బ్రహ్మాండంగా ఉందంటేనాకు ఒక్కడేకొడుకు ఉన్నాడు, పదకొండు వెంచర్లు చేసుకుంటున్నాను, ఇద్దరు కొడుకులు ఉంటే ఇరవైవెంచర్లు చేసుకునేవాడిని, హైదరాబాదులో ఇప్పుడు అంత అవకాశమున్నదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న 10శాతం నాలా ట్యాక్సును రద్దుచేసి దానిని కేవలం 2శాతం, 3శాతం మాత్రమే చేసి టి.ఎస్.బిపాస్‌ను అమలులోకి తెచ్చినందున ఆన్‌లైన్‌లో దొరుకుతున్నది. టి.ఎస్.బిపాస్ ఆన్‌లైన్‌లో పర్మీషన్‌లు త్వరగా వస్తున్నాయా అని నేను ఆ పెద్ద మనిషిని అడిగితే ఆయన చెప్పిన సమాధానం ఏమిటంటే.. సార్ మా దరఖాస్తులో ఏమైనా తప్పు ఉంటే తప్ప ఎక్కడా ఆగడం లేదని వారు చెప్పారు. దేశంతో పోటీ పడే విధంగా హైదరాబాదు నగరంలో రియల్ ఎస్టేట్ రంగం దూసుకుపోతున్నది. ఈ రియల్ ఎస్టేట్ ద్వారా లక్షలాది మంది జీవనం కొనసాగిస్తున్నారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు మన రాష్ట్రానికి వస్తున్నాయి. యాభై, అరవై,డెబ్బై అంతస్తుల భవనాలు వస్తున్నాయి. బాంబే తరువాత సెకండ్ స్కైలైన్ దేశంలో ఎక్కడుందంటే అది మన హైదరాబాదులో ఉందనే పేరు వస్తున్నది. Within short period we may cross Mumbai also. ఆ రకంగా మనం ముందుకు పోతున్నాం, ఇవన్నీ వట్టిగనే మాటలు చెబితేనో, పిట్ట కథలు చెబితేనో రాలేదు. కఠోరమైన శ్రమ, కఠోరమైన డిసిప్లీన్, కడుపు, నోరు కట్టుకొని రాత్రింబవళ్లు పనిచేస్తే ఈ అభివృద్ధి జరిగింది తప్ప ఇంకొకటి కాదు. కొత్తగా పుట్టిన పసికూనను ఎంత జాగ్రత్తగా సాదాలో అంత జాగ్రత్తగా సాదుతేనే ఇవన్నీ వచ్చాయి తప్ప ఆశామాషీ కబుర్లు కాదు. నేను ఈ సందర్భంగా ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు గారు కావచ్చు, నాతో పనిచేస్తున్న ప్రస్తుత చీఫ్ సెక్రటరీ గారు కావచ్చు, గతంలో పనిచేసిన చీఫ్ సెక్రటరీలు కావచ్చు, వీరందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తెలంగాణ యొక్క ఫిస్కల్ ప్రూడెన్స్ తెలంగాణ ఆర్థిక సౌష్ఠవాన్ని, తెలంగాణ క్రమశిక్షణను ఎలా ముందుకు సాగించామంటే - కేంద్రం ఎన్ని ఆటంకాలు కలిగించినా FRBM కోతలు విధించినా, నిధుల విడుదలలో జాప్యం చేసినా తట్టుకొని నిలబడిన గొప్ప వ్యక్తి మన రామకృష్ణారావు గారు. వారి సేవలు ఎప్పటికీ గుర్తుంచుకుంటామని నేను మనవి చేస్తున్నాను. ఇక ముగించే ముందు నేను నాలుగు మాటలు చెప్పాలి.

اکبر صاحب کے دو، چار مسائل تھے۔ آپ نے اماموں اور موذنین کے لئے جو مطالبہ کیا، ہم already دس ہزار اماموں اور موذنین کو دے رہے ہیں۔ ابھی میں نے ہمارے سکریٹری بھوپال ریڈی صاحب سے معلوم کیا کہ ہمارے پاس 7,000 درخواستیں زیر التواء ہیں۔ میں آپ کو خوشخبری دے رہا ہوں کہ ہم کل شام سے پہلے ہی ان کو آرڈر جاری کر دیں گے۔ ان پورے 7,000 لوگوں کو بھی ارچکا سا کھیا کے لئے جیسا ہم نے ہندو مندروں کے لئے کیا تھا، اسی طرح سے یہاں پر بھی سب لوگوں کو حاصل ہوگا۔

جہاں تک قبرستان کا سوال ہے، وزیر بلدیہ نے آپ کو کچھ حد تک زمین دلائی ہے، لیکن وہ زمین کافی نہیں ہو رہی ہے۔ میں نے آپ کو 125 ایکڑ زمین دینے کے لئے آرڈر دیا ہے۔ میڈ چل۔ ملکا جگری ضلع میں دو، چار گاؤوں میں 125 ایکڑ اراضی ملی اور رنگا ریڈی ضلع میں 112 ایکڑ اراضی ملی۔ تو اس میں سے 125 ایکڑ زمین کے لئے کل شام تک آپ کو جی او مل جائے گا۔ میں آپ سے گزارش کرتا ہوں کہ کل آپ جناب نوین مٹل، ریونیو سکریٹری سے مل کر چوطرف جو بھی جگہ پسند کریں، لے لیجئے۔ کسی جگہ 10 ایکڑ ہے اور کسی جگہ 25 ایکڑ ہے، آپ کو جہاں جہاں لینا ہے، لے لیجئے، کل شام تک زمینات کے الاٹمنٹ کا جی او بھی آپ کو حاصل ہو جائے گا۔ اس طریقہ سے وہ بھی کام ختم ہو جائے گا۔

دیگر مسائل کے بارے میں آپ نے جو کہا، میں ان سے بالکل متفق ہوں۔ اس میں اسکالر شپس ہیں اور بجٹ میں کچھ اضافہ کرنا ہے، میں نے ان مسائل کو نوٹ کر لیا ہے۔ میں اس میں مکمل طور پر غور کروں گا اور آپ کو اس کی اطلاع بھی دے دوں گا۔

پہاڑی شریف کی جو زمین ہے، کئی لوگوں کو وقف کی زمین کے بارے میں جانکاری نہیں رہتی، لیکن میں جانتا ہوں۔ Waqf means donation. وقف اردو لفظ ہے۔ اس کا اصلی معنی ہے donation. یعنی بڑے لوگ جو ہمارے پرانے لوگ تھے، جاگیر دار، زمین دار، راجا مہاراجا جو بھی تھے، ان میں ہندو بھی تھے، مسلمان بھی تھے، سب قسم کے لوگ تھے۔ مسلمان جاگیردار زیادہ تھے۔ انہوں نے ہزاروں ایکڑ زمین وقف کر دی۔ یہ کس لئے دی؟ اس میں ایک منشاء وقف ہوتا ہے۔ یعنی purpose of donation کہ کس لئے وہ دیا گیا۔ کچھ لوگوں نے دواخانہ بنانے کے لئے دیا تاکہ مریضوں کو علاج کی سہولت ہو سکے، کچھ لوگوں نے اسکول بنانے کے لئے دیا تاکہ بچوں کو تعلیم حاصل ہو سکے، اس طریقہ سے انہوں نے کئی welfare activities کے لئے دیا۔ تو ہمارے پاس منشاء وقف کئی قسم کے ہیں۔ پہاڑی شریف درگاہ کی جو زمینات ہیں، آپ نے وہاں پر ایک آئی ٹی ٹاور لانے کا مطالبہ کیا، میں نے ابھی آئی ٹی منسٹر صاحب سے بات کی، ہم جلد ہی اس کو عمل میں لائیں گے۔ آپ دونوں وہاں جا کر اس کا سنگ بنیاد رکھئے۔ مجھے اس سے بہت خوشی ہوگی۔

آپ نے گروپ ٹو امتحانات کے بارے میں بھی اچھی بات کہی۔ ہم نے شروع ہی میں چیف سکریٹری صاحب کو بولا تھا۔ یہ بات میں تلگو میں بولتا ہوں۔ آپ ترجمہ سن لیں تو اچھا ہوگا، سب لوگ بھی سنیں گے۔ جب میں نے ایک لاکھ ملازمتوں کا اعلان کیا تھا تو میں نے اسی وقت کہا تھا کہ۔۔۔

నేను రిక్రూట్‌మెంటును చాలా జాగ్రత్తగా దశలవారీగా చేయాలని చెప్పాను. ఒకదాంట్లో అవకాశం పోయినంక మరొక దాంట్లో పరీక్ష రాసే అవకాశమొస్తుంది కాబట్టి ఆ విధంగా చేయాలని చెప్పాను. ఆ విధంగానే చేస్తున్నారు. గ్రూప్-II తోబాటు గురుకుల పరీక్ష గాని మరొకటి గాని ఒకే టైంలో ఉన్నాయని చెప్పారు. సభ్యులు మాట్లాడుతుంటే మధ్యలో సభ నుంచి వెళ్లి చీఫ్ సెక్రటరీ గారితో నేను ఎంక్వైరీ చేశాను. ఇప్పటికే అనౌన్స్ అయినవి చేయడం బాగుండదు,

కానీ కొన్ని విభజన చేసి అంటే గ్రూప్ -II పరీక్ష కంటిన్యూ అయినా మిగతా వాటిని పోస్టుపోన్ చేసి తప్పకుండా స్పెల్ట్‌వైజ్ తీసుకోమని చీఫ్ సెక్రటరీ గారికి చెప్పాము. వారు సంబంధిత ఉన్నతాధికారులను పిలిచి ఏ రకమైన చర్యలు తీసుకోవాలనేది మీకు సమాచారం ఇస్తారు, You(Sri Akbaruddin Owaisi) being a Floor Leader of the House, the Chief Secretary will inform you regarding the alternate arrangement

وہ پورا آپ کو بتادیں گے۔ ہم اس کے لئے بھی قدم اٹھائیں گے۔ میں ختم کرتے ہوئے یہ کہنا چاہتا ہوں کہ۔۔۔

ఇక కాంగ్రెస్ పార్టీ పాలనలో పల్లెలు, పట్టణాలు ఏ విధంగా ఉన్నాయన్నది నిన్ననే మునిసిపల్ శాఖామాత్యులు రామారావు గారు చెప్పారు. కాంగ్రెస్ పాలకులది చెట్లు నరికిన చరిత్ర, మాది చెట్లు నాటుతున్న చరిత్ర, కాంగ్రెస్ పాలనలో పేదరికం పెంచారు, మా బీఆర్ఎస్ పాలనలో పేదరికాన్ని నిర్మూలిస్తున్నాం, నీతి ఆయోగ్ తాజా నివేదిక ఈ విషయాన్ని స్పష్టంగా ఇండికేటర్స్‌లో చూపెడుతున్నది. కాబట్టి కాంగ్రెస్ నాయకులు దయచేసి ఆ నివేదికను చదుకోవాలని కోరుతున్నాను. కావాలంటే మీకు పంపిస్తాము. మీకు ఇబ్బంది అవుతే బిజెపి పార్టీ మిత్రులను అడిగితే వాళ్లు కూడా ఇస్తారు, తీసుకొని చూడండి.

కాంగ్రెస్ పరిపాలనలో ఎండిన భూములు - మా బీఆర్ఎస్ పాలనలో పండుతున్న భూములు, మీ కాంగ్రెస్ పరిపాలనలో రాష్ట్రం నుండి వేలు, లక్షల సంఖ్యలో వలసలు - మా బీఆర్ఎస్ హయాంలో పద్నాలుగు రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి వలసలు, కాంగ్రెస్ పరిపాలనలో ఎడతెగని కరెంటు కోతలు - మా బీఆర్ఎస్ హయాంలో ఎటు చూసినా వరిసేండ్ల కోతలు, కాంగ్రెస్ పరిపాలనలో తాంబాలాల వంటి చెరువులు - మా బీఆర్ఎస్ హయాంలో గంగాళాల వంటి చెరువులు, కాంగ్రెస్ పరిపాలనలో దుమ్ము రేగినటువంటి వాగులు, నదులు - మా బీఆర్ఎస్ హయాంలో అవి నేడు సజీవ జలధారలు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో మొత్తం సంక్షోభం - మా బీఆర్ఎస్ పాలనలో మా చిన్న పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సంక్షేమం. తెలంగాణ సాధన, ఆ తదనంతర పరిణామం చిన్న విషయం కాదు. ఇంత వివరంగా నాకు చెప్పే అవకాశం కల్పించిన తమరికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ నేను విరమిస్తాను.

5.20 సా. **SRI AKBARUDDIN OWAISI:-** Hon'ble Speaker Sir, I thank you once again for giving me this opportunity. There are few clarifications which I would like to seek. First and foremost, through you I would like to request the Hon'ble Chief Minister to kindly give permission to myself, KTR saheb, Finance Minister, Minorities Welfare Minister and Mahmood Ali saheb so that we all can sit and discuss the issue relating to one lakh subsidy scheme for minorities. I have already requested KTR saheb for a meeting.

2,16,000 applications have been received during the financial year 2022-23. The funds available with the Telangana State Minorities Finance Corporation is Rs.120.00 crores and another Rs.150.00 crores has been given. If additional Rs.230.00 crores is given then I think we can disburse loans up to more than Rs.500.00 crores. 50,000 applications can be cleared with this amount. For this purpose, I request you to kindly give permission and give instructions to the Ministers so that we can sit together and see how we can make this Subsidy Scheme successful. There is another issue about Overseas Scholarships. In the Fall Season for 2022, as many as 900 applications were received and Selection Committee has to approve 250 applications. So, Selection Committee has not yet been constituted and they have not selected. So, through you my request is to address this issue in that meeting and also for the Spring Season of 2023, applications are needed to be called.

دوسرے لوگوں جیسے ایس سیز، ایس ٹیز، بی سیز اور برہمنس سے سال کے بارہ مہینے درخواستیں طلب کی جاتی ہیں لیکن اقلیتوں کے سلسلہ میں اس کا وقت محدود ہوتا ہے۔ اگر آپ اجازت دیں تو ہم اس میٹنگ میں اس مسئلہ کو بھی حل کرلیں گے۔ اس میں ایم ٹی ایف اور آر ٹی ایف کا بھی مسئلہ ہے۔ اس میں اور 200 کروڑ روپے کی ضرورت ہے۔ اگر آپ اجازت دیتے ہیں تو ہم بیٹھ کر ان سارے مسائل کو حل کر سکتے ہیں۔ چیف منسٹر صاحب! ایک ضروری مسئلہ پر میں آپ کی توجہ مبذول کروانا چاہتا ہوں۔ وہ یہ ہے کہ۔۔۔

State Government should revive the State's scheme for pre matric State scholarships for minority students on par with SCs, STs and BCs.

اب تک حکومت ہند سے اسکالرشپس کے پیسے آتے تھے تو وہی پیسوں سے ریاستی حکومت اسکالرشپ دیتی تھی۔ حکومت ہند نے اس کو بند کر دیا ہے، لیکن ریاستی حکومت کی جانب سے ایس سیز، ایس ٹیز اور بی سیز کو اسکالرشپ دی جارہی ہے جبکہ اقلیتوں کو نہیں دی جارہی ہے۔ تو اس کے لئے میں آپ سے درخواست کروں گا کہ آپ اقلیتوں کو بھی ایس سیز، ایس ٹیز اور بی سیز کی طرح اگر اسکالرشپس دے دیں گے تو اقلیتوں کو بھی کافی سہولت ہوگی۔ میں آپ کو یہ بھی یاد دلانا چاہتا ہوں کہ 2014ء میں جب ٹی آر ایس تھی، آپ نے الیکشن سے پہلے بھی اعلان کیا تھا اور مجلس بھی بار بار یہ مطالبہ کررہی ہے کہ وقف بورڈ کو judicial powers دئے جائیں۔ تو میں اس کے لئے بھی آپ سے اپیل کروں گا کہ اگر آپ اس تعلق سے Legal Department کو بولتے ہیں تو وہ لوگ کم از کم اس کے process کو شروع کر سکتے ہیں کہ کس طریقہ سے وقف بورڈ کو judicial powers دئے جاسکتے ہیں۔ میں آپ سے یہ بھی مطالبہ کرنا چاہتا ہوں کہ ہم نے پہلے بھی کہا ہے کہ۔۔۔

There is a need for appointment of prominent persons from minority community in Telangana State Public Service Commission, Official Language Commission, Information Commission and appointment of Advocates from minority community as Government Pleaders, Public Prosecutors, Assistant GPs and Assistant PPs.

تو آپ کو اس پر بھی کچھ فیصلہ لینا پڑے گا۔ آپ کوئی بھی prominent Muslims کا ہر جگہ تقرر کیجئے۔ اسی طرح اعلیٰ تعلیم میں بھی ہم نے مطالبہ کیا تھا۔ میں پھر سے یاد دلانا چاہتا ہوں کہ محمود علی صاحب جب ریونیو منسٹر تھے، اس وقت سے وہ ایک پرانا مطالبہ ہے کہ پرانے شہر میں ایک رجسٹریشن آفس کا قیام عمل میں لایا جائے۔ اس کے لئے وعدہ بھی کیا گیا تھا، لیکن وہ ابھی تک پورا نہیں ہوا ہے۔ اس کے ساتھ ہی ساتھ بنڈلہ گوڑہ میں ایک بس ڈپو کے لئے بھی ہم نے مطالبہ کیا ہے۔ وہاں پر وقف کی زمین ہے۔ اگر وقف بورڈ سے این او سی لے لی جاتی ہے تو وہاں پر رجسٹریشن آفیس بھی آسکتا ہے، بس ڈپو بھی آسکتا ہے اور ایک بڑا سب اسٹیشن بھی ہم وہاں پر لاسکتے ہیں۔ اسی طرح میں بار بار ہمارے وزیر صحت سے آروگیہ شری کے تعلق سے گزارش کررہا ہوں۔ 2007ء میں آروگیہ شری کے rates کو طے کیا گیا تھا۔ 2007ء سے لے کر آج تک بھی آروگیہ شری کے rates کو enhance نہیں کیا گیا۔ تو میں چاہتا ہوں کہ آپ اس پر بھی تھوڑی توجہ دیں۔ اس کے ساتھ ہی ساتھ آروگیہ شری کے بعض کیس ایسے ہیں جو سرکاری دواخانوں اور ٹیچنگ ہاسپٹلس میں ہوتے ہیں۔ اگر اس کی اجازت دی جائے گی تو teaching material ان دواخانوں میں اور زیادہ ہوگا۔ اسی طرح میں نے ایک اور اہم مسئلہ کو پہلے بھی اٹھایا تھا۔ جب آپ نے کنٹراکٹ ملازمین کو regularize کرنے کا وعدہ کیا تھا، اور آپ نے تقریباً 11,000 کنٹراکٹ ملازمین کے regularization کے process کو شروع کیا، تو میں نے اس وقت بھی مطالبہ کیا تھا اور آج بھی کررہا ہوں کہ ان 11,000 ملازمین میں reservation policy کو adopt کرنا ضروری ہے۔ کیونکہ ہو یہ رہا ہے کہ جب ان کنٹراکٹ ملازمین کو لیا گیا تھا تو اس وقت reservation کے حساب سے ان کو کنٹراکٹ کی اساس پر نہیں لیا گیا۔ لیکن اب جب آپ ان کو regular کر

رہے ہیں تو اس وجہ سے مسلمانوں کا تناسب کافی کم ہوتا جارہا ہے۔ اس کے ساتھ ہی ساتھ public works کے allotment میں بھی reservation policy کی بنا پر آپ نے ایس سیز، ایس ٹیز اور بی سیز کو بھی دیا ہے۔ تو بی سیز کو آپ نے جو 25% reservation دیا ہے، اس میں بی سی ای مسلمانوں کو بھی دینے کے لئے میں آپ سے درخواست کروں گا اور امید کروں گا کہ آپ اس پر بھی توجہ دیں گے۔ اسی طرح میری پھر سے آپ سے ایک گزارش ہے اور وہ Old Pension Scheme کے تعلق سے ہے۔ آپ نے نئے پی آر سی کی تشکیل کا وعدہ کیا ہے۔ آپ کم از کم اس Old Pension Scheme کے مسئلہ کو اگر ان تک رجوع کریں تو وہ study کر کے آپ کو رپورٹ دے سکتے ہیں۔ کئی ملازمین بار بار ہم سے اس مسئلہ کو اٹھانے کی درخواست کررہے ہیں۔ اسی طرح کمرشیل ٹیکس ڈپارٹمنٹ کا ایک مسئلہ ہے۔

The ACTOs and DCTOs are working in Commercial Tax Department as Non-Gazetted Officers.

اس میں حکومت پر financial burden کچھ بھی نہیں ہے، ان کو صرف Gazetted Officer کا rank دینا ہے۔ تو اس کے لئے بھی میں نے درخواست کی تھی۔ اسی طرح جو 169 جونیئر کالج کے لکچررس ہیں، ان کے regularization کا فائل بھی سی ایم صاحب کے دفتر میں زیر التواء ہے۔ اس تعلق سے بھی میں کہنا چاہوں گا۔ اسی طرح Nursing Directorate establishment کا مسئلہ بھی زیر التواء ہے۔ یہ نرسنگ اسٹاف عوام کی بہت مدد کرتا ہے اور وہ لوگ کافی کام کرتے ہیں۔ تو اگر Nursing Directorate کا قیام عمل میں لایا جاتا ہے تو۔۔۔

this will accelerate and strengthen the nursing cadre. Establishment of Nursing Directorate in Telangana is quite essential. Nursing work force plays a vital role in health care.

میں پھر سے آپ سے درخواست کرنا چاہتا ہوں کہ آپ یونیورسٹی کے اسٹاف کو بھی regularize کیجئے۔ یہ ان کا ایک پرانا مطالبہ ہے۔ میں امید کرتا ہوں کہ آپ اس کو بھی دیکھیں گے۔ میں نے spouse transfers کے بارے میں بھی درخواست کی تھی کہ ہم نے 16 اضلاع میں اس پر عمل آوری کی ہے اور 13 اضلاع چھوٹ گئے ہیں۔ اگر آپ ہمدردی کے ساتھ اس پر بھی غور کریں گے تو اچھا ہوگا۔ اسی طرح 69 اردو self finance کالجس کا مسئلہ بھی زیر التواء ہے۔ ایسے ہی ڈی ایس سی 1998, 2003 and 2007 کے بارے میں بھی میں نے آپ سے کہا تھا، جو بھی آپ صحیح سمجھتے ہیں اور جتنا بھی کرسکتے ہیں، اس پر بھی آپ غور کریں گے تو بڑی مہربانی ہوگی کیونکہ یہ لوگ بہت گزارش کررہے ہیں۔ آرمڈ ریزرو پولیس عملہ کے promotion کے مسئلہ کے بارے میں ہوم منسٹر صاحب نے اسمبلی میں وعدہ کیا تھا، سارے لوگوں کا کام کردیا گیا ہے، صرف تھوڑے سے لوگ رہ گئے ہیں، اگر آپ ان کا بھی کام کردیں گے تو یہ لوگ بھی کافی خوش ہوں گے کیونکہ۔۔۔

The issue of promotion of Constables, ARSIs and SIs of Armed Reserve Police Force is pending from the last two years. I hope that the issues which I have raised would be considered by the Hon'ble Chief Minister. I thank you very much for giving me this opportunity.

5.30
సా.

جناب کے چندر شیکھر راؤ (JANAB K.CHANDRASHEKAR RAO): اکبر صاحب! میں آپ سے ایک ہی بات کہنا چاہتا ہوں۔ ہماری ریاست کے جتنے بھی لوگ ہیں، چاہے وہ ہندو ہوں، مسلمان ہوں، دلت ہوں، بی سی وغیرہ ہوں، سرکاری کاموں میں ہر کسی کا یکساں درجہ ہونا چاہئے۔ ایک کو ملے اور دوسرے کو نہ ملے، یہ ٹھیک بات نہیں ہے۔ دلت بندھو ایک ایسی اسکیم ہے کہ سب سے bottom line میں غریب سے غریب دلت ہیں، اس لئے ان کے لئے یہ اسکیم لائی گئی تھی، لیکن باقی معاملات میں میں آپ سے بالکل متفق ہوں۔ آپ نے اسکالرشپ کا جو ذکر کیا، مجھے اس کا پورا احساس ہے۔ میں ہریش راؤ صاحب سے کہتا ہوں کہ ان کی صدارت میں وزیر داخلہ بھی جائیں گے، وزیر بلدیہ بھی جائیں گے اور ان ہی کے چیمبر میں میٹنگ ہوگی۔ آپ ان سے معلوم کرلیجئے، کل یا پرسوں وہ میٹنگ منعقد کرلیجئے۔ آپ نے جتنے مسائل اٹھائے، وہاں draft کیجئے۔ میں ہریش راؤ صاحب سے کہتا ہوں کہ وہ اس میٹنگ میں چیف سکریٹری صاحب، سکریٹری اقلیتی بہبود کو بھی بلالیں اور منسٹر اقلیتی بہبود کو بھی ساتھ لے لیں۔ سب مل کر ایک idea پر آجائیں گے

دوسری بات میں آپ سے کھل کر کہنا چاہوں گا کہ Old Pension Scheme کا ایک بڑا مسئلہ کھڑا کر دیا گیا ہے۔ ابھی راجستھان اور چھتیس گڑھ میں کانگریس پارٹی نے وعدہ کیا کہ ہم Old Pension Scheme کو پھر لائیں گے۔ لیکن انہوں نے کچھ نہیں کیا، وہ وعدہ صرف وعدہ ہی رہ گیا۔ حکومت ہند نے اس کا ایک سسٹم بنا دیا۔ کانگریس حکومت نے ہی بنایا تھا۔ اس کو بی جے پی نے عمل میں لایا۔ پنشن فنڈ بول کر بنایا گیا۔ حکومت اور ملازمین کے پیسے وہاں پر جمع ہو گئے۔ وہ واپس دینے کے لئے تیار نہیں ہیں۔ اس میں ہم کیا کر سکتے، کیا نہیں کر سکتے، ابھی کسی کو اندازہ نہیں ہے۔ بس ان کا ڈیمانڈ چل رہا ہے۔ کچھ حکومتیں sympathetic ہیں۔ تین، چار جگہوں پر کانگریس پارٹی نے اعلان بھی کیا۔ ہماچل پردیش میں اسی نعرے پر کانگریس نے کامیابی حاصل کی، لیکن وہ جیتنے کے بعد کچھ نہیں کر پا رہے ہیں۔ اسی لئے ہم ضرور اس کو examine کریں گے۔ وہ ہمارے ہی ملازمین ہیں۔ وہ ملازمین اپنی life safety چاہ رہے ہیں، یہ کوئی بڑی بات نہیں ہے، لیکن اس کے بارے میں میں یوں ہی غیر ذمہ داری سے نہیں کہہ سکتا، لیکن ہم ضرور اس کو examine کریں گے اور جو کچھ بھی اپنی طرف سے کیا جا سکتا ہے، sympathetically we will do this.

آپ نے اوورسیز اسکالر شپس ہو، وقف بورڈ کے لئے judicial powers ہوں یا دیگر مسائل ہوں، ان کے بارے میں اچھی باتیں کہی ہیں۔ ان ساری چیزوں کو آپ اس میٹنگ میں کہیئے۔ وہاں چیف سکریٹری صاحبہ بھی رہیں گی اور دوسرے سکریٹریز بھی رہیں گے۔ تو اس حساب سے کیا کیا کیا جا سکتا ہے، آپ نتیجہ نکالئے۔ میں اس پر ضرور غور کروں گا۔ ہر شعبہ حیات میں مسلمانوں کی نمائندگی بہت ضروری ہے۔ ہمارے پاس کچھ جگہیں خالی ہیں۔ میں آپ کو لکھ کر بھیجوں گا۔ آپ کی طرف سے بھی آپ کچھ نام دیجئے۔ ہمارے محمود بھائی نے بھی کچھ نام تجویز کئے ہیں۔ کل ملا کر جو کمیٹیاں زیر التواء ہیں، میں آپ سے وعدہ کرتا ہوں کہ جب تک بی آر ایس سرکار رہے گی، ہر شعبہ حیات میں مسلمانوں کی نمائندگی ضرور ہوگی۔ میں آپ سے یہ وعدہ کرتا ہوں۔

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, ముఖ్యమంత్రిగారి సుదీర్ఘమైనటువంటి ప్రసంగం విన్నాను. వారి ఫ్రెండ్లీ పార్టీ అని చెప్పుకునే ఎంఐఎం పార్టీ ఎంఎల్ఏ అక్బరుద్దీన్‌గారు అడిగినవి అన్నీ ఆయన చేశారు. చేయడమే కాకుండా ఇంకా మళ్ళీ అడిగితే కూడా కూర్చోపెట్టి చేద్దాం అని చెపుతున్నారు ముఖ్యమంత్రి గారు. మేము కూడా చాలా చెప్పాము సార్. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అడిగిన వాటికేమో అసలు సమాధానమే లేదు. ఆధ్యాతం మొదలుపెట్టిన దగ్గర నుండి ముగించేంతవరకు మమ్మల్ని తిట్టడంతోనే వారికి సరిపోయింది.

(మీరు అడిగిన డిమాండ్లు న్యాయంగా లేవు.. అని బిఆర్ఎస్ సభ్యులు అన్నారు)

ఎందుకు లేవు సార్. మేము అడిగిన డిమాండ్లు అన్నీ న్యాయపరమైనవే. ప్రజలకు సంబంధించినవే. వ్యక్తిగతమైన సమస్యలు మేము ఏమీ అడగలేదు. సార్, నేను మీద్వారా వారిని రిక్వస్టు చేస్తున్నాను. ఇండ్ల గురించి, ఇండ్ల స్థలాల గురించి వారిని నేను ప్రత్యేకంగా అడిగాను. అలాగే గతంలో భూమిలేని పేదవారికిచ్చిన అస్సైన్డ్ ల్యాండ్స్‌ని వెనక్కి తీసుకోవద్దని దానిపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవలసిందిగా మీరు చెప్పాలి అని కూడా అడిగాను. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే స్వీపర్ల గురించి, గ్రామ పంచాయితీలలో పనిచేసేటువంటి వర్కర్ల గురించి అడిగాను. మరీ ముఖ్యంగా భద్రాచలం ప్రక్కన ఉన్న ఐదు గ్రామాలకు సంబంధించి సభ పరంగా ఏదైనా నిర్ణయం తీసుకుని కేంద్రప్రభుత్వంతో మాట్లాడి ఆ ఐదు గ్రామాలు మన తెలంగాణలో ఉంచుకునేట్లుగా చేయడం కోసం ఏ ప్రయత్నం చేస్తే అది సఫలీకృతం అవుతుందో ఆ ప్రయత్నం కూడా చేయాలని మీద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. చేనేత కార్మికులకు ఉచిత కరెంటు సరఫరా విషయం గురించి కూడా అడిగాము అధ్యక్షా. వీటికి సంబంధించి వారి నుంచి సమాధానం వస్తుందని నేను ఆశిస్తున్నాను, థాంక్యూ.

శ్రీ కె.చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు చెప్పిన దాంట్లో సమంజసమైనటువంటివి ఉన్నాయి. పేదలకు ఇళ్ళ స్థలాలు ఇచ్చే విషయమై మేము మొన్ననే ఉత్తర్వులు ఇచ్చాము. ఆ ఉత్తర్వులను రెండు రకాలుగా ఇవ్వమని చెప్పాము. ఒకటి, గతంలో పట్టాలు ఇవ్వబడి .. సబితా ఇంద్రారెడ్డిగారైతే ప్రతిసారీ చెపుతా ఉంటారు. పట్టాలు ఇవ్వబడ్డాయి కానీ జాగలు చూపించలేదు. కొన్ని చోట్ల చెప్పారు కానీ ఇవ్వలేదు. ఇలా రకరకాల కాంపౌండింగ్ ఉంది. ఆ పాత పద్ధతుల్లో ఉన్న వాటిని ప్రక్షాళన చేయండి. ఎన్ని స్థలాలు ఇవ్వగలుగుతారో అక్కడ జిల్లాలలో ఉన్న మంత్రులతోని మాట్లాడి ఇచ్చేయండి, మిగిలిన వాళ్ళకి ఫ్రెష్‌గా, అవసరమైతే అస్సైన్ చేసి వారందరికీ ఇండ్ల స్థలాలు ఇద్దామని చెప్పాను అధ్యక్షా. దాని ప్రక్రియ మొదలైంది. ఫ్రెష్‌గా ఇండ్ల స్థలాలు.. ఎవరికైతే పేదలకు ఇండ్లు అవసరమున్నాయో అది ప్రభుత్వ బాధ్యత అధ్యక్షా. మా సామాజిక బాధ్యత. దాన్ని చేయడం జరుగుతుంది. మీరు మాకు మంచి సూచన ఇచ్చారు. దాన్ని తప్పకుండా ఫాలో చేస్తాము.

అస్సైన్డ్ ల్యాండ్స్ మీద మీకన్నా ఎక్కువ ఆలోచన నాకుంది భట్టిగారు. గతంలో కూడా నేను మీతో ప్రస్తావించాను. వారికి ఆ స్థలాల మీద హక్కు కూడా ఇచ్చి, వారికి అమ్ముకోవడానికి అవకాశం ఇవ్వాలి, లేకపోతే మిగతా వాళ్ళు గద్దల్లా కొట్టేసుకుని పోతున్నారు అని చెప్పాను. నేను మీకు ఒకటే మాట మనవి

చేస్తున్నాను. అస్సైన్డ్ ల్యాండ్స్‌ని ప్రభుత్వ కార్యక్రమాలకు తీసుకుంటున్నారని మీరు చెపుతున్నారు. అది వందకి వంద శాతం కరెక్టు కాదు. ఏమైందంటే కొన్ని చోట్ల అస్సైన్డ్ ల్యాండ్స్‌ని అమ్ముకుని వెళ్ళిపోయారు. ఆ కొన్న వాళ్ళు కూడా పాపం పేదవాళ్ళే ఉన్నారు. కొన్ని చోట్ల పెద్ద వాళ్ళు ఆ భూములను కొట్టేసినారు. ఏదో కొన్ని డబ్బులు ఇచ్చేసి తీసేసుకున్నారు. వారు అమాయకంగా వారికి తెలవక ఇచ్చేసినారు. ఏదైనా తీసుకుంటే అలాంటివి తీసుకుంటున్నారు తప్ప .. పేదలు కొన్న భూములకు ఆ పేదలకే ఎస్టాబ్లిష్ చేసి మళ్ళీ రీఅస్సైన్ చేయమని నేను స్పష్టంగా ఒక ఆర్డరు ఇచ్చాను. వాళ్ళ భూములు కాపాడతాం. ఒక్కసారి మన దళిత ఎంఎల్‌ఎలతోని., మీరు ఒకవేళ సిద్ధంగా ఉంటే అందరు శాసన సభ్యులు, ఈపార్టీ ఆ పార్టీ అనకుండా మన దళిత పార్లమెంటు సభ్యులు, దళిత ఎంఎల్‌ఎలతోని ఒక సమావేశం పెట్టి .. మొన్న నాకు తెలిసి ఎ.పి గవర్నమెంటు కూడా ఒక జి.ఒ విడుదల చేసింది, in line with that, వారు అమ్ముకోవడానికి కూడా హక్కులు కల్పించేట్లు, పొద్దున రాజేందర్ గారు కూడా డిమాండు చేసినారు. ఎందుకంటే ఆ భూములను ఎలాగో దక్కనిస్తలేరు., అలాగైనా వారికి లాభం ఉంటుంది కాబట్టి, కనీసం అర్బన్ ప్రాంతాలలో వ్యవసాయ భూములను అమ్మడానికి మనం అనుమతించకపోయినా, వ్యవసాయం చేసుకునే వాళ్ళు సుబ్బరంగా చేసుకుంటున్నారు. ఎందుకంటే వారికి ఉచిత కరెంటు, రైతు బంధు నిధులు వస్తున్నాయి. వారు ఇప్పుడు ఆ భూములను అమ్మడానికి సిద్ధంగా లేరు. ఆ భూములు వారి ఆధీనంలోనే ఉన్నాయి. I am happy. కానీ అర్బన్ ఏరియాలలో ఉన్న భూములను అమ్ముకోవడానికి అనుమతి ఇచ్చినా, వారు మంచిగా అమ్ముకుని వేరే దగ్గర కొనుక్కోడానికి అవకాశం ఉంటుంది. నాకు వారిమీద ఆ సానుభూతి ఉంది. మీరు సిద్ధంగా ఉంటే తప్పకుండా రాబోయే ఐదారు రోజుల్లో మీటింగు పెడదాము. అందరం కలిసి యునానిమస్‌గా ఒక నిర్ణయం తీసుకుంటే వెంటనే ఒక జి.ఒ కూడా మనం విడుదల చేద్దాం. I have no objection.

తరువాత అధ్యక్షా, రాష్ట్రంలో మొట్టమొదటిసారి "సఫాయి అన్నా నీకు సలాం అన్నా" అని స్లోగన్ ఇచ్చిందే బిఆర్ఎస్ ప్రభుత్వం. పంచాయితీరాజ్ మునిసిపల్ కార్మికులందరికీ మా హయాంలో పెంచినంత జీతం ఎప్పుడూ కూడా పెంచలేదు. మొన్న కూడా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని వెయ్యి రూపాయలు నేనే పెంచాను అధ్యక్షా. ఎవరైనా సరే గొంతెమ్మ కోరికలు కోరడం సమంజసం కాదు. పేమెంట్లు కూడా గతంలో శాలరీ నాలుగు నెలలకు, ఆరు నెలలకు, ఏడాదికి ఇచ్చేది. గ్రామ పంచాయితీల యొక్క, మండల పరిషత్‌ల యొక్క , మునిసిపాలిటీల యొక్క బడ్జెట్ రూపకల్పనలో కూడా నేను వ్యక్తిగతంగా కలుగజేసుకుని చార్జ్‌డ్ అకౌంట్ క్రింద ఆ బడ్జెట్‌ని పెట్టాము. ఫస్ట్ కరెంటు బిల్లు చెల్లించాలి, సెకండ్ జీతాలు చెల్లించాలి. దాని తరువాత మిగిలితేనే అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు పెట్టుకోవాలని మునిసిపల్ చట్టంలోనే పెట్టాం. మునిసిపల్ యాక్ట్‌లో గానీ, పంచాయితీ యాక్ట్‌లో కానీ.. గతంలో మాదిరి కాకుండా రెగ్యులర్‌గా జీతాలు వారికి అందుతున్నాయి. వారికి సమస్యలు ఏమైనా ఉంటే ప్రభుత్వం తప్పకుండా సానుభూతితో పరిశీలిస్తది. తప్పకుండా దాన్ని పరిష్కారం చేసే ప్రయత్నం చేస్తది అని కూడా నేను మనవి చేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ ఈటల రాజేందర్:- సార్, తమరి ద్వారా ముఖ్యమంత్రిగారికి రెండు, మూడు అంశాలు ప్రస్తావించాను. వారు ఒక అంశం మీద భట్టిగారి విషయంలో ప్రస్తావించారు. గల్ఫ్ కార్మికులు వాస్తవానికి మునిపటంత వలసలు లేకపోయినప్పటికీ కూడా కొన్ని కొన్ని ప్రాంతాలలో అలవాటు పడ్డ వాళ్ళు ఇంకా గల్ఫ్ దేశాలకు పోతావున్నారు. వారికొక పాలసీ పెడతామని గతంలో చెప్పారు. నిర్ధిష్టంగా ఒక పాలసీని పెట్టాలని తమరి ద్వారా కోరుతున్నాను.

రెండవది, ఈ పాలు అమ్ముకునే రైతాంగానికి (డెయిరీలలో పాలు పోసే రైతులకు) ఇన్సెంటివ్‌లు చాలా రోజుల నుంచి పెండింగు ఉన్నాయి. ఆ ఇన్సెంటివ్స్ విషయంలో కొంత

తొందరగా స్పందించాలని కోరుతున్నాను. ఈ ఫీజు రీయింబర్సుమెంటు కొంత ఆలస్యం అయినా కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు కాబట్టి విద్యార్థులు పై కోర్సులకు పోవడానికి ఇబ్బంది అవుతుంది. కాబట్టి ప్రభుత్వ పరంగా ఒక ఇన్‌స్ట్రక్షన్ ఇచ్చి.. ఫీజు ప్రభుత్వమే పే చేస్తుంది కాబట్టి అలా సర్టిఫికెట్లు ఆపొద్దని ఒక ఇన్‌స్ట్రక్షన్ ఇస్తే బాగుంటుంది. రెండవది గవర్నమెంటు ఇస్తే మీ ఫీజు వాపసు ఇస్తాము, మీరు ఇప్పుడు ఫీజు కట్టండని ఒత్తిడి చేస్తున్నారు. దాని మీద కూడా స్పందించాలని కోరుతున్నాను. అలాగే 317 జి.ఒలో ఇంకా కొద్ది మంది మిగిలారు అధ్యక్షా. రెండవసారి రెక్టిఫై చేశాము. భార్యా, భర్తల కేసులో ఇంకా కొద్దిమంది మిగిలారు., ఒక 1000 నుంచి 1200 మంది మిగిలారు. దానిపై కూడా మంత్రిగారు స్పందించి చేయాలని కోరుతున్నాను.

5.40 సా. అలాగే అధ్యక్షా, పింఛన్ల విషయంలో భర్త చనిపోయిన వాళ్లుగాని, లేదా భర్త వదిలిపెట్టిన వాళ్లుగాని పింఛన్ల కొరకు ఎదురుచూస్తున్నారు. కాబట్టి వాళ్లు రెండు సంవత్సరాలు, మూడు సంవత్సరాలు వేచి చూడకుండా ఎప్పటికప్పుడు అలాంటి వారిని గుర్తించి, పింఛన్లు ఇచ్చే సిస్టం పెట్టాలని తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు:- అధ్యక్షా, మిత్రులు రాజేందర్‌గారు చెప్పినవన్నీ కూడా hundred percent acceptable. అందులో unaccepted ఏదీ లేదు. గతంలో పింఛన్లు కొద్దిగా పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. చెప్పినాము. ఎందుకంటే కుటుంబంలో పింఛను ఇద్దరికి ఇవ్వడం లేదు కాబట్టి, భర్త చనిపోయి భార్యనో లేదా భార్య చనిపోయి భర్తనో మిగిలి ఉంటే, వారికి వెంటనే ఇచ్చే ఏర్పాటు ఇప్పటికే ప్రభుత్వం చేస్తా ఉంది. వారు అడిగిన పాల బకాయిల గురించి, సంబంధిత మంత్రిగారు నోట్ చేసుకున్నారు. డెఫినెట్‌గా దానిని ఇవ్వమని చెబుతాము. మరొకటి గల్ఫ్ గురించి వారు ప్రస్తావించారు. హండ్రెడ్ పర్సెంట్ దానిని సానుభూతితో పరిశీలించి, ఒక పాలసీ ఏర్పాటు చేయడానికి భవిష్యత్తులో ప్రయత్నం చేస్తాం అధ్యక్షా.

అధ్యక్షా, తమరి అనుమతితో ఇంకొక మాట. ఆర్టీసి కార్మికులను గవర్నమెంటులోకి తీసుకోవడం. దీని మీద తెలిసినోడు ఒకటి, తెలవనోడు ఒకటి మాట్లాడతా ఉన్నారు. ఆ గవర్నర్‌గారు పాపం, తెలిసి, తెలవక వివాదం కొనితెచ్చుకున్నారు. అనవసరంగా. ఆర్టీసీ పెట్టిందే ప్రజా రవాణా కొరకు. సరే, కాలక్రమంలో ఆ సంస్థ నష్టాల్లో కూరుకుపోవడం, ఇదంతా జరుగుతా వచ్చింది. నేను కూడా గతంలో ట్రాన్స్‌పోర్టు మినిస్టర్‌గా పనిచేసిన. నేను పనిచేసిన రోజుల్లో చాలా డెడికేటెడ్‌గా పనిచేసిన. నేను మినిస్టర్‌గా బాధ్యత తీసుకున్న రోజు ఆనాటి APSRTC 14 కోట్ల రూపాయల నష్టాల్లో ఉండె. ఆ 14 కోట్ల నష్టాన్ని పూడుస్తూ, వివిధ రకాల ప్రక్రియలను అక్కడ ప్రవేశపెట్టి, మరొక 14 కోట్ల రూపాయల ఆదాయం తెచ్చినాం అధ్యక్షా ఆర్టీసీకి. పూడ్చగలిగితే, శక్తి సామర్థ్యాలుంటే, నష్టాలను పూడ్చవచ్చు. కాని ఈ మధ్య ఏమయిందంటే డీజిల్ ధరలు విపరీతంగా పెరిగినయి. మేం ఏదీ ఆషామాషీగా చెయ్యం. గతంలో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేశారు. మమ్మల్ని గవర్నమెంట్‌లోకి తీసుకోమని అడిగారు. మేము ఏం చేశామంటే మీకు తగినన్ని డబ్బులిస్తాం, మీరు నడపండి, లాభాలు తీసుకువచ్చే ప్రయత్నం చేయమని ఒక బెస్ట్ ఐపిఎస్ ఆఫీసర్‌ని ఎం.డి.గా వేసి, మంచి అనుభవమున్నటువంటి బాజిరెడ్డి గోవర్ధన్‌గారిని ఛైర్మన్‌గా వేసి, విశ్వ ప్రయత్నాలు చేశాము. ఎంతచేసినా ఈ abnormal diesel price ఇది మన చేతిలో ఉండదు. సెంట్రల్ గవర్నమెంట్ చేతిలో ఉంటుంది. అది ఎట్లా ఉంటుందంటే సుమారు 40 లక్షల కిలోమీటర్లు తిరుగుతాయి మన బస్సులు. ప్రతిరోజూ ఆరు లక్షల లీటర్ల డీజిల్ అవి కాలుస్తాయి. Six lakhs litres diesel. అరవై రూపాయలున్న డీజిల్ 105 రూపాయల దాకా పోయింది. అమాంతంగా 45 రూపాయలు పెరిగితే రోజుకి రెండున్నర కోట్ల రూపాయలు డీజిల్ మీదనే నష్టం వస్తా ఉంది అధ్యక్షా. ఎలా నడవాలి ఆ సంస్థ?

మొన్న క్యాబినెట్‌లో మేమందరం దాదాపు ఐదున్నర, ఆరు గంటలు చర్చించి, గతంలో మనం వద్దనుకున్నాం, ఇప్పుడేం చెయ్యాలి? మా చర్చలో తేలిందేమిటంటే అధ్యక్షా,

నేను కుల్లా,కుల్లా చెబుతున్నా. దాచిపెట్టేదేం లేదు. ప్రజలకు రవాణా సదుపాయం కల్పించడం ఏ ప్రజాప్రభుత్వానికైనా ఒక social obligation. ఆర్టీసీని తీసేద్దామా, తీసేయడానికి లేదు. RTC best skill ఉన్న సంస్థ. zero accident. accident freeగా ఉండే సంస్థ. ప్రయాణీకులను క్షేమంగా చేరవేసే సంస్థ. మనమే లక్షల కొద్ది పాసులిస్తుంటాం, విద్యార్థులకు, మరొకళ్లకు. మనది మంచి సదుపాయం. ప్రజలు కూడా బస్సు ఉండాలని కోరుకుంటారు తప్ప, పోవాలని కోరుకోరు. మరిప్పుడేం చెయ్యాలి? ఆ సంస్థ మనుగడ సాగించే పరిస్థితి లేదు. ఇక ప్రభుత్వమే దాన్ని సాకాలి. వాళ్ల చెయ్యలేరు. గోవర్థన్‌గారు, ఎం.డి.గారు మస్తు ప్రయత్నాలు చేశారు. చివరికి క్యాబినెట్‌లో తేలిందేమిటంటే వాళ్లకి సంవత్సరానికి రూ.1500 కోట్లు ఇస్తున్నాం. బడ్జెట్‌లో పెట్టి, మరీ ఇస్తున్నాం. Every year Rs.1500 crores they are giving to RTC. గవర్నమెంట్‌లో లేదన్న పేరేగాని, గవర్నమెంటే సాకుతా ఉంది దాన్ని. ఆ వచ్చేది ఏ మూలకి సరిపోవడం లేదు. కాబట్టి ఇక తప్పదు మనకు. ప్రజలకు ప్రజారవాణా ఉండాలి. ఏ objectతో దానిని పెట్టినారో ఆ బాధ్యతనుండి మనం తప్పించుకోలేము. తప్పకుండా ఉండి తీరాలి. కాబట్టి ప్రభుత్వంలోకి తీసుకుందాం, ఆ కార్మికులకు భద్రత వస్తుంది, వాళ్లకు ఆ చిక్కులన్నీ పోతయి. ఆ విధంగా చాలా బాగుంటదని మేం భావించి, మొన్న క్యాబినెట్‌లో ఫైనల్ డెసిషన్ తీసుకున్నాం. వద్దన్న వాళ్లే ఇప్పుడు ఎట్లా తీసుకున్నారని పిచ్చివాగుడు వాగే వాళ్లున్నారు బయట. వాళ్లతో మేము సంబంధం పెట్టుకోలే. ఏ పని చేసినా గవర్నమెంటుకి ఒక బాధ్యత ఉంటది, ఒక లోతైన దృక్పథం ఉంటది, ఒక పరిశీలన ఉంటది. దాని మీద మేము ఒక స్టెప్ తీసుకుంటాము. ఈ సగం సగం ఎందుకు, బయట మేనేజ్‌మెంట్ ఎందుకు, మనమే, ప్రభుత్వమే డబ్బులు పెట్టి ఇంకా కొద్దిగా దానిని స్పీడ్ చేసేటట్లు, పది రూపాయలు ఎక్కువ వచ్చేటట్లు చేద్దాం, ఇద్దరు మంచి ఐఏఎస్ ఆఫీసర్లని పెడదాం, యంగ్ ఆఫీసర్లని పెట్టి, బాగా పనిచేయిద్దాం అనుకుని, ఆ నష్టాన్ని ఎట్లాగూ భర్తీస్తున్నాం కాబట్టి అనవసరంగా అక్కడెందుకు, అకౌంట్స్ మా దగ్గరకే వస్తాయి కాబట్టి మొత్తం బాగుంటుందని ఈ నిర్ణయం చేసినాం. కొంతమంది ఎంత దుర్మార్గంగా అంటే, ఎంత నీచులు ఉంటారు రాజకీయాల్లో ఆర్టీసీ ఆస్తుల మీద కన్నేశాం అని మాట్లాడుతా ఉన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఉంటదా అధ్యక్షా? ఇంతకన్నా దరిద్రం ఉంటదా? ఏం చేసినా ఒక అడ్డం, పొడుగూ మాట్లాడతా ఉంటే, ఇదే దుఃఖం కలిగించేది అధ్యక్షా. ఇంత బాధ్యతాయుతంగా ప్రభుత్వం పనిచేస్తూ, ఆర్టీసీ సేవలను పెంచడానికి ప్రయత్నం చేస్తాం. ఆ బస్టాండ్లన్ని ఇంకా బ్రహ్మాండంగా చేస్తాం. మోడర్నైజ్ చేస్తాం. సౌకర్యాలు పెంచుతాం. అవసరమైతే ఇంకో పదెకరాల జాగా తీసుకుంటాం. ప్రభుత్వ పరంగా ఎన్ని డిపోలు కట్టిస్తున్నాం అధ్యక్షా? ఇప్పుడే అక్బరుద్దీన్ ఓవైసీగారు అడిగారు బండ్లగుడాలో నాకు బస్‌డిపో కావాలని చెప్పి. అక్కడ ఆయనకు పర్సనల్ ఏమీ లేదు. ఆ ప్రాంత ప్రజలకు ట్రాన్స్‌పోర్ట్ ఫెసిలిటీ కావాలి. His idea is his constituency people should have good transport facility. Definitely Government will take up. అందుకొరకు ఇంకా అదనంగా జాగాలు సమకూరుస్తాం.

اکبر بھائی نے ابھی کہا تھا کہ وہاں پر اوقافی زمین ہے۔ وقف بورڈ سے این اوسی لے کر ہم وہاں ایک بس ڈپو بھی بنا سکتے ہیں۔ ہم ایکی اور زمینات آرٹی سی کو دیں گے اور دیتے ہی جائیں گے۔ ہم اس کارپوریشن کو اور بڑھائیں گے کیونکہ وہ ہماری کارپوریشن ہے۔ وہ ہمارے گھر کا ہی بچہ ہے، ہم اس کو کیسے ماردیں گے؟

ఇంత దుర్మార్గంగా, చిల్లరగా మాట్లాడ్డం కాదు. ప్రభుత్వం అంటే, ప్రభుత్వానికి ఒక బాధ్యత ఉంటుంది. సమాజానికి మేము జవాబుదారులం. కచ్చితంగా ప్రజలకు రవాణా సదుపాయాన్ని అందుబాటులో ఉంచుతాము. ప్రజలకు ప్రజారవాణా అందుబాటులో ఉంచడం ప్రజాస్వామిక ప్రభుత్వం యొక్క సామాజిక బాధ్యత అని గుర్తించి, క్యాబినెట్‌లో నాలుగు గంటలు మేము చర్చించి, సంస్థను ప్రభుత్వంలో చేర్చుకుంటే ఇంకా బాగుంటుందని ఆలోచించి బాధ్యతాయుతమైన నిర్ణయం తీసుకున్నాం. అందులో కూడా

ప్లస్సులు, మైనెస్సులు అన్నీ చర్చించి, డైరెక్ట్ గవర్నమెంటే కరెక్టని చెప్పి వాళ్లని తీసుకున్నాం, వాళ్లకి భద్రత కలుగుతుంది. అప్పుడు పిఆర్‌సి ఇస్తాం, వాళ్ల జీతాలు ఆటోమేటిగ్గా పెరుగుతాయి. ప్రభుత్వ ఉద్యోగులకి ఏ సదుపాయం కల్పించినా, ఆ 43 వేలమంది ఆర్టీసీ ఉద్యోగులకి కూడా వర్తిస్తుంది. వాళ్లు కూడా సంతోషంగా ఉంటారు. ఉద్యోగ భద్రత వస్తుంది, కార్యకలాపాలు కూడా పెరుగుతాయని అనుకున్నాం అధ్యక్షా. మరి గవర్నర్‌గారు ఎందుకు ఉంచుకున్నారో తెలవదు. ఆమె పనిలేని పని పెట్టుకుని, 96 క్లారిఫికేషన్లు అడిగి.. చివరికి వారికి జ్ఞానోదయమై, మధ్యాహ్నం పిలిచి, సంతకం చేసి పంపించారు. చాలా సంతోషం. వారికి నేను ధన్యవాదాలు తెలుపుతున్నాను ఆర్టీసి కార్మికుల పక్షాన, నా పక్షాన. ఇప్పుడా బిల్లు వచ్చింది, రెడీగా ఉంది. ఇంకొకటి మున్సిపల్ బిల్లు చిన్నది కూడా ఉంది. ఆ రెండు బిల్లులను దయచేసి పాస్‌చేసే వరకు గౌరవ సభ్యులు సభలోనే ఉండాలి, అది మన బాధ్యత. నేను ఇంకా తినలేదు కాబట్టి తమరు పర్మిషనిస్తే నేను పోతా. పొమ్మంటరా, (నవ్వులు) నేను లంచ్ చెయ్యలేదు కాబట్టి నేను వెళతాను. మిగిలిన సభ్యులు దయచేసి, ఉండి, తమరు కూడా కొంచెం ఓపిక చేసుకుని ఉండి ఆ బిల్స్ కూడా కంప్లీట్ చేస్తే ఈ సెషన్‌కి పూర్తిగా నిండుదనం వస్తుంది కాబట్టి, అది చెయ్యాలని కోరుతూ సెలవు అధ్యక్షా, ధన్యవాదాలు.

5.50 సా. **MR.SPEAKER:-** Reply by Hon'ble Chief Minister on Short discussion on "Telangana State Formation – Progress achieved in the own State" is over. Supplementary Agenda is issued. Now Government Bills will be taken up. I request Minister for Legislative Affairs to move the motion for suspension of the Rules.

ప్రభుత్వ బిల్లులు.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS):- Speaker Sir, on behalf of the Minister for Transport and Minister for Municipal Administration and Urban Development, I beg to move:

"That sub rule (4) of Rule 90 and Rules 97,98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to :

1) The Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023

2) The Telangana Municipalities (Second Amendment) Bill, 2023

listed in the Supplementary Agenda for today, the 6th August, 2023 for its Consideration and Passing."

MR.SPEAKER:- Motion moved. The question is :

"That sub rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to :

1) The Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023

2) The Telangana Municipalities (Second Amendment) Bill, 2023

listed in the Supplementary Agenda for today, the 6th August, 2023 for its Consideration and Passing."

(PAUSE)

The Motion was adopted and sub rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to Rule 99 were suspended for the time being in its application for the aforesaid Bills.

MR.SPEAKER: Now I request the Minister for Transport to move for leave to introduce the Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023

SRI PUVVADA AJAY KUMAR (MINISTER FOR TRANSPORT):- Speaker Sir, I beg to move:

" That leave be granted to introduce the Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023 "

MR.SPEAKER: The Bill is introduced.

I request the Minister for Transport to move the motion for taking into consideration of the Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023.

SRI PUVVADA AJAY KUMAR (MINISTER FOR TRANSPORT): Speaker Sir, I beg to move:

"That the Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023 be taken into consideration'.

SPEAKER SIR: Motion moved. I request the Minister for Transport to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- అధ్యక్షా, తెలంగాణ టిఎస్ఆర్‌టిసి పై మూవ్ చేసిన ఈ బిల్లు absorption of employees into Government service కు సంబంధించినది. ఆర్‌టిసి అనేది 1950వ సంవత్సరంలో పార్లమెంట్‌లో రూపొందించిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థల చట్టం ప్రకారం ఏపిఎస్ ఆర్‌టిసి 06.01.1958వ సంవత్సరంలో అప్పుడున్న నిజాం స్టేట్ రైల్వేస్ అండ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌ను కార్పోరేషన్‌లో విలీనం చేస్తూ ఏపిఎస్ ఆర్‌టిసి స్థాపించబడింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 27.04.2016వ సంవత్సరంలో మన రాష్ట్రానికి ప్రత్యేకంగా టిఎస్ ఆర్‌టిసి ప్రత్యేక కార్పోరేషన్‌గా ఏర్పాటు చేయడం జరిగింది. కార్పోరేషన్ నిర్వహణ రాష్ట్ర మరియు కేంద్రప్రభుత్వ నామినీలతో కూడిన డైరెక్టర్లు బోర్డుకు అప్పుడు అప్పగించడం జరిగింది. ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో వారసత్వ రాష్ట్రాలు చేపట్టే ఆస్తుల విభజనకు లోబడి ఏపిఎస్ ఆర్‌టిసిని 9వషెడ్యూల్‌లో చేర్చడం జరిగింది. విభజన ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు కాబట్టి ఈ అంశం ఇంకా కేంద్రప్రభుత్వ పరిశీలనలో ఉన్నది. Meanwhile ప్రతిరోజు 45లక్షల మంది ప్రయాణికులను టిఎస్ఆర్‌టిసి సేవలను ప్రయాణికులు ఉపయోగించుకుంటున్నారు. సుమారు పదిన్నర లక్షల మంది పాసుహోల్డర్స్ కూడా ప్రతి నెల టిఎస్ఆర్‌టిసి సేవలను ఉపయోగించుకుంటున్నారు. ఇందాక గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు వివిధ కారణాల రీత్యా టిఎస్ఆర్‌టిసి కార్యకలాపాలు ఆర్థికంగా లాభదాయకంగా లేకపోవడం వల్ల నష్టాలను చవిచూస్తున్నది. డీజిల్ ధరలు పెరగడం అందులో ప్రధానమైనది. ఈ విషయాన్ని మంత్రిమండలి సుధీర్ఘంగా చర్చించి పరిశీలించి రాష్ట్రంలోని మారుమూల గ్రామాలవరకు కూడా టిఎస్ఆర్‌టిసి అందిస్తున్న ప్రజారవాణా సేవలు విద్యార్థులు ఎన్‌జిఓలు మరియు ఇతర రాయితీ పాస్‌హోల్డర్స్‌తోపాటుగా మిగతా ప్రజానికానికి అత్యంత అవసరమైనవని భావించి ఏకగ్రీవ అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

సంస్థను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో టిఎస్ఆర్‌టిసి నష్టాలు, సిబ్బంది జీతభత్యాలు, ఉద్యోగభద్రత లాంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని కేబినేట్‌లో నిర్ణయించారు. 1997చట్టం14 ప్రకారంగా పబ్లిక్ సెక్టర్ యూనిట్స్‌లో పని చేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోకి తీసుకోవడానికి సాధారణ నిషేధం ఉంది కాబట్టి ప్రత్యేక చట్టం అవసరమని భావించడం జరిగింది. ఇందుకు గాను టిఆర్అండ్‌బి డిపార్ట్‌మెంట్ యొక్క అడ్మినిస్ట్రేటీవ్ కంట్రోల్‌లో కొత్త డిపార్ట్‌మెంట్ హెడ్‌ను ఏర్పాటు చేసి వీరు టిఎస్ఆర్‌టిసి యొక్క ఎక్స్ అఫిసియో విసిఅండ్ ఎమ్‌డిగా ఉంటారు. టిఎస్ఆర్‌టిసి ఉద్యోగులు యథాతథ స్థితిలో పబ్లిక్‌సర్వీస్ సర్వీసులోకి ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోబడతారు. టిఎస్ఆర్‌టిసి యొక్క కార్యకలాపాలు మునుపటిలాగనే కొనసాగుతాయి. ఉద్యోగులు తగిన స్థాయిలో ప్రభుత్వంలో విలీనం చేయబడుతారు. ఆర్‌టిసికి సంబంధించిన ఆస్తులు ఏవైతే ఉంటాయో అవన్నీ యథాతథంగా టిఎస్ఆర్‌టిసి కార్పోరేషన్ ఆధీనంలోనే ఉండడం జరుగుతుంది. ప్రభుత్వం కొత్త సర్వీసు రూల్స్ రూపొందించే వరకు ప్రస్తుతం ఉన్న టిఎస్ఆర్‌టిసి సర్వీసు రూల్స్‌ను మరియు ఇతర నిబంధనలు వర్తిస్తాయి.

టిఎస్ఆర్టిసి రోజూవారి కార్యకలాపాలు స్థిర మరియు చరాస్తుల నిర్వహణలో కొత్తగా ఏర్పడే డిపార్ట్మెంట్ మరియు టిఎస్ఆర్టిసి యొక్క డైరెక్టర్ల బోర్డు ఆధ్వర్యంలో కలిసి కొనసాగుతాయి. టిఎస్ఆర్టిసి ఉద్యోగులను ప్రభుత్వ సర్వీసులోకి తీసుకోవడం వల్ల అయ్యే ఖర్చు పే మరియు అలవెన్సుల కోసం సంవత్సరానికి మూడు వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి భారంగా పడుతుంది. రెగ్యులర్ ఉద్యోగుల సంఖ్య **43,035**మంది, కాంట్రాక్టు మరియు క్యాజువల్ ప్రతిపాదను **248**మంది ఉద్యోగులు టిఎస్ఆర్టిసిలో పని చేస్తున్నారు. **43,035**మంది ప్రతిపాదించిన బిల్లు ద్వారా ప్రభుత్వ సర్వీసులోకి అబ్జార్బ్ చేయబడుతున్నారు. The Salient Features and Objective of the Bill ను నేను వివరించాను. తద్వారా ఈ బిల్లును ముందుకు తీసుకొనిపోవాల్సిందిగా కోరుతున్నాను.

جناب محمد معظم خاں(JANAB MOHD.MOAZAM KHAN): اسپیکر صاحب! حکومت تلنگانہ کی جانب سے آر ٹی سی کو گورنمنٹ میں جو ضم کیا جارہا ہے، جس کے لئے بل پیش کیا گیا ہے، میں میری اور میری پارٹی کی جانب سے اس کے لئے حکومت کو مبارکباد دیتا ہوں کہ آپ نے ایک بہترین اقدام کیا ہے۔ میں یہ بھی کہنا چاہتا ہوں کہ۔۔۔

The Telangana State Road Transport Corporation is the largest Public Sector Undertaking in the State providing employment to 43,372 persons. It operates 9,092 buses covering 32 lakh KMs to various destinations and carrying 82.85 lakh passengers daily. Sir, the TSRTC faces mounting losses which reached Rs.1,986 crore in 2021-22, Rs.497 crore in 2022-23 and the estimates for 2023-24 is Rs.551 crore. I request the Telangana Government to provide adequate financial budgetary support to TSRTC so that it can take up replacement of old vehicles, augmentation of the bus fleet and maintenance and construction of bus stations and shelters across the state.

Speaker Sir, I welcome the Bill enacted for the merger of TSRTC with the State Government. The RTC employees will be absorbed into the State Government after the merger. This has been long pending demand of the Corporation employees as the merger gives them job security. Sir, I may recall here that the origin of RTC dated back to Nizam's era. In June 1932, it was first established in NSR- RTD (Nizam State Rail and Road Transport Department as a wing of the Nizam State Railway in the erstwhile Hyderabad state. After the formation of Andhra Pradesh, APSRTC was formed in January 1958 with the merger of NSR RTD into the new Corporation. Sir lastly,

صاحب! آخر میں خاص طور سے جتنے بھی آر ٹی سی ملازمین اور ان کے ارکان خاندان ہیں، ان سب کی طرف سے میں ہمارے جناب کے سی آر صاحب کا شکریہ ادا کرنا چاہتا ہوں کہ آپ نے ایک بہترین اقدام کیا ہے کہ آر ٹی سی برسوں سے ایک کارپوریشن کی طرح کام کرتا تھا، اس کو آپ نے اپنی حکومت میں ضم کر کے ایک اچھا کام کیا ہے۔ آپ کا بہت بہت شکریہ۔

శ్రీ ఈటల రాజేందర్:- అధ్యక్షా, ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. గ్రామీణ ప్రాంత పేదలకు ఆ పేదల కుటుంబాలలో పుట్టిన బిడ్డలకు బస్‌పాసులు ఇచ్చి గొప్ప సర్వీసును ఆర్టిసి డిపార్ట్మెంట్ చేస్తున్నది. అనేకమంది కార్మికులు అనేక సంవత్సరాలుగా మాకు ఉద్యోగ భద్రత లేదని, మేము ఎంత శ్రమ పడుతున్నా మాకెక్కడ ఆదరణ లేదనే భావన ఉండేది. వాళ్లందరికి ఒక భద్రత, ఒక గౌరవం వచ్చినట్లుగా భావిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నప్పుడు రెండు మూడు ఆర్టిసి అంశాల గురించి చెప్పాము. వాళ్లకు రెండు పిఆర్సి బకాయిలు ఉన్నాయి. వాటి విషయంలో మంత్రిగారు ఏ విధంగా చేస్తారో చెప్పాలి. ఉద్యోగుల కో-ఆపరేటివ్ సొసైటీలో సుమారు రూ.**1050**కోట్ల వరకు వాళ్ల డిపాజిట్లు ఉన్నాయి. ఆ విషయం గురించి కూడా చెప్పాలి. వాళ్లకు సంబంధించిన పిఎఫ్ బకాయిలు ఉన్నాయి వాని పట్ల ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో చెప్పాలి. వీటన్నింటితోపాటు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఎంప్లాయిస్ కూడా ఉండేవి వీటన్నింటి విషయంలో క్లారిటీ ఇవ్వాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

6.00 సా. మంత్రి గారు ఇంకొక మాట చెప్పారు. **43** వేల మంది పర్మినెంట్ కార్మికులే కాకుండా, కొంత మంది డైలీ వేజెస్ క్రింద, మరికొంత మంది **20, 25** సంవత్సరాలుగా కన్‌స్ట్రక్షన్ డిపార్ట్మెంటులో పని చేసే వాళ్లున్నారు, సెక్యూరిటీ గార్డుగా పని చేసే వాళ్లున్నారు. అందులో పని చేసే ప్రతి చిన్న ఎంప్లాయిని కూడా ఏదో రకంగా కొనసాగించే విధంగా ఉద్యోగ

భద్రత కల్పించాలని నేను కోరుతున్నాను. ఎందుకంటే, 25, 30 సంవత్సరాల నుంచి అదే సంస్థను నమ్ముకొని బతికేవారు కాబట్టి వాళ్లను పర్మినెంట్ చేయకపోయినప్పటికి కూడా, వాళ్లకేదైనా కన్సాలిడేటెడ్ పేమెంట్ చేసి, వాళ్లను కాంట్రాక్ట్ ఉద్యోగులుగానో లేకపోతే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులుగానో కొనసాగించాలని తమరి ద్వారా విన్నవిస్తూ, ఈ నిర్ణయాన్ని సంపూర్ణంగా సపోర్ట్ చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్:- ధన్యవాదాలు సార్. ఆనాడు ముఖ్యమంత్రిగారు ఆర్‌టిసి సంస్థకు సజ్జనార్‌గారిని వీసి అండ్ ఎండిగా, నన్ను ఛైర్మన్‌గా నియమించిన తర్వాత అప్పుడున్న పరిస్థితులు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయి. మమ్మల్ని ప్రోత్సహించి, ప్రభుత్వం ద్వారా బడ్జెట్‌లో నిధులు కేటాయించి చాలాసార్లు గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదుకోవడం జరిగింది. మమ్మల్ని నియమించిన తర్వాత మా ఇబ్బందుల్లో మేముండి ఏవిధంగా ఈ నష్టాన్ని నెట్టుకురావాలనే ఆలోచనతో ఉండగా, కొంతమంది ఈ యూనియన్‌లో పని చేసిన వ్యక్తులు, వాళ్లకు ఇబ్బందులు ఎదురై, యూనియన్ రద్దయిన తర్వాత వాళ్ల గాని, ఇతర పార్టీ నాయకులు గాని చేసిన కామెంట్స్ ఏందంటే, బాజిరెడ్డి గోవర్ధన్‌ని ఛైర్మన్‌గా నియమించడం, సజ్జనార్ గారిని ఎండిగా నియమించడం కేవలం ఈ సంస్థను ప్రైవేటీకరణ చేయడానికో, లేదా అమ్మకానికో పెడతారు అని ఒక దుష్ప్రచారం చేయడం జరిగింది. ప్రభుత్వ సహకారంతో, మా ముఖ్యమంత్రి గారి సహకారంతో దాన్ని ఒక ఛాలెంజ్‌గా తీసుకొని మేము చాలా కష్టపడ్డాం. ఎంత కష్టపడ్డామంటే 2020-2021 మరియు 2021-2022 సంవత్సరాలలో రూ.1987కోట్ల వరకు నష్టాల్లో ఉంటే, 2022-2023 సంవత్సరానికి ఆ నష్టాన్ని రూ.672కోట్ల వరకు తగ్గించాము. ఎంత తగ్గించినా, ఎంత ఇబ్బంది పెట్టినా కరోన పీరియడ్‌లో జరిగిన నష్టాన్ని పూర్తి చేయలేకపోతున్నాం. PF డబ్బులు గాని లేకపోతే CCS నిధులు టికెట్ ద్వారా రెవెన్యూ రాకవాటిని తీసుకొని ఉద్యోగస్తులకు జీతాలు ఇచ్చిన సందర్భాలున్నాయి. దానివల్ల ఇప్పటి వరకు కూడా ఆ సంస్థ కోలుకోలేక పోతున్నది. మా ఎండి గారు, మేము, మా రాజు గారు, మా E.D. (Executive Director) లు, మా R.M. (Regional Manager) లు, మా D.M. (Divisional Manager) లు మొత్తం కార్మికులు ఎంత కష్టపడ్డా, daily cash pay ఏదైతే ఉందో నెలకు రూ.471కోట్లు, అందులో ఖర్చయ్యేది out flow రూ.579కోట్లు. అంటే దాదాపుగా నెలకు రూ.121కోట్ల వరకు నష్టం జరుగుతున్నది. ఈ రూ.471 కోట్ల cash flow ఏదైతే ఉన్నదో కొన్ని రోజులు వర్షాకాలం వస్తే cash flow తగ్గుతుంది. దాంట్లో నష్టం కూడా జరుగుతూ ఉంటుంది. ఎంత చేసినా, ఎన్ని ఇబ్బందులున్నా మేము వెళ్లి మా కేటీఆర్ గారికి, మా హరీష్‌రావు గారికి, మా పువ్వాడ అజయ్‌కుమార్ గారికి చెబితే వాళ్లు కూడా సహకరించారు. మా కవితమ్మ గారు కూడా సహకరించారు. ఎన్నిసార్లు ఎంత కష్టపడ్డా కోలుకోలేక పోతున్నాం. ప్రతి సంవత్సరం దాదాపు రూ.1,512కోట్లు నష్టం జరుగుతా ఉంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని, మా మొర ఆలకించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంత పెద్ద నిర్ణయం తీసుకుంటారని మేము భావించలేదు, ఆశించలేదు. అసలు ఊహించలేదు కూడా. 43 వేల మంది మా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినందుకు మా అందరి తరఫున వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అది కూడా నేను ఛైర్మన్‌గా ఉన్నప్పుడు వారు మమ్మల్ని దీవించి ఇంత పెద్ద కోరిక నెరవేర్చినందుకు వారికి మా కార్మికుల తరఫున చేతిలెత్తి నమస్కారం తెలియజేస్తున్నాను. దాదాపుగా సంవత్సరానికి రూ.3,000కోట్లు ప్రభుత్వం భరిస్తూ, వారికి జీతాలు ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తున్నందుకు, కార్మికుల జీవితాల్లో వెలుగు నింపినందుకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ, మరొక్కసారి వారికి ధన్యవాదాలు తెలుపుతూ ముగిస్తున్నాను. థాంక్యూ.

శ్రీ పువ్వాడ అజయ్‌కుమార్:- అధ్యక్షా, ఈ బిల్లును బలపరుస్తూ గౌరవ సభ్యులు శ్రీ మౌజమ్‌ఖాన్‌గారు, శ్రీ ఈటల రాజేందర్‌గారు, శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్‌గారు మాట్లాడినందుకు వారికి ధన్యవాదాలు. అందులో ప్రత్యేకించి ఈటల రాజేందర్ గారు కొన్ని ఇష్యూస్ లేవనెత్తారు. ఆర్‌టిసి కార్మికులకు సంబంధించిన పిఆర్‌సి గాని, లేకపోతే CCS బకాయిలు

గాని, TA బిల్లులు గాని తర్వాత రిటైర్‌మెంట్ బెనిఫిట్‌కి సంబంధించిన కొన్ని ఇష్యూస్ వారు ప్రస్తావించారు. ఒక్కసారి ఈ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించబడిన తర్వాత వారికి సంబంధించిన ఇష్యూస్ అన్నీ కూడా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఫార్మ్ అయితాయి. అవన్నీ కూడా పరిష్కరించబడతాయి. పిఆర్‌సి అనేది ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఏ రకంగానైతే వర్తిస్తుందో, అదే వీరికి కూడా వర్తిస్తుందని తెలియజేస్తున్నాను.

దానితోపాటు CCS బకాయిలకు కార్పోరేషనే liabilityగా ఉంటుంది. కార్పోరేషన్ కంటిన్యూ అవుతుంది. అంటే, టిఎస్‌ఆర్‌టిసి కార్పోరేషన్ అనేది as it is గా కంటిన్యూ అవుతుంది. దాని assets, liabilities తోపాటు ఇప్పుడున్న టిఎస్‌ఆర్‌టిసి ఉద్యోగస్తులకు రావలసిన బకాయిలన్నింటినీ కూడా కార్పోరేషనే చెల్లిస్తుంది. ఇప్పుడు ఈ ఉద్యోగులకు జీతభత్యాలు పేమెంట్ చేయడం వరకు ప్రభుత్వం చేస్తుంది. మిగతా వచ్చే ఆదాయం as it is గా కార్పోరేషన్‌కే ఉంటుంది. ఆ కార్పోరేషన్ ఆదాయం నుంచి ఈ obligations అన్నింటిని కూడా చెల్లించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అట్లాగే రిటైర్‌మెంట్ బెనిఫిట్ విషయంలో as soon as ఈ బిల్లు పాస్ కాగానే రూల్స్ అండ్ గైడ్‌లైన్స్ అన్నీ కూడా రూపొందించడం జరుగుతున్నది. ఉద్యోగస్తులతో చర్చించి వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్ విషయంలో కూడా వారి అభిప్రాయం మేరకు ఒక నిర్ణయం తీసుకుంటాం అధ్యక్షా.

అలాగే డైలీ వేజెస్ మరియు ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్‌కి సంబంధించి రాజేందర్ గారు ప్రస్తావించారు. ఈరోజు వరకు చూస్తే ఆర్టీసిలో పర్మినెంట్ ఎంప్లాయిస్ 43,055 మంది ఉన్నారు. వాళ్లకు సంబంధించినంత వరకు ఈ absorption బిల్లు ప్రవేశపెట్టబడింది. వీళ్లు కాకుండా 240 మంది మా దగ్గర కాంట్రాక్టు వర్కర్లుగా, లేదా డైలీ వేజెస్ కార్మికులుగా పని చేస్తున్నారు. అది కాకుండా ఈటల రాజేందర్‌గారు చెప్పిన ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ లేదా డైలీ వేజెస్ ఎంప్లాయిస్ వారందరికీ టిఎస్‌ఆర్‌టిసి కార్పోరేషన్ ద్వారా నియమించబడిన ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పని చేస్తున్నారు. కార్పోరేషన్ ఆ ఏజెన్సీని అదేమాదిరిగా కొనసాగిస్తుంది. వాళ్లందరూ కూడా కొనసాగుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. కాబట్టి నేను గౌరవ సభ్యులు అడిగిన వివరణలకు సమాధానం తెలియజేశాను కాబట్టి ఈ బిల్లును అందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా మీ ద్వారా నేను రిక్వెస్ట్ చేస్తున్నాను.

MR. SPEAKER:- The question is:

"That the Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023 be taken into consideration."

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

CLAUSES 2 to 8 , CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER:- There are no amendments to Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Transport to move the Motion for passing of the Bill.

SRI PUVVADA AJAY KUMAR (MINISTER FOR TRANSPORT):- Sir, I beg to move:

"That the Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023 be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana State Road Transport Corporation (Absorption of Employees into Government Service) Bill, 2023 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

THE TELANGANA MUNICIPALITIES (SECOND AMENDMENT) BILL, 2023.

MR. SPEAKER:- I shall now request the Minister for Municipal Administration and Urban Development to move for leave to introduce the Telangana Municipalities (Second Amendment) Bill, 2023.

SRI K.TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Municipalities (Second Amendment) Bill, 2023".

MR. SPEAKER:- The Bill is introduced.

Now, I request the Minister for Municipal Administration and Urban Development to move the motion for taking into consideration of the Telangana Municipalities (Second Amendment) Bill, 2023.

SRI K.TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT):- Sir, I beg to move:

"That the Telangana Municipalities (Second) Amendment) Bill, 2023 be taken into consideration".

MR. SPEAKER:- Motion moved. Now, I request the Minister for Municipal Administration and Urban Development to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ కె. తారక రామారావు: అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్లు. కేవలం రెండు మునిసిపాలిటీలలో అంటే అది ఒకటి తమరు ప్రాతినిధ్యం వహిస్తున్న బాన్సువాడ నియోజకవర్గంలోని బాన్సువాడ మునిసిపాలిటీ, అదే విధంగా మన గౌరవ ప్రభుత్వ విప్ శ్రీమతి సునీత మహేందర్‌రెడ్డి గారు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలేరు నియోజకవర్గంలోని ఆలేరు మునిసిపాటీలు ఈ రెండు మునిసిపాలిటీలు కూడా గతంలో గ్రామ పంచాయతీలుగా ఉన్నాయి. బాన్సువాడలోని కొయ్యగుట్ట తండా అనే ప్రాంతం, అదే విధంగా ఆలేరులోని సాయిగూడెం అనే ప్రాంతం. ఈ రెండింటిని కూడా మునిసిపాలిటీ నుంచి తొలగిస్తూ బిల్లు తెస్తున్నాము, అంటే వీటిని తొలగించి పంచాయతీరాజ్‌లో గ్రామ పంచాయతీలుగా గుర్తించడం జరుగుతుంది.

MR. SPEAKER: Discussion on the consideration of the Bill is over. Now, the question is **:**

"That the Telangana Municipalities (Second) Amendment) Bill, 2023 be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

<u>CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE</u>

MR. SPEAKER:- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for passing the Bill.

SRI K.TARAKA RAMA RAO (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Telangana Municipalities (Second Amendment) Bill, 2023 be passed".

MR. SPEAKER:- Motion moved. The question is:

"That the Telangana Municipalities (Second Amendment) Bill, 2023 be passed".

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.SPEAKER:- I request the Minister for Legislative Affairs on behalf of Panchayat Raj Minister to move the Motion.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE PANCHAYAT RAJ MINISTER):- Speaker Sir, I beg to move:

"That sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

The Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023 is listed in the Second Supplementary Agenda for today, the 6th August, 2023 for its consideration and passing."

MR.SPEAKER:- Motion moved. The question is:

"That sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 of Rules of Procedure and Conduct of Business in Telangana Legislative Assembly may be suspended under Rule 358 of the said Rules for the time being in its application to:

The Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023 is listed in the Second Supplementary Agenda for today, the 6th August, 2023 for its consideration and passing."

(PAUSE)

The Motion was adopted and sub-rule (4) of Rule 90 and Rules 97, 98 and Second Proviso to 99 were suspended for the time being in its application for the aforesaid Bill.

THE TELANGANA PANCHAYAT RAJ (THIRD AMENDMENT) BILL, 2023.

MR.SPEAKER:- I shall request the Minister for Legislative Affairs on behalf of Panchayat Raj Minister to move for leave to introduce the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE PANCHAYAT RAJ MINISTER):- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023".

MR. SPEAKER:- The Bill is introduced.

I shall request the Minister for Legislative Affairs on behalf of Panchayat Raj Minister to move for taking into consideration the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE PANCHAYAT RAJ MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023 be taken into consideration".

MR. SPEAKER:- Motion moved. Now, I request the Minister for Legislative Affairs on behalf of Panchayat Raj Minister to explain the aims and objects and salient features of the Bill.

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, ఇందాక మునిసిపల్ శాఖ మంత్రిగారు ప్రవేశపెట్టిన బిల్లుకు కంటిన్యూయేషన్ ఇది. బాన్సువాడ మునిసిపాలిటీ నుంచి తొలగించబడిన కొయ్యగుట్ట తండాను ప్రత్యేక గ్రామ పంచాయతీగా చేయడానికి ఒకటి. అలాగే ఆలేరు మునిసిపాలిటీ నుంచి సాయిగూడెం వార్డును సాయిగూడెం

గ్రామ పంచాయతీగా చేయడానికి రెండవది. ఈ రెండింటి కోసం ఈ బిల్లును సభలో పెట్టడం జరిగింది. ఇది చాలా సింపుల్ బిల్లు. దయచేసి సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MR. SPEAKER:- The question is:

"That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023 be taken into consideration".

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. SPEAKER:- I shall now put the Clauses to vote.

CLAUSE 2, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR. SPEAKER:- There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clause 2, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

(PAUSE)

The Motion was adopted and Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR. SPEAKER:- I shall now request the Minister for Legislative Affairs on behalf of Panchayat Raj Minister to move the motion for passing the Bill.

SRI VEMULA PRASHANTH REDDY (MINISTER FOR LEGISLATIVE AFFAIRS) (DEPUTIZING THE PANCHAYAT RAJ MINISTER):- Speaker Sir, I beg to move:

"That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023 be passed."

MR. SPEAKER:- Motion moved. The question is:

That the Telangana Panchayat Raj (Third Amendment) Bill, 2023 be passed.

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

శ్రీ కె. తారక రామారావు:- అధ్యక్షా, మనం ఈ సభలో అతి ముఖ్యమైన చర్చా కార్యక్రమం చేస్తున్నాము. ఇప్పుడే మాకు ఒక వార్త అందింది. అందుకే సభ దృష్టికి, సభ్యుల దృష్టికి, ఈ రాష్ట్రప్రజల దృష్టికి తేవాలనే ఉద్దేశంతో, అదే విధంగా ఈ సెషన్‌లోనే మనం సంతాపం తెలుపాలనే ఉద్దేశంతో తెలియజేస్తున్నాను.

ప్రముఖ ప్రజా గాయకుడు పెద్దలు మనందరికి కూడా ఆప్తులు, మనతోబాటు ఎంతో మందికి ఆప్తుడు అయిన గౌరవనీయులు ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారు కొద్దిసేపటి క్రితమే పరమపదించారనే వార్త వచ్చింది. అందుకే వారికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సంతాపం తెలపాలనే ఉద్దేశంతో శాసనసభ సమావేశం జరుగుతున్నందున సందర్భోచితంగా ఉందనే ఆలోచనతో ఈ అవకాశం తీసుకోవడం జరిగింది.

తెలంగాణ పాటకు ప్రపంచవ్యాప్త కీర్తి తెచ్చిన ప్రజా వాగ్గేయకారుడు గద్దర్‌గా ప్రసిద్ధి పొందిన శ్రీ గుమ్మడి విఠల్ గారు కన్ను మూసారనే వార్త ఇప్పుడే తెలిసింది. ఇది యావత్ తెలంగాణ ప్రజలకు కూడా చాలా దిగ్భ్రాంతిని కలిగించిన, దుఃఖాన్ని కలిగించిన వార్త. ప్రజా యుద్ధ నౌకగా పేరు గాంచి విప్లవ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించి ఎన్నో సందర్భాలలో ప్రజలను ఉర్రూతలూగించిన అద్భుతమైన ప్రజా గాయకుడు గౌరవనీయులు శ్రీ గద్దర్ గారు. ప్రజా ఉద్యమాలను తీర్చి దిద్దిన మహా కళాకారుడు ఆయన. ఆయన లేని లోటు తీర్చలేనిది, పూడ్చలేనిది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో సందర్భాలలో ఆయన మాతో కలిసి వేదికలు పంచుకున్నారు. ఎన్నో సందర్భాలలో వచ్చి మా అందరిలో కూడా ఉత్సాహాన్ని నింపిన అద్భుతమైన కళాకారుడు, నిజంగా వారు (శ్రీ గుమ్మడి విఠల్ గారు) ఈరోజు లేకపోవడమనేది బాధాకరం. తప్పకుండా ఈ శాసనసభ తరఫున, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రజా కళలు వర్ధిల్లినంత కాలం, ప్రజల్లో జానపదం ఉన్నంత కాలం ఆయన పేరు అజరామరంగా నిలిచి ఉంటుందని ఘనంగా రాష్ట్రప్రభుత్వం తరఫున, రాష్ట్రశాసనసభ తరఫున వారి కుటుంబానికి హృదయపూర్వకంగా ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులందరికీ, వారి అభిమానులకు, వారి మిత్రులకు అందరికీ మా అందరి తరఫున భగవంతుడు మనో ధైర్యాన్ని,

ఆత్మ స్థైర్యాన్ని కూడా ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని నేను ప్రార్థిస్తున్నాను.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that the Questions which were admitted and communicated to the Departments concerned for which Answers have not been received, the Ministers concerned are directed to send the Answers to the Questions directly to the Members concerned under intimation to the Legislature Secretariat.

The Statistics for the Fifth Meeting of the Eighth Session:

STATISTICS

1.	Number of days for which the Assembly sat	4 days
2.	Number of hours for which the Assembly worked	26 Hours 45 Minutes
3.	Number of Starred Questions answered orally	20
4.	Number of Supplementaries made by the Members	38
5.	Number of speeches made by the Members	44
6.	Number of Bills introduced	8
7.	Number of Bills passed	8
8.	Number of Bills re-considered and passed again	4
9.	Number of Short Discussions discussed	4

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులందరికీ హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. జనవరి,18,2019నాడు మీ అందరి సహకారంతో శాసన సభాపతిగా ఇక్కడ నేను పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఆ సందర్భంలో సహకరించినటువంటి ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఫ్లోర్ లీడర్లకు, నాయకులకు, అధికారపార్టీకి చెందిన లీడర్లకు, గౌరవ ముఖ్యమంత్రి గారికి, గౌరవ మంత్రులకు, గడచిన ఎనిమిది సెషన్‌లలో అన్ని విధాలుగా అంటే ఏ విధంగా శాసనసభ నడుపుకోవాలో ఆ రీతిలో క్రమ శిక్షణతో నడుపుకోవడానికి, అన్ని పద్దుల మీద చర్చించడానికి, జవాబులు ఇప్పించడానికి అన్ని విధాలుగా సహకరించిన గౌరవ సభ్యులకు, గౌరవ మంత్రివర్యులకు మరియు పెద్దలందరికీ, ఈ సభను చాలా పద్ధతిలో దేశంలోనే నంబర్ వన్ అనే రీతిలో సభ నడపడానికి అన్ని విధాలుగా మనకు ఆదేశాలిచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే ఢిల్లీ నుంచి ఒక పెద్ద మనిషి మహమూద్ ఆలీ గారి మనవడి పెళ్లికి వచ్చి వారు నా పక్కనే కూర్చున్న సందర్భంలో నేను వారిని గుర్తు పట్టకపోయినా వారు నన్ను గుర్తుపట్టి

انہوں نے پوچھا کہ کیا آپ اسپیکر صاحب ہیں۔ میں نے کہا کہ ہاں! انہوں نے پھر پوچھا کہ کیا آپ کا نام سرینواس ریڈی ہے؟ میں نے کہا کہ ہاں! انہوں نے کہا کہ ہم دہلی میں سنتے ہیں کہ آپ کی صدارت میں تلنگانہ اسمبلی بہت اچھی طرح چل رہی ہے۔ ہم بہت خوش ہیں۔ آپ کی نئی ریاست بنی ہے، لیکن آپ تلنگانہ اسمبلی کو بہت اچھے طریقہ سے چلا رہے ہیں۔ آپ کو بہت بہت مبارک ہو۔

అని ఆయన చెప్పారు. వారు పెద్ద మత గురువు, వారు చెప్పినట్లుగా ఆ స్థాయికి తీసుకురావడానికి సహకరించిన మీకందరికీ హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ రోజు కూడా ఇంతసేపు సభలో కూర్చొని అన్ని బిల్లులు పాస్ చేసి, ఈ సెషన్‌లో కూడా అన్ని విధాలుగా చర్చల్లో పాల్గొని సహకరించిన సభ్యులందరికీ అంటే ఫ్లోర్ లీడర్లకు, అధికారపక్ష నాయకులకు, మంత్రులందరికీ, గౌరవ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నాను. అంతే కాకుండా ఈరోజు షార్ట్ డిస్కషన్‌లో ప్రజలతోబాటు మనందరికి కూడా ఒక మంచి సమాచారాన్ని అందించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియపర్చుకుంటూ ఈరోజు నేను సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER:- Now, with the consent of the House, I adjourn the House ***sine die.***

(The House then adjourned ***sine die*** at 6.26 P.M.)

* * *

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."